# శ్రీ సమగ్ర భగవద్గీత

**పూర్ణ 745 శ్లోకముల భగవద్గీత - మహాభారత మాన ప్రకారము**

**1609 నుండి ప్రకాశితము కాని మహత్తర శ్లోక ద్వయ సహితము**

## నారాయణ


పరిశీలన - సుధారణ : ఆచార్య సార్వభౌమ శ్రీ వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి

తెలుగు సేత : శ్రీ తమ్మనభట్ల శ్యామ్ సుందర్

సంపాదన : శ్రీ సూర్యభాస్కరేంద్ర సరస్వతి

సవరణ : డా॥ శ్రీ రాచకొండ శర్మ







శ్రీ సీతారామ సేవాసదన్
మంత్రపురి – మంథని
తెలంగాణ.

15-04-2022

శ్రీ భువనేశ్వరీ పీఠము
గోండాల్

శ్రీ సీతారామ సేవాసదన్ వారి నుండి ప్రియమైన పాఠకులకు ప్రేమతో సమర్పణ

సువర్ణ లక్ష్మణరావు, శాశ్వత గౌరవ అధ్యక్షులు     కె.వి.యల్.ఎన్. హరిబాబు, అధ్యక్షులు మరియు సభ్యులు

ముద్రణ : సత్యనారాయణ ప్రింటర్స్, ప్రొ॥ జక్కని ప్రభాకర్, కరీంనగర్.

డిజైన్ & అక్షరాలంకరణ : వడ్లకొండ శ్రావణ్ కుమార్

# అంకితము



పూజ్యశ్రీ గురూజీ
శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వామీజీవారు



పూజ్య ఆచార్యశ్రీ
చరణ్‌తీర్థ జీ మహరాజ్ వారు

గీతామకరందము దివ్య గ్రంథమును రచియించి

చైతన్య ధారలను ప్రవహింపచేసిన

శ్రీకాళహస్తి శుకబ్రహ్మాశ్రమ సంస్థాపకులు

**పూజ్యులు గురూజీ శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాముల వారికి**

మరియు

గోండాల్ భోజపత్రి గీతను రచియించి

శ్రీమద్భగవద్గీతకు కొత్త మెరుగులు దిద్దిన

శ్రీ భువనేశ్వరీ దేవి పీఠ సంస్థాపకులు

**పూజ్యులు ఆచార్య శ్రీ చరణ్ తీర్థ జీ మహరాజ్ వారికి**

పూర్ణ భక్తి శ్రద్ధలు మరియు ప్రణామములతో

సమర్పణము

సుజన - నారాయణ

# ప్రార్థనలు - వందనములు

### శ్రీ గణపతి

అగజానన పద్మార్కం గజానన మహర్నిశం ।
అనేక దం తం భక్తానాం ఏకదంత ముపాస్మహే ॥

### శ్రీ గణపతి

అగజ పార్వతి ముఖపద్మమునకు సూర్యుండునెవరు
దినమునందును మరియు రాత్రియందు గూడ
భక్తుల కనేక వరములిచ్చు దేవుండు నెవరు
అట్టి ఏకదంత గజముఖునుపాసించెదను నేను

## శ్రీకృష్ణ పరమాత్మ

మూకం కరోతివాచాలం పంగుం లంఘయితే గిరిమ్ ।
యత్కృపా తమహం వందే పరమానంద మాధవమ్ ॥

### శ్రీకృష్ణ పరమాత్మ

మూగవారు చాల మాట్లాడగలరు
కుంటివారు కొండ పైనుండి దుముక గలరు
వారిపై తమ కృప యున్న యపుడు
పరమానంద మాధవ ! వందనాలు నీకు

### శ్రీ వ్యాస మహర్షి

వ్యాసాయ విష్ణు రూపాయ
వ్యాసరూపాయ విష్ణవే ।
నమో వై బ్రహ్మనిధయే
వాసిష్ఠాయ నమో నమః ॥

### శ్రీ వ్యాస మహర్షి

వ్యాసులకు విష్ణురూపునికి గూడ
వ్యాసరూపులకు విష్ణువుకు గూడ
నమస్కారము బ్రహ్మనిధికి
వాసిష్ఠులకు నతులు నతులు

### శ్రీ మద్భగవద్గీత

పార్థాయ ప్రతిబోధితామ్ భగవతా నారాయణేన స్వయమ్
వ్యాసేన గ్రథితామ్ పురాణ మునినా మధ్యే మహాభారతమ్ ।
అద్వైతామృత వర్షిణీమ్ భగవతీం అష్టాదశాధ్యాయినీమ్
అమ్బత్వామనుసందధామి భగవద్గీతే భవద్వేషిణీమ్ ॥

### శ్రీ మద్భగవద్గీత

పార్థునికి ప్రతిబోధించబడెను
భగవంతుడు నారాయణుని చేత స్వయము
పురాణముని వ్యాసులచే వ్రాయబడిన
మహాభారతము మధ్యమందు,
అద్వైతామృతవర్షిణీ
భగవతీ ! అష్టాదశాధ్యాయినీ
భగవద్గీతా ! భవబంధములు త్రెంచు
తల్లివి నీవు, ధ్యానింతు నిన్ను

### శ్రీ బాదరాయణ మహర్షి - శ్రీ ఆదిశంకరాచార్య

"శంకరం శంకరాచార్యం కేశవం బాదరాయణమ్ ।
సూత్రభాష్యకృతౌ వందే భగవంతౌ పునః పునః ॥

### శ్రీ ఆదిశంకరాచార్య

"శ్రుతి స్మృతి పురాణానామాలయం కరుణాలయం ।
నమామి భగవత్పాద శంకరం లోకశంకరమ్ ॥"

### జన్మదాతలు, విద్యాదాతలకు ప్రణతులు

ఈ జన్మమునిచ్చిన సీతమ్మకు ప్రణతు లిడుదు
ఈ జన్మలో ధైర్యమునిచ్చిన రామన్నకు ప్రణతు లిడుదు
ఈ జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ప్రణతు లిడుదు
ఈ జన్మలో విద్యప్రసాదించిన గురువులకు ప్రణతు లిడుదు.

### ఆచార్య వందనము

వందనము శ్రీ వల్లభ ! ప్రేమతో నీయందు నేను శుద్ధాద్వైత విధము
వందనము శ్రీ మధ్వ ! పరమ గౌరవముతో నీగూర్చి నేను ద్వైత విధము
వందనము శ్రీ రామానుజ ! అందరియందు వెలుగు నిన్ను కొలతు విశిష్టాద్వైత విధము
వందనము శ్రీ శంకర ! నీవే నేను, నేను నీవే అద్వైత విధము.

# 700 శ్లోకాల శ్రీమద్భగవద్గీత

శ్రీ ఆదిశంకరాచార్యుల వారు గీతలో 700 శ్లోకాలను ప్రమాణికం చేసి వాటిపైన భాష్యము వ్రాసినారు. అది ఎంతగానో ప్రసిద్ధికెక్కినదై అతి ముఖ్యమై త్వరలోనే విజయవంతమైనది.

శ్రీ శంకరులవారి శిష్యులందరూ దానిని ప్రామాణికముగా అంగీకరించినారు.

శ్రీ రామానుజులు, శ్రీ మాధ్వాచార్యులు, శ్రీ వల్లభులు మొదలగు ఆచార్యులందరూ ఈ 700 శ్లోకముల ఆధారంగా తమతమ వ్యాఖ్యానాలనూ, టీకాలనూ వ్రాసినారు.

శ్రీయుతులు వాచస్పతి మిశ్రులు, నీలకంఠ చతుర్ధరులు, మధుసూదన సరస్వతీ వారు, శ్రీధరస్వామి, అప్పయ్య దీక్షితులు, అరబింద మహర్షి, డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్, స్వామీ శివానంద, కృష్ణచైతన్య, అందరు ముందు వున్నట్టి మరియు ప్రస్తుత శంకరాచార్యులు మొదలగాగల గొప్ప తత్త్వజ్ఞానులు, ఋషులు, ప్రబోధకులు అందరూ ఈ 700 శ్లోకాల ప్రామాణిక గీతను తరతరాతలుగా అంగీకరిస్తూ, ఆచరిస్తూ, వ్యాఖ్యానిస్తూ, బోధిస్తూ వస్తున్నారు.

భారతదేశంలోనే కాక విదేశాలలోనూ హెన్రీడేవిడ్ థోరో, రాబర్ట్ ఓపెన్ హైమర్, టిఎస్ ఇలియట్, వారన్ హెస్టింగ్, రాల్ఫ్ వాల్డో ఎమర్సన్, వాన్ హంబోల్ట్, వెబర్, హట్స్‌మెన్, హాప్కిన్స్, డస్సెన్, జాకోబీ, శ్రేడర్, చార్పెంటియర్, అనీబీసెంట్, ఒట్టో మొదలగు ఎందరెందరో తత్త్వవేత్తలు, బోధకులు, రచయితలు ఈ 700 శ్లోకాల గీతతో ప్రభావితులైనారు.

**శ్రీయుతులు గోపాలకృష్ణ గోఖలే, బాలగంగాధర తిలక్, మహత్మా గాంధీ, వినోబా భావే వంటి గొప్ప జ్ఞానులు భగవద్గీత చేత ప్రేరణనందినారు. ఈ 700 శ్లోకాల ప్రామాణిక గీత గొప్పగొప్ప మేధావులు మరియు విశిష్ఠ వ్యక్తుల నుండి శ్లాఘనీయమైన గౌరవాన్ని పొందింది.**

**"మీలో సంస్కృతభాషను తెలిసిన వారందరూ వీలైతే ఈరోజే గీతను కొనుక్కొని, అధ్యయనాన్ని ఆరంభించండి. సంస్కృత భాష తెలియనివారందరూ, కేవలం గీతాధ్యయనం కోసమే సంస్కృత భాషను నేర్చుకోవటం ఆరంభించండి. ఈ గీత మీలో నెలకొన్న అన్ని భావనలకు అతీతమైన జ్ఞాన భాండారమని చెప్పగలను." -మహత్మాగాంధీ**

**"క్లైబ్యం మా స్మ గమః పార్థః"** భ.గీ. (11-3) అను ఈ శ్లోకమును చదివిన వారికి గీతను సాంతం చదివిన ఫలం లభిస్తుంది. ఎందుకనగా ఈ ఒక్క శ్లోకంలో గీత యొక్క పూర్తి సందేశం ఇమిడి ఉన్నది. **-స్వామీ వివేకానంద**

శ్రీమద్భగవద్గీతను అధ్యయనం చేసి దాని సారమును గ్రహంచిన వారెవరైనా ఉపనిషత్తులలో ప్రధానమైన బోధనలన్నీ గ్రహించియున్నారని చెప్పవచ్చును. **-స్వామీ చిద్భవానంద**

శ్రీమద్భగవద్గీత ప్రపంచ వ్యాప్తంగా 75 భాషలలో, రెండువేల కన్నా అధిక సంఖ్యాకమైన ప్రచురణలతో వెలసిన ఒక మహా కావ్యం. ఇది ఒక గీతం. తరగతి గదిలో ఉపాధ్యాయుడు బోధించే పాఠమే కాకుండా, ఇదొక తత్త్వజ్ఞానశాస్త్రము కూడా.

**-కృష్ణ చైతన్య**

గీత యొక్క మహాత్మ్యము బహు పురాణములలో కీర్తింపబడినది.

**శ్లో॥ గీతాయాః పుస్తకం యత్ర యత్ర పాఠః ప్రవర్తతే ।**
**తత్ర సర్వాణి తీర్థాని ప్రయాగాదీని తత్ర వై ॥**

తా॥ ఎచట గీతా పుస్తకమ్ము యుండు
ఎచట గీతా పఠనమ్ము యగును
అచట సర్వ తీర్థములు వెలయు
ప్రయాగాదులు నచట వెలుగు **(వరాహ పురాణము : గీతా మహాత్మ్యం)**

శ్లో॥ **సర్వశాస్త్రమయీ గీతా సర్వదేవమయో హరిః**
**సర్వతీర్థమయీ గంగా సర్వవేద మయో మనుః**

తా॥ గీత సర్వశాస్త్రమయీ చూడ
హరి సర్వదేవమయుడు గూడ
గంగ సర్వతీర్థమయీ సరిగ
మనువు సర్వదేవమయుడు తెలియ **(మహాభారతము : 6-43-2)**

మహాభాతరము యొక్క అన్ని ప్రచురణలలోనూ 700 శ్లోకాల గీతయే ఉన్నది. అనుబంధ పట్టిక - పేజి 7లో ప్రతి అధ్యాయములోని శ్లోకాల సంఖ్యలతో పాటు, ఎవరెవరివి ఎన్నెన్ని శ్లోకాలలో వివరింపబడినది.

700 శ్లోకాలు గల గీత ప్రతి అతి ఉపయోగకరముగానూ, లాభదాయకముగానూ, స్ఫూర్తిదాయకముగానూ మరియు వివేకమయముగానూ ఉన్నది. 700 శ్లోకాల గీత ఎన్నియో పవిత్ర స్థలాలు, ఆలయాలలోనూ నియామనుసారముగా ప్రతి దినము పారాయణము చేయబడుచున్నది.

భారతీయులందరూ మరియు ప్రపంచములోని అధిక సంఖ్యాకులు గీతను గురించి ఎఱుగుదురు. వేలాది సంఖ్యల జనులకు ఈ 700 శ్లోకములు కంఠపాఠమైయున్నవి. యావత్ భారతదేశములోనూ, విదేశాలలోనూ, పాఠశాలలోనూ, ఆశ్రమాలలోనూ, దేవాలయాలలోనూ, గృహాలలోనూ తరచుగా గీతా పఠన కార్యక్రమాలు నిర్వహింప బడుతున్నాయి. గీతలోని కొన్ని శ్లోకాలు పలువురికి కంఠస్థమై పలు సందర్భాలలో ఉదహరించబడుతున్నాయి.

ఇదంతా అద్భుతమే. ఐతే మహాభారత కావ్యంలోనే ఈ శ్లోకాల సంఖ్య వివాదాస్పదంగా ఉన్నది. మహాభారతంలోని భీష్మ పర్వములోని 25 నుండి 42 మధ్యన గల 18 అధ్యాయాలలో గీత ఉన్నది. గీతలోని చిట్టచివరి శ్లోకం భీష్మపర్వం 42వ అధ్యాయంలో అనగా గీతలో 18వ అధ్యాయంలో ఉన్నది. అది

శ్లో॥ **యత్ర యోగేశ్వరః కృష్ణో యత్రపార్థో ధనుర్ధరః ।**
**తత్ర శ్రీర్విజయో ర్భూతిః ధ్రువా నీతిర్మతిర్మమః ॥** **(భ.గీ : XVIII-78)**

తా॥ ఎచట యోగేశ్వరుడు కృష్ణుడుండు
ఎచట ధనుర్ధరుడు పార్థుడుండు
అచట శ్రీయుండు విజయముండు
అచట నీతి ధృవముండు రాజోత్తమ !

ఈ చివరి శ్లోకం తర్వాత భీష్మపర్వములోని 43వ అధ్యాయయం మొదలౌతుంది. దానిలోని మొదటి 5 శ్లోకములు గీతామాన (కొలత) శ్లోకములని ప్రసిద్ధినందినాయి.

## 18వ అధ్యాయములోని 78వ శ్లోకము తరువాత
## మహాభారతములో చెప్పబడిన గీతామాహాత్మ్యములోని ఐదు గీతామాన శ్లోకాలు

**1. గీతా సుగీతా కర్తవ్యా కిమన్యైః శాస్త్ర విస్తరైః ।**
**యా స్వయం పద్మనాభస్య ముఖపద్మాద్వినిఃసృతా ॥**
**(మ.భా. VI-43-1)**

1. గీత సుగీతయై తత్త్వసారము తెలుపుచుండ
అన్యశాస్త్రముల విస్తరము యేల
గీత స్వయమ్ము పద్మనాభు యొక్క
ముఖకమలము నుండి ప్రసరించి యుండె

**2. సర్వశాస్త్రమయీగీతా సర్వదేహమయో హరిః ।**
**సర్వ తీర్థమయీ గఙ్గా సర్వవేదమయో మనుః ॥**
**(మ.భా. VI-43-2)**

2. గీత సర్వశాస్త్రమయీ చూడ
హరి సర్వదేవమయుడు గూడ
గంగ సర్వతీర్థమయీ సరిగ
మనువు సర్వదేవమయుడు తెలియ

**3. గీతా గఙ్గా చ గాయత్రీ గోవిందేతి హృదిస్థితే ।**
**చతుర్గకార సంయుక్తే పునర్జన్మ న విద్యతే ॥**
**(మ.భా. VI-43-3)**

3. గీత గంగ గాయత్రి మరియు
గోవిందుడు కూడ హృదిన యుండ
చతుర్గకార సంయుక్తమగుచు
పునర్జన్మ యిక యుండబోదు

**4. షట్శతాని సవింశాని శ్లోకానాం ప్రాహ కేశవః ।**
**అర్జున సప్తపంచాశ్సప్త షష్ఠింతు సంజయః ॥**
**(మ.భా. VI-43-4)**

4. ఆరువందల ఇరువది శ్లోకములు దాను
కేశవుడు బాగుగ చెప్పియుండె
యేబదినేడు అర్జునుండు చెప్పె
అరువదినేడు సంజయుండు చెప్పె

**5. ధృతరాష్ట్ర శ్లోకమేకం గీతాయా మానముచ్యతే**
**భారతామృత సర్వస్వం గీతాయా మథితస్య చ ।**
**సారముద్ధృత్య కృష్ణేన అర్జునస్య ముఖేహుతం ॥**
**(మ.భా. VI-43-5)**

5. ధృతరాష్ట్రుడు శ్లోకమొకటి చెప్పె
ఇదియే గీతామానమనగబడియె
భారతామృత సర్వస్వమును మధించి వేసి
గీతాసారమును బాగుగ వెలికితీసి
తన చేతి వెన్నముద్ద వోలె
అర్జునుని ముఖమున శ్రీకృష్ణుండు పెట్టె

పైన తెలిపిన గీతామాహాత్మ్యములోని ఐదు శ్లోకముల తరువాత మహాభారతము 6వ పర్వము, అధ్యాయము 43లోని 6వ శ్లోకము నుండి కురుక్షేత్ర సంగ్రామము వర్ణింపబడినది.

ఈ ఐదు శ్లోకములు భగవద్గీత యొక్క మరియు శ్రీకృష్ణ పరమాత్ముని యొక్క మాహాత్మ్యము తెలుపుటయే గాక గీత యొక్క మాన శ్లోకములు ఎవరెవరు, ఎన్నెన్ని శ్లోకములు చెప్పినారో ఈ విధముగా వివరించుచున్నవి.

| | | |
|---|---|---|
| 1. ధృతరాష్ట్రుని ముఖతః | 1 | శ్లోకము |
| 2. సంజయుని ముఖతః | 67 | శ్లోకములు |
| 3. అర్జునుని ముఖతః | 57 | శ్లోకములు |
| 4. శ్రీకృష్ణుని ముఖతః | 620 | శ్లోకములు |
| **మొత్తము** | **745** | **శ్లోకములు** |

ఐతే శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యుల వారు భాష్యము చెప్పిన ప్రామాణిక గీతలోని శ్లోకాల సంఖ్య ఈ విధముగా యున్నవి.

| | | |
|---|---|---|
| 1. ధృతరాష్ట్రుని ముఖతః | 1 | శ్లోకము |
| 2. సంజయుని ముఖతః | 41 | శ్లోకములు |
| 3. అర్జునుని ముఖతః | 84 | శ్లోకములు |
| 4. శ్రీకృష్ణుని ముఖతః | 574 | శ్లోకములు |
| **మొత్తము** | **700** | **శ్లోకములు** |

అనగా మహాభారతములోని భీష్మ పర్వములో చెప్పిన గీతలోని మానశ్లోకములు 745 కాగా ప్రస్తుతము ప్రచారములో ఉన్న ప్రామాణిక గీతలో 700 శ్లోకాలు మాత్రమే ఉన్నవి. అనగా 45 శ్లోకములు తక్కువ అయినవి.

ఇది ఆశ్చర్య జనకము ! ఈ 45 శ్లోకాలు ఏమైనవి? ఎలా మరుగున పడినవి? ఇవి ఎవరి ముఖతః వెలువడినవి? దానిలోని విషయ వస్తువు ఏమిటి ? జ్ఞాన స్వరూపులు వివేచనశీలురైన శ్రీ ఆదిశంకరాచార్య భగవత్పాదులు 700 శ్లోకాలను ప్రామాణికముగా అంగీకరించి ఆమోదించినారు. వీటిని ఇతర ఆచార్యవర్యులు, జ్ఞానులు కూడా అంగీకరించియున్నందున, అజ్ఞాత శ్లోకాల ప్రశ్న ఎక్కడ ఉన్నది ?

శ్రీ ఆదిశంకరులు ఆమోదించుటయేగాక, వారి తరువాత గురువులందరూ దానిని అంగీకరించియున్నందున గీతలోని 700 శ్లోకాల పాఠమే ప్రామాణికమని అంతటా గాఢముగా విశ్వసిస్తూ ఉన్నారు. శ్రీ ఆదిశంకరులవారు సర్వోత్కృష్టమైన

వివేకమునకూ, సునిశితమైన బుద్ధికీ, బ్రహ్మజ్ఞానమునకు సాకారులైయున్నారు. వీరి కాలములో లభ్యమైన మహాభారతము యొక్క వివిధ పాఠములను అధ్యయనము చేసిన తరువాతనే శ్లోకాలను 700 గా నిర్ధారించి యుందురు !

నిజానికి మహాభారతము యొక్క నాలుగు పాఠాంతరాలు అనగా కలకత్తా, ముంబాయి, మద్రాసు, పూణె వారివేగాక, క్రొత్తగా వెలువడిన పలు ప్రచురణలు, సాత్వలేకర్ గారి ప్రతి, "BORI–భండార్కర్ ఓరియంటల్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్" ప్రతి, గీతాప్రెస్ వారి ప్రతి, చిత్రశాల ప్రతి, ఇత్యాదులతో పాటు నీలకంఠీయ వ్యాఖ్యతో కూడా గీతా శ్లోకాల సంఖ్య 700 గానే వివాద రహితముగా ఉన్నవి.

ఈ కారణాల వలన గీతలోని ప్రామాణిక శ్లోకాలు 700 మాత్రమే యనీ, భీష్మ పర్వము 43వ అధ్యాయములో అదనముగా వచ్చిన 45 శ్లోకాల మానము గురించి వున్న ఐదు శ్లోకములు తరువాతి కాలములలో వచ్చిన చేర్పుకూర్పులే కావచ్చునని ఎందరో విద్వాంసులు అభిప్రాయపడినారు.

గీతామాహాత్మ్యములోని పైన ఉదహరించిన ఐదు మాన శ్లోకాలు కలకత్తా ప్రతిలోగానీ భండార్కర్ ప్రాచ్య గ్రంథ పరిశోధనా సంస్థ (బోరి) (భండార్కర్ ఒరియంటల్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్) వారి ప్రతిలోగానీ కనిపించడం లేదు. కేవలం పూణె మరియు మద్రాసు ప్రతులలో మాత్రమే అవి ఉన్నందున పై నిర్ధారణలకు బలము చేకూరుచున్నది.

ఎన్నెన్నో పరిశోధనలు జరిపిన తరువాత వెలువడి ఎందరెందరి చేతనో ఆమోదింపబడిన 'బోరీ' ప్రతిలో ఈ ఐదు శ్లోకాలకు చోటు లేకపోవుట మరియు నీలకంఠ చతుర్ధరుడు ఎంతగానో శ్రమించి పరిశోధించి కూర్చిన నీలకంఠ వ్యాఖ్య ఆధారముగా వెలువడిన పూణే ప్రతిలో వీటికి చోటు దక్కటమూ, ఈ రెండు ప్రతులూ సమానముగా జనామోదము కలిగియుండటమూ మొదలైన కారణాల వల్ల ఈ వివాదము ఇంతటితో అంతము అయ్యేది కాదు.

కావున మనమిప్పుడు శ్రీ ఆదిశంకరాచార్యుల వారి ప్రామాణికముతో పాటు వ్యాస భారతములోని మానశ్లోకాలను, ఒకవైపూ – మరియు (బోరి) (భండార్కర్ ఒరియంటల్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్) మరియు నీలకంఠ వారి ప్రతిని కూడుకుని మరొకవైపు ఉంచుదాము. ఈ రెండు అవస్థలు కూడా సమానముగా తూగుచున్నప్పటికీ 745 శ్లోకాల పాఠానికన్నా 700 శ్లోకాల పాఠానికే ఎక్కువ మొగ్గు చూపుచున్నది.

ఈ లేఖకుని గురుదేవులైన శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు వారి సుప్రసిద్ధమైన మరియు ప్రేరణాత్మకమైన రచన గీతామకరందం (1963)లో ఇలా వ్రాసియున్నారు. "మహాభారతములోని గీతలో 745 శ్లోకాలు ఉండినట్టు చెప్పబడుచున్ననూ, ప్రస్తుతము 700 శ్లోకాలు మాత్రమే లభ్యమగుచున్నవి. గీత అ–XIII–1 లోని ఒక శ్లోకము ఇలా చెప్పుచున్నది.

**అర్జున ఉవాచ :**
**శ్లో॥ ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞమేవ చ ।**
**ఏతద్ వేదితుమిచ్ఛామి జ్ఞానం జ్ఞేయం చ కేశవ ॥**

**వ. భక్తి మార్గము నెరిగిన పార్థుడు పరమాత్మునితో ఇట్లనియె :**
***ప్రకృతి యేది పురుషుండు నెవరు ?***
***క్షేత్రంబది యేది క్షేత్రజ్ఞు డెవరు ?***
***మరి జ్ఞానంబది యేది జ్ఞేయంబు నేది ?***
***కేశవ ! అదియంత వినగోరుచున్నాను నిపుడు***

పై శ్లోకము మహాభారతములోని కొన్ని ప్రతులలో ఉన్నది. దీనిని సైతము కలుపుకొన్నచో శ్లోకాల సంఖ్య 701కి చేరుచున్నది. మిగతా 44 శ్లోకాలను గురించి పరిశోధించినవారు చాలా అరుదుగా ఉన్నారు. రాజస్థాన్ కథియావార్ ప్రాంత పండితులు కొందరు శ్రీమద్భగవద్గీత యొక్క తాళపత్ర గ్రంథాల ప్రతులనూ, అలాగే 755 శ్లోకాలు గల ఒక భూర్జపత్రాల వ్రాతప్రతిని (భోజపత్రి)ని శోధించియున్నారని తెలియవచ్చుచున్నది. ఐతే ఈ 755 శ్లోకాల సంఖ్య కూడా మహాభారతములోని సంఖ్యకు పోలికలేకయున్నది. ఏది ఎట్లున్ననూ మహాభారతములోని అదనపు 44 శ్లోకాలు కాలగర్భములో కలిసిపోయినవి.

ఐతే ఈ విషయముపైన పండితులు ఎన్నో పరిశోధనలు చేయవలసిన అవసరము ఉన్నది.

గురువుల గారి గీతామకరందం (1963)లో శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాముల వారు ఈ లేఖకుని యొక్క చేతనను జాగృతంచేసి, అతని ఆధ్యాత్మిక జీవనంలోనూ, పరిజ్ఞానంలోనూ గీతామకరందం ద్వారా పూర్తిగా మార్పు తెచ్చినందులకు

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారికి ఎంతగానో అతను ఋణపడియున్నాడు.

మరుగైపోయిన 44 (45) శ్లోకాలను శోధించాలనే గురువు గారి ఆదేశం రచయిత మనస్సులో 1983 సంవత్సరం నుండి స్పందించుచున్నది.

మొదట మనం ఈ మరుగుపడిన శ్లోకాలు ఎవరెవరివి ? ఎన్నెన్ని ? అనే విషయం పరిశీలిద్దాము.

| | 700 శ్లోకములు | 745 శ్లోకములు | హెచ్చు తగ్గులు |
|---|---|---|---|
| 1. ధృతరాష్ట్రుడు | 1 | 1 | - |
| 2. సంజయుడు | 41 | 67 | +26 |
| 3. అర్జునుడు | 84 | 57 | -27 |
| 4. శ్రీకృష్ణుడు | 574 | 620 | +46 |
| **మొత్తం** | **700** | **745** | **+45** |

ధృతరాష్ట్రుని ఒకే ఒక శ్లోకం రెండు పాఠాలలోనూ ఉన్నందున ఎలాంటి వివాదం లేదు.

సంజయుని మరియు అర్జునుని శ్లోకాలు 700 శ్లోకాల పాఠంలో వెరసి 41+84 అనగా 125 మరియు మహాభారత పాఠంలో 67+57=124. ఈ రెండు మొత్తాలు దాదాపు సమానముగానే ఉన్నవి. (ఒక శ్లోక భేదము కలదు). కాబట్టి వీటి పరిష్కారం సులభంగానే చేయవచ్చును. అయితే శ్రీకృష్ణుని శ్లోకాలలోని వ్యత్యాసం 620-574=46 వరకు ఉన్నది. కాబట్టి అర్జునుని మరియు సంజయుని రెండు మొత్తాలను పరిగణించి చూస్తే శ్రీకృష్ణుని శ్లోకాలే 45 వరకు మరుగైపోయినట్టు స్పష్టమౌతున్నది. ఇప్పుడు వీటిని మనము గుర్తింపవలసియున్నది.

సంజయుని శ్లోకాలు ప్రామాణిక పాఠంలో 41 గానూ మరియు మహాభారత పాఠంలో 67 గానూ అనగా వ్యత్యాసం 26 వరకు ఉన్నవి. అదే విధంగా రెండు పాఠాలలోని అర్జునుని శ్లోకాల వ్యత్యాసం (84-57=27 అనగా 27 శ్లోకాలు అధికంగా ఉన్నవి.) దీని నుండి 26 శ్లోకాలను సంజయుని శ్లోకాలను తీసివేస్తే అర్జునునికి ఒక శ్లోకం అధికంగా మిగిలింది.

ఇంకొక వైపు శ్రీకృష్ణుని శ్లోకాల సంఖ్యలో **620-574** అనగా 26 శ్లోకాలు అదనంగా చేరవలసియున్నది. దీనిలో అర్జునుని శ్లోకాలలో మిగిలిన ఒక్క శ్లోకాన్ని శ్రీకృష్ణుని శ్లోకాలకు చేర్చితే ఇంకా 45 శ్లోకాలను శోధింపవలసియున్నది. కాబట్టి ఇప్పుడు 700 లకు మించిన శ్లోకాలు గల ప్రతులను అన్వేషింపవలసిన అగత్యం ఉన్నది.

ఐతే ఈ శోధనలకు ముందుగా, మహాభారత కావ్యానికే మూడు భిన్న పాఠాలు ఉన్నవన్న విషయం గుర్తుంచుకోవాలి. అవి 8,800 శ్లోకాలు గల 'జయకావ్యము' (వ్యాసమహర్షి), 24,000 శ్లోకాలు గల భారతము (వైశంపాయనుడు) మరియు ఒక లక్ష శ్లోకాలతో ప్రస్తుతం ప్రాచుర్యంలో ఉన్న మహాభారతం (ఉగ్రశ్రవస, శౌతి, లౌమహర్షణి).

కాబట్టి ఈ సనాతనమైన జయ మరియు భారతాలలోని గీతలలో తక్కువ సంఖ్యలు గల శ్లోకాలు ఉండియుండుట బహుశః సాధ్యమైయుండును. ఈ విషయాన్ని గుర్తుంచుకొన్న తరువాతనే మనము 745 శ్లోకాల గీత ప్రతులను అన్వేషించుటకు పూనుకోవాలి.

అట్లు పూనుకొని గోండాల్ భువనేశ్వరీ పీఠములో, (గుజరాత్) జామ్‌నగర్ ఆయుర్వేద విశ్వవిద్యాలయములో శోధించగా లభించిన భోజపత్రముల (40 పుటల)లో 756 అదనపు శ్లోకములు దొరికినాయి. వాటి నుండి పరిశోధించి 11 శ్లోకములు వేరుచేయగా 745 శ్లోకములు లభించినాయి. (ఎదుటి పేజీ చూడండి.)

పరిశోధించిన వివరములు, శ్రీ సమగ్ర భగవద్గీత వివరములు, SRI SAMAGRA BHAGAVAD GITA (AMA) లో చూడగలరు. 745 శ్లోకముల సమగ్ర భగవద్గీత ముందరి పేజీలలో చూడగలరు.

## శ్రీమద్భగవద్గీత - అధ్యాయములు మరియు 700 శ్లోకముల సంఖ్య

| అ. సంఖ్య | అధ్యాయము పేరు | శ్లోక సంఖ్య | ధృతరాష్ట్రుడు | సంజయుడు | అర్జునుడు | శ్రీకృష్ణుడు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| I. | అర్జున విషాద యోగము | 47 | 1 | 25 | 21 | - | 47 |
| II. | సాంఖ్య యోగము | 72 | - | 3 | 6 | 63 | 72 |
| III. | కర్మ యోగము | 43 | - | - | 3 | 40 | 43 |
| IV. | జ్ఞాన యోగము | 42 | - | - | 1 | 41 | 42 |
| V. | కర్మసన్యాస యోగము | 29 | - | - | 1 | 28 | 29 |
| VI. | ఆత్మసంయమ యోగము | 47 | - | - | 5 | 42 | 47 |
| VII. | విజ్ఞాన యోగము | 30 | - | - | - | 30 | 30 |
| VIII. | అక్షరపరబ్రహ్మ యోగము | 28 | - | - | 2 | 26 | 28 |
| IX. | రాజవిద్యారాజగుహ్య యోగము | 34 | - | - | - | 34 | 34 |
| X. | విభూతి యోగము | 42 | - | - | 7 | 35 | 42 |
| XI. | విశ్వరూపదర్శన యోగము | 55 | - | 8 | 33 | 14 | 55 |
| XII. | భక్తి యోగము | 20 | - | - | 1 | 19 | 20 |
| XIII. | క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ యోగము | 34 | - | - | - | 34 | 34 |
| XIV. | గుణత్రయ విభాగ యోగము | 27 | - | - | 1 | 26 | 27 |
| XV. | పురుషోత్తమప్రాప్తి యోగము | 20 | - | - | - | 20 | 20 |
| XVI. | దైవాసుర సంపద్విభాగ యోగము | 24 | - | - | - | 24 | 24 |
| XVII. | శ్రద్ధాత్రయ విభాగ యోగము | 28 | - | - | 1 | 27 | 28 |
| XVIII. | మోక్షసన్యాస యోగము | 78 | - | 5 | 2 | 71 | 78 |
| | **మొత్తము** | **700** | **1** | **41** | **84** | **574** | **700** |

**భోజపత్రి గీత - 46 అధిక శ్లోకములు -1 = 45**

**I** - 1 (ఒక శ్లోకము తగ్గినది – వ్యవస్థ మాత్రమే), **II** - 11, 50, 73, 74, 75, 77, 78, 79 (8), **III** - 37, 38, 39, 40, 45, 46, 47 (7), **IV** - 24, 33 (2), **V** - 18 (1), **VI** - 29, 30, 32, 34 (4), **VII** - 24 (1), **VIII** - 9, 13, 14, 15, 16, 17, 18, 19, 22, 23, 24, 33 (12), **IX** - 7, 31, 32 (3), **XI** - 32 (1), **XIII** - 1 (1), **XV** - 5, 7, 18, 19 (4), **XVIII** - 63, 64, 75 (3) = 46 - 1 = 45.

# శ్రీ భోజపత్రి భగవద్గీత



**ధన్యవాదములు**

**ఆచార్య శ్రీ ఘన్‌శ్యామ్ జీ మహారాజ్ వారికి మరియు శ్రీ భువనేశ్వరీ పీఠము మరియు భువనేశ్వరీ ఔషధాలయము గోండాల్ వారి సభ్యులందరికీ, భోజపత్రుల గురించి, అన్నీ భోజపత్రి గీతల గురించి, సహాయము, సహకారము, సమాచారము, స్నేహ, సంతోష పూర్వకముగా అందించినందులకు గౌరవ పూర్వక హార్దిక ధన్యవాదములు.**

ॐ
నమః

ॐ
నమః

I-1

I-1



I-18

I-18

భోజపత్రపుట - 39/40




భో.గీ. XVIII-49 to 68




ఈ పత్రము యొక్క క్రింది భాగమును నిశిత పరీక్ష చేయగా ఇక్కడ ఈ 18వ అధ్యాయము యొక్క చివరి శ్లోకము 80 అని చూడవచ్చును. కొన్ని అదనపు వాక్యములు (గమనిక) ఉండవచ్చును. "లిఖీతం" అనే శబ్దము కనిపించుచున్నది. ఈ వాక్యములు సాధారణ సిరా (Ink) తో వ్రాయబడినవి కనుక సులువుగా కనబడుట లేదు. భోజపత్రి అక్షరములు, విశిష్ట సిరాతో వ్రాయబడిన పైన శ్లోకములు నిలిచి ఉన్నవి. ఈ గమనిక (దిగువ) అక్షరములు స్పష్టముగా నిలువలేదు.

# శ్రీ భోజపత్రి ఆధారిత శ్రీ సమగ్ర శ్రీమదాంధ్ర భగవద్గీత

**ఓం (శ్రీ మహాభారత మాన 745 శ్లోకముల భగవద్గీత) ఓం**

**శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః**
**శ్రీ సద్గురు పరమాత్మనే నమః - సర్వమహర్షిభ్యో నమః**

## శ్రీ సమగ్ర భగవద్గీత

**అథ ప్రథమో ఽ ధ్యాయః**
**అర్జున విషాదయోగః**

**ధృతరాష్ట్ర ఉవాచ :**

1(1) ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః ।
మామకాః పాణ్డవాశ్చైవ కిమకుర్వత సంజయ ! ॥

**సంజయ ఉవాచ :**

2(2) దృష్ట్వాతు పాణ్డవానీకం వ్యూఢం దుర్యోధనస్తదా ।
ఆచార్యముపసంగమ్య రాజా వచనమబ్రవీత్ ॥

3(3) పశ్యైతాం పాణ్డుపుత్రాణా మాచార్య మహతీం చమూమ్ ।
వ్యూఢాం ద్రుపదపుత్రేణ తవ శిష్యేణ ధీమతా ॥

4(4) అత్ర శూరా మహేష్వాసా భీమార్జునసమా యుధి ।
యుయుధానో విరాటశ్చ ద్రుపదశ్చ మహారథః ॥

5(5) ధృష్టకేతు శ్చేకితానః కాశీరాజశ్చ వీర్యవాన్ ।
పురుజిత్కున్తిభోజశ్చ శైబ్యశ్చ నరపుంగవః ॥

6(6) యుధామన్యుశ్చ విక్రాన్త ఉత్తమౌజాశ్చ వీర్యవాన్ ।
సౌభద్రో ద్రౌపదేయాశ్చ సర్వ ఏవ మహారథాః ॥

7(7) అస్మాకం తు విశిష్టా యే తాన్నిబోధ ద్విజోత్తమ ।
నాయకా మమ సైన్యస్య సంజ్ఞార్థం తాన్ బ్రవీమితే ॥

8(8) భవాన్ భీష్మశ్చ కర్ణశ్చ కృపశ్చ సమితింజయః ।
అశ్వత్థామా వికర్ణశ్చ సౌమదత్తి స్తథైవ చ ॥

**శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః**
**శ్రీ సద్గురు పరమాత్మనే నమః - సర్వమహర్షిభ్యో నమః**

## శ్రీ సమగ్ర భగవద్గీత

**అథ ప్రథమో ఽ ధ్యాయః**
**అర్జున విషాద యోగము**

**ధృతరాష్ట్రుండిట్లనియె :**

1(1) ధర్మక్షేత్రము కురుక్షేత్రమ్ము నందు
పోరు కోరి యెదురున్న వారు
నావారు మరియు పాండవులు చేరి
ఏమి చేసిరి ? సంజయా ! చెప్పవోయి !

**సంజయుండిట్లనియె :**

2(2) పగవారు పన్నిన వ్యూహంబు చూచె
పాండవుల బలరిపుడు దుర్యోధనుండు
అన్ని వ్యూహముల వేత్త నాచార్యు చేరి
రాజిట్లనియె రణరంగంబునందు

3(3) పరికించితే మీరు పాండవుల తీరు
ద్రుపద పుత్రుడు వాడు పథకంబు వేసె
మీదు శిష్యుడతడు మీరి బుద్ధిశాలి
మహా సైన్యాధిపతి మంచి శక్తి శాలి

4(4) భీమార్జున సమానులైన వీరు
అందరును అతి వీరులైన వారు
యుయుధాన విరాటులను గూడు
ద్రుపదుండు మహారథిని చూడు

5(5) చేకితాన ధృష్టకేతు లదిగొ
కుంతిభోజ పురుజిత్తు లిదిగొ
వీర వరుడు కాశీ ప్రభుడు నదిగొ
నర వరుడు శైబ్యుండు నిదిగొ

6(6) యుధామన్యుడు శూరుడిచట
ఉత్తమౌజుడు వీరుడచట
అభిమన్యుడు ద్రౌపదేయులును గూడ
వీరందరు మహారథులు చూడ

7(7) వారి వీరులు చేరి యట్టులుండ
మరి మన వీరులు మనకునండ
ఎవరు వారు మన సైన్యంబు నిండ
గురు సత్తమ విను చుండ ప్రచండ

8(8) తమరు భీష్ముడు కర్ణుండు గూడ
అశ్వత్థామ వికర్ణుండు జూడ
కృపుడు రణవిజయుండు నీడ
భూరిశ్రవుండు నజేయుండు నాడ

9(9) అన్యే చ బహవశ్శూరా మదర్థే త్యక్తజీవితాః ।
నానాశస్త్ర ప్రహరణా స్సర్వే యుద్ధవిశారదాః ॥

9(9) ఇంక నెందరొ వీరులైన వారు
నా కోసము త్యక్త జీవులైన వారు
అత్యనేక శస్త్ర కోవిదులు వారు
రణ ప్రవీణులందరు వీరు వారు

10(10) అపర్యాప్తం తదస్మాకం బలం భీష్మాభిరక్షితమ్ ।
పర్యాప్తం త్విదమేతేషాం బలం భీమాభిరక్షితమ్ ॥

10(10) అపరిమితము నరి భయంకరంబు
మన బలము భీష్మాభిరక్షితంబు
పరిమితమ్ము శూరాలవాలంబు
వారి బలము భీమాభిరక్షితంబు

11(11) అయనేషుచ సర్వేషు యథాభాగమవస్థితాః ।
భీష్మ మేవాభిరక్షన్తు భవన్తస్సర్వ ఏవ హి ॥

11(11) వైరిగణమ్ముల చాలద్రుంచుచున్
వ్యూహ ప్రకారముగనె బోరాడుచున్
కావుచుండుడీ కను రెప్పల వలెన్
సేనాని భీష్మునిన్ రణభీష్మునిన్

12(12) తస్య సంజనయన్ హర్షం కురువృద్ధః పితామహః ।
సింహనాదం వినద్యోచ్చై శ్శంఖం దధ్మౌ ప్రతాపవాన్ ॥

12(12) వారలిద్దర జూచి కురు వృద్ధుడపుడు
శంఖంబు నూదె సింహంబు రీతి
తన పౌత్రుండు మరి దాను హర్షించ
తన వారలందరు తన్ను పొగడంగ

13(13) తతశ్శంఖాశ్చ భేర్యశ్చ పణవానకగోముఖాః ।
సహసైవాభ్యహన్యన్త స శబ్దస్తుములోఽ భవత్ ॥

13(13) శంఖారావము విని కౌరవుల్
చేసిరి యనేక యుద్ధారావముల్
మ్రోగించిరి తప్పెటభేరులన్
యూదిరి కొమ్ముల బూర లంతటన్

14(14) తతశ్శ్వేతైర్హయైర్యుక్తే మహతి స్యన్దనే స్థితౌ ।
మాధవః పాణ్డవశ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః ॥

14(14) మాధవుండు మరియు పాండవుండు
శ్వేతాశ్వములు యుక్తమైన రథమునందు
చేరి సారథి రథిక వరుడు నరుడు
దివ్య శంఖ నాదముల్ జేసిరంత

15(15) పాఞ్చజన్యం హృషీకేశో దేవదత్తం ధనంజయః ! ।
పౌండ్రం దధ్మౌ మహాశంఖం భీమకర్మా వృకోదరః ॥

15(15) హృషీకేశుడు పాంచజన్యంబు
ధనంజయుడు దా దేవదత్తంబు
వృకోదరుడు యా మహాశంఖంబు
పౌండ్రమును చేరి పూరించిరపుడు

16(16) అనన్త విజయం రాజా కున్తీపుత్రో యుధిష్ఠిరః ! ।
నకులః సహదేవశ్చ సుఘోషమణిపుష్పకౌ ॥

16(16) అనంత విజయంబు దానూదె
ధర్మజుండు రాజు పెద్దవారు
సుఘోష మణిపుష్పకముల
నకుల సహదేవులు చిన్నవారు

17(17) కాశ్యశ్చ పరమేష్వాసశ్శిఖణ్డీ చ మహారథః ।
ధృష్టద్యుమ్నో విరాటశ్చ సాత్యకిశ్చాపరాజితః ॥

17(17) ధనుర్ధరుడు కాశీరాజు దండి
శిఖండి మహారథియు మొండి
ధృష్టద్యుమ్న విరాటులు వెండి
సాత్యకి యపరాజితుడు నిండి

18(18) ద్రుపదో ద్రౌపదేయాశ్చ సర్వశః పృథివీపతే ।
సౌభద్రశ్చ మహాబాహుశ్శంఖాన్ దధ్ముః పృథక్ పృథక్ ॥

18(18) ద్రుపద ద్రౌపదేయులు యూది చాల
నృప నరోత్తములు చేసి గోల
మహాబాహు సౌభద్రుడు వేసి యీల
వారు ఘోషించిరి మరల మరల

19(19) స ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్ ।
నభశ్చ పృథివీం చైవ తుములో వ్యనునాదయన్ ॥

19(19) ఆ శంఖ ధ్వని వినియోంతయున్
పృథివీనభంబులు నిండుచున్
మరి మ్రోతయై మారు మ్రోతయై
మ్రోసె కౌరవుల్ దద్దరిల్లగన్

20(20) అథ వ్యవస్థితాన్ దృష్ట్వా ధార్తరాష్ట్రాన్ కపిధ్వజః ।
ప్రవృత్తే శస్త్రసమ్పాతే ధనురుద్యమ్య పాణ్డవః ॥

20(20) అట్లు యుద్ధ సన్నద్ధులైన యట్టి
అంత వాహినుల దా పార చూచి
నతడు పార్థుడు కపిధ్వజుడు
యెత్తి గాండీవము చేతబూని

21(21) హృషీకేశం తదా వాక్యమిదమాహ మహీపతే ।
సేనయోరుభయోర్మధ్యే రథం స్థాపయ మేఽచ్యుత ॥

21(21) హృశీకేశుని వైపు దాను చూచి
యిట్టులనియెనపుడు సవ్యసాచి
రెండు సైన్యముల నడుమ నాపి
రథోత్తమము నట యుంచు నిలిపి

22(22) యావదేతాన్నిరీక్షేఽహం యోద్ధుకామానవస్థితాన్ ।
కైర్మయా సహ యోద్ధవ్యమస్మిన్ రణసముద్యమే ॥

22(22) ఎవరితోడ నేను పోరాడ వలయు
ఎవరు నాతోడ పోరాడగలరు
ఎవరు పోరున సరియైనవారు
యా వారినందర నే చూడదలతు

23(23) యోత్స్యమానానవేక్షేఽహం య ఏతేఽత్ర సమాగతాః ।
ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధేర్యుద్ధే ప్రియచికీర్షవః ॥

23(23) దుర్మార్గుడైన ధుర్యోధనుండు
సరివాడని తలచి యున్నట్టి
పోరుయందతని చేరి యున్నట్టి
వారలందరనే చూడ దలతు

24(24) ఏవముక్తో హృషీకేశో గుడాకేశేన భారత ।
సేనయోరుభయోర్మధ్యే స్థాపయిత్వా రథోత్తమమ్ ॥

24(24) గుడాకేశుడిట్లు చెప్పగ
హృశీకేశుడు తానంతట
రెండు సేనల మధ్యన
రథరాజము నాపెను

25(25) భీష్మ ద్రోణప్రముఖతస్సర్వేషాం చ మహీక్షితాం ।
ఉవాచ పార్థ పశ్యైతాన్ సమవేతాన్ కురూనితి ॥

25(25) భీష్మ ద్రోణ ప్రముఖుల
సర్వ వీర యోధానుల
ఎదుర నిలిపి చెప్పెను
ఈ కురు వీరుల చూడము

***26(26) తత్రాపశ్యత్స్థితాన్ పార్థః పితౄనథ పితామహాన్* ।***
***ఆచార్యాన్ మాతులాన్ భ్రాతౄన్ పుత్రాన్ పౌత్రాన్ సఖీంస్తథా ॥***
***(27) శ్వశురాన్ సుహృదశ్చైవ సేనయోరుభయోరపి ।***
*(*ప్రస్తుత భగవద్గీత శ్లోక పాదములు కొత్త వ్యవస్థ)*

***26(26) ప్రతిబింబముల వలె జూచెన్***
***పార్థుండు పిత్రుల పితామహుల***
***ఆచార్యుల మామల భ్రాత్రులన్***
***పుత్రుల పౌత్రుల సఖులనంతటన్***
***26(27) శ్వశురులన్ సరి సహృదయులన్***
***అందరి తనవారి దరివారలన్***

27(27) తాన్సమీక్ష్య స కౌన్తేయస్సర్వాన్ బన్ధూనవస్థితాన్ ।
(28) కృపయా పరయాఽఽవిష్టో విషీదన్నిదమబ్రవీత్ ॥

27(27) ఉభయ సేనల నిండు వారలన్
తాను సమీక్షించె దగు బంధులన్
27(28) ఆ బంధులన్ జూచి యర్జునుండు యంత
యరయ దయ దుఃఖముల్ నిండి చెప్పె

28(28) దృష్ట్వేమం స్వజనం కృష్ణ యుయుత్సుం సముపస్థితమ్ ।
(29) సీదన్తి మమ గాత్రాణి ముఖం చ పరిశుష్యతి ॥

28(28) పోరుకై చేరిన వీరి స్వజనులైన వారి
స్వసంబంధులన్ నిందు నే చూడ కృష్ణ
28(29) అవయవంబులు నావి శిథిలమాయె
ముఖము పూర్తిగ నాది యెండిపోయె

29(29) వేపథుశ్చ శరీరే మే రోమహర్షశ్చ జాయతే ।
(30) గాణ్డీవం స్రంసతే హస్తాత్త్వక్చైవ పరిదహ్యతే ॥

29(29) శరీరము పట్టుదప్పి వణుక జొచ్చె
దేహమంతయును గగుర్పాటు గలిగె
29(30) చర్మమంతయు మండి పోవు చుండె
గాండీవమది జారిపోవు చుండె

30(30) న చ శక్నోమ్యవస్థాతుం భ్రమతీవ చ మే మనః ।
(31) నిమిత్తాని చ పశ్యామి విపరీతాని కేశవ ॥

30(30) శరము నెక్కుపెట్టు ప్రశ్నయే లేదు
మనసు తిరుగుచుండె నిలువలేను
30(31) అశుభ సూచకముల్ దోచె
అనుమానంబు లుప్పతిల్లె

31(31) న చ శ్రేయోఽనుపశ్యామి హత్వా స్వజనమాహవే ।
(32) న కాంక్షే విజయం కృష్ణ న చ రాజ్యం సుఖాని చ ॥

31(31) రణమునందు స్వజన ఘాతకంబు
అరయ లాభ హీనంబు నిజము
32(32) కాంక్ష లేదు కృష్ణ రణ విజయమందు
కాంక్ష లేదు కృష్ణ రాజ్య సుఖమునందు

32(32) కిం నో రాజ్యేన గోవిన్ద కిం భోగైర్జీవితేన వా ।
(33) యేషామర్థే కాంక్షితం నో రాజ్యం భోగాః సుఖాని చ ॥

32(32) ఎందుకీ రాజ్యము గోవింద నేను జూడ
ఎందుకీ భోగంబు మరి జీవితంబు
33(33) కాంక్షితంబు రాజ్యంబు ఎవరి కొరకు
కాంక్షితంబు సుఖ భోగములెవరి కొరకు

33(33) త ఇమేఽవస్థితా యుద్ధే ప్రాణాం స్త్యక్త్వా ధనానిచ ।
(34) ఆచార్యాః పితరః పుత్రా స్తథైవ చ పితామహాః ॥

33(33) యుద్ధ విజయంబులవి ఎవరి కొరకు
వారలందరు రణమున పోరువారు
34(34) వారలాచార్యులు పితామహులు
మామలు తండ్రులు తనయులంత

34(34) మాతులాశ్శ్వశురాః పౌత్రాస్స్యాలాస్సమ్బన్ధిన స్తథా ।
(35) ఏతాన్న హన్తుమిచ్ఛామి ఘ్నతోఽపి మధుసూదన ॥

34(34) బావలు శ్వశరులు పౌత్రులైనవారు
సర్వ స్వజనులు యాశ వదలు వారు
34(35) ఈ బాంధవులు నన్ను హతమార్చినన్
మధుసూదన ! వారింజంప నిచ్చగించ

35(35) అపి త్రైలోక్యరాజ్యస్య హేతోః కిం ను మహీకృతే ।
(36) నిహత్య ధార్తరాష్ట్రాన్నః కా ప్రీతిస్స్యా జ్జనార్దన ॥

35(35) త్రిభువనాధిపత్యంబు దొరికినన్
ఇది భూపతిత్వంబెంత చూచినన్
35(36) ఈ భూపతులన్ జంపగ వలదు
వారిన్ జంపగ మనకేమి ప్రీతి ?

***36(36)*** ***పాపమేవాశ్రయేదస్మాన్ హత్వైతానాతతాయినః*** *।
***(37)*** ***తస్మాన్నార్హా వయం హన్తుం ధార్తరాష్ట్రాన్ స్వబాన్ధవాన్ ॥***
***స్వజనం హి కథం హత్వా సుఖినస్స్యామ మాధవ ।***

***36(36)*** ***ఆతతాయిలైనన్ వారిని జంపిన***
***అతి పాపమే గద తుది జనార్దన***
***36(37)*** ***మనవారినందర మనమెట్లు జంపుట***
***మనవారి జంపిన మనకెట్లు సుఖము***
***మనవారి తోడన మనుటయే సహజము***
***మాన్యుల తోడన మనకేమి రణము ?***

37(38) యద్యప్యేతే న పశ్యన్తి లోభోపహతచేతసః ।
కులక్షయకృతం దోషం మిత్రద్రోహే చ పాతకమ్ ॥

37(38) తెలియలేరు యా విమూఢులున్
మిత్రద్రోహము జేయు పాపమున్
కులక్షయము చేయు దోషమున్
లోభోపహత చేతసులు కౌరవుల్

38(39) కథం న జ్ఞేయమస్మాభిః పాపాదస్మాన్నివర్తితుమ్ ।
కులక్షయకృతం దోషం ప్రపశ్యద్భిర్జనార్దన ॥

38(39) మనమెందుకట్లు తెలియవలదు ?
మనమీ పాపము నుండి మరలవలెను
జనార్దన తెలిసి చేయుట భావ్యమ్ముగాదు
సంగ్రామము సరిగాదు కులక్షయము గాక

39(40) కులక్షయే ప్రణశ్యన్తి కులధర్మాస్సనాతనాః ।
ధర్మే నష్టే కులం కృత్స్నమధర్మోఽభిభవత్యుత ॥

39(40) కులక్షయము వలన
కులపు ధర్మంబు గూలు
నెపుడు ధర్మంబు గూలు
నధర్మము చాలమీరు

40(41) అధర్మాభిభవాత్కృష్ణ ప్రదుష్యన్తి కులస్త్రియః ।
స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః ॥

40(41) అధర్మము చెడుపు జేయును
మానవత్వము చెడిపోవును
మానవత్వము చెడిన వెంటనే
వంశనాశము యది తప్పదు

41(42) సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ ।
పతన్తి పితరో హ్యేషాంలుప్తపిణ్డోదక క్రియాః ॥

41(42) వంశనాశము నరకము
నరకము చెడిన మనిషికి
మనిషి తండ్రికి తాతకు
వంశమంతకు నరకము

42(43) దోషై రేతైః కులఘ్నానాం వర్ణసంకరకారకైః ।
ఉత్సాద్యన్తే జాతిధర్మాః కులధర్మాశ్చ శాశ్వతాః ॥

42(43) చెడిన మనుష్యుని మాటాడు విధము
ధర్మమునకు గొడ్డలిపెట్టులే నిజము
చెడిన మనుష్యుని యాతతాయితనము
ధర్మమునకు రంపపు కోతయే నిజము

43(44) ఉత్సన్నకులధర్మాణాం మనుష్యాణాం జనార్దన ।
నరకేఽనియతంవాసో[1] భవతీత్యనుశుశ్రుమ ॥

43(44) ధర్మమది చూడ ముఖ్యము
ధర్మమది చేయ భాగ్యము
ధర్మమది చాల దివ్యము
ధర్మమది లేక నరకము

44(45) అహో బత మహత్పాపం కర్తుం వ్యవసితా వయమ్ ।
యద్రాజ్యసుఖలోభేన హన్తుం స్వజనముద్యతాః ॥

44(45) రాజ్యకాంక్ష వలన మనము
రాజుల హతమార్చబూని
పాపముల నవిచేయ దలచి
స్వజనుల చంపెద మెంత సిగ్గు సిగ్గు

45(46) యది మామప్రతీకార మశస్త్రం శస్త్రపాణయః ।
ధార్తరాష్ట్రా రణేహన్యుస్తన్మే క్షేమతరం భవేత్ ॥

45(46) నేను యస్త్రములు చేయి వీడ
బూని శస్త్రములు వారు చేత
నన్ను చంపిన నదియె మేలు
నన్ను చంపిన నదియె చాలు

46(47) ఏవముక్త్వార్జునస్సంఖ్యే రథోపస్థ ఉపావిశత్** ।
విసృజ్య సశరం చాపం శోకసంవిగ్నమానసః ॥
(**26,36 శ్లోకములు మూడ్మూడు పదములు కలవి కనుక మొదటి అధ్యాయంలో 46 శ్లోకములు కలవు. ప్రస్తుత శ్రీమద్భగవద్గీతాలో 47 శ్లోకములు కలవు.)

46(47) ఈ రీతిగా చెప్పి యర్జునుండు
యా రణరంగమందు రథము నందు
అస్త్ర శస్త్రముల నరయ ద్రోసి
మరి కూలె శోక సంవిగ్న మానసుండు

ఓం తత్సత్
ఇతి 'శ్రీమద్భగవద్గీతా'సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
"అర్జునవిషాదయోగో"నామ ప్రథమో ఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతిపాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబుననగు శ్రీ సమగ్ర భగవద్గీత యందు మమత్వము వలన మనుజునకు కలుగు మానసిక సంతాపమును, దాని వలన యగు వ్యధ, దుఃఖము మరియు విషాదమును, మోహము నందు మునిగియున్న మనుజుని ప్రవర్తనమును, ఒత్తిడియందు నరుడు స్వకర్మ నుండి విరమించ బూనటమును గూర్చి గల అర్జున విషాదయోగమను మొదటి అధ్యాయము సంపన్నము.

# శ్రీ సమగ్ర భగవద్గీత

**అథ ద్వితీయోఽధ్యాయః**

**సాంఖ్య యోగః**

**సంజయ ఉవాచ :**

1(1) తం తథా కృపయాఽఽవిష్టమ శ్రుపూర్ణాకులేక్షణమ్ ।
విషీదన్తమిదం వాక్యమువాచ మధుసూదనః ॥

**శ్రీ భగవానువాచ :**

2(2) కుతస్త్వా కశ్మలమిదం విషమే సముపస్థితమ్ ।
అనార్యజుష్టమస్వర్గ్యమకీర్తికరమర్జున ॥

3(3) క్లైబ్యం మాస్మగమః పార్థనైతత్త్వయ్యుపపద్యతే ।
క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరన్తప ॥

**అర్జున ఉవాచ :**

4(4) కథం భీష్మమహం సంఖ్యే ద్రోణం చ మధుసూదన ! ।
ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హావరిసూదన ॥

5(5) గురూనహత్వా హి మహానుభావాన్
శ్రేయో భోక్తుం భైక్ష్యమపీహ లోకే ।
హత్వార్థకామాంస్తు గురూనిహైవ
భుఞ్జీయ భోగాన్ రుధిరప్రదిగ్ధాన్ ॥

6(6) నచైతద్విద్మః కతరన్నో గరీయో
యద్వా జయేమ యది వా నో జయేయుః ।
యానేవ హత్వా న జిజీవిషామః
స్తేఽవస్థితాః ప్రముఖే ధార్తరాష్ట్రాః ॥

7(7) కార్పణ్యదోషోపహతస్వభావః
పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢచేతాః ।
యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే
శిష్యస్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్ ॥

8(8) న హి ప్రపశ్యామి మమాపనుద్యా
ద్యచ్ఛోక ముచ్ఛోషణ మిన్ద్రియాణామ్ ।
అవాప్య భూమావసపత్న మృద్ధం
రాజ్యం సురాణామపి చాధిపత్యమ్ ॥

# శ్రీ సమగ్ర భగవద్గీత

**ఇపుడు రెండవ అధ్యాయము**

**సాంఖ్య యోగము**

**వ. సజ్జనుండు సంజయుండిట్లనియె :-**

1(1) అశ్రుపూర్ణములైన నయనంబుల వాని
కనికరము నిండిన హృదయంబు వాని
దుఃఖంబునుప్పొంగి ముంచివేసిన వాని
నరుని జూచి యిట్లనియె నరిసూదనుండు

**వ. దుర్బలమానసునకు ధీరుండు శ్రీకృష్ణుండిట్లనియె :-**

2(2) ఎందుల నుండి వచ్చె నీ మోహంబు
నీకు నీ అతి విషమ సమయమందు
అనుచితంబు అత్యపకీర్తికరము
అతి దుఃఖరూపంబర్జునా ! వినుము

3(3) క్లైబ్యంబు మానుము నీవు నిపుడు
ఉపపద్యంబు గాదు నీకు నెపుడు
విడుము క్షుద్రము హృదయ దుర్బలత
జాగృతుడవు నీవు అగుము లెమ్ము

**వ. అన విని తనవారి మరలకని నరుండిట్లనియె :-**

4(4) గురువులు మాకుంజాల బెద్దలు
కరుణా సముద్రులు బాంధవులు
కురువృద్ధ యాచార్య ద్రోణులు
వారల జంపుట యెట్లు జెప్పుమా !

5(5) ఈ మహానుభావులన్ జంపుట కంటె
నే బిక్షాటన జేసియు బ్రదికిన నేమి
రుధిర ప్రదిగ్ధమైన ధనమది యేమి
అతి వర్జ్యంబు ద్యజ్యంబు దలంచినన్

6(6) సంగ్రామమున అజితుల్ విజితుల్
ఎవ్వరో ఏది మనకున్ సరి శ్రేయమో
దెలియన్నేరము బ్రదుకన్నేరము
మరి కురు వీరుల్లేక ఇక యుద్ధమేల

7(7) కార్పణ్య దోషముచే కాటు పడితి
ధర్మ సందేహము నందు మునిగి యుంటి
శ్రేయమెద్దియో నిశ్చయించి దోవ చూపు
శిశ్యుడను గురువరా శరణు శరణు

8(8) మహేంద్రాధిపత్యంబు మరి దొరికినన్
మహి నిశ్శేష శత్రు రాజ్యంబు దొరికినన్
తగ్గబోదు నా దుఃఖమూల యింద్రియ శోషణ
తగ్గింపు మార్గమేది దుఃఖంబు శాంతించగన్

**సంజయ ఉవాచ :**

9(9) ఏవముక్త్వా హృషీకేశం గుడాకేశః పరన్తపః ।
న యోత్స్య ఇతి గోవిన్దముక్త్వా తూష్ణీం బభూవ హ ॥

**వ. సంజయుండిట్లనియె :-**

9(9) హృషీకేశుతో యిట్టులనుచు
గుడాకేశుడు పరంతపుడు
గోవింద నేనిక పోరలేను
అని మౌనంబు దాల్చెనంత

10(10) తమువాచ హృషీకేశః ప్రహసన్నివ భారత ! ।
సేనయోరుభయోర్మధ్యే విషీదన్తమిదం వచః ॥

10(10) ఉభయ సేనల మధ్యనన్
విషాద వదనుని చూచుచున్
ప్రహాస వదనుడు కృష్ణుడున్
నయము నిట్లనెన్ భారత !

**శ్రీ భగవానువాచ :**

***11(-)*** *త్వం మానుష్యేణోపహతాంతరాత్మా* *
*విషాదమోహాభి భవాద్విసంజ్ఞః ।*
*కృపాగ్రహీతః సమవేక్ష్యబంధూన్*
*అభిప్రపన్నాన్ముఖమంతకస్య ॥* ***(అభినవగుప్త గీత II-11)***
***(సంపూర్ణ భోజపత్రి గీత II-11)***

**వ. అశోకుడంత శోక మానసున కిట్లనియె :-**

***11(-)*** ***మానుషత్వము వలన అపహతాంతరాత్ముడైనావు నీవు***
***విషాదమోహముల వలన నీ గుర్తు మరచినావోయి నీవు***
***అంతక ముఖమున బాగుగ నిలిచి యుండినట్టి వారి***
***నీ బంధువుల సమవేక్షించి కృపాళువైనావు నీవు***

12(11) అశోచ్యానన్వశోచస్త్వంప్రజ్ఞావాదాంశ్చ భాషసే ।
గతాసూనగతాసూంశ్చ నానుశోచన్తి పణ్డితాః ॥

12(11) అశోక్యమందు శోకంబు జేతువు
పైన ప్రజ్ఞా వాదనంబు జేతువు
గతాగత జనుల గూర్చి ఎపుడు
శోకింపరు పండితులైన వారు

13(12) న త్వేవాహం జాతు నాసం న త్వం నేమే జనాధిపాః ।
న చైవ న భవిష్యామస్సర్వే వయమతః పరమ్ ॥

13(12) ఇతః పూర్వము లేని వారెవరు కారు
అతః పరమందు యుండని వారు కారు
వారు వీరు మనమెప్పుడు యుండు వారు
ఇదియే సత్యము అర్జునా ! తెలిసి కొమ్ము

14(13) దేహినోఽస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా ।
తథా దేహాన్తరప్రాప్తిర్ధీర స్తత్ర న ముహ్యతి ॥

14(13) దేహికి దేహంబున నెట్లు కల్గు
బాల్య యౌవ్వన ప్రౌఢ వృద్ధాప్య తనము
అట్లె దేహాంతర ప్రాప్తియును కల్గు
మరి వీరలుండరని ధీర శోకమేల ?

15(14) మాత్రాస్పర్శాస్తు కౌన్తేయ శీతోష్ణసుఖదుఃఖదాః ।
ఆగమాపాయినోఽనిత్యా స్తాంస్తితిక్షస్వ భారత ! ॥

15(14) శబ్ద స్పర్శాది విషయ సంయోగముల్
శీతోష్ణ సుఖదుఃఖముల రీతిన్
వచ్చుచు పోవుచు నవి యుండును
అనిత్యముల్ ఓర్చుకొనవలె వానిని భారత !

16(15) యం హి న వ్యథయన్త్యేతే పురుషం పురుషర్షభ ।
సమదుఃఖసుఖం ధీరం సోఽమృతత్వాయ కల్పతే ॥

16(15) ఇహ లోక విషయములు భాధించవెవ్వాని
సుఖదుఃఖములందు నెవ్వాడు సమవర్తి
అతడు ముక్తికి యర్హుండు పురుషవర్య !
పురుషులందు యుత్తమ పురుషుడగుచు

17(16) నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః ।
ఉభయోరపి దృష్టోఽన్తస్త్వనయోస్తత్త్వదర్శిభిః ॥

17(16) సత్యమైన దానికి లేమిలేదు
సత్యము గానిచో యునికి లేదు
సత్యాసత్యముల యంతరార్థంబు
తత్త్వదర్శులకు సరి గోచరంబు

18(17) అవినాశితు తద్విద్ధి యేన సర్వమిదం తతమ్ ।
వినాశమవ్యయస్యాస్య న కశ్చిత్కర్తుమర్హతి ॥

18(17) ఇది యంత వ్యాపించి యుండునేది
యవినాశమది యని తెలిసి కొనుము
యట్టిదానికి నాశము చేయగల్గు
వాడెవ్వడు లేడెవ్వడర్హుండు గాడు

*(*ఇటాలిక్స్‌లో వున్నవి బోజపత్రములో కలవి మరియు ప్రస్తుత భగవద్గీతలో లేని శ్లోకములు.)*

19(18) అన్తవన్త ఇమే దేహా నిత్యస్యోక్తాశ్శరీరిణః ।
అనాశినోఽప్రమేయస్య తస్మాద్యుధ్యస్వ భారత ! ॥

19(18) అంతము పొందు దేహంబు నిశ్చయంబు
అనంతముగ నుండు దేహధారి నిశ్చయంబు
నిశ్చయంబుల గూర్చి దుఃఖంబు తగదు తగదు
దుఃఖంబును వీడి యుద్ధము చేయ దగును

20(19) య ఏనం వేత్తి హన్తారం యశ్చైనం మన్యతే హతమ్ ।
ఉభౌ తౌ న విజానీతో నాయం హన్తి న హన్యతే ॥
*(కఠ ఉ. I-2-19)*

20(19) అది హంత యని యను కొనును యెవడు
అది హతము యని యను కొనును యెవడు
ఇద్దరు వారును తెలియువారు కారు
అది చంపదు మరి చంప బడదు

21(20) న జాయతే మ్రియతే వా కదాచి
న్నాయం భూత్వా భవితా వా న భూయః ।
అజో నిత్యశ్శాశ్వతోఽయం పురాణో
న హన్యతే హన్యమానే శరీరే ॥
*(కఠ ఉ. I-2-18)*

21(20) అది యెపుడును జన్మించదు మరణించ బోదు
మొదలు యుండక మరల యుండునట్టిదిని కాదు
అజము నిత్యము శాశ్వతము పురాణమ్ము
శరీరము చంపబడిన నది చంపబడదు

22(21) వేదావినాశినం నిత్యం య ఏనమజమవ్యయమ్ ।
కథం స పురుషః పార్థ కం ఘాతయతి హన్తి కమ్ ॥

22(21) జనన మరణములు లేవటంచు
కన నిత్యము నిజమవ్యయంబంచు
దాని యర్థము సరిగ దెలియు వాడు
దేని జంపు మరి దా చంపునెట్లు

23(22) వాసాంసి జీర్ణాని యథా విహాయ
నవాని గృహ్ణాతి నరోఽపరాణి ।
తథా శరీరాణి విహాయ జీర్ణా
న్యన్యాని సంయాతి నవాని దేహీ ॥

23(22) జీర్ణ వస్త్రముల విడిచి నరుడు
పరములు క్రొత్తవి గ్రహించు రీతి
జీర్ణ శరీరములను వదలి వేసి
వేరు దేహములు పొందు దేహి

24(23) నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః ।
న చైనం క్లేదయన్త్యాపో న శోషయతి మారుతః ॥

24(23) దానిని శస్త్రములు ఛిందించలేవు
దాని నగ్నిశిఖలు మండి కాల్చలేవు
దాని జలము చేరియు తడుప లేదు
వీచి వాయువు గూడ యెండించ లేదు

25(24) అచ్ఛేద్యోఽయమదాహ్యోఽయమక్లేద్యోఽశోష్య ఏవచ ।
నిత్యస్సర్వగతస్థాణురచలోఽయం సనాతనః ॥

25(24) ఛేదించబడదు గాల్చబడదు
తడుపబడదు ఎండించబడదు
సర్వగతమై స్థాణువై చేరి యుండు
అచలంబు అది అతి సనాతనంబు

26(25) అవ్యక్తోఽయమచిన్త్యోఽయమవికార్యోఽయముచ్యతే ।
తస్మాదేవం విదిత్వైనం నానుశోచితుమర్హసి ॥

26(25) వ్యక్తముగాదది చింతించ నలవి కాదు
వికారములు నది నెంతయు నొందబోదు
విశదీకరముగ వినుచు తెలియు నీవు
దుఃఖంబు తగదు నర్హంబు గాదు గాదు

27(26) అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతమ్ ।
తథాపి త్వం మహాబాహో నైవం శోచితు మర్హసి ॥

27(26) ఒక వేళ నీవు దానిని యట్లు గాక
నిత్య జాతంబు నిత్యమృతంబనుచు
నీ మనసులో నింతయు దలిచితేని
యప్పుడును దుఃఖంబు నర్హంబు గాదు

28(27) జాతస్య హి ధ్రువో మృత్యుర్ధ్రువం జన్మ మృతస్య చ ।
తస్మాదపరిహార్యేఽర్థే న త్వం శోచితు మర్హసి ॥

28(27) జన్మించువాడు మరణించు ధృవము
మృతించిన వానికి జన్మంబు ధృవము
అపుడు ఈ అపరిహార్యంబు గనుము
దుఃఖంబు జేయ నర్హంబుగాదు వినుము

| | | | |
|---|---|---|---|
| 29(28) | అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత ! ।<br>అవ్యక్త నిధనాన్యేవ తత్ర కా పరిదేవనా ॥ | 29(28) | అవ్యక్తములు భూతములు ఆదియందు<br>అవి వ్యక్తములు మధ్యన దేహరూపమందు<br>అవ్యక్తమగు దేహము నిధనమైన పిదప<br>అవసరములు లేదు పరిదేవన అట్టివాని యందు |
| 30(29) | ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేన<br>మాశ్చర్యవద్వదతి తథైవచాన్యః ।<br>ఆశ్చర్యవచ్చైనమన్యశ్శృణోతి<br>శ్రుత్వాప్యేనం వేద న చైవ కశ్చిత్ ॥<br>*(కఠ ఉ. I-2-7)* | 30(29) | ఆశ్చర్యమనుచు కొండొకండు జూచుచుండు<br>ఆశ్చర్యమనుచు నింకొకడు చెప్పుచుండు<br>ఆశ్చర్యమనుచు వేరొకడు వినుచుండు<br>నిశ్చయంబుగ దానినెవడు దెలియకుండు |
| 31(30) | దేహీ నిత్యమవధ్యోఽయం దేహే సర్వస్య భారత ! ।<br>తస్మాత్సర్వాణి భూతాని న త్వం శోచితుమర్హసి ॥ | 31(30) | అది దేహి, ఆత్మ, నిత్యమై అవధ్యమై<br>సర్వ దేహముల వెల్గుచుండు<br>సర్వభూతముల గురించి నీవు<br>ఇపుడు దుఃఖింప నర్హంబు గాదు |
| 32(31) | స్వధర్మమపి చావేక్ష్య న వికమ్పితు మర్హసి ।<br>ధర్మ్యాద్ధి యుద్ధా చ్ఛ్రేయోఽన్యత్ క్షత్రియస్య న విద్యతే ॥ | 32(31) | స్వధర్మమును పరికించి జూడ<br>యుద్ధ త్యాగంబు యుక్తంబు గాదు<br>సుధర్మమైన సంగరంబు కంటె<br>శ్రేయమ్ము వేరెద్ది క్షాత్రునకు పార్థ ! |
| 33(32) | యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వారమపావృతమ్ ।<br>సుఖినః క్షత్రియాః పార్థ లభన్తే యుద్ధమీదృశమ్ ॥ | 33(32) | ఉపపన్నమైనది యదృచ్ఛముగ<br>అపావృతంబైన స్వర్గద్వారంబు<br>సుఖవంతుడైన క్షాత్రునకు గాక<br>వేరెవరికైనా నది దొరుకునా పార్థ ! |
| 34(33) | అథ చేత్త్వమిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి ।<br>తతస్స్వధర్మం కీర్తిం చ హిత్వా పాపమవాప్స్యసి ॥ | 34(33) | ఒకవేళ నీవు ధర్మంబు విడిచి<br>యుద్ధంబు జేయక ఇట్లుందు వేని<br>స్వధర్మంబు మరి కీర్తియును వీడ<br>పాపము పొందెదవు పరికింపు పార్థ ! |
| 35(34) | అకీర్తిం చాపి భూతాని కథయిష్యన్తి తేఽవ్యయామ్ ।<br>సంభావితస్య చాకీర్తి ర్మరణా దతిరిచ్యతే ॥ | 35(34) | చాల కాలమునుండు యపకీర్తి నీది<br>చెప్పుకొందురు ముందరి ప్రజలు నీ రీతి<br>మంచి మనుజునికి అపకీర్తి తగదు<br>మరణంబుతో సమము అపకీర్తి పార్థ ! |
| 36(35) | భయాద్రణాదుపరతం మంస్యన్తే త్వాం మహారథాః ।<br>యేషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవమ్ ॥ | 36(35) | నిన్ను ఘనుడనియెదు నీమహారథులు<br>రణమునుండి భయపడి పారితివటంచు<br>తక్కువగా నిను చేసి తలచుచుందురు<br>ఈ తక్కువతనమది తగదోయి పార్థ ! |
| 37(36) | అవాచ్యవాదాంశ్చ బహూన్ వదిష్యన్తి తవాహితాః ।<br>నిన్దన్తస్తవ సామర్థ్యం తతో దుఃఖతరం ను కిమ్ ॥ | 37(36) | నీకు భయమందెడి నీ వైరిగణము<br>దుర్భాషణంబుల దూషించ గలరు<br>నీ సామర్థ్యమును నిందించ గలరు<br>దాని కన్న దుఃఖంబు అది యేది పార్థ ! |
| 38(37) | హతో వా ప్రాప్స్యసే స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్ ।<br>తస్మాదుత్తిష్ఠ కౌన్తేయ యుద్ధాయ కృతనిశ్చయః ॥ | 38(37) | మరణించ నీవు స్వర్గంబు పొందెదు<br>జీవించ నీవు రాజ్యంబు చెందెదు<br>కృత నిశ్చయుడవు యుద్ధమునకు కమ్ము<br>పార్థ ! యుత్తిష్ఠుడవుచు రణమునకు రమ్ము |

39(38) సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ ।
తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాపమవాప్స్యసి ॥

39(38) సుఖ దుఃఖముల లాభనష్టముల
జయాపజయముల సమముగా చూడు
యుద్ధమునకు నీవు సిద్ధుడవుకమ్ము
రణము జేయంగతగును దోషంబు లేదు

40(39) ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాం శృణు ।
బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మబన్ధం ప్రహాస్యసి ॥

40(39) ఇంత దనుక తెలిపితిని సాంఖ్యంబు నీకు
ఇంకనిపుడు తెలిపెద బుద్ధి యోగంబు
ఏ బుద్ధి వలననే పోవు కర్మ బంధంబు
పార్థ ! వినుము వివరించి తెల్పెదను నీకు

41(40) నేహాభిక్రమనాశోఽస్తి ప్రత్యవాయో న విద్యతే ।
స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్ ॥

41(40) అభిక్రమ నాశంబులేదు యీ యోగమందు
ప్రత్యవాయంబులును లేవు యీ యోగమందు
బుద్ధియోగ ధర్మమది ఎంత కొంచమైన
మహా భయములనుండి అది కాపాడగలుగు

42(41) వ్యవసాయాత్మికా బుద్ధిరేకేహ కురునన్దన ।
బహుశాఖా హ్యనన్తాశ్చ బుద్ధయోఽవ్యవసాయినామ్ ॥

42(41) నిశ్చయాత్మకంబు ఒకటె బుద్ధి
కురునందన యీ యోగంబు నందు
నిశ్చయములేనట్టివారి బుద్ధి
వివిధములు పలు తీర్లు యొందు

43(42) యామిమాం పుష్పితాం వాచం ప్రవదన్త్యవిపశ్చితః ।
వేదవాదరతాః పార్థ నాన్యదస్తీతివాదినః ॥

43(42) పనికి మాలిన మాటలు పలుకు వారు
ఫలమిచ్చు వేద భాగము చెప్పువారు
అవిపశ్చితులు యన్నింట వాదించువారు
అర్జున ! వారి విధములు వినుము నీవు

44(43) కామాత్మానః స్వర్గపరా జన్మకర్మఫలప్రదామ్ ।
క్రియావిశేషబహులాం భోగైశ్వర్యగతిం ప్రతి ॥

44(43) కామాత్ములు స్వర్గంబును కోరుచుండు వారు
జన్మము, కర్మము దాని ఫలము కల్గించుచుండు
క్రియా విశేషములు బహుళము చేయువారు
భోగైశ్వర్యంబులకు యత్నించువారు వారు

45(44) భోగైశ్వర్య ప్రసక్తానాం తయాఽపహృతచేతసామ్ ।
వ్యవసాయాత్మికా బుద్ధిస్సమాధౌ న విధీయతే ॥

45(44) భోగైశ్వర్యముల యందు ఆశ కలుగు వారు
దాని చేత అపహృతంబైన మనసు వారు
వ్యవసాయాత్మకమైన బుద్ధిని సమాధి యందు
కేంద్రీకరించలేరు అవిపశ్చితులు వారు

46(45) త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున ।
నిర్ద్వన్ద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్ ॥

46(45) వేదంబుల్ గొంత త్రైగుణ్య విషయముల గూర్చి చెప్పెన్
త్రిగుణంబులన్ వదలి ద్వంధములన్ వీడ వలయున్
నిత్యసత్వస్థుడవు నీవై నరయ వెలయ వలయున్
యోగ క్షేమముల యందు యాసక్తి వదలుచు నర్జునా

47(46) యావానర్థ ఉదపానే సర్వతస్సంప్లుతోదకే ।
తావాన్సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః ॥

47(46) లోతు బావిలోని నీటి యర్థమెంత
నదిని దేట నీరు నిండి పారుచుండ
వేదంబులలోన గల్గు యర్థ మంత
విదుదు బ్రహ్మజ్ఞాని చెంత యుండ

48(47) కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన ।
మా కర్మఫలహేతుర్భూర్మాతే సఙ్గోఽస్త్వకర్మణి ॥

48(47) కర్మయందే అధికారంబు గలదు నీకు
కర్మ ఫలము లందెప్పుడును లేదు
కర్మ ఫలహేతువై నీవుండ వలదు
ధీర ! వలదాసక్తి నీకు అకర్మమందు

49(48) యోగస్థః కురు కర్మాణి సఙ్గం త్యక్త్వా ధనంజయ ।
సిద్ధ్యసిద్ధ్యోః సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే ॥

49(48) కర్మము జేయుము యోగస్థుడవై
మమకారము వదలుము వేరై
సమముగ జూడుము సిద్ధ్యసిద్ధుల
సమత్వము యోగము ధనంజయా !

***50(–) యస్యసర్వేసమారంభాః నిరాశీర్బంధనాస్త్విహ ।***
***త్యాగేయస్య హుతం సర్వం స త్యాగీచ బుద్ధిమాన్ ॥***
*(అభినవగుప్త గీత II-51) (మ.భా. 12-189) (నారదపురాణం 1-43)*
*(సంపూర్ణ భోజపత్రి గీత II-51)*

***50(–) ఎవరి సమారంభములు యన్ని***
***ఆశాబంధములు లేకవుండు***
***త్యాగమున ఎవనివన్ని అర్పించబడియె***
***నతడె త్యాగి బుద్ధిమానుండు గూడ***

51(49) దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనంజయ ।
బుద్ధౌ శరణమన్విచ్ఛ కృపణాః ఫలహేతవః ॥

51(49) అట్టి బుద్ధియోగంబు కంటె
కర్మల ఫలాపేక్ష చాల తక్కువ
బుద్ధియోగంబు నీవు శరణమొందు
కృపణులు ఫలమును కోరువారు

52(50) బుద్ధియుక్తో జహాతీహ ఉభే సుకృతదుష్కృతే ।
తస్మాద్యోగాయ యుజ్యస్వ యోగః కర్మసు కౌశలమ్ ॥

52(50) బుద్ధియుక్తుడు ఇహమందె విడుచు
సుకృతంబు దుష్కృతంబు రెంటి గూడ
కావున సిద్ధ పడుము యోగంబు తోవ
వినుము యోగంబు కర్మల కౌశలంబు

53(51) కర్మజం బుద్ధియుక్తా హి ఫలం త్యక్త్వా మనీషిణః ।
జన్మబన్ధవినిర్ముక్తాః పదం గచ్ఛన్త్యనామయమ్ ॥

53(51) బుద్ధి యోగులు వారు మనీషులైన వారు
కర్మఫలములను దగ విడుచువారు
జన్మబంధములు విడువబడినవారు
దుఃఖరహితంబగు పదము పొందువారు

54(52) యదా తే మోహకలిలం బుద్ధిర్వ్యతితరిష్యతి ।
తదా గన్తాసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్య చ ॥

54(52) దాట గలదు యెప్పుడు నీదు బుద్ధి
కలుషితంబైన యట్టి మోహనదిని
వినిన దాని యందు విన దగిన దాని యందు
నపుడు నిర్వేదంబు నీవు బొందగలవు

55(53) శ్రుతివిప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా ।
సమాధా వచలా బుద్ధి స్తదా యోగ మవాప్స్యసి ॥

55(53) ఇపుడు పలువిధముల కలతయైన నీదు ప్రజ్ఞ
ఎపుడు నిశ్చలంబుగ చక్కగా నిలచియుండు
ఎపుడు స్థితముగ సత్సమాధి యందు చేరియుండు
అపుడు నీవు సరి యోగము మరి పొందగలవు

**అర్జున ఉవాచ :**

**వ. అంతయోగ జిజ్ఞాసుడై యర్జునుండు ప్రజ్ఞావంతునిజూచి యిట్లనియె :-**

56(54) స్థితప్రజ్ఞస్య కా భాషా సమాధిస్థస్య కేశవ ।
స్థితధీః కిం ప్రభాషేత కిమాసీత వ్రజేత కిమ్ ॥

56(54) స్థితప్రజ్ఞుడెట్లు నతని లక్షణంబెట్లు
కేశవ సమాధిస్థుడతని విధములెట్లు
స్థిర బుద్ధి గల వాడతని పలుకులెట్లు
యేరీతినుండు నతడెట్లు సంచరించు

**శ్రీ భగవానువాచ :**

**వ. అనిన ప్రశ్న విని ప్రతిభాశాలి యిట్లనియె :-**

57(55) ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్ ।
ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థితప్రజ్ఞస్తదోచ్యతే ॥

57(55) మనమందు యుండెడి సర్వ కామంబుల
సంపూర్ణముగ నెపుడు విసర్జించి వేయు
ఆత్మలో ఆత్మచే నెపుడు సంతుష్టి పొందు
నపుడు పరంతప నతని స్థితప్రజ్ఞుడంద్రు

58(56) దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః ।
వీతరాగభయక్రోధః స్థితధీర్మునిరుచ్యతే ॥

58(56) దుఃఖము నందు ననుద్విగ్నుడెవడు
సుఖము నందు నుదాసీనుడెవడు
రాగ భయ క్రోధము విడుచునెవడు
అందురతనిని ముని స్థిత ప్రజ్ఞుడనుచు

59(57) యస్సర్వత్రానభిస్నేహ స్తత్తత్ప్రాప్య శుభాశుభమ్ ।
నాభినన్దతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥

59(57) అభిమానము దేనియందును లేని వాని
మంచిచెడులు తనకు కల్గినంతట కూడ
మురిసి పోని వాని మరి క్రుంగకుండు వాని
ప్రజ్ఞ యది పరంతప ప్రతిష్ఠమైన ప్రజ్ఞ

60(58) యదా సంహరతే చాయం కూర్మోఽఙ్గానీవ సర్వశః ।
ఇన్ద్రియాణీన్ద్రియార్థేభ్య స్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥

60(58) కూర్మంబు యెట్లు తనపగవారి జూచి
తనయంగముల వెనకకు లాగివేయు
నట్లింద్రియంబుల దానణచువాని
ప్రజ్ఞ యది పరంతప ప్రతిష్ఠమైన ప్రజ్ఞ

61(59) విషయా వినివర్తన్తే నిరాహారస్య దేహినః ।
రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే ॥

61(59) భోగంబులన్ వదలి యున్నప్పుడున్
విషయవాసనల్ వదలినపుడు
విషయంబుల్ వీడిపోవు దేహికి
పరమంబు కన్పించినన్వాసనల్ దరికిరావు

62(60) యతతో హ్యపి కౌన్తేయ ! పురుషస్య విపశ్చితః ।
ఇన్ద్రియాణి ప్రమాథీని హరన్తి ప్రసభం మనః ॥

62(60) ప్రమాదకారకంబుల్ ఇంద్రియంబుల్
ప్రయత్నము చేయు మనుజున్ లాగున్
బలాత్కారముగన్ వాని మనమున్
విడువవు వానిన్ వీనిన్ విపశ్చితున్

63(61) తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః ।
వశే హి యస్యేన్ద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥

63(61) బలాఢ్యముల నింద్రియముల నణచువాని
తనయదుపునవానినుంచుకొనిన వాని
మరియు నాయందు చిత్తముంచు వాని
ప్రజ్ఞ యది పరంతప ప్రతిష్ఠమైన ప్రజ్ఞ

64(62) ధ్యాయతో విషయాన్ పుంసః సఙ్గస్తేషూపజాయతే ।
సఙ్గాత్సంజాయతే కామః కామాత్క్రోధోఽభిజాయతే ॥

64(62) మనుజునకు దొలి కల్గున్ మమకారంబు
దా విషయముల గూర్చి చింతించినన్
మమకారము నుండి పుట్టున్ కామంబు
కామంబు వెంటనంటున్ క్రోధంబు

65(63) క్రోధాద్భవతి సమ్మోహః సమ్మోహాత్స్మృతివిభ్రమః ।
స్మృతిభ్రంశా ద్బుద్ధినాశో బుద్ధినాశా త్ప్రణశ్యతి ॥

65(63) క్రోధంబు వలన వచ్చున్ సమ్మోహము
సమ్మోహము చెంతన్ స్మృతి భ్రంశము
స్మృతిభ్రంశమైన చేయున్ బుద్ధి నాశము
బుద్ధి నాశమైన కూలున్ మనుజుండు

66(64) రాగద్వేషవియుక్తైస్తు విషయానిన్ద్రియైశ్చరన్ ।
ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాద మధిగచ్ఛతి ॥

6664) అదుపున దన మనము కలిగి యున్నవాడు
రాగద్వేషములుడిగిన యింద్రియముల వాడు
వానితోన చరించిన దానంటు కొనని వాడు
నతడు నిర్మలంబు శాంతి పొందునధిప

67(65) ప్రసాదే సర్వదుఃఖానాం హానిరస్యోపజాయతే ।
ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతే ॥

67(65) నిర్మలంబు శాంతి పొందిన మనీషికి
సర్వ దుఃఖముల యంతంబు గలుగు
ప్రసన్న చేతసులగు వారలకు నంత
బుద్ధి నిలుచును మతి స్థిరమౌను నధిప

68(66) నాస్తి బుద్ధిరయుక్తస్య న చాయుక్తస్య భావనా ।
న చాభావయతః శాన్తిరశాన్తస్య కుతః సుఖమ్ ॥

68(66) అదుపులేని వానికెపుడు బుద్ధిరాదు
అదుపులేని వానికి భావంబు లేదు
భావంబు లేనిచో మరి శాంతంబు కాదు
శాంతంబు కానిచో మరి సుఖమెట్లు కల్గు

69(67) ఇన్ద్రియాణాం హి చరతాం యన్మనోఽ నువిధీయతే ।
తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నావమివామ్భసి ॥

69(67) అదుపులేని యింద్రియముల వలన
మనము విషయముల వెంట బోవు
ప్రజ్ఞ గూడ యా మనము దోవన బోవు
తెర గాలి యోడ నీరు యోడవాని విధము

70(68) తస్మాద్యస్య మహాబాహో నిగృహీతాని సర్వశః ।
ఇన్ద్రియాణీన్ద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥

70(68) ఎవ్వండు మనము నింద్రియార్థముల నుండి మరల్చు
ఎవ్వండు నింద్రియముల వాసనల నందుండి నదుపు
ఎవ్వండు నింద్రియములను మనము నరచేతగట్టు
మహాబాహు ! వాని ప్రజ్ఞ ప్రతిష్ఠితమైన ప్రజ్ఞ వినుము

71(69) యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ ।
యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః ॥

71(69) సర్వభూతములకు జీకటుల్నెవ్వి
వానిజూడ సంయమి జాగృతుండు
యెందు జాగృతములు భూతములు
నది ముని దాను చీకటిగ చూచు

72(70) ఆపూర్వమాణమచల ప్రతిష్ఠం
సముద్రమాపః ప్రవిశన్తి యద్వత్ ।
తద్వత్కామా యం ప్రవిశన్తి సర్వే
స శాన్తి మాప్నోతి న కామకామీ ॥

72(70) అనేక జలముల పెన్నిధి యచలప్రతిష్ఠమగు పయోధినందు
అన్నియు నదీనదంబులు దాము గలసి రూపులీడు విధంబు
అన్నియు కామంబులు రూపుల్మాసి యణగుచున్ గలియు
ముని స్థితప్రజ్ఞుని యందు నతండు శాంతుడు కామకామి గాడు

***73(-)*** ***యస్యామతం తస్యమతం మతయస్య న వేద సః ।***
***విజానతామవిజ్ఞాతం విజ్ఞాతమవిజానతామ్ ॥***
***(కేన ఉప. II-3)***
***(సంపూర్ణ భోజపత్రి గీత II-74)***

***73(-)*** ***ఎవనికి తెలియదు వానికది తెలియు చుండు***
***ఎవనికి తెలియును వానికది తెలియ కుండు***
***దాను విజానతునకవిజ్ఞాతమగుచు నుండు***
***దానవిజానతునకు విజ్ఞాతమగుచు నుండు***

***74(-)*** ***ప్రతిబోధనే తద్బ్రహ్మ విదిత్వా లభ్యతేఽ మృతమ్ ।***
***బ్రహ్మలబ్ధ్వానైవ కించిత్‌లబ్ధవ్యమవశిష్యతే ॥***
***(కేన ఉప. II-4)***
***(సంపూర్ణ భోజపత్రి గీత II-75)***

***74(-)*** ***ప్రతిబోధన వలన వారు తాము***
***ఆ బ్రహ్మత్త్వము తెలిసి అమృతత్వమందుచుంద్రు***
***బ్రహ్మము లభించిన వారికపుడు***
***ఏ కొంచము లభించుటకు మిగులబోదు***

***75(-)*** ***బ్రహ్మజ్ఞానం బ్రహ్మలాభం ఏకమేవ ద్విధోతితమ్ ।***
***జ్ఞాత్వా లబ్ధ్వాథవాహ్యేతత్ శాంతిమాప్నోతి శాశ్వతీమ్ ॥***
***(భోపజత్రి మూలము II-75)***
***(సంపూర్ణ భోజపత్రి గీత II-76)***

***75(-)*** ***బ్రహ్మజ్ఞానమ్ము బ్రహ్మలాభమ్ము***
***ఒకటియే రెండుగ చెప్పబడెను***
***అది తెలిసిన లభించినను గాని***
***శాశ్వతమైన శాంతియుండు చుండు***

76(71) విహాయ కామాన్ యస్సర్వాన్ పుమాంశ్చరతి నిస్పృహః ।
నిర్మమో నిరహంకారః స శాన్తి మధిగచ్ఛతి ॥

76(71) విడుచు నెవ్వడు సమస్త కామంబులన్
చరించు నెవ్వడు నిస్పృహ నిర్మమత తోన్
నిరహంకారియై యుండు నెపుడెవ్వండు
యామనుజు డెపుడు శాంతి పొందు నధిప

***77(-)*** ***యదా సర్వే ప్రముచ్యంతే కామా యస్య హృదిస్థితాః ।***
***స భవత్యమృతోమర్త్యో బ్రహ్మచాత్ర సమశ్నుతే ॥***
***(కఠ ఉప. II-6-14)***
***(సంపూర్ణ భోజపత్రి గీత II-78)***

***77(-)*** ***ఎపుడు పూర్తిగ వదలిపోవు***
***హృదయ స్థితమైన కామమ్ములన్ని***
***అపుడు మర్త్యుడు అమృతత్వమ్ము పొందు***
***అతడు ఇచ్చోటనె బ్రహ్మమ్ము యగును***

***78(-)*** ***యదాసర్వే ప్రభిద్యంతే హృదయస్యేహ గ్రంథయః ।***
***స భవత్యమృతోమర్త్యో ఏతావ దనుశాసనమ్ ॥***
***(కఠ ఉప. II-6-15)***
***(సంపూర్ణ భోజపత్రి గీత II-79)***

***78(-)*** ***ఎపుడు హృదయమందు యున్న***
***ముడులు అన్నియు విచ్చిపోవు***
***అపుడు మర్త్యుడు అమృతత్వము పొందు***
***అతడు ఇచ్చోటనె బ్రహ్మమ్ము యగును***

***79(–)*** ***భిద్యతే హృదయ గ్రంథిశ్ఛిద్యంతే సర్వసంశయాః ।***
***క్షీయంతే చాస్యకర్మాణి తస్మిన్ దృష్టే పరావరే ॥***
***(కఠ ఉప. II-6-16)***
***(సంపూర్ణ భోజపత్రి గీత II-80)***

***79(–)*** ***హృదయ గ్రంథులు భేదించబడును***
***సర్వసంశయములు భేదించబడును***
***కర్మలతనివి క్షీణమ్ము యగును***
***పరావరముల దృష్టియైన యంత***

80(72) ఏషా బ్రాహ్మీస్థితిః పార్థనైనాం ప్రాప్య విముహ్యతి ।
స్థిత్వాఽస్యామన్తకాలేఽపి బ్రహ్మనిర్వాణ మృచ్ఛతి ॥

80(72) ఇది యంతయు బ్రాహ్మీస్థితి పార్థ
దీనిని పొందినంత విమోహిగాలేదు
యంత కాలంబున గూడ దీనిన్నిలచిన
ముని పొందును బ్రహ్మ నిర్వాణమున్

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
సాఙ్ఖ్యయోగోనామ ద్వితీయోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతిపాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగ శాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబుననగు శ్రీ సమగ్ర భగవద్గీత యందు **నరుడు తన బంధువులు మృత్యుముఖమున యున్నయపుడు విషాదము నంది – మోహము నొంది – తన అంతరాత్మ కోల్పడి, తన గుర్తును మరచిపోయి, కృపయందు మునిగిపోవు విధము,** ఆత్మజ్ఞానమను జీవనజ్యోతి విధమును, ఫలములందాసక్తిని విడచి సత్ కర్మముల చేయవలయు విధమును, విషాద సమయమున మనుజుడు దేహము, మనస్సు, బుద్ధుల స్థిరత్వము నందుకొను రీతియును, స్థిరత్వమున నరునకు కల్గు జిజ్ఞాసయును, స్థితప్రజ్ఞుని లక్షణములు, స్థితి, గతి మరియు రీతియును, మహాసాగరము వంటిముని స్థితప్రజ్ఞుని శాంత స్వభావ స్థితి, **బ్రహ్మజ్ఞానమే బ్రహ్మస్థితి అను యధార్థము, హృదయము కామరహితము కావటము మరియు హృదయగ్రంథులు విడిపోవటమే పరమస్థితి అను సత్యమును** గూర్చి గల సాంఖ్య యోగమను రెండవ అధ్యాయము సంపన్నము

# శ్రీ సమగ్ర భగవద్గీత

**అథ తృతీయో ఉ ధ్యాయః**

**కర్మ యోగః**

**అర్జున ఉవాచ :**

1(1) జ్యాయసీ చేత్కర్మణస్తే మతా బుద్ధిర్జనార్దన ।
తత్కిం కర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ ॥

2(2) వ్యామిశ్రేణేవ వాక్యేన బుద్ధిం మోహయసీవ మే ।
తదేకం వద నిశ్చిత్య యేన శ్రేయో ఉ హమాప్నుయామ్ ॥

**శ్రీ భగవానువాచ :**

3(3) లోకే ఉ స్మిన్ ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయానఘ ।
జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్ ॥

4(4) న కర్మణా మనారమ్భా న్నైష్కర్మ్యం పురుషో ఉ శ్నుతే ।
న చ సన్న్యసనాదేవ సిద్ధిం సమధిగచ్ఛతి ॥

5(5) న హి కశ్చిత్క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్ ।
కార్యతే హ్యవశః కర్మ సర్వః ప్రకృతిజైర్గుణైః ॥

6(6) కర్మేన్ద్రియాణి సంయమ్య య ఆస్తే మనసా స్మరన్ ।
ఇన్ద్రియార్థా న్విమూఢాత్మా మిథ్యాచార స్స ఉచ్యతే ॥

7(7) యస్త్విన్ద్రియాణి మనసా నియమ్యారభతే ఉ ర్జున ।
కర్మేన్ద్రియైః కర్మయోగమసక్తస్స విశిష్యతే ॥

8(8) నియతం కురు కర్మత్వం కర్మ జ్యాయో హ్యకర్మణః ।
శరీరయాత్రపి చ తే న ప్రసిద్ధ్యేదకర్మణః ॥

9(9) యజ్ఞార్థాత్కర్మణో ఉ న్యత్ర లోకో ఉ యం కర్మబన్ధనః ।
తదర్థం కర్మ కౌన్తేయ ముక్తసఙ్గస్సమాచర ॥

# శ్రీ సమగ్ర భగవద్గీత

**ఇపుడు మూడవ అధ్యాయము**

**కర్మ యోగము**

**వ. అంత యోగ విధాన కుతూహలుండు అర్జునుడు యోగ విధాన ప్రవక్త కిట్లనియె :**

1(1) బుద్ధియోగంబు గొప్పది కర్మమముల కన్న
అన్న యభిమతము జనార్దన నీకు యున్న
నన్నేల యిపుడు ఈ ఘోర కర్మంబునందు
నియోజించెదవు కేశవ ! నీవు దెలుపు

2(2) అటుగాని యిటు గాని పెక్కింటి మాటల
ఎటు గాక నా బుద్ధి కటవటంబగును
ఎటువంటి బాట నటు సూటిగానుండు
నీటుగా దెల్పు మొక బాట నొకటె మాట

**వ. అనిన విని దెలియ దగు వానికి దెలిసిన వాడిట్లనియె :**

3(3) నిష్ఠలు రెండని జెప్పితిని నేను
మనుజుల కొరకు చాల ముందు
సాంఖ్యులకు సరి జ్ఞాన యోగంబు
యోగులకు మరి కర్మ యోగంబు

4(4) పురుషుండు కర్మలు జేయకున్న
నైష్కర్మ్యస్థితిని చెందదన్న
సన్న్యసంబు జేసి యూరకున్న
సిద్ధిలేదు మోక్షంబు బొందదన్న

5(5) లేరు ఒక్క క్షణమందు గూడ
కర్మజేయని వారెవరు కూడ
ప్రకృతినైజంబగు గుణము వల్ల
సర్వులు చేతురు అస్వతంత్రులగుచు

6(6) ఎవడు కర్మేంద్రియముల నణచి యుంచి
ఇంద్రియార్థముల స్మరియించుచుండు
దన మనమున దానను‌భవించినట్లె
అతనినవివేకి ధ్రుచ్చు మిథ్యాచారి యంద్రు

7(7) ఎవడు కర్మేంద్రియముల నణచి యుంచి
ఇంద్రియార్థముల విస్మరించి యుండు
పనులు మనమున నాసక్తి లేకయే చేయుచుండు
అతడు వివేకి మాన్యుండు కర్మయోగి యంద్రు

8(8) నియతమైన కర్మంబునీవు చేయు
శ్రేయంబు కర్మచేయుట అకర్మంబు కన్న
శరీర గమనంబును సిద్ధించదయ్య
నయమైన కర్మము నీవు చేయకున్న

9(9) యజ్ఞార్థమైన సుకర్మంబు కన్న
ప్రజలు కర్మబంధమున జేతురన్యంబు
యజ్ఞార్థ కర్మంబు కౌంతేయ నీవు
సంగంబు వదిలి సమాచరించు

10(10) సహ యజ్ఞాః ప్రజాస్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః ।
అనేన ప్రసవిష్యధ్వమేషవోఽ స్త్విష్టకామధుక్ ॥

10(10) ప్రజల తోడ యజ్ఞంబు సృష్టిజేసి
ప్రజాపతి జెప్పె పూర్వంబు నందు
నిజము వీనిజేత మీరు వృద్ధిపొంద
నిజ యిష్టముల మీవవి దీర్చుగాక

11(11) దేవాన్భావయతానేన తే దేవా భావయన్తు వః ।
పరస్పరం భావయన్తః శ్రేయః పరమవాప్స్యథ ॥

11(11) వీనిచేత దివ్యులను మీరు భావించి యుండ
దివ్యులును మీరల సంభావించుదురు గాక
పరస్పరమైన యట్టి సంభావనమ్ము వలన
పరమమైన శ్రేయము మీకు చెందు గాక

12(12) ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యన్తే యజ్ఞభావితాః ।
తైర్దత్తా న ప్రదాయైభ్యో యో భుఙ్క్తేస్తేన ఏవ సః ॥

12(12) యజ్ఞసంభావితులైన వారలపుడు
ఇష్ట భోగములను మీకిచ్చినపుడు
వాటిని వారలకు నివ్వక నంతయును
దాననుభవించిన యతడు చూడ దొంగ

13(13) యజ్ఞశిష్టాశినస్సన్తో ముచ్యన్తే సర్వకిల్బిషైః ।
భుఞ్జతే తే త్వఘం పాపా యే పచంత్యాత్మకారణాత్ ॥

13(13) వారల భాగంబు మరి వారల కిచ్చుచున్
మిగిలినవి తాము గ్రహించు వారలన్విడిచి
పాపంబులు తగులున్ స్వార్థులకు
నెవ్వరు సర్వము తామె గ్రహింతు రంతుయున్

14(14) అన్నాద్భవన్తి భూతాని పర్జన్యా దన్నసంభవః ।
యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః ॥

14(14) అక్షర సముద్భవంబు బ్రహ్మంబు
బ్రహ్మంబు నందుద్భవించు కర్మంబు
కర్మమున సముద్భవంబు యజ్ఞంబు
యజ్ఞమున నుద్భవించు పర్జన్యము

15(15) కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షరసముద్భవమ్ ।
తస్మాత్సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్ ॥

15(15) పర్జన్యమున సంభవించు నన్నములు
అన్నముల నుండి భవించు భూతములు
కావున సర్వగతంబైన బ్రహ్మంబు
నిత్యంబు యజ్ఞంబున ప్రతిష్ఠంబు

16(16) ఏవం ప్రవర్తితం చక్రంనానువర్తయతీహ యః ।
అఘాయురిన్ద్రియారామో మోఘం పార్థ స జీవతి ॥

16(16) ఇట్లు ప్రవర్తించు చక్రమును
ఎవ్వండు దానను వర్తించకుండు
వాడు పాపి ఇంద్రియారాముండు
పార్థ ! పనికిరాక బ్రతుకువాడు

17(17) యస్త్వాత్మరతిరేవ స్యాదాత్మతృప్తశ్చ మానవః ।
ఆత్మన్యేవ చ సన్తుష్టస్తస్య కార్యం న విద్యతే ॥

17(17) ఎవ్వండు దన యాత్మయందె రమించు
ఎవ్వండు యాత్మ యందునె తృప్తి చెందు
ఎవ్వండు యాత్మ యందు సంతుష్టి పొందు
అవ్వానికి చేయ దగిన దేమియును లేదు

18(18) నైవ తస్య కృతేనార్థో నాకృతేనేహ కశ్చన ।
న చాస్య సర్వభూతేషు కశ్చిదర్థవ్యపాశ్రయః ॥

18(18) అతడు జేసిన ఏమి అర్థంబు లేదు
చేయకపోయిన నష్టంబు గాదు
అతనికి సర్వభూతముల యందు
అర్థమునకై ఆశ్రయించుటయును లేదు

19(19) తస్మాదసక్తస్సతతం కార్యం కర్మ సమాచర ।
అసక్తో హ్యాచరన్ కర్మ పరమాప్నోతి పూరుషః ॥

19(19) అంత అసక్తుడవై నీవు జేయు
సరియైన కర్మంబు చక్కంగ చేయు
అంతయు అసక్తులై చేయువారు
పరమంబు దప్పక పొందువారు

20(20) కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయః ।
లోకసంగ్రహమేవాపి సంపశ్యన్ కర్తుమర్హసి ॥

20(20) జనకాదులు దాము పొంద లేద
సంసిద్ధి యుక్త కర్మలననుసరించి
లోక సంగ్రహార్థంబు నైన నీవు
యోచించ కర్మ యుక్తంబు నీకు

21(21) యద్యదాచరతి శ్రేష్ఠ స్తత్తదేవేతరో జనః ।
స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే ॥

21(21) ఎట్లు చరించుచుండు శ్రేష్ఠుండు
అట్లు చరించుచుంద్రు జనులు
ఎట్టి ప్రమాణమతడి దౌను
అట్లు లోకులను వర్తించుచుంద్రు

22(22) నమే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన ।
నానవాప్త మవాప్తవ్యం వర్త ఏవ చ కర్మణి ॥

22(22) నాకున్ పార్థ కర్తవ్యమనునది ఏమియున్
మూడు లోకములన్ వెదికినన్ లేదు గద
పొందనిది పొందవలసినది నేదియున్ లేదు
అయినన్ చేయదగినవన్ని నే చేయుచుంటి

23(23) యది హ్యహం న వర్తేయం జాతు కర్మణ్యతన్ద్రితః ।
మమ వర్త్మానువర్తన్తే మనుష్యాః పార్థ సర్వశః ॥

23(23) నేను సావధానుడనై నెపుడు కర్మలు చేయనేని
నేను స్వంతముగ సుకర్మలు చేసి చూపనేని
అనువర్తింతురు మనుజులు అట్టి వాని జూసి
ఘనుడు జేసినట్లు మేము జేతుమనుచు పార్థ !

24(24) ఉత్సీదేయురిమే లోకా న కుర్యాం కర్మచేదహమ్ ।
సంకరస్య చ కర్తా స్యాముపహన్యామిమాః ప్రజాః ॥

24(24) నేను కర్మలచేయకుందునేని
జనులు హీనులైపోదురపుడు
హీనతకునంత కర్తనగుదునేను
మనుజుల వ్యధలకు మూలమగుదు

25(25) సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వన్తి భారత ।
కుర్యాద్విద్వాం స్తథాఽ సక్తశ్చికీర్షుర్లోకసంగ్రహమ్ ॥

25(25) అవిద్వాంసులు నాసక్తులై చేతురు కర్మలెట్లు
అవివేకులై లోక సంగ్రహంబు లోటు పడగ
సువిద్వాంసులు నసక్తులై చేతురు కర్మలట్లు
సువివేకులై లోక సంగ్రహంబు నెరవేర్చుకొరకు

26(26) న బుద్ధిభేదం జనయేదజ్ఞానాం కర్మసఙ్గినామ్ ।
జోషయే త్సర్వకర్మాణి విద్వాన్యుక్తః సమాచరన్ ॥

26(26) విద్వాంసుడు బుద్ధి చలనంబు కలిగించరాదు
అజ్ఞానులకు కర్మసంగులకు తెలియనపుడు
యుక్తమైన సుకర్మ తాను సరిగ చేసిచూప
నయమైన విధము వారు తిరిగి చేతురపుడు

27(27) ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః ।
అహంకార విమూఢాత్మా కర్తాఽ హమితి మన్యతే ॥

27(27) ప్రకృతిజంబగు గుణము లెపుడు
సర్వ కార్యంబులను చేయుచుండ
అహంకారి విమూఢుడవివేకి వాడు
తానె తగ చేయుచున్నట్లు తలచువాడు

28(28) తత్త్వవిత్తు మహాబాహో గుణకర్మవిభాగయోః ।
గుణా గుణేషు వర్తన్త ఇతి మత్వా న సజ్జతే ॥

28(28) వినుము మహాబాహు తత్వవేత్త యతడు
గుణ కర్మముల సరిగ విభజించుచుండు
గుణములు గుణముల వర్తించు ననుచు
మనమున దెలిసి మమత్వమును వీడు

29(29) ప్రకృతేర్గుణసమ్మూఢాః సజ్జన్తే గుణకర్మసు ।
తానకృత్స్నవిదో మన్దాన్కృత్స్నవిన్న విచాలయేత్ ॥

29(29) కృతకృత్యుడగు వాడు చలియింప రాదు
కృతకృత్యులు గాని మందమతులైన వారి
ప్రకృతి గుణములచే సమ్మూఢులైన వారి
గుణ కర్మములందు నాసక్తులగు వారి చూచి

30(30) మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మ చేతసా ।
నిరాశీర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః ॥

30(30) ఆధ్యాత్మమగు నీ మనము తోడ
సర్వకర్మలు నా యందు సన్న్యసించి
నిరాశివై నిర్మమమత్వంబు తోడ
జ్వరము వీడుము యుద్ధంబు చేయ

31(31) యే మే మతమిదం నిత్యమనుతిష్ఠన్తి మానవాః ।
శ్రద్ధావన్తోఽనసూయన్తో ముచ్యన్తే తేఽపి కర్మభిః ॥

31(31) ఏ మనుజుండు మతము లిట్టివి నావి
నిత్యము సరిగ ననుసరించుచుండు
శ్రద్ధావంతుడై అనసూయావంతుడగుచు
అతడు కర్మములనుండి ముక్తిజెందు

32(32) యే త్వేతదభ్యసూయన్తో నానుతిష్ఠన్తి మే మతమ్ ।
సర్వజ్ఞానవిమూఢాంస్తాన్ విద్ధి నష్టానచేతసః ॥

32(32) ఏ మనుజుండు మతము లిట్టివి నావి
అనసూయతో తాననుసరించకుండు
సర్వజ్ఞానవిమూఢుడై అవివేకుడగుచు
అతడు నష్టపడు బంధమ్ము వీడలేడు

33(33) సదృశం చేష్టతే స్వస్యాః ప్రకృతేర్జ్ఞానవానపి ।
ప్రకృతిం యాన్తి భూతాని నిగ్రహః కిం కరిష్యతి ॥

33(33) ప్రకృతి సదృశంబుగనె దాను
నడచు జ్ఞానవంతుడైన గూడ
ప్రకృతి వెంటనే భూతంబులు
నిగ్రహమేమి చేయునపుడు

34(34) ఇన్ద్రియస్యేన్ద్రియస్యార్థే రాగద్వేషౌ వ్యవస్థితౌ ।
తయోర్న వశమాగచ్ఛేత్తౌ హ్యస్య పరిపన్థినౌ ॥

34(34) ఇంద్రియ యింద్రియార్థముల యందు
రాగద్వేషములు స్థిరమంది యుండు
వానివశమును నెవరు చెందవలదు
రాగద్వేషములు బల రిపులు ప్రజకు

35(35) శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్ ।
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః ॥

35(35) స్వధర్మమే శ్రేయమది విగుణమైయున్న
పరిపాటించి యున్న పర ధర్మమ్ముకన్న
స్వధర్మమున నిధనమ్ము శ్రేయమ్ము
పర ధర్మము చాల భయ కారకమ్ము

**అర్జున ఉవాచ :**

36(36) అథ కేన ప్రయుక్తోఽయం పాపం చరతి పూరుషః ।
అనిచ్ఛన్నపి వార్ష్ణేయ బలాదివ నియోజితః ॥

**వ. అంత తెలిసి కొనుచున్న వాడు తెలిసిన వానికిట్లనియె :**

36(36) అంత దేనిచే ప్రయుక్తుడగుచు నపుడు
మనుజుండు పాపమును జేయుచుండు
బలవంతముగ నియోజించబడుచు
దాను దలుపకుండగనే వార్ష్ణేయ నతడు

**శ్రీ భగవానువాచ :**

***37(–)*** *ఏష సూక్ష్మః పరః శత్రుః దేహినా మింద్రియైః సహ ।*
*సుఖతంత్ర ఇవాసీనో మోహయన్ పార్థ తిష్ఠతి ॥*
*(అభినవగుప్త గీత III-38)*
*(సంపూర్ణ భోజపత్రి గీత III-38)*

**వ. తెలిసిన జ్ఞాని తెలుసుకొనుచున్న వానికిట్లనియె :**

***37(–)*** *ఇది సూక్ష్మమ్ము పరమ శత్రు*
*దేహుల ఇంద్రియముల గూడి*
*సుస్వతంత్రమైనట్లాసీనమగుచు*
*పార్థ ! మోహింప చేయుచుండు*

***38(–)*** *కామక్రోధమయో ఘోరః దంభదర్ప సముద్భవః ।*
*అహంకారోఽభిమానాత్మాదుస్తిరః పాప కర్మభి ॥*
*(అభినవగుప్త గీత III-39)*
*(సంపూర్ణ భోజపత్రి గీత III-39)*

***38(–)*** *కామక్రోధమయము ఘోరమ్ము*
*దంభదర్ప సంయుతమ్ము*
*అహంకారము అభిమానాత్మ*
*పాపకర్ములు దానిని దాటలేరు*

***39(–)*** *హర్షమస్య నివర్తైషశోకయస్యదదాతిచ ।*
*భయంచాస్య కరోత్యేష మోహంమస్తు ముహర్ముహః ॥*
*(అభినవగుప్త గీత III-40)*
*(సంపూర్ణ భోజపత్రి గీత III-40)*

***39(–)*** *మనుజుల హర్షంబు హరింపచేయు*
*బాగుగ శోకింప చేయుచుండు*
*భయమును కల్గించుచుండు*
*మరల మరల మోహింప చేయు*

***40(-)*** ***స ఏష కలుషః క్షుద్రఃశ్ఛిద్రప్రేక్షీ ధనంజయ ! ।***
***రజః ప్రవృత్తో మోహాత్మా మనుష్యాణాముపద్రవః ॥***
***(అభినవగుప్త గీత III-41)***
***(సంపూర్ణ భోజపత్రి గీత III-41)***

***40(-)*** ***ధనంజయ ! కాలుష్యమదియ***
***క్షుద్రము ఛిద్రముల వెదకుచుండు***
***రజసప్రవృత్తి మోహాత్మ యదియ***
***మనుజులకు ఉపద్రవ కారకమ్ము***

41(37) కామ ఏష క్రోధ ఏష రజోగుణసముద్భవః ।
మహాశనో మహాపాప్మా విద్ధ్యేనమిహ వైరిణమ్ ॥

41(37) కామంబు మరి నదియె క్రోధంబు
రజో గుణమున కది యాట పట్టు
తృప్తిలేని తిండిపోతు పాపకారి
కామంబు మనిషికి పరమవైరి

42(38) ధూమేనావ్రియతే వహ్నిర్యథాఽఽదర్శో మలేన చ ।
యథోల్బేనావృతో గర్భస్తథా తేనేదమావృతమ్ ॥

42(38) ధూమంబు దానది గప్పు వహ్ని
మలినంబు గప్పు దర్పణంబు
మాయ పూర్తిగ గప్పు శిశువు
కామంబు గప్పు మనిషి బుద్ధి

43(39) ఆవృతం జ్ఞానమేతేన జ్ఞానినో నిత్యవైరిణా ।
కామరూపేణ కౌన్తేయ దుష్పూరేణానలేన చ ॥

43(39) నిండక కారెడు ఘటము
ఆగక కోరెడు ననలంబు
జ్ఞానికి చీరెడు శాత్రవుండు
కామంబు చేరెడు బుద్ధి గప్పు

44(40) ఇన్ద్రియాణి మనోబుద్ధిరస్యాధిష్ఠానముచ్యతే ।
ఏతైర్విమోహమ త్యేష జ్ఞానమావృత్య దేహినామ్ ॥

44(40) ఇంద్రియములు మనము బుద్ధి
కామమునకు తగుస్థలము చూడ
తాను జేరు స్థలముల తిప్పికొట్టి
నది జ్ఞానమును కప్పి మోహపెట్టు

***45(-)*** ***ఇంద్రియేభ్యః పరంచేతః చేతసః సత్త్వముత్తమం ।***
***సత్త్వాదథమహానాత్మా మహతోఽవ్యయముత్తమం ॥***
***(కఠ ఉప. III-6-7)***
***(సంపూర్ణ భోజపత్రి గీత III-45)***

***45(-)*** ***ఇంద్రియముల కన్న చేతస్సు పరము***
***చేతస్సు కన్న సత్త్వముత్తమమ్ము***
***సత్త్వముకన్న మహానాత్మ పరము***
***మహత్తుకన్న అవ్యక్తముత్తమమ్ము***

***46(-)*** ***అవ్యక్తాత్తు పరంబ్రహ్మ వ్యాపకంచప్యలింగకం ।***
***యజ్ఞాత్వాముచ్యతే జీవోహ్యమృతత్వం చ గచ్ఛతి ॥***
***(కఠ ఉప. III-6-8)***
***(సంపూర్ణ భోజపత్రి గీత III-46)***

***46(-)*** ***అవ్యక్తమ్ము కన్న పరము బ్రహ్మ***
***సర్వవ్యాపి గుర్తులేమియు లేవు లేవు***
***దానిని తెలిసిన ముక్తి కలుగు***
***అమృతత్త్వము కూడ యగును***

47(41) తస్మాత్త్వమిన్ద్రియాణ్యాదౌ నియమ్య భరతర్షభ ।
పాప్మానం ప్రజహి హ్యేనం జ్ఞానవిజ్ఞాననాశనమ్ ॥

47(41) కావున భరత శ్రేష్ఠ నీవు నెపుడు
ఇంద్రియముల నియమంబు బెట్టి
జ్ఞానవిజ్ఞాన నాశంబు జేయు నట్టి
కామమును పూర్తిగా వదలవోయీ !

***48(-)*** ***ఇంద్రియాణాం పృథగ్భావ ముదయాస్తమయౌ చయత్ ।***
***పృథగుత్పద్యమానానాం జ్ఞాత్వా ధీరో న శోచతి ॥***
***(కఠ ఉప. III-6-6)***
***(సంపూర్ణ భోజపత్రి గీత III-48)***

***48(-)*** ***ఇంద్రియముల కన్న వేరైన కామక్రోధముల***
***వాటి రాకపోకల గూడ బాగుగ తెలియుచుండి***
***వాటి ఉత్పత్తి స్థానమైన అహంకారమ్ము తెలిసి***
***ధీరుండు ఎపుడును శోకించబోడు***

49(42) ఇన్ద్రియాణి పరాణ్యాహుః ఇన్ద్రియేభ్యః పరం మనః ।
మనసస్తు పరా బుద్ధిర్యో బుద్ధేః పరతస్తు సః ॥
***(కఠ ఉ. I-2-12)***

49(42) ఇంద్రియములు చూడ నెంత జాల ఘనము
ఇంద్రియముల కంటె మనము నెంతో ఘనము
పొందుగను మనము కన్నను బుద్ధి ఇంక ఘనము
బుద్ధికన్న ఏది ఘనము అది పరమంబు వినుము

50(43) ఏవం బుద్ధేః పరం బుద్ధ్వా సంస్తభ్యాత్మానమాత్మనా ।
జహి శత్రుం మహాబాహో కామరూపం దురాసదమ్ ॥

50(43) బుద్ధికన్న పరమైన దానిని నీవు తెలిసి
ఆత్మబుద్ధి చేత మనము నరికట్టి యుంచి
కామరూపంబున నున్న కష్ట సాధ్యమైన
మహాశత్రువును మసి చేయుము మహాబాహు !

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
కర్మయోగోనామ తృతీయోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబుననగు శ్రీ సమగ్ర భగవద్గీత యందు నియత కర్మల నిరాసక్తితో చేయవలసిన విధమును, కామ రహితమైన కర్మయే యజ్ఞమగు రీతియును లోకసంగ్రహము కొరకు సత్కర్మలు చేయవలసిన ఆవశ్యకతయును జ్ఞాని మరియు నజ్ఞాని వర్తనములును, **కామక్రోధముల మూల కారణమైన అహంకారము యొక్క లక్షణములు, ఇంద్రియములు – చేతస్సు – సత్త్వము – మహాత్మ – అవ్యక్తము – బ్రహ్మ – అమృతత్త్వముల యొక్క విధములు,** గొప్పవైన ఇంద్రియముల కన్న మనస్సు – మనస్సు కన్న బుద్ధి గొప్పవైనట్లు. ఏది బుద్ధి కన్న మించినదో అది పరమాత్మయను జ్ఞానము. ఆత్మబుద్ధిచే కామమను శత్రుసంహారమును గూర్చి గల కర్మయోగమను మూడవ అధ్యాయము సంపన్నము.

# శ్రీ సమగ్ర భగవద్గీత

**అథ చతుర్థ ఽధ్యాయః**

**జ్ఞాన యోగః**

**శ్రీ భగవానువాచ :**

1(1) ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయమ్ ।
వివస్వాన్ మనవే ప్రాహ మనురిక్ష్వాకవేఽబ్రవీత్ ॥

2(2) ఏవం పరమ్పరాప్రాప్తమిమం రాజర్షయో విదుః ।
స కాలేనేహ మహతా యోగో నష్టః పరన్తప ॥

3(3) స ఏవాయం మయా తేఽద్య యోగః ప్రోక్తః పురాతనః ।
భక్తోఽసి మే సఖా చేతి రహస్యం హ్యేతదుత్తమమ్ ॥

**అర్జున ఉవాచ :**

4(4) అపరం భవతో జన్మ పరం జన్మ వివస్వతః ।
కథమేతద్విజానీయాం త్వమాదౌ ప్రోక్తవానితి ॥

**శ్రీ భగవానువాచ :**

5(5) బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున ।
తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరన్తప ॥

6(6) అజోఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపి సన్ ।
ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా ॥

7(7) యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత ! ।
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్ ॥

8(8) పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ ।
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ॥

9(9) జన్మ కర్మ చ మే దివ్య మేవం యో వేత్తి తత్త్వతః ।
త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మామేతి సోఽర్జున ॥

# శ్రీ సమగ్ర భగవద్గీత

**ఇపుడు నాలుగవ అధ్యాయము**

**జ్ఞాన యోగము**

**వ. వినయంబుతో వినుచున్న విధేయునకు వివేక వంతుడిట్లనియె :**

1(1) అవ్యయంబైనట్టి యీ యోగంబు నేను
వివస్వతునికి ప్రోక్తంబు జేసియుంటి
వివస్వతుడు దాను మనువుకు బోధజేసె
వైవస్వతుండు అంత నిక్ష్వాకునకు జెప్పె

2(2) ఈ విధముగ పరంపరా ప్రాప్తమైన దాని
యీ యోగంబును రాజర్షులు దెలిసి కొనిరి
కాల ప్రవాహమందు కలిసినందువల్ల
యీ యోగమిపుడు పరంతప యంత కానబడదు

3(3) ఆ యోగంబునే నేను నీకు నిపుడు
నాదు భక్తుడవు సఖుడవు నీవు గాన
పురాతనము జాల రహస్యంబునైన
ఉత్తమంబైన దానిని చెప్పిచుంటి

**వ. అనిన విని తన మనమున దలచి వినియు కనని వాడిట్లనియె :**

4(4) ఎన్నడో పూర్వమాదిన బుట్టె వివస్వతుండు
నిన్న మొన్ననె పుట్టితివి గద నీవు వాసుదేవ
నిన్ను అతడు గలిసెనెపుడు నెట్లు జెప్పితివి నీవు
విన్నపంబిది నాది వివరించు విశదీకరించు

**వ. నరుడట్లు నరయ చిరునవ్వు నవ్వి పరమ గురువు యట్లనియె :**

5(5) ఒకటి గాదు జన్మలు జరిగె చాల
నాకు నీకును నర్జున నే దాచుటేల
నీకు దెలియదు నెంత వాటి జాడ
నాకు దెలియును నంత నిజము జూడ

6(6) అజుడ నేనైన నవ్యయాత్ముడనైన
అన్ని భూతములకు నీశ్వరుండనైన
అధిష్ఠించుచు స్వంత ప్రకృతిని నేను
ఆత్మమాయతో సంభవించుచుందు

7(7) ఎపుడెపుడు ధర్మమునకు కల్గుహాని
ఎపుడైన నధర్మము దల యెత్తేనేని
అపుడు నన్ను నేను సృజియించు కొనుచు
కాపాడి నిలిపెద క్లిష్ట సమయమందు

8(8) పరిత్రాణంబు సాధువులకు నంద జేయ
మరి వినాశంబు దుష్కృతులకు పొందజేయ
ధర్మ సంస్థాపనంబు సరిచేయు కొరకు
కోరి సంభవింతు యుగ యుగమునందు

9(9) జన్మంబు కర్మంబు దివ్యంబు నాది
దాని దెలిసిన మనిషి ధన్యుడతడు
దన దేహంబు నర్జున వదలు నపుడు
పునర్జన్మంబు లేకుండ నన్ను పొందు

10(10) వీతరాగభయక్రోధా మన్మయా మాముపాశ్రితాః ।
బహవో జ్ఞానతపసా పూతా మద్భావమాగతాః ॥

10(10) వీడి రాగ భయము క్రోధంబులెవరు
మనము నాయందు సరి యుంచువారు
జ్ఞాన తపస్సులు పవిత్రులైన వారు
ఎందరో మహాత్ములు నన్ను పొందినారు

11(11) యే యథా మాం ప్రపద్యన్తే తాం స్తథైవ భజామ్యహమ్ ।
మమ వర్త్మానువర్తన్తే మనుష్యాః పార్థ సర్వశః ॥

11(11) ఎవరెట్లు నన్ను ఆశ్రయంబు జేయువారు
వారికి నట్లె నేననుగ్రహంబు జేయుచుందు
సరిగ నా మార్గమున నరులు నడుచుచుండ
సర్వ విధముల పార్థ వారి నే పాలించుచుందు

12(12) కాంక్షన్తః కర్మణాం సిద్ధిం యజన్త ఇహ దేవతాః ।
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధిర్భవతి కర్మజా ॥

12(12) కర్మసిద్ధిని దాము కాంక్షించువారు
చేరి ఇహ దేవతల పూజించుచుంద్రు
సరిగ నా మార్గమున నరులు నడుచుచుండ
కర్మ ఫలములు వడిగ దొరుకుచుండు

13(13) చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగశః ।
తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తారమవ్యయమ్ ॥

13(13) వినుచతుర్విధములని చెప్పి యుంటి
గుణ కర్మములు సరిగ విభజించి నేను
వానిని చేసి యున్నది మరి నేననయిన
కనుము నేను కర్తను గాను నవ్యయుండ

14(14) న మాం కర్మాణి లిమ్పన్తి న మే కర్మఫలే స్పృహా ।
ఇతి మాం యోஉభిజానాతి కర్మభిర్న స బధ్యతే ॥

14(14) నాకు నెపుడు కర్మలంటుటయు లేదు
స్పృహలేదు కర్మ ఫలములందు
యట్లు నాగూర్చి అభిజానుడెవడు
కర్మాభిబంధుండు గాక యుండు

15(15) ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వైరపిముముక్షుభిః ।
కురు కర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వతరంకృతమ్ ॥

15(15) అవునిట్లు దెలిసి కర్మలు జేయ బడియె
పూర్వులైన ముముక్షువుల చేత
నీవు గూడ జేయుము కర్మ వారి వలెనె
పూర్వతరమైన కర్మ నిష్కామకర్మ

16(16) కిం కర్మ కిమకర్మేతి కవయోஉప్యత్ర మోహితాః ।
తత్తే కర్మ ప్రవక్ష్యామి యజ్ఞాత్వా మోక్ష్యసేஉశుభాత్ ॥

16(16) కర్మాకర్మంబు లెట్టివనుచు చాల
మోహమందిరి దాము కవులు గూడ
దెలిసిన దేనిని దెగును నశుభజాలమ్ము
ప్రవచించెద నేను నీకు ఆ కర్మజాడ

17(17) కర్మణో హ్యపి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః ।
అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః ॥

17(17) దెలియ దగును కర్మము
దెలియదగు వికర్మము
దెలియదగు నకర్మము
దెలియ కర్మ గహనము

18(18) కర్మణ్యకర్మ యః పశ్యేదకర్మణి చ కర్మ యః ।
స బుద్ధిమాన్ మనుష్యేషు స యుక్తః కృత్స్నకర్మకృత్ ॥

18(18) కర్మము నందు నకర్మముగాను నెవడు
కర్మమును నకర్మమందు చూచు నెవడు
నరుడతడు యుక్తుడు బుద్ధిమానుడగును
సర్వ కర్మముల యందు కృతకృత్యుడగును

19(19) యస్య సర్వే సమారమ్భాః కామసంకల్పవర్జితాః ।
జ్ఞానాగ్ని దగ్ధకర్మాణం తమాహుః పణ్డితం బుధాః ॥

19(19) ఎవని సమారంభములు యన్ని
సర్వ కామ సంకల్ప వర్జితంబు
ఎవని కర్మలు జ్ఞానాగ్నిదగ్ధమగును
అవ్వాని పండితుండంద్రు బుధులు

20(20) త్యక్త్వా కర్మఫలాసఙ్గం నిత్యతృప్తో నిరాశ్రయః ।
కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః ॥

20(20) కర్మ ఫలసంగమును వీడు వాడు
నిరాశ్రయుడు నిత్య తృప్తి యుతుడు
కర్మల నభిప్రవృత్తి వాడైన గూడ
అరయ నాతడు జేయనట్లె జూడ

21(21) నిరాశీర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః ।
శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ॥

21(21) నిరాశియైన యత చిత్తాత్ముడు
సర్వ పరిగ్రహముల వీడు వాడు
శరీరముత్తి కర్మ సాధనమ్మనుచు
సర్వ కిల్బిషములు దూరమైన వాడు

22(22) యదృచ్ఛాలాభసన్తుష్టో ద్వన్ద్వాతీతో విమత్సరః ।
సమః సిద్ధావసిద్ధౌ చ కృత్వాపి న నిబధ్యతే ॥

22(22) యదృచ్ఛమగు లభ్యముల యందు
సంతుష్టి చెంది మరి యుండు వాడు
ద్వంద్వములకు దానతీతుడైన వాడు
విమత్సరత యెంతయులేనివాడు
సిద్ధియైన మరి నసిద్ధియైన యపుడు
సమముగ సరి ప్రవర్తించు వాడు
యతడు కర్మలు దా జేయునపుడు
ఎంతయును బంధించ బడనివాడు

23(23) గతసఙ్గస్య ముక్తస్య జ్ఞానావస్థితచేతసః ।
యజ్ఞాయాచరతః కర్మ సమగ్రం ప్రవిలీయతే ॥

23(23) ముక్తుతడు గత సంగముల వాడు
జ్ఞానావస్థిత చేతసుడు వాడు
యజ్ఞముల మరి యాచరించు వాడు
వాడు కర్మలు పూర్తిగా లీనమైన వాడు

***24(-)*** ***అహమన్నం సదాన్నాద ఇతి హి బ్రహ్మవేదనం ।***
***బ్రహ్మవిద్ గ్రసతిగ్రాసాన్సర్వం బ్రహ్మాత్మనైవ హి ॥***
***(భృగువల్లి III-10-6) (పాశుపత బ్రహ్మ ఉప. 43)***
***(సంపూర్ణ భోజపత్రి గీత X-24)***

***24(-)*** ***నేను అన్నమును ఎపుడును అన్నాదుండ నేను***
***అనునది ఇదియే బ్రహ్మ వేదనమ్ము***
***బ్రహ్మవిదుడు బ్రహ్మాత్మ బుద్ధి చేత***
***గ్రహించు గ్రాసములు అన్నియును కూడ***

25(24) బ్రహ్మార్పణం బ్రహ్మహవిర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్ ।
బ్రహ్మైవ తేన గన్తవ్యం బ్రహ్మకర్మసమాధినా ॥

25(24) అర్పణము బ్రహ్మంబు నర్పితంబు నరయ బ్రహ్మ
యర్పణాగ్ని బ్రహ్మంబు నర్పణాహుతము బ్రహ్మ
కర్మలన్ని బ్రహ్మమ్ము యనుచు బ్రహ్మార్పణము చేయ
మరి పొందెడిది బ్రహ్మము సర్వమూ బ్రహ్మ మయము

26(25) దైవమేవాపరే యజ్ఞం యోగినః పర్యుపాసతే ।
బ్రహ్మాగ్నావపరే యజ్ఞం యజ్ఞేనైవోపజుహ్వతి ॥

26(25) అరయ దైవపరంబైన యజ్ఞములను
అనుష్టింతురు కొందరు యోగి వరులు
సరిగ బ్రహ్మాగ్ని యందు జీవంబులను
చేర్చి హోమంబు చేతురు నింక వేరువారు

27(26) శ్రోత్రాదీనీన్ద్రియాణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి ।
శబ్దాదీన్విషయానన్య ఇన్ద్రియాగ్నిషు జుహ్వతి ॥

27(26) అన్యులు దమ శ్రోత్రాది పంచేంద్రియములను
అగ్ని సంయమమందు హోమము జేయువారు
అన్యులింకొందరు శబ్దాది విషయములకు
అగ్ని యింద్రియముల హోమము జేయువారు

28(27) సర్వాణీన్ద్రియకర్మాణి ప్రాణకర్మాణి చాపరే ।
ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే ॥

28(27) వేరు కొందరు దమ ప్రాణ కర్మంబులన్ని
సర్వేంద్రియముల యొక్క కర్మంబులన్ని
సరి జ్ఞాన దీప్తమైన నాత్మ సంయమ నామ
వరయోగాగ్ని యందు హోమము చేయువారు

29(28) ద్రవ్యయజ్ఞాస్తపోయజ్ఞా యోగయజ్ఞాస్తథాఽపరే ।
స్వాధ్యాయ జ్ఞానయజ్ఞాశ్చ యతయః సంశితవ్రతాః ॥

29(28) ద్రవ్య యజ్ఞంబు దపోయజ్ఞంబు వారు
ఆ యోగమే యజ్ఞంబుగ దలచు వారు
స్వాధ్యాయ జ్ఞాన యజ్ఞంబు జేయు వారు
ప్రయత్నించు సంశిత వ్రతులైన వారు

30(29) అపానే జుహ్వతి ప్రాణం ప్రాణేఽపానం తథాఽపరే ।
ప్రాణాపానగతీ రుద్ధ్వా ప్రాణాయామపరాయణాః ॥

30(29) ప్రాణాయామ పరాయణులు మరి కొంతమంది
ప్రాణంబులందు హోమంబు అపానంబులన్ని
ప్రాణంబుల హోమంబు మరి అపానంబులందు
ప్రాణాపాన గతుల నిరోధించి జేయువారు

31(30) అపరే నియతాహారాః ప్రాణాన్ ప్రాణేషు జుహ్వతి ।
సర్వేఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపితకల్మషాః. ॥

31(30) మరి నియతాహారులు నింకను విను కొంత మంది
సరి ప్రాణంబుల ప్రాణంబు హోమము జేయు వారు
వీరలందరు యజ్ఞములను దామవి జేయు వారు
వారు యజ్ఞములచే కల్మషము క్షిపితమైన వారు

32(31) యజ్ఞశిష్టామృతభుజో యాన్తి బ్రహ్మ సనాతనమ్ ।
నాయం లోకోఽస్త్యయజ్ఞస్య కుతోఽన్యః కురుసత్తమ ॥

32(31) యజ్ఞంబుల మిగిలినవి భుజించు వారు
సనాతనమగు సద్ బ్రహ్మము పొందు వారు
యజ్ఞంబొకటి జేయని వారికి హోమంబు లేదు
విను కురుసత్తమ వారికెచట నేమి గలదు

33(32) ఏవం బహువిధా యజ్ఞా వితతా బ్రహ్మణో ముఖే ।
కర్మజాన్ విద్ధి తాన్ సర్వానేవం జ్ఞాత్వా విమోక్ష్యసే ॥

33(32) ఈ విధముగా యజ్ఞంబులన్ని
వేదములందు వివరించబడెను
తెలుసుకొను కర్మజములు యజ్ఞమ్ము లనుచు
నీవు కని పొందుము మోక్షమ్ము నపుడు

34(33) శ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరన్తప ।
సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే ॥

34(33) ద్రవ్యము వలన నగు యజ్ఞముల కన్న
శ్రేయమది పరంతప జ్ఞాన యజ్ఞంబు
చేయుచున్న అఖిల కర్మంబు పార్థ !
జ్ఞానమందున నే సమాప్తి నొందు

35(34) తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా ।
ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః ॥

35(34) జ్ఞానులైన వారి తత్వదర్శినుల కని
పాదములనంటి పరి పశ్న జేసి
వారి సేవించి నీవు వేడుకొనిన యపుడు
వారి జ్ఞానంబు నీకు బోధింతు రపుడు

36(35) యజ్జ్ఞాత్వా న పునర్మోహమేవం యాస్యసి పాణ్డవ ।
యేన భూతాన్యశేషేణ ద్రక్ష్యస్యాత్మన్యథో మయి ॥

36(35) ఇట్టి జ్ఞానంబులన్ నీవు దెలిసి పాండవ
యట్టి మోహంబున్ మరల బొందగ బోవు
యెట్టి దాని వలనన్ సర్వభూతముల సరిగ
గట్టిగ నీ నా యందు జూతు దాని దెలియు

37(36) అపి చేదసి పాపేభ్యః సర్వేభ్యః పాపకృత్తమః ।
సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం సంతరిష్యసి ॥

37(36) సర్వ పాపముల జేసిన వారి కన్న
మీరిన పాపంబు జేసితివేని నీవు
సరిగ సర్వ పాపంబులన్ని కూడా
జ్ఞానమను తెప్పచే దాటగలవు

38(37) యథైధాంసి సమిద్ధోగ్నిర్భస్మసాత్కురుతేఽర్జున ।
జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా ॥

38(37) యెఱ్రగ మండెడు యగ్గి యెపుడు
కఱ్ఱలను బూడిదగ గాల్చివేయు
నిర్మలంబైన జ్ఞానాగ్ని జేరినపుడు
సర్వ కర్మములనూ భస్మంబు జేయు

39(38) న హి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే ।
తత్స్వయం యోగసంసిద్ధః కాలేనాత్మని విన్దతి ॥

39(38) జ్ఞానంబునకు సదృశంబిల యందు లేదు
జ్ఞానంబు పవిత్రంబు దాని సరి యేది లేదు
మనుజుండు దా యోగ సంసిద్ధుడైన యంత
దన యందె జ్ఞానంబు నెరుగు కాలమున బొందు

40(39) శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరః సంయతేన్ద్రియః ।
జ్ఞానం లబ్ధ్వా పరాం శాన్తిమచిరేణాధిగచ్ఛతి ॥

40(39) శ్రద్ధావంతులకున్ లభించున్ జ్ఞానంబు
తత్పరులకున్ సంయతేంద్రియులకున్
అంత లభించ జ్ఞానంబు తత్పరమంబైన
శాంతి దొరుకు త్వరన్ వారల కెంతయున్

41(40) అజ్ఞశ్చాశ్రద్దధానశ్చ సంశయాత్మా వినశ్యతి ।
నాయం లోకోఽస్తి న పరో న సుఖం సంశయాత్మనః ॥

41(40) లేశము జ్ఞానంబు శ్రద్ధయు లేనివాడు
సంశయాత్ముడు నాశంబు బొందు
సంశయాత్మునకు సుఖంబు లేదు
సంశయము దుఃఖము నిందు నందు

42(41) యోగసన్న్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయమ్ ।
ఆత్మవన్తం న కర్మాణి నిబధ్నన్తి ధనఞ్జయ ॥

42(41) సన్న్యసించి కర్మల యోగమును చెంది
ఛిన్న సంశయమై జ్ఞానమును పొంది
దాను మనుజుండు నాత్మ నిష్ఠతను బొందు
వానికేది ధనంజయ కర్మ బంధమెందు

***43(–) యథారవిః సర్వరసాన్ ప్రభుంక్తే***
***హుతాశనశ్చాపి హి సర్వభక్షః ।***
***తథైవ యోగీ విషయాన్ ప్రభుంక్తే***
***న లిప్యతే తేపుణ్యపాపైశ్చ శుద్ధః ॥***
***(అవధూత ఉప. 2)***
***(సంపూర్ణ భోజపత్రి గీత IV-43)***

***43(–) ఎట్లు రవి సర్వ రసముల గ్రహించుచుండు***
***ఎట్లు హుతాశనుండు సర్వభక్షకుండు***
***అట్లె యోగి సర్వ విషయముల నారగించు***
***శుద్ధుండు పుణ్యపాపముల నతని నంటకుండు***

44(42) తస్మాదజ్ఞానసమ్భూతం హృత్స్థం జ్ఞానాసినాత్మనః ।
ఛిత్త్వైనం సంశయం యోగమాతిష్ఠోత్తిష్ఠ భారత ॥

44(42) అంత నజ్ఞాన సంభూతమై మొలచు దాని
అంతరంగమున నాట బడి పెరుగు దాని
ఎంత సంశయమైన జ్ఞానాసి చేత నరికి
యంత భారత ! యోగమాచరించు లెమ్ము

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
జ్ఞానయోగోనామ చతుర్థోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతిపాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబుననగు శ్రీ సమగ్ర భగవద్గీత యందు యోగ జ్ఞాన ప్రోక్త పరంపరయును, క్లిష్ట సమయమందు ధర్మ సంస్థాపనమును, శిష్ఠ రక్షణ, దుష్ఠ శిక్షణకై స్వసృజనాత్మక దివ్యమూర్తి అవతరణమును, నాలుగు విధముల గుణకర్మల వివరణయు, కర్మాకర్మల అంతరార్ధమును, **బ్రహ్మము అన్నము, అన్నాదులును అయిన తీరు** సర్వము బ్రహ్మమయమను సత్యమును, వివిధ యజ్ఞముల రీతులును, జ్ఞానోపదేశ జ్ఞానాభ్యాసముల విధమును, శ్రద్ధ వలన జ్ఞానము లభించు తీరును, జ్ఞాన ఖడ్గము వల్ల సంశయ సంహారము చేయుటయు **యోగి, సూర్యుడు మరియు అగ్ని వలె విషయముల భుక్తినందుననను విధము** గల జ్ఞానయోగమను నాలుగవ అధ్యాయము సంపన్నము.

# శ్రీ సమగ్ర భగవద్గీత

**అథ పఞ్చమో உ ధ్యాయః**

**కర్మ సన్న్యాస యోగః**

**అర్జున ఉవాచ :**

1(1) సన్న్యాసం కర్మణాం కృష్ణ పునర్యోగం చ శంససి ।
యచ్ఛ్రేయ ఏతయోరేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్ ॥

**శ్రీ భగవానువాచ :**

2(2) సన్న్యాసః కర్మయోగశ్చ నిశ్శ్రేయసకరావుభౌ ।
తయోస్తు కర్మసన్న్యాసాత్కర్మయోగో విశిష్యతే ॥

3(3) జ్ఞేయస్స నిత్యసన్న్యాసీ యో న ద్వేష్టి న కాంక్షతి ।
నిర్ద్వన్ద్వో హి మహాబాహో సుఖం బన్ధాత్ప్రముచ్యతే ॥

4(4) సాంఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదన్తి న పణ్డితాః ।
ఏకమప్యాస్థితః సమ్యగుభయోర్విన్దతే ఫలమ్ ॥

5(5) యత్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం తద్యోగైరపి గమ్యతే ।
ఏకం సాంఖ్యంచ యోగం చ యః పశ్యతి స పశ్యతి ॥

6(6) సన్న్యాసస్తు మహాబాహో దుఃఖమాప్తుమయోగతః ।
యోగయుక్తో మునిర్బ్రహ్మ న చిరేణాధిగచ్ఛతి ॥

7(7) యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేన్ద్రియః ।
సర్వభూతాత్మభూతాత్మా కుర్వన్నపి న లిప్యతే ॥

8(8) నైవ కించిత్కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్ ।
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్నశ్నన్ గచ్ఛన్ స్వపన్ శ్వసన్ ॥

9(9) ప్రలపన్ విసృజన్ గృహ్ణన్ఉన్మిషన్నిమిషన్నపి ।
ఇన్ద్రియాణీన్ద్రియార్థేషు వర్తన్త ఇతి ధారయన్ ॥

# శ్రీ సమగ్ర భగవద్గీత

**ఇపుడు ఐదవ అధ్యాయము**

**కర్మ సన్న్యాస యోగము**

**వ. అంత జ్ఞానాభిముఖుడు పరమజ్ఞాని దిశ జూసి యిట్లనియె :-**

1(1) కర్మల సన్న్యాసంబపుడు చెప్పి
మరల కర్మల గొప్ప నిపుడు చేతు
యీ రెండింట నొకటి శ్రేయమేది
సరిగ సునిశ్చితముగ చెప్పు కృష్ణ !

**వ. గురువర్యుడు శిష్యవర్యునితోనిట్లనియె :-**

2(2) సన్న్యాసంబు కర్మయోగంబు
జూడ రెండును శ్రేయస్కరంబు
కాని కర్మసన్న్యాసంబు కన్న
విన్న కర్మయోగంబు మిన్న

3(3) తాను ద్వేషించడు కాంక్షించ డెవడు
అతడు జ్ఞేయుండు నిత్య సన్న్యాసి యతడు
నిర్ద్వంది చూడ మహాబాహో యతడు
అతడు బంధముల సుఖముల వీడు వాడు

4(4) సాంఖ్యమని యోగమని పలుకుదురు బాలురు
లెఖ్ఖ జూపించి వాదించడెపుడు పండితుండు
ఒకటే యేదైన రెండింట నాచరించు వాడు
చక్కగా రెండింటి ఫలముల బొందుచుండు

5(5) సాంఖ్యులు బొందుదురే స్థలంబుల
యోగులు జెందుదురా స్థలంబుల
సాంఖ్యంబు యోగంబు యొకటైనయట్లు
దగజూచు వాడె సరిజూచు వాడు

6(6) యోగంబు లేని సన్న్యాసంబు
దుఃఖ తరము మహాబాహో
యోగయుక్తులైన మునులు
వేగముగ బ్రహ్మమును జేరుచుంద్రు

7(7) యుక్త యోగియు విశుద్ధాత్ముడెవడు
జితేంద్రియుడు విజితాత్ముడతడు
అతని ఆత్మ సర్వ భూతాత్మ యగుచు
చేతల నంటడు జేయుచున్న గూడ

8(8) కనినన్ వినినన్ నాఘ్రాణించినన్
తినినన్ దాకినన్ నిశ్వాసించినన్
దా నిద్రించినన్ మేల్కొనినన్ మాట్లాడినన్
పనులన్నడిచినన్ విడచినన్ చేయకుండినన్

9(9) తా దెరచినన్ నయనంబులను మూసినన్
యింద్రియములు ఇంద్రియార్థముల వర్తించునని
యతమానసుడై కొంచమైన జేయనట్లె
అతడు ముక్తుడు దాను తత్త్వవిదుడు

10(10) బ్రహ్మణ్యాధాయ కర్మాణి సఙ్గం త్యక్త్వా కరోతి యః ।
లిప్యతే న స పాపేన పద్మపత్రమివామ్భసా ॥

10(10) కర్మముల నర్పించి బ్రహ్మమ్ము నందు
మరి చేయునెవరు సంగమ్ము వీడి
అరయ యంట బడదు పాపముల చేత
నీటి చే నంటబడని తామరటుల

11(11) కాయేన మనసా బుద్ధ్యా కేవలైరిన్ద్రియైరపి ।
యోగినః కర్మ కుర్వన్తి సఙ్గం త్యక్త్వాఽఽత్మశుద్ధయే ॥

11(11) కాయంబు మనసు మరి బుద్ధి వలన
కేవలములైన యింద్రియముల వలన
కర్మములు యోగులు చేయుచుంద్రు
ముక్త సంగులగుచు నాత్మశుద్ధి కొరకు

12(12) యుక్తః కర్మఫలం త్యక్త్వా శాన్తిమాప్నోతి నైష్ఠికీమ్ ।
అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే ॥

12(12) యుక్తుడు కర్మఫలముల విడచి
శాంతిని నైష్ఠికంబైన దాని పొందు
ఆసక్తుడు కర్మఫలముల విడక
బంధితుండు బాగుగ కామంబు చేత

13(13) సర్వకర్మాణి మనసా సన్న్యస్యాస్తే సుఖం వశీ ।
నవద్వారే పురే దేహీ నైవ కుర్వన్నకారయన్ ॥

13(13) తా వశము గల్గిన దేహి మనము నందు
సర్వ కర్మములు సరిగ తాను సన్న్యసించి
నవద్వారపు నగరమున సుఖముగా నుండు
అవి తాను జేయడు మరి చేయించకుండు

14(14) న కర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః ।
న కర్మఫలసంయోగం స్వభావస్తు ప్రవర్తతే ॥

14(14) ఏ కర్తృత్వమునుగాని కర్మలను గాని
ఏ కర్మఫలముల సంయోగమ్ము గాని
లోకమున సృజియించ లేదు ప్రభువు
యిక స్వభావ మూలంబె కల్గించు వాని

15(15) నాదత్తే కస్యచిత్పాపం న చైవ సుకృతం విభుః ।
అజ్ఞానేనావృతం జ్ఞానం తేన ముహ్యన్తి జన్తవః ॥

15(15) అకృతములు సుకృతములైన గాని
స్వీకరింపడు యెవనివైన విభువు
చీకటి జ్ఞానంబును నావరించియున్న
లోకులు తాము మోహంబు చెందుచుంద్రు

16(16) జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశితమాత్మనః ।
తేషామాదిత్యవజ్జ్ఞానం ప్రకాశయతి తత్పరమ్ ॥

16(16) ఆత్మజ్ఞానము వల్ల దన అజ్ఞానమంత
సాంతముగ నాశమై స్వచ్ఛమైన వాని
ప్రకాశించు జ్ఞానంబు ఆదిత్యసమమై
జ్యోతియై వెలుగు యా పరమంబు కడను

17(17) తద్బుద్ధయ స్తదాత్మాన స్తన్నిష్ఠా స్తత్పరాయణాః ।
గచ్ఛన్త్యపునరావృత్తిం జ్ఞాననిర్ధూతకల్మషాః ॥

17(17) పరమ బుద్ధి వారు పరమాత్మన మనసు అయినవారు
పరమ నిష్ఠల వారు పరమ పరాయణులైన వారు
పరమ జ్ఞానమున కల్మషము నిర్ధూతమైన వారు
పరమ స్థితిని పునరావృత్తము కాని దాని పొందుచుంద్రు

***18(–)* *స్మరంత్యోఽపి ముహుస్త్వేతత్స్పృశంత్యోఽపి స్వకర్మణి ।***
***సక్తా అపి న సజ్జంతి పంకే రవి కరా ఇవ ॥***
***(అభినవగుప్త గీత V-18)***
***(సంపూర్ణ భోజపత్రి గీత V-18)***

***18(–)* *స్మరించినను మరల మరల వారు***
***స్పృశించినను స్వకర్మలను వారు***
***ఆసక్తులైన గూడ అంటకుంద్రు***
***రవి కిరణములు బురదనంటనట్లు***

19(18) విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని ।
శుని చైవ శ్వపాకే చ పణ్డితాః సమదర్శినః ॥

19(18) విద్యా వినయ సంపన్న జ్ఞాని యందు
సాధు గోవు హస్తి మరి శునకమందు
అద్దాని తినుచుండు మనుజునందు
సుదర్శి సమదర్శి పండితుండు

20(19) ఇహైవ తైర్జితః సర్గో యేషాం సామ్యే స్థితం మనః ।
నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మాద్బ్రహణి తే స్థితాః ॥

20(19) తాము గెలుతురు చక్రంబు యిహమున
సమమున స్థిరమైన మనము వారు
సమమునది బ్రహ్మంబు నిర్మలంబు
సమమున స్థిరమైన బ్రహ్మ సమము

21(20) న ప్రహృష్యేత్ప్రియం ప్రాప్య నోద్విజేత్ప్రాప్య చాప్రియమ్ ।
స్థిరబుద్ధిరసమ్మూఢో బ్రహ్మవిద్బ్రహ్మణి స్థితః ॥

21(20) బ్రహ్మస్థితి చెందిన బ్రహ్మవిదుడు
సమ్మూఢుడు కాడు స్థిరబుద్ధి యతడు
తా మురిసి పొంగడు ప్రియము గలుగ
తా మునిగి యేడ్వడు దుఃఖంబు గలుగ

22(21) బాహ్యస్పర్శేష్వసక్తాత్మా విన్దత్యాత్మని యత్సుఖమ్ ।
స బ్రహ్మయోగయుక్తాత్మా సుఖమక్షయమశ్నుతే ॥

22(21) బాహ్య స్పర్శల యందు నాసక్తి లేక
ఆత్మ సుఖమందు తన యాత్మ యందు
బ్రహ్మయోగ యుక్తాత్ముడైన వాడు
ఇహ అక్షయ సుఖము పొందుచుండు

23(22) యే హి సంస్పర్శజా భోగాః దుఃఖయోనయ ఏవ తే ।
ఆద్యన్తవన్తః కౌన్తేయ న తేషు రమతే బుధః ॥

23(22) సంస్పర్శ జాత భోగంబులు చాల
దుఃఖ కారణంబులు యెంచి చూడ
కొంచెపు కాలంపు వింతల జాల
కౌంతేయ బుధులు విడుతురాజాడ

24(23) శక్నోతీహైవ యస్సోఢుం ప్రాక్ఛరీరవిమోక్షణాత్ ।
కామక్రోధోద్భవం వేగం స యుక్తః స సుఖీ నరః ॥

24(23) శక్యం బెవ్వడు కామ క్రోధంబుల
వేగంబుల బాగుగ తాను యరికట్ట
దగ దేహ విమోక్షణకు ముందిచ్చట
సుఖి యతడె, యతడె ముక్తుడంత

25(24) యోఽన్తః సుఖోఽన్తరారామ స్తథాన్తర్జ్యోతిరేవ యః ।
స యోగీ బ్రహ్మనిర్వాణం బ్రహ్మభూతోఽధిగచ్ఛతి ॥

25(24) అంతర్సుఖి మరి అంతరారాముండు
అంతర్జ్యోతి యెంతో వెల్గుచుండు వాడు
అతడు దాను బ్రహ్మ రూపమ్ము చెందు
అంతమున బ్రహ్మ నిర్వాణంబు పొందు

26(25) లభన్తే బ్రహ్మనిర్వాణమృషయః క్షీణకల్మషాః ।
ఛిన్నద్వైధా యతాత్మానః సర్వభూతహితేరతాః ॥

26(25) దొరకున్ బ్రహ్మ నిర్వాణంబు సరిగన్
యా ఋషులకున్ క్షీణ కర్మల వారికిన్
మరి ఛిన్నవ్యధులకు యతాత్ములకున్
బ్రహ్మ నిర్వాణంబు దొరకున్ లెస్సగన్

27(26) కామక్రోధవియుక్తానాం యతీనాం యతచేతసామ్ ।
అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనామ్ ॥

27(26) కామక్రోధ వియుక్తులకు మరియున్
సమ యోగులకున్ యత చేతసులకున్
తమ యాత్మన విదితులైన వారికిన్
బ్రహ్మనిర్వాణంబు దొరకున్ లెస్సగన్

28(27) స్పర్శాన్ కృత్వా బహిర్బాహ్యాంశ్చక్షుశ్చైవాన్తరే భ్రువోః ।
ప్రాణాపానౌ సమౌ కృత్వా నాసాభ్యన్తరచారిణౌ ॥

28(27) బాహ్యమగు స్పర్శాదుల నన్నింటి
బాగుగ తాను బహిష్కరింప జేసి
చక్షువులను సరి కేంద్రీకరించి
భ్రూ మధ్యమున దగ జేర నిలిపి
నాసాభ్యాంతర చార వాయువుల
ప్రాణా పానంబుల సమము జేసి
యింద్రియము మనము బుద్ధిని
పారనివ్వక మరి నరికట్టి యుంచి

29(28) యతేన్ద్రియ మనోబుద్ధిర్మునిర్మోక్ష పరాయణః ।
విగతేచ్ఛాభయక్రోధో యస్సదాముక్త ఏవ సః ॥

29(28) ఇష్టము భయములన్ని వీడి
క్రోధంబు పూర్తిగ విడిచివేసి
ముని మోక్ష పరాయణుండు
సంయమి సదా యుక్తుడతడు

30(29) భోక్తారం యజ్ఞతపసాం సర్వలోక మహేశ్వరమ్ ।
సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాన్తిమృచ్ఛతి ॥

30(29) సర్వ యజ్ఞ తపముల భోక్త యనియు
సర్వలోక మహేశ్వరంబు ననియు
సర్వ భూతముల సహృదయంబనియు
నా రూపంబు దెలియ శాంతి కలుగు

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
కర్మసన్న్యాసయోగోనామ పఞ్చమోఽ ధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతిపాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబుననగు శ్రీ సమగ్ర భగవద్గీత యందు యోగము, సన్న్యాసము గూర్చి చర్చయును, కర్మ యోగము యొక్క శ్రేయస్కరతయును, కర్మసన్న్యాస జ్ఞానమార్గముల అభిన్నత్వమును, యోగ తదాత్మ్యత, **సూర్యకిరణములు బురదను తాకినను అంటునందని రీతి కర్మల స్మరించినను, స్పర్శించినను పరమజ్ఞానము మలినము కాని విధము,** సమదర్శిత్వము వల్ల పండిత స్థాయి, అంతరారాముని అనంత ఆనందము, సర్వేశ్వర స్వరూపమును గల కర్మ సన్న్యాస యోగమను ఐదవ అధ్యాయము సంపన్నము.

# శ్రీ సమగ్ర భగవద్గీత

**అథ షష్ఠో ఽధ్యాయః**

**ఆత్మ సంయమ యోగః**

**శ్రీ భగవానువాచ :**

1(1) అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః ।
స సన్న్యాసీ చ యోగీ చ న నిరగ్నిర్నచాక్రియః ॥

2(2) యం సన్న్యాసమితి ప్రాహుర్యోగం తం విద్ధి పాణ్డవ ।
న హ్యసన్న్యస్తసంకల్పో యోగీ భవతి కశ్చన ॥

3(3) ఆరురుక్షోర్మునేర్యోగం కర్మ కారణముచ్యతే ।
యోగారూఢస్య తస్యైవ శమః కారణముచ్యతే ॥

4(4) యదా హి నేన్ద్రియార్థేషు న కర్మస్వనుషజ్జతే ।
సర్వసంకల్పసన్న్యాసీ యోగారూఢస్తదోచ్యతే ॥

5(5) ఉద్ధరేదాత్మనాఽఽత్మానం నాత్మానమవసాదయేత్ ।
ఆత్మైవ హ్యాత్మనో బన్ధురాత్మైవ రిపురాత్మనః ॥

6(6) బన్ధురాత్మాత్మనస్తస్య యేనాత్మైవాత్మనా జితః ।
అనాత్మనస్తు శత్రుత్వే వర్తేతాత్మైవ శత్రువత్ ॥

7(7) జితాత్మనః ప్రశాన్తస్య పరమాత్మా సమాహితః ।
శీతోష్ణ సుఖదుఃఖేషు తథా మానావమానయోః ॥

8(8) జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థో విజితేన్ద్రియః ।
యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మకాంచనః ॥

9(9) సుహృన్మిత్రార్యుదాసీన మధ్యస్థ ద్వేష్య బన్ధుషు ।
సాధుష్వపి చ పాపేషు సమబుద్ధిర్విశిష్యతే ॥

# శ్రీ సమగ్ర భగవద్గీత

**ఇపుడు ఆరవ అధ్యాయము**

**ఆత్మ సంయమ యోగము**

**వ.** **పరమయోగి మరియు యిట్లనియె :-**

1(1) అడుగడతడు పండు నిండు కుండ
అడుగులిడు పనుల నాడు కూడ
చూడు చూడు వాడు సన్యాసి, యోగి చూడ
కాడు కాడెవడు యోగి అగ్గి వీడ

2(2) ఏది సన్యాసంబని వచింతురో
నదియ యోగంబు సరి పాండవ
మది సంకల్పము వదలకున్న
కాదు యోగత్వమది ఎప్పుడున్

3(3) యోగమదిరోహించు మునికి నెపుడు
సుకారణంబు కర్మంబు నగును
యోగారూఢ సంయమికి నెపుడు
సుకారణంబు శమంబు నగును

4(4) ఇంద్రియార్థములందు కర్మములయందు
నింతయు నాసక్తుడు నెపుడు కాడు
వదలు సర్వ సంకల్పంబు లెపుడు
యతడు యోగారూఢుండు వినుము

5(5) తనను దానుయె పైకి దేవలె
తనను దానుయె దోయ వలదు
తనకు దానుయె బాంధవుండు
తనకు దానుయె శాత్రవుండు

6(6) తనకు దానుయె బాంధవుండు
తన మనము తన జేతనుండ
తనకు దానుయె శాత్రవుండు
తన మనము దన చేయివీడ

7(7) మనము జేతనుండి ప్రశాంతుడైన వాడు
శీతోష్ణములందు సుఖ దుఃఖమ్ములందు
మాన మందు మరి నవమానంబు నందు
దాను పరమాత్మ గూడి సమాహితుడు

8(8) జ్ఞానవిజ్ఞాన తృప్తిత్ముడై యుండు వాడు
తాను కూటస్థుడు విజితేంద్రియుండు వాడు
మన్ను గడ్డలు సువర్ణము లొకటైన వాడు
వినుము యోగి యోగారూఢుడతడు

9(9) ఉదాసీనులందు సహృదులందు మిత్రులందు
మధ్యస్థులందు బంధువులందు ద్వేషులందు
సాధువులందు పాపము జేయు వారి యందు
సత్సమ బుద్ధియే మేలు సర్వజనుల యందు

10(10) యోగీ యుఞ్జీత సతతమాత్మానం రహసి స్థితః ।
ఏకాకీ యతచిత్తాత్మ నిరాశీరపరిగ్రహః ॥

10(10) ఏకాకి యై యత చిత్తాత్ముడై
ఏకాంతమున అపరిగ్రహుడై
యింక నిరాశియై సతతమాత్మ
లగ్నమొనరించు వాడు యోగి

11(11) శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసనమాత్మనః ।
నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరమ్ ॥

11(11) శుచియైన సుప్రదేశమందు
ఎత్తు పల్లము గాని చోటు నందు
కదలకుండని యాసనంబు పైన
కుశంబు అజినంబు చేలంబు వేసి

12(12) తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేన్ద్రియక్రియః ।
ఉపవిశ్యాసనే యుఞ్జ్యాద్యోగమాత్మవిశుద్ధయే ॥

12(12) అటుపైన మనసు నొక చోట చేర్చి
జితేంద్రియముల యతమొనర్చి
కూర్చుండి నేర్చుదురు యతులు
ఆత్మ విశుద్ధికి యోగమెపుడు

13(13) సమం కాయశిరోగ్రీవం ధారయన్నచలం స్థిరః ।
సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్ ॥

13(13) కాయము శిరము గ్రీవంబు చూడ
సూటి నుంచి నిలిపి కదల కుండి
తన ముక్కు కొనపై చూపు నుంచి
దిశల యవలోకనంబు త్యజించి

14(14) ప్రశాన్తాత్మా విగతభీ ర్బ్రహ్మచారివ్రతే స్థితః ।
మనస్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః ॥

14(14) ప్రశాంతాత్ముడై భయము విడిచి
బ్రహ్మచర్య వ్రతము గట్టి జేసి
మనసు నాకు నిచ్చి చాల కట్టి
మత్పరుడై యోగి యుండవలయు

15(15) యుఞ్జన్నేవం సదాఽఽత్మానంయోగీ నియతమానసః ।
శాన్తిం నిర్వాణపరమాం మత్సంస్థామధిగచ్ఛతి ॥

15(15) ఇట్లాత్మ నెపుడు సరిగ నిలిపి
నియతమానసుడగుచు యోగి
పరమ నిర్వాణ సమంబు శాంతి
నాయందు నిలచిన దాని పొందు

16(16) నాత్యశ్నతస్తు యోగోస్తి న చైకాన్తమనశ్నతః ।
న చాతిస్వప్న శీలస్య జాగ్రతో నైవ చార్జున ॥

16(16) తిండి పోతుకు యోగంబు రాదు
ఎండి దినకున్న దిలమంత గాదు
దండి నిద్ర కెందును వెలుగు లేదు
వెండి నిద్ర మాన నర్జున నేమి లేదు

17(17) యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు ।
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా ॥

17(17) ఎక్కువ దక్కువ గాక దినుచుండు వాడు
ఎక్కువ దక్కువ గాని పని జేయు వాడు
ఎక్కువ దక్కువ గాక నిదురించు వాడు
చక్కగ యోగంబు పొందు దుఃఖంబు వీడ

18(18) యదా వినియతం చిత్తమాత్మన్యేవావతిష్ఠతే ।
నిస్పృహస్సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా ॥

18(18) చిత్తమెపుడు వినియతంబు నైన
ఆత్మ యందది సుస్థిరంబు నగును
పూర్తి కామ నిస్పృహ కలుగు నెపుడు
నతని యోగి యంద్రు సరిగ నపుడు

19(19) యథా దీపో నివాతస్థో నేఙ్గతే సోపమా స్మృతా ।
యోగినో యతచిత్తస్య యుఞ్జతో యోగమాత్మనః ॥

19(19) గాలి లేని చోట నిలిచి యుండు
దీపమునుపమ జేసి జనులు
వాసనలు లేని యోగభ్యాసియైన వాని
యత చిత్తమును దలచు చుంద్రు

20(20) యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా ।
యత్ర చైవాత్మనాऽऽత్మానం పశ్యన్నాత్మని తుష్యతి ॥

20(20) ఎందు యోగసేవన్ నిరుద్ధమైన చిత్తంబు
పొందు యెచటన్ యుండి పరమ శాంతంబు
అందు నెచటన్ చూచునాత్మ నాత్మ యందు
చెందు చుండు నెచటన్ నది యాత్మానందంబు

21(21) సుఖమాత్యన్తికం యత్తద్బుద్ధిగ్రాహ్యమతీన్ద్రియమ్ ।
వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వత ॥

21(21) మేలు యెచటన్ బొంది యనంత సుఖంబు
నిలచి యెచటన్ యగును బుద్ధికిన్ గ్రాహ్యంబు
కలసి యెచటన్ యగును నతీంద్రియంబు
చలింపదెచటన్ పొంది యాత్మానుభవంబు

22(22) యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః ।
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే ॥

22(22) అరయు దేనిన్ యని సర్వోత్తమ పరమ లాభంబు
స్థిరమై యెచటన్ భరియించు నతిదుఃఖంబు
వరించు దేనిన్ యని యన్నిటికన్న నధికంబు
మెరయు నెచటన్ దానగుచు దేదీప్య మానంబు

23(23) తం విద్యాద్దుఃఖ సంయోగవియోగం యోగసంజ్ఞితమ్ ।
స నిశ్చయేన యోక్తవ్యో యోగోऽనిర్విణ్ణచేతసా ॥

23(23) అదియె ధ్యానయోగంబు దుఃఖ వియోగంబు
అది అనిర్విణ్ణ చేతసులకు సరిగ సుసాధ్యంబు
అది నిశ్చయాత్ములగు యోగుల పరమ ధనము
అది నిధి ధీనిధులకు దొరకు నధిస్థితి బుద్ధి సిద్ధి

24(24) సంకల్పప్రభవాన్ కామాన్ త్యక్త్వా సర్వానశేషతః ।
మనసైవేన్ద్రియగ్రామం వినియమ్య సమన్తతః ॥

24(24) సంశయముల మనము నందు బుట్టు వాని
లేశము లేకుండ నన్నింటి దుడిచి వేసి
దశేంద్రియ గ్రామమున కదుపు కంచె వేసి
విషయ వాసనలను చోరుల కద్దుపెట్టి

25(25) శనైః శనైరుపరమేద్బుద్ధ్యా ధృతిగృహీతయా ।
ఆత్మసంస్థం మనః కృత్వా న కించిదపి చిన్తయేత్ ॥

25(25) స్వంత ధైర్యమను గృహము చేరి యుండి
యంత యంతకు లోన విరమించు చుండి
సొంతము బాహ్యముల మరిచి యుండి
అంతరంగపు గుడిలోన ఆత్మను ఆత్మ తలచు

26(26) యతో యతో నిశ్చరతి మనశ్చఞ్చలమస్థిరమ్ ।
తతస్తతో నియమ్యైతదాత్మన్యేవ వశం నయేత్ ॥

26(26) చంచలము నస్థిరము నైన బుద్ధి
ఎచటి కెచటికి దా బోవుచుండు
అచట యచట దానిని పట్టు కొనుచు
దెచ్చి యాత్మ గుడిలోకి పంప వలయు

27(27) ప్రశాన్తమనసం హ్యేనం యోగినం సుఖముత్తమమ్ ।
ఉపైతి శాన్తరజసం బ్రహ్మభూతమకల్మషమ్ ॥

27(27) చల్లగ శాంతమైన మనము వాడు
ఎల్లన రజో గుణము విడుచు వాడు
కల్మషము వీడి బ్రహ్మభూతుడౌను
ఇల యోగియై పొందు పరమ సుఖము

28(28) యుఞ్జన్నేవం సదాऽऽత్మానం యోగీ విగతకల్మషః ।
సుఖేన బ్రహ్మసంస్పర్శమత్యన్తం సుఖమశ్నుతే ॥

28(28) ఆత్మ నెపుడు నట్లు నిలిపి యుంచి
వీత కల్మషుడై యుండి యోగి యెపుడు
నతడు బ్రహ్మ సంస్పర్శ సుఖము దాను
నత్యంత పరమమంబు నైన దాని పొందు

***29(–)*** *స బ్రహ్మ స శివః సేంద్రః సోక్షరః పరమః స్మృతః ।*
*స ఏవ విష్ణుః సప్రాణః సకాలగ్నిః సచంద్రమాః ॥*
*(కైవల్య ఉప.-9)*
*(సంపూర్ణ భోజపత్రి గీత VI-29)*

***29(–)*** *అతడు బ్రహ్మ అతడు శివుడింద్రుడతడు*
*అతడక్షరుండు పరమ పదమనగబడియె*
*అతడె విష్ణువు ప్రాణము కాలమతడు*
*అతడు అగ్ని మరియు చంద్రుడతడు*

**30(–)** ***స ఏవ సర్వం యద్భూతం యచ్చ భవ్యం సనాతనం ।***
***జ్ఞాత్వా తం మృత్యుమత్యేతి నాన్య పంథా విముక్తయే ॥***
***(కైవల్య ఉప.-10)***
***(సంపూర్ణ భోజపత్రి గీత VI-30)***

**30(–)** ***అతడె సర్వము భూతమేది***
***భవ్యమేది మరి సనాతనమ్ము నేది***
***అతడు తెలిసిన మృత్యువు తరింపబడును***
***అదిగాక ముక్తికి వేరు తోవ లేదు***

31(29) సర్వ భూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని ।
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః ।
*(కైవల్య ఉ. 10)*

31(29) సర్వ భూతముల యందు దనను బాగ
సర్వ భూతుములను దన యందు గూడ
సరి చూచు యోగ యుక్తాత్ముడైన వాడు
సర్వత్రముల యందు సమదర్శి యగును

**32(–)** ***ఆత్మానం అరణిం కృత్వా ప్రణవోంచోత్తరారిణం ।***
***జ్ఞాన నిర్మథనాభ్యాసాత్, పాపం దహతి పూరుషః ॥***
***(కైవల్య ఉప.-12)***
***(సంపూర్ణ భోజపత్రి గీత VI-33)***

**32(–)** ***ఆత్మను అరణిగను చేసి***
***ఉత్తరారణిగ ప్రణవమ్ము చేసి***
***జ్ఞానాభ్యాసమథనమ్ము చేయ***
***దహించు పాపము పురుషుడతడు***

33(30) యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి ॥
తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి ।

33(30) సర్వ భూతముల యందును నన్ను బాగ
సర్వ భూతములను నా యందు గూడ
సరి చూచు యోగ యుక్తాత్ముడతడు
అరయ నాకు కన్పించు నన్ను గనుము

**34(–)** ***యస్తు సర్వాణి భూతాని ఆత్మన్యేవాను పశ్యతి ।***
***సర్వభూతేషు చాత్మానం తతో న విజుగుప్సతే ॥***
***(ఈశావాస్య ఉప.-6)***
***(సంపూర్ణ భోజపత్రి గీత VI-34)***

**34(–)** ***ఎవరు సర్వభూతముల తమ యందు చూచి***
***సర్వ భూతముల యందు తమను గూడ***
***చూచుచుంద్రు వారు నిజము చూచువారు***
***వారు ఎవరినైనను జుగుప్స చేయబోనివారు***

35(31) సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః ।
సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే ॥

35(31) సర్వ భూతముల యందు స్థితమైన నన్ను
చేరి ఏకత్వంబు నెవడు భజియించుచుండు
సర్వ సమయంబుల నెట్లు వర్తించుచున్న
వర్తించు నాయందు నతడెపుడు వినుము

36(32) ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఽర్జున ।
సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః ॥

36(32) సర్వ జనులు దన తోడ సమమము ననుచు
మరి సుఖదుఃఖముల యందు నెపుడు
సర్వ సమము సాగించుచుండు నెవడు
పరమ మనీషి యోగి వరుడు నతడు చూడ

**అర్జున ఉవాచ :**

**వ.** **సర్వాంతర్యామి యిట్లు సద్బోధ చేయు చుండ సమత్వ యోగధాటికాగలేక సవ్యసాచి యిట్లనియె :-**

37(33) యోఽయం యోగస్త్వయా ప్రోక్తస్సామ్యేన మధుసూదన ।
ఏతస్యాహం న పశ్యామి చఞ్చలత్వాత్స్థితిం స్థిరామ్ ॥

37(33) సాధ్యము సమంబు వల్ల నగు నీయోగంబు
నిత్యమైన దాని నీవిపుడు దెలుపు చుండ
సత్యము దాని స్థిర స్థితిని నేను దెలియ జాల
మధుసూదన చంచలత్వము చెదురు చేయ

38(34) చఞ్చలం హి మనః కృష్ణ ప్రమాథి బలవద్దృఢమ్ ।
తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్ ॥

38(34) చంచలంబైన యట్టి మనము
ప్రమాద కారకంబు కాద కృష్ణ
వడియైన బలమైన పెనుగాలి రీతి
నరికట్ట కష్టంబు మరికల్గు భీతి

**శ్రీ భగవానువాచ :**

39(35) అసంశయం మహాబాహో మనో దుర్నిగ్రహం చలమ్ ।
అభ్యాసేన తు కౌన్తేయ వైరాగ్యేణ చ గృహ్యతే ॥

**వ. సత్యవాదిని చూచి సర్వజ్ఞుండిట్లనియె :-**

39(35) అనుమానము లేదు మహాబాహు
మనము చలము దుర్నిగ్రహమ్ము
పెనుగాలి అచలమ్ము పర్వతమ్ము
మనము ఆపచేయి అచలమ్మగు బుద్ధి

40(36) అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః ।
వశ్యాత్మనా తు యతతా శక్యోఽవాప్తుముపాయతః ॥

40(36) మనము సంయమము గాక యోగంబు లేదు
మనము వశమైన సులువుగ శక్యమగును
దన ప్రయత్నము వలన మనిషి పొందగలడు
మనో వైరాగ్యము అభ్యాసము చేయుచుండ

**అర్జున ఉవాచ :**

41(37) అయతిశ్శ్రద్ధయోపేతో యోగాచ్చలితమానసః ।
అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ గచ్ఛతి ॥

**వ. మరియు నరయ నరుండు నిట్లనియె :-**

41(37) శ్రద్ధతో గూడి దా జేయుచున్న
బుద్ధి మనమును నదుపకున్న
సిద్ధి గాక యోగము చెదరి యున్న
ఎద్ది గతి వానికి తెలుపు కృష్ణ !

42(38) కచ్చిన్నోభయవిభ్రష్టశ్ఛిన్నాభ్రమివ నశ్యతి ।
అప్రతిష్ఠో మహాబాహో విమూఢో బ్రహ్మణః పథి ॥

42(38) భ్రష్టుడగుచు బ్రహ్మమార్గమున
నష్టమగుచు కర్మమార్గమున
కష్టమొంది చెదరిన మబ్బు బోలె
రెంట జెడిన రేవడి వాడు గాడ

43(39) ఏతన్ మే సంశయం కృష్ణ ఛేత్తుమర్హస్యశేషతః ।
త్వదన్యః సంశయస్యాస్య ఛేత్తా న హ్యుపపద్యతే ॥

43(39) ఇట్టి సంశయమును శేషంబు లేక
పట్టి ఛేధించ అర్హుడవు నీవు కృష్ణ
అట్టి సంశయములన్ని నీవు కాక
ఎట్లు ఛేధించెదరు ఎవరైన కూడ

**శ్రీ భగవానువాచ :**

44(40) పార్థ నైవేహ నాముత్ర వినాశస్తస్య విద్యతే ।
న హి కల్యాణకృత్కశ్చిద్దుర్గతిం తాత గచ్ఛతి ॥

**వ. వెరుగు చెందిన నరవరునికి కరుణాకరుండిట్లనియె :-**

44(40) ఆ యతనికి పార్థ ఏ నాశంబు లేదు
ఈ యిల యందు పరమందు గూడ లేదు
నాయన నా మాట విను భయము లేదు
కళ్యాణ కర్తలకు యేమి నష్టంబు గాదు

45(41) ప్రాప్య పుణ్యకృతాం లోకానుషిత్వా శాశ్వతీః సమాః ।
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే ॥

45(41) పుణ్యంబు జేయు వారి జెంత జేరి
అనేక వత్సరములు నచట గడిపి
దాను శుచుల శ్రీమంతుల ఇంట జేరి
వినుము సుఖము నుండు యోగభ్రష్టుడతడు

46(42) అథవా యోగినామేవ కులే భవతి ధీమతామ్ ।
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్ ॥

46(42) లేక యోగుల యందు దానుద్భవించి
చక్కగ వారు ధీమతుల తోడ పెరుగు
యిక యది కూడ చాల దుర్లభంబు
సుఖము సుజను లైన వారి పాలనంబు

47(43) తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదేహికమ్ ।
యతతే చ తతో భూయస్సంసిద్ధౌ కురునన్దన ॥

47(43) తిరిగి యట్లు బుద్ధి సంయోగంబు బొందు
అర్జున పొందు పూర్వమందటి యోగమిందు
మరల ప్రయత్నమునతడు దాను చేయు
సరిగ సంసిద్ధిని దాను పొందుకొరకు

48(44) పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోఽపి సః ।
జిజ్ఞాసురపి యోగస్య శబ్దబ్రహ్మాతివర్తతే ॥

48(44) పూర్వాభ్యాసము వలన నతడు
కోరి దలచుకున్న లాగ బడుచు
నరయ యోగ జిజ్ఞాసుడైన యంత
త్వరగ శబ్ద బ్రహ్మమును దాటివేయు

49(45) ప్రయత్నాద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః ।
అనేకజన్మసంసిద్ధస్తతో యాతి పరాం గతిమ్ ॥

49(45) ప్రయత్నమున యతమానసుడైన యోగి
దా యగుచు సంశుద్ధ కిల్బిష నిర్మలంబు
వేయి జన్మల సంసిద్ధ పరమ స్థితిని
నయముగా బొందు యీ జన్మన గొప్ప దాని

50(46) తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోధికః ।
కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున ॥

50(46) ఎన్న దపస్వి కన్న మిన్న యోగి
జ్ఞాని కన్నను మిన్న యోగి యంద్రు
కన్న కర్మి కన్నను మిన్న యోగి
కనుక నర్జున నీవు యోగికమ్ము

51(47) యోగినామపి సర్వేషాం మద్గతేనాన్తరాత్మనా ।
శ్రద్ధావాన్ భజతే యో మాం స మే యుక్తతమో మతః ॥

51(47) అంత యా యోగులందు జూడ యెవరు
అంతరాత్మ యందు నన్ను నిలిపి యుంచి
అత్యంత శ్రద్ధతో భజియించు చుంద్రు
యుక్తతములు వారని దలతు నేను

*ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం*
*యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే*
*ఆత్మసంయమయోగోనామ షష్ఠోఽధ్యాయః*

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతిపాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబుననగు శ్రీ సమగ్ర భగవద్గీత యందు ఆత్మ సుధారణము, తనకు తాను బంధువు శత్రువుయగు రీతులు, యుక్తమార్గము యొక్క ప్రాముఖ్యము, ధ్యానమందు లభించు మహదానందము, **బ్రహ్మస్థితి అందిన యోగి బ్రహ్మ, శివుడు, విష్ణువు, అగ్ని మరియు సర్వమునగు విధము, ఆత్మను అరణిగ చేసి ప్రణవముతో మధనము చేసి, పాపము దహించు పురుషుని తీరు, అందరి యందు తనను, తనయందు అందరిని చూచు విధము, సమత్వము యొక్క మహాత్మ్యము,** ఆత్మద్వారా ఆత్మచే సంయమమగు తీరు, యోగభ్రష్టుడు మరల యోగ మార్గమందుకొను విధము, యోగి తపస్వి, జ్ఞాని, కర్మి కన్నను శ్రేష్ఠతముడను రహస్యము గల ఆత్మసంయమమను ఆరవ అధ్యాయము సంపన్నము.

# శ్రీ సమగ్ర భగవద్గీత

### అథ సప్తమో ఽధ్యాయః

### జ్ఞానవిజ్ఞాన యోగః

# శ్రీ సమగ్ర భగవద్గీత

### ఇపుడు ఏడవ అధ్యాయము

### జ్ఞానవిజ్ఞాన యోగము

**శ్రీ భగవానువాచ :**

**వ. మనసు కుదిరిన మనీషికి మహాత్ముడు మరియు నిట్లనియె :-**

1(1) మయ్యాసక్తమనాః పార్థ యోగం యుఞ్జన్మదాశ్రయః ।
అసంశయం సమగ్రం మాం యథా జ్ఞాస్యసి తచ్ఛృణు ॥

1. కోరి నాయందు నాసక్తుడవగుచు పార్థ
చేరి నన్నాశ్రయించి యోగమాచరించ
సరి సంశయము లేక నన్ను యెట్లు
పూర్తి తెలిసికొందువు చెప్పెదను వినుము

2(2) జ్ఞానం తేఽహం సవిజ్ఞానమిదం వక్ష్యామ్యశేషతః ।
యజ్ఞాత్వా నేహ భూయోఽన్యత్జ్ఞాతవ్య మవశిష్యతే ॥

2(2) ఆది జ్ఞానమ్ము సువిజ్ఞాన ధనము
మది దెలిసిన ఇహ నిందు నెందు
ఏది దెలియ దగినది యుండబోదు
విదితంబు జేసెద వినుము నీవు

3(3) మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే ।
యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః ॥

3(3) మనుజులందు సహస్రమందు నొకడు
యత్నించుచుండు సరిగ దా సిద్ధి కొరకు
యత్నించునట్టి యట్టి యా సిద్ధులందు
దాను యే యొకడొ తత్వవేత్త యగును

4(4) భూమిరాపోఽనలో వాయుః ఖం మనో బుద్ధిరేవచ ।
అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టదా ॥

4(4) చక్కగ భూమి జలంబు ననలంబు వాయు
నాకాశంబు మరియును మనము బుద్ధి
నింక నహంకారము నది గూడ గలసి
ప్రకృతి విభాగములు అవి అష్ట విధము

5(5) అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్ ।
జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతే జగత్ ॥

5(5) ప్రకృతి యనునది వేరు నిజము జూడ
మీరి దానికంటె ఉత్తమంబైన దాని
ధరించి జగమును జీవభూతమైన దాని
పరమ శ్రేష్ఠమైన దాని నెరుగు మిపుడు

6(6) ఏతద్యోనీని భూతాని సర్వాణీత్యుపధారయ ।
అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రలయస్తథా ॥

6(6) సర్వభూతములు యవి కలుగు చుండు
కారణంబు నందుకు ప్రకృతులు రెండు
అరయ నీజగముల కన్నింటి కెపుడు
నే ప్రభవ ప్రళయ మూలంబు నగుదు

7(7) మత్తః పరతరం నాన్యత్కించిదస్తి ధనంజయ ।
*మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ ॥*
*(బ్రహ్మో. ఉ.-11)*

7(7) అన్యంబు నాకన్న పరతరంబు
ధనంజయ లేదు కొంచెమైన చూడ
ఉన్న సూత్రంబువల్ల మణి గణంబు
మణిమాల నా వలన నీ జగంబు

8(8) రసోఽహమప్సు కౌన్తేయ ప్రభాస్మి శశిసూర్యయోః ।
ప్రణవః సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు ॥

8(8) నీరంబు నందుండు రసము నేను
సూర్య చంద్రుల యందు వెలుగు నేను
సర్వ వేదములందు ప్రణవంబు మేను
నర పౌరుషంబు ఖే శబ్దంబు నేను

9(9) పుణ్యో గన్ధః పృథివ్యాం చ తేజశ్చాస్మి విభావసౌ ।
జీవనం సర్వభూతేషు తపశ్చాస్మి తపస్విషు ॥

9(9) ఈ పృథ్వి యందుండు పుణ్య గంధంబు నేను
అగ్నియందుండు దేజ యుష్ణంబు నేను
యొప్ప సర్వ భూతముల జీవంబు నేను
దాపసుల యందు గల దపంబునేను

10(10) బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ సనాతనమ్ ।
బుద్ధిర్బుద్ధిమతామస్మి తేజస్తేజస్వినామహమ్ ॥

10(10) సర్వ భూతముల యొక్క బీజంబు నేను
పార్థ సనాతనంబు సర్వమూలంబు నేను
చేరి బుద్ధిమంతుల యొక్క బుద్ధి నేను
మరి తేజసుల యందు తేజంబు నేను

11(11) బలం బలవతాం చాహం కామరాగ వివర్జితమ్ ।
ధర్మావిరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభ ॥

11(11) బలము కామ రాగ వివర్జితము యైన
బలవంతులందుండు బలము నేను
యిల భూత కామమధర్మ విరుద్ధమైన
మేలు యట్టిది భూత కామంబు నేను

12(12) యే చైవ సాత్త్వికా భావా రాజసా స్తామసాశ్చయే ।
మత్త ఏవేతి తాన్విద్ధి న త్వహం తేషు తే మయి ॥

12(12) ఏవి సాత్విక భావంబు గలిగి యుండు
ఏవిమరి రజస్తమములందు నిలిచి యుందు
యవి యన్ని నా వలన కలుగునే గాని
యా వాని యందు నేనంటి యుండ బోను

13(13) త్రిభిర్గుణమయైర్భావైరేభిస్సర్వమిదం జగత్ ।
మోహితం నాభిజానాతి మామేభ్యః పరమవ్యయమ్ ॥

13(13) ఈ త్రిగుణముల భావముల యందు
సర్వ జనములు చాల మునిగి యుండి
పరి మోహితమై ఎంత తెలియంగ లేరు
వేరు వాని కన్న నేను మరి అవ్యయంబు

14(14) దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా ।
మామేవ యే ప్రపద్యన్తే మాయామేతాం తరన్తి తే ॥

14(14) నన్ను వారు దెలియ లేరు ఏలననిన
గుణమయము దైవికము నాదు మాయ
కన దాట కష్టంబు నదియు లోతునీరు
విన నా శరణను తెప్పతో దాట గలరు

15(15) న మాం దుష్కృతినో మూఢాః ప్రపద్యన్తే నరాధమాః ।
మాయయాఽపహృతజ్ఞానా ఆసురం భావమాశ్రితాః ॥

15(15) పాప కృతులు మూఢులు అధమ నరులు
అపహృత జ్ఞానులు మరి అసమ చరులు
తప్పి దానియందు దిగి వారు దాట లేరు
తెప్పలేక ఈదలేక దా మునుగువారు

16(16) చతుర్విధా భజన్తే మాం జనాస్సుకృతినోఽర్జున ।
ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ ॥

16(16) అంత సుకృత జనులు వారు నాల్గు తీర్లు
చింతించి భజింతు రర్జున నన్ను వారు
ఆర్తుడు జిజ్ఞాసు మరి దా చూచు జ్ఞాని
అర్థార్థి వీరు వేరు వేరు రీతులు భరతశ్రేష్ఠ

17(17) తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తిర్విశిష్యతే ।
ప్రియో హి జ్ఞానినోఽత్యర్థమహం స చ మమ ప్రియః ॥

17(17) అందు జ్ఞాని విశిష్టమైన వాడు
నిత్య యుక్తుడు ఏక భక్తుడతడు
అత్యంత ప్రియతముడు జ్ఞాని కేను
అత్యంత ప్రేమ పాత్రుడతడు నాకు

18(18) ఉదారాః సర్వ ఏవైతే జ్ఞానీత్వాత్మైవ మే మతమ్ ।
ఆస్థితః స హి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్ ॥

18(18) ఉదారులు వీరందరు అగుచునున్న
అతడు జ్ఞాని నేనె యని నాదు మతము
యుక్తాత్ముడై మనము స్థిరము నుంచి
అతడు నన్నె గతి యని నమ్ముచుండు

19(19) బహూనాం జన్మనామన్తే జ్ఞానవాన్మాం ప్రపద్యతే ।
వాసుదేవస్సర్వమితి స మహాత్మా సుదుర్లభః ॥

19(19) మరి బహు జన్మముల యంతమందు
సర్వము వాసుదేవ మయమని తెలియునతడు
దుర్లభంబునట్టి మహాత్ముండు నెందు
సరి జ్ఞానవంతుడై ఎవడు నన్ను పొందు

20(20) కామైస్తైస్తైర్హృతజ్ఞానాః ప్రపద్యన్తేఽ న్యదేవతాః ।
తం తం నియమమాస్థాయ ప్రకృత్యానియతాస్స్వయా ॥

20(20) వివిధ కామముల జేత దాము హృత జ్ఞానులగుచు
దేవతల వేరు వేరు వారు ప్రపత్తి చేయుచుండ్రు
ఆ వారి వారి నియమములందు యాస్థాయులగుచు
ప్రవృత్తులు దమదమవిచేయుచుండ్రు జనులు

21(21) యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయార్చితుమిచ్ఛతి ।
తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్ ॥

21(21) ఏ రూపంబుల దామెవరు యెవరు
అర్చించుటకు శ్రద్ధ తోడ గోరుచుండ్రు
వారి వారికి వేరుగ సరియైన శ్రద్ధ
నరసి యచలముగ నే విధియుంచు చుందు

22(22) స తయా శ్రద్ధయా యుక్తస్తస్యారాధన మీహతే ।
లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హి తాన్ ॥

22(22) వారు యట్టి శ్రద్ధలందు యుక్తులగుచు
యే రూపముల నైన వారారాధించి యుండ
వారు యా రూపములను పొందు చుండ్రు
వారి శ్రద్ధ ఫలము నే విధియించినట్లు

23(23) అన్తవత్తు ఫలం తేషాం తద్భవత్యల్పమేధసామ్ ।
దేవాన్ దేవయజో యాన్తి ***సిద్ధాన్యాంతి సిద్ధవ్రతాః*** ॥

23(23) అల్పమేధసులకు కలుగు ఫలము
అల్పమై యంతమై పోవుచుండు
దేవతలను దేవవ్రతులు కొలచుచుండ్రు
సిద్ధులను సిద్ధవ్రతులు కొలచుచుండ్రు

***24(-) యక్షాన్విద్యాధరాన్యాంతి గంధర్వస్తత్పరాయణా ।***
***భూతాన్భూత యజోయాంతి మద్భక్తా యాంతిమామపి ॥***
***(అభినవగుప్త VII-24)***
***(సంపూర్ణ భోజపత్రి గీత VII-24)***

***24(-) యక్షులను విద్యాధరులు గంధర్వులను గూడ***
***వారి వారి భక్తులు కొలచుచుండ్రు***
***కొలతురెవరిని వారిని పొందు చుండ్రు***
***కొలువ నన్నె దప్పక నన్ను పొందగలరు***

25(24) అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యన్తే మామబుద్ధయః ।
పరం భావమజానన్తో మమావ్యయమనుత్తమమ్ ॥

25(24) అవ్యయంబైన అనుత్తమంబైన నన్ను
అవ్యక్తమైన మరి పరమంబైన నన్ను
ఎవరు యాపన్న వ్యక్తిగ తలచుచుండ్రు
అవ్వారు బుద్ధి లేక దెలివి లేని వారు

26(25) నాహం ప్రకాశః సర్వస్య యోగమాయాసమావృతః ।
మూఢోఽయం నాభిజానాతి లోకో మామజమవ్యయమ్ ॥

26(25) వారు యోగమాయ జేత సమావృతులు
సర్వజనులకు నేను కనిపించబడను
పూర్తి నాగూర్చి దెలియరు మూఢజనులు
యర్జున యజుడ నేను నవ్యయుండ నేను

27(26) వేదాహం సమతీతాని వర్తమానాని చార్జున ।
భవిష్యాణి చ భూతాని మాం తు వేద న కశ్చన ॥

27(26) తెలుసు నన్నియు నాకు గతంబులన్ని
తెలుసు వర్తమానములు భవిష్యములును
తెలుసు నాకు సర్వ భూతములు ఎపుడు
తెలియంగ లేరు సంపూర్తిగ నెవరు నన్ను

28(27) ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వన్ద్వమోహేన భారత ।
సర్వభూతాని సమ్మోహం సర్గే యాన్తి పరంతప ॥

28(27) పుట్టి పుట్టగనె ప్రాణిని పట్టుచుండు
ఇచ్ఛా ద్వేషముల వల్ల కలుగుచుండు
గట్టి పగ్గములు ద్వంద మోహములు రెండు
కట్టి సర్వ భూతముల సమ్మోహ పరచు

29(28) యేషాం త్వన్తగతం పాపం జనానాం పుణ్యకర్మణామ్ ।
తే ద్వన్ద్వమోహనిర్ముక్తా భజన్తే మాం దృఢవ్రతాః ॥

29(28) గట్టు చేర మంచి పనుల జేయుచుండ
వట్టివై పాపములు యంతమును జెందు
గట్టి పగ్గములు ద్వంద మోహములు రెంటి
పట్టు విడిపించి దృఢవ్రతుడు భజియించు నన్ను

30(29) జరామరణమోక్షాయ మామాశ్రిత్య యతన్తి యే ।
తే బ్రహ్మ తద్విదుః కృత్స్నమధ్యాత్మం కర్మ చాఖిలమ్ ॥

30(29) జరామరణంబు నుండి మోక్షంబు గొరకు
ఎవరు నన్నునాశ్రయించి సరి యత్నించు చుండ్రు
వారు సమస్త యధ్యాత్మంబఖిల కర్మంబు గూడ
పరబ్రహ్మమని సరిగ దెలియగలరు

31(30) సాధిభూతాధిదైవం మాం సాధియజ్ఞం చ యే విదుః ।
ప్రయాణకాలేఽపి చ మాం తే విదుర్యుక్తచేతసః ॥

31(30) అధిభూతంబు తోడ అధి దైవంబు తోడ
అధియజ్ఞంబు తోడ గూడు నన్ను దెలియు
నతడు ప్రయాణకాలంబు నందు గూడ
యుక్త జేతసుడగుచు నన్ను దెలిసి యుండు

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
జ్ఞానవిజ్ఞానయోగోనామ సప్తమోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతిపాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబుననగు శ్రీ సమగ్ర భగవద్గీత యందు సిద్ధపదము మరియు తత్త్వవేత్త పదము లభించుట చాలా అరుదైన విధము, ఎనిమిది రీతుల ప్రకృతి స్వభావము, ప్రకృతి కన్న పరమోత్తమ స్థితి, సూత్రము మణిమాల తత్త్వము, మూల తత్త్వములు, త్రిగుణముల విధము, నాలుగు విధముల సుకృతజనులు, జ్ఞాని యొక్క శ్రేష్ఠత, **ఏ దైవమును కొలిచిన వారిని చెందు విధము మరియు పరమాత్మను కొలిచిన పరమాత్మను చెందు విధము,** వేరు విధము మరియు వేరు విధముల అర్చించుట, అవ్యక్తస్థితి, భక్తులు ఎవరిని కొలిచిన వారిని పొందెడి విధము, దృఢవ్రతుని తీరు, బ్రహ్మము గూర్చి ప్రస్తావన గల జ్ఞానవిజ్ఞానయోగమను ఏడవ అధ్యాయము సంపన్నము.

# శ్రీ సమగ్ర భగవద్గీత

**అథ అష్టమో ఽధ్యాయః**

**అక్షర పరబ్రహ్మ యోగః**

**అర్జున ఉవాచ :**

1(1) కిం తద్బ్రహ్మ కిమధ్యాత్మం కిం కర్మ పురుషోత్తమ ।
అధిభూతం చ కిం ప్రోక్తమధిదైవం కిముచ్యతే ॥

2(2) అధియజ్ఞః కథం కోఽత్ర దేహేఽస్మిన్మధుసూదన ।
ప్రయాణకాలే చ కథం జ్ఞేయోఽసి నియతాత్మభిః ॥

**శ్రీ భగవానువాచ :**

3(3) అక్షరం బ్రహ్మ పరమం స్వభావోఽధ్యాత్మముచ్యతే ।
భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః ।

4(4) అధిభూతం క్షరో భావః పురుషశ్చాధిదైవతమ్ ।
అధియజ్ఞోఽహమేవాత్ర దేహే దేహభృతాం వర ॥

5(5) అన్తకాలే చ మామేవ స్మరన్ముక్త్వా కలేవరమ్ ।
యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః ॥

6(6) యం యం వాపి స్మరన్ భావం త్యజత్యన్తే కలేవరమ్ ।
తం తమేవైతి కౌన్తేయ సదా తద్భావభావితః ॥

7(7) తస్మాత్సర్వేషు కాలేషు మామనుస్మర యుధ్యచ ।
మయ్యర్పితమనోబుద్ధిర్మామేవైష్యస్యసంశయః ॥

8(8) అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా ।
పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచిన్తయన్ ॥

***9(-)*** *యదానద్య స్యందమానాః సముద్రే*
*గచ్ఛంతస్తం నామరూపేవిహాయ ।*
*తథావిద్వాన్నామరూపాద్విముక్తః*
*పరాత్పరం పురుష ముపైతి దివ్యం ॥*
*(ముండక III-24) (సంపూర్ణ భోజపత్రి గీత VIII-9)*

# శ్రీ సమగ్ర భగవద్గీత

**ఇపుడు ఎనిమిదవ అధ్యాయము**

**అక్షర పరబ్రహ్మ యోగము**

**వ. బ్రహ్మ విద్యాభ్యాసకుండు బ్రహ్మజ్ఞానికి యిట్లనియె :-**

1(1) బ్రహ్మమనగ నేమి ఆధ్యాత్మ మది యేది
కర్మమనగ నేమి అధిభూతంబు యేది
నిర్మలుండ జెప్పు అధిదైవంబు యేది
మర్మంబు లేవి పురుషోత్తమ యా రీతులేవి

2(2) అధియజ్ఞంబు యేది ఈ దేహంబు నందు
అద్దాని గూర్చి యెట్లు పూర్తిగ దెలియ గలరు
యుక్త చేతసులు ప్రయాణకాలంబు నందు
మధుసూదన యెట్లు దెలియుదురు నిన్ను

**వ. బ్రహ్మజ్ఞాని బ్రహ్మజిజ్ఞాసువునకిట్లనియె :**

3(3) అందురు అక్షర పరమంబును బ్రహ్మంబు యనుచు
అందురు స్వభావమును మరి ఆధ్యాత్మమనుచు
భూతభావంబులకు ఉద్భవ కారకంబునేది
ఏది సృష్టిక్రియయై వెలయు అది కర్మంబునంద్రు

4(4) క్షరభావంబేది యది అధిభూతంబు నంద్రు
పురుషుండు నతని నధిదైవంబు నంద్రు
మరి యీ దేహమున నన్నె అధియజ్ఞుడంద్రు
దేహధారులలో శ్రేష్ఠుడా దీని నరయు నీవు

5(5) అంత కాలమున దానెవరు సరిగ నన్ను
మది దలచుచు కళేబరము విడిచివెడలు
అతడు నారూపమును సరిగ చెందుచుండు
ఎంతయు సంశయము వలదు దాని యందు

6(6) అంత కాలమందు దానెవడు దేని దేని
మది దలచుచు కళేబరము విడచి వెడలు
అతడు ఆ యా రూపముల పొందుచుండు
కౌంతేయ వాని భావప్రభావంబు వలన అతడు

7(7) కాన సర్వ కాలములందును నీవు నరయ
నన్ను స్మరియించుచు చేయు యుద్ధంబు గూడ
మనము బుద్ధి నాకు యర్పితమైనందు వల్ల
నన్ను పొందగలవు నీవు, సంశయంబు లేదు

8(8) అభ్యాస యోగ యుతుడవై నగుచు నీవు
అన్యములయందు ఆసక్తి లేని మనము చేత,
దివ్యుడై ఆత్మస్థితుడవైన పరమపురుషు
అవ్యయుని చింతించ, పరమంబు పొందు దీవు

***9(-)*** ***ఎట్లు నదులు ప్రవహించుచు తమ నామరూపములు విడిచి***
***పోవుచు అంతమున సముద్రమునందు కలియుచుండు***
***అట్లు విద్వాంసుడు శుద్ధాత్మ తన నామరూపములు వదిలి***
***దివ్యమైన పరాత్పర పురుషునందు కలిసిపోవుచుండు***

10(9) కవిం పురాణమనుశాసితార
మణోరణీయాంసమనుస్మరేద్యః ।
సర్వస్య ధాతారమచిన్త్యరూప
మాదిత్యవర్ణం తమసః పరస్తాత్ ॥

10(9) కవి యెవ్వడు పురాణుండెవ్వడు యనుశాసితారుండెవ్వడు
యెవ్వడణువు నందణువు అనుస్మరించ దగు వాడెవ్వడు
సర్వస్వ ధాత దానెవ్వడు నచింత్య రూపుండెవ్వడు
యెవ్వడాదిత్యవర్ణుడు తమసమునకు ఆవల యెవ్వడు

11(10) ప్రయాణకాలే మనసాచలేన
భక్త్యా యుక్తో యోగబలేన చైవ ।
భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్య సమ్యక్
స తం పరం పురుషముపైతి దివ్యమ్ ॥

11(10) వానినంతమున యోగ బలము గూడి
మనము నచలముండ యుక్త భక్తి జేసి
ప్రాణంబు భ్రూమధ్యమున నిలిపి
మనుజుండు దివ్యంబు పరమంబు బొందు

12(11) యదక్షరం వేదవిదో వదన్తి
విశన్తి యద్యతయో వీతరాగాః ।
యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి
తత్తే పదం సంగ్రహేణ ప్రవక్ష్యే ॥
(కఠ ఉ. I-2-15)

12(11) వేదవిదులు వదింతురు దేనినక్షరంబనుచు
యతులు ప్రవేశింతురు దేనిని వీత రాగులగుచు
బుధులు ఇచ్ఛింతురు దేనిని బ్రహ్మచర్యులగుచు
పదము నట్టి దాని ప్రవచింతు సంగ్రహమ్ము నిపుడు

***13(-)*** *యచ్ఛ వాచా నాభ్యుదితమభ్యుద్యతే చ యేన వాక్ ।*
*త దేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిద ముపాసతే ॥*
***(కేన I-4)***
***(సంపూర్ణ భోజపత్రి గీత VIII-13)***

***13(-)*** ఏ దేనిని వాక్కులు తెలుపంగ లేవు
ఏ దేని వల్ల వాక్కులు తెలుపగలవు
అదియే బ్రహ్మము నీవు తెలియు,
కాని ఇది కాదు ఉపాసించెదరు దేని

***14(-)*** *మనుతేయన్న మనసా యేనాహుశ్చ మనో మతం ।*
*త దేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిద ముపాసతే ॥*
***(కేన I-5)***
***(సంపూర్ణ భోజపత్రి గీత VIII-14)***

***14(-)*** ఏ దేనిని మనసు గుర్తించ లేదు
ఏ దేని వల్ల మనసు గుర్తించగలదు
అదియె బ్రహ్మము నీవు తెలియు దాని
ఇది కాదు ఉపాసించెదరు దేని

***15(-)*** *య చ్చక్షుషా నపశ్యతి యేన చక్షూంషి పశ్యతి ।*
*త దేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిద ముపాసతే ॥*
***(కేన I-6)***
***(సంపూర్ణ భోజపత్రి గీత VIII-15)***

***15(-)*** ఏ దేనిని కన్నులు కానంగ లేవు
ఏ దేని వల్ల కన్నులు కానగలవు
అదియె బ్రహ్మము నీవు తెలియు దాని
ఇది కాదు ఉపాసించెదరు దేని

***16(-)*** *శ్రుణోతి యన్నశ్రోత్రేణ యేనశ్రోత్రమిదం శ్రుతం ।*
*త దేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిద ముపాసతే ॥*
***(కేన I-7)***
***(సంపూర్ణ భోజపత్రి గీత VIII-16)***

***16(-)*** ఏ దేనిని శ్రోత్రములు వినుచుండ లేవు
ఏ దేని వల్ల శ్రోత్రములు వినుచుండ గలవు
అదియె బ్రహ్మము నీవు తెలియు దాని
ఇది కాదు ఉపాసించెదరు దేని

***17(-)*** *ప్రణీతి యన్న ప్రాణేన ప్రాణః ప్రణీయతే యతః ।*
*త దేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిద ముపాసతే ॥*
***(కేన I-8)***
***(సంపూర్ణ భోజపత్రి గీత VIII-17)***

***17(-)*** ఏ దేనిని ప్రాణము ప్రాణక్రియ చేయించలేదు
ఏ దేని వల్ల ప్రాణము ప్రాణక్రియ చేయగలదు
అదియె బ్రహ్మము నీవు తెలియు దాని
ఇది కాదు ఉపాసించెదరు దేని

***18(-)*** *ఏతద్ధ్యేవాక్షరం బ్రహ్మ దేవామృతం పరమ్ ।*
*ఏతద్ధ్యే వాక్షరం జ్ఞాత్వా యోయదిచ్ఛేతదాప్నుయాత్ ॥*
***(కఠ I-2-16)***
***(సంపూర్ణ భోజపత్రి గీత VIII-18)***

***18(-)*** ఇదియె నిశ్చయము అక్షరము బ్రహ్మ
ఇదియె నిశ్చయము అమృతమ్ము పరము
దీనిని అవ్యయమును తెలియు చుండు నెవరు
ఏ దేనిని ఇచ్ఛించునది యతని దగును

***19(-)*** *ఏతదాలంబనం శ్రేష్ఠమేతదాలంబనం పరమ్ ।*
*ఏతదాలంబనం జ్ఞాత్వా ప్రాప్నోతి పరమం గతిమ్ ॥*
***(కఠ I-2-17)***
***(సంపూర్ణ భోజపత్రి గీత VIII-19)***

***19(-)*** ఈ ఆధారము శ్రేష్ఠమ్ము చూడ
ఈ ఆధారము పరము గూడ
ఈ ఆధారమ్ము ఎవరైన తెలిసికొనగ
పరమ గతిని ప్రాప్తమ్ము చేసికొంద్రు

20(12) సర్వద్వారాణి సంయమ్య మనో హృది నిరుధ్య చ ।
మూర్ధ్న్యాధాయాత్మనః ప్రాణమాస్థితో యోగధారణామ్ ॥

20(12) సర్వ ద్వారముల సంయమమ్ము చేసి
మరి మనమును హృదయమందు నిలిపి
మూర్ధ్నమందు ప్రాణముల చేర్చి యుంచి
సరిగ ఆత్మయోగ ధారణము చేసి

21(13) ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్ మామనుస్మరన్ ।
యః ప్రయాతి త్యజన్దేహం స యాతి పరమాం గతిమ్ ॥
*(అమృతనాద ఉ.-21)*

21(13) బ్రహ్మమగు ఓంకారమునుచ్చరించుచుండి
దేహములనన్నిట నున్న నన్ను దలచి
దేహము నెవరు త్యజియించుచుండు
మహాత్ముడైనతడు పరమ గతిని పొందు

***22(-)*** ***తదేతదక్షరం బ్రహ్మ స ప్రాణోవాంగ్మనశ్చ సః ।***
***తత్సత్యమమృతం చైవ తద్విద్ధి భరతర్షభః ॥***
***(భోజపత్రి VIII-18)***
***(సంపూర్ణ భోజపత్రి గీత VIII-22)***

***22(-)*** ***అదియె ఈ అక్షరము బ్రహ్మ***
***అదియె ప్రాణము మనసు గూడ***
***అదియె సత్యము అమృతమ్ము గూడ***
***భరతశ్రేష్ఠ ! దీనిని నీవు తెలియువోయి***

***23(-)*** ***ప్రణవో ధనుః శరోహ్యాత్మా, బ్రహ్మ తల్లక్ష్య ముచ్యతే ।***
***అప్రమత్తేన వేద్ధవ్యం శరవత్తన్మయో భవేత్ ॥***
***(ముండక II-2-4)***
***(సంపూర్ణ భోజపత్రి గీత VIII-23)***

***23(-)*** ***ప్రణవమ్ము ధనువుగాను ఆత్మ శరము గాను***
***బ్రహ్మమును దానికి లక్ష్యమ్ము గాను***
***అప్రమత్తతన వేయవలయు***
***శరము వలె తన్మయత్వమ్ము యగును***

***24(-)*** ***ధనుర్గృహీత్వౌపనిషదం మహాస్త్రం***
***శరం హ్యుపాసానిశితం విధాయ ।***
***ఆయమ్య తద్భావగతేన ధీరో***
***లక్ష్యం తదేవాక్షరమిత్యవైహి ॥***
***(ముండక II-2-3) (సంపూర్ణ భోజపత్రి గీత VIII-24)***
*(*ముండకోపనిషత్తులోని ఈ 2 శ్లోకములు భోజపత్రి గీతలో ముందు వెనుకలైనవి. కొన్ని శబ్దములు మారినవి. అయినను చైతన్యము, అర్థము చెక్కు చెదరలేదు.)*

***24(-)*** ***ధనువు చేత గొని దీని మహాస్త్రమైన దాని***
***శరమును, ఉపాసనతో పదునైన దానిని, సంధానమ్ము చేసి***
***మనస్సు నారిని బుద్ధితో లాగి ఆయమమ్ము చేసి***
***ధీరుండు లక్ష్యమును ఆ బ్రహ్మమని తెలియవలయు***

25(14) అనన్యచేతాస్సతతం యో మాం స్మరతినిత్యశః ।
తస్యాహం సులభః పార్థ నిత్యయుక్తస్య యోగినః ॥

25(14) సతత మనన్య జేతసుడగుచు నన్ను
నిత్యంబు యెవడు స్మరియించు చుండు
నిత్యయుక్తుడైన యోగి యగును నెవడు
పార్థ ! నేను వానికి జాల సులభ మగుదురు

26(15) మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయ మశాశ్వతమ్ ।
నాప్నువన్తి మహాత్మానస్సంసిద్ధిం పరమాం గతాః ॥

26(15) పరమ సంసిద్ధిని దాము జెంది
చేరి నన్ను మహాత్ములైన వారు
మరి దుఃఖాలయమశాశ్వతంబు
మారు జన్మను తిరిగి పొందబోరు

27(16) ఆ బ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోఽర్జున ।
మాముపేత్య తు కౌన్తేయ పునర్జన్మ న విద్యతే ॥

27(16) కన బ్రహ్మవరకుండెడి లోకంబు లెల్ల
పునరావర్తమర్జున కల్గించు చుండు
కాని నన్ను బొందిన మహాత్ముడైన వాడు
పునర్జన్మ విడిచి నన్ను కలియు చుండు

28(17) సహస్రయుగపర్యన్తమహర్యద్బ్రహ్మణో విదుః ।
రాత్రింయుగసహస్రాన్తాం తేఽహోరాత్రవిదో జనాః ॥

28(17) సహస్ర యుగపర్యంతము బ్రహ్మదినము
సహస్ర యుగపర్యంతమును బ్రహ్మరాత్రి
సహస్రముల రెండింటినహోరాత్రముల
గహనముల దెలియ, దెలియు వెలుగు నీడ

29(18) అవ్యక్తాద్వ్యక్తయః సర్వాః ప్రభవన్త్యహరాగమే ।
రాత్ర్యాగమే ప్రలీయన్తే తత్రైవావ్యక్తసంజ్ఞకే ॥

29(18) ప్రారంభము బ్రహ్మ దినము యగుచుండునపుడు
సర్వ అవ్యక్తములు వ్యక్తములన ప్రభవించు చుండు
మరి బ్రహ్మ రాత్రి దరిజేరు సమయంబునందు
సర్వ వ్యక్తములు అవ్యక్తములన లీనమగుచునుండు

30(19) భూతగ్రామస్స ఏవాయం భూత్వా భూత్వా ప్రలీయతే ।
రాత్ర్యాగమేఽవశః పార్థ ప్రభవత్యహరాగమే ॥

30(19) సర్వ భూతములు కర్మంబు వలన
మరల మరల పుట్టి పోవుచుండు
పార్థ ! దినాగమమున ప్రభవించుచుండు
రాత్రి యందు లీన మగుచు నుండు

31(20) పరస్తస్మాత్తు భావోఽన్యోఽవ్యక్తోఽవ్యక్తాత్సనాతనః ।
యస్స సర్వేషు భూతేషు నశ్యత్సు న వినశ్యతి ॥

31(20) అవ్యక్తము కన్న పరమైన దేది
అవ్యక్తమున గూడ నది యుండునేది
సర్వ సనాతంబైన సద్వస్తువేది
సర్వము నాశంబైన నది నాశంబు గాదు

32(21) అవ్యక్తోఽక్షర ఇత్యుక్తస్తమాహుః పరమాం గతిమ్ ।
యం ప్రాప్య న నివర్తన్తే తద్ధామ పరమం మమ ॥

32(21) దేని నవ్యక్తమక్షరంబని యంద్రు విదులు
దేనిని పరమమైన గతి యని యంద్రు మునులు
దేనిని ప్రాప్తమంది మరల నివర్తించబడరు
అది పరమ ధామంబు నా స్థానంబు దెలియు

33(22) పురుషః స పరః పార్థ భక్త్యా లభ్యస్త్వనన్యయా ।
***33(–)*** ***యంప్రాప్య నపునర్జన్మ లభతే యోగినోఽర్జున ॥***
**(భోజపత్రి VIII-33/2)**
***(సంపూర్ణ భోజపత్రి గీత VIII-33I2)***

33(22) ఆ పరమ పురుషుండు పార్థ !
లభించు నన్యన్య భక్తి వలన
***33(–)*** ***ఎవరు ప్రాప్తించినంత అర్జున !***
***యోగులకు ఇక పునర్జన్మ లేదు***

***34(22)*** యస్యాన్తఃస్థాని భూతాని ***యత్ర సర్వం ప్రతిష్ఠితమ్ ।***
***(భోజపత్రి VIII-34/2)*** ***(సంపూర్ణ భోజపత్రి గీత VIII-34I2)***

***34(22)*** భూతము లంతస్థితంబు దేని యందు
***ఎచట సర్వము ప్రతిష్ఠితంబు***

35(23) యత్ర కాలే త్వనావృత్తిమావృత్తిం చైవ యోగినః ।
ప్రయాతా యాన్తి తం కాలం వక్ష్యామి భరతర్షభ ॥

35(23) ఎవరు యే యోగులు యేకాలమందు వెడల
ఆవృత్తి ననావృత్తిని దా పొందుచుంద్రు
ఆయా విధములా కాలములవి నీకు నిపుడు
ప్రవచించెదను నేను విను భరత శ్రేష్ఠ

36(24) అగ్నిర్జ్యోతిరహశ్శుక్ల ష్షణ్మాసా ఉత్తరాయణమ్ ।
తత్ర ప్రయాతా గచ్ఛన్తి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః ॥

36(24) జ్యోతి యగ్ని దినము శుక్లపక్షంబు లింక
ఉత్తరాయణంబును వీని మార్గంబులందు
నతడు పోవుచుండు నెవడు బ్రహ్మ విదుడు
పొందుచుండును బ్రహ్మమును దప్పకుండ

37(25) ధూమో రాత్రిస్తథా కృష్ణష్షణ్మాసా దక్షిణాయనమ్ ।
తత్ర చాన్ద్రమసం జ్యోతిర్యోగీ ప్రాప్య నివర్తతే ॥

37(25) రాత్రంబు ధూమంబు కృష్ణ పక్షంబులింక
దక్షణాయనంబు వాని మార్గంబులందు
అతడు పోవుచుండు నెవడు ప్రచ్ఛాయ చెంది
దా దరలి వచ్చుచుండు దగిలి చక్రంబు నందు

38(26) శుక్లకృష్ణే గతీ హ్యేతే జగతః శాశ్వతే మతే ।
ఏకయా యాత్యనావృత్తిమన్యయాఽఽవర్తతే పునః ॥

38(26) వెలుగు జీకట్ల పక్షములు రెండు
కల్గి యీ జగమున శాశ్వతంబు యుండు
వెలుగు మార్గములు నివృత్తి జేయ
కల్గ జేయు నావృత్తిని చీకట్ల తోవ

39(27) నైతే సృతీ పార్థ జానన్యోగీ ముహ్యతి కశ్చన ।
తస్మాత్సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున ॥

39(27) ఈ రెండు తోవలు తెలియువాడు
అరయ మోహమెపుడు చెందలేడు
సర్వ కాలములందు, కనుక నీవు
అర్జున యోగ యుక్తుడవు కమ్ము

40(28) వేదేషు యజ్ఞేషు తపఃసు చైవ
దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టమ్ ।
అత్యేతి తత్సర్వమిదం విదిత్వా
యోగీ పరం స్థానముపైతి చాద్యమ్ ॥

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
అక్షరపరబ్రహ్మయోగోనామ అష్టమోఽ ధ్యాయః

40(28) వేదంబు యజ్ఞంబు దపంబు లందు
సద్దానమందు యే పుణ్య ఫలము లుండు
అతడు యోగి వాని నతిక్రమించి యుండు
ఆద్యంబు పరమ స్థానంబు పొందు

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతిపాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబుననగు శ్రీ సమగ్ర భగవద్గీత యందు బ్రహ్మము, అధ్యాత్మము, కర్మ, అధిభూతము, అధిదైవము, అధియజ్ఞము, ప్రయాణ కాలమున బ్రహ్మయుతుడై యుండు విధము, **నదులు సముద్రములో నామ రూపములు మాసి కలియు రీతి, బ్రహ్మజ్ఞాని శరీరము వదిలిన తరువాత పేరు, రూపు వదిలి పరాత్పరునిలో కలియు విధము, ఇంద్రియములు దేనిని నడుపలేవో, కాని దేని వలన ఇంద్రియములు నడుస్తాయో నదియే బ్రహ్మము అనే సత్యము,** ఓంకారము యొక్క పరమస్థితి మరియు ఆత్మస్థితి, **బ్రహ్మమను లక్ష్యమును, ప్రణవమను ధనుస్సు మరియు ఆత్మయను శరముతో చేరుట, పరమ పురుషుడు ప్రాప్తించినంత పునర్జన్మ యుండని విధము,** భూతముల యొక్క రాకపోకలు, వెలుగు చీకట్ల తోవలు మరియు పరమస్థానమును పొందు విధములు గల అక్షర పరబ్రహ్మయోగమను ఎనిమిదవ అధ్యాయము సంపన్నము

# శ్రీ సమగ్ర భగవద్గీత

**అథ నవమో ఽ ధ్యాయః**

**రాజవిద్యా రాజగుహ్యా యోగః**

**శ్రీ భగవానువాచ :**

1(1) ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యామ్యనసూయతే ।
జ్ఞానం విజ్ఞానసహితం యజ్ఞాత్వా మోక్ష్యసేఽ శుభాత్ ॥

2(2) రాజవిద్యా రాజగుహ్యం పవిత్రమిదముత్తమమ్ ।
ప్రత్యక్షావగమం ధర్మ్యం సుసుఖం కర్తుమవ్యయమ్ ॥

3(3) అశ్రద్దధానాః పురుషా ధర్మస్యాస్య పరన్తప ।
అప్రాప్య మాం నివర్తన్తే మృత్యుసంసారవర్త్మని ॥

4(4) మయా తతమిదం సర్వం జగదవ్యక్తమూర్తినా ।
మత్స్థాని సర్వభూతాని న చాహం తేష్వవస్థితః ॥

5(5) న చ మత్స్థాని భూతాని పశ్య మే యోగమైశ్వరమ్ ।
భూతభృన్న చ భూతస్థో మమాత్మా భూతభావనః ॥

6(6) యథాఽఽకాశస్థితో నిత్యం వాయుస్సర్వత్రగో మహాన్ ।
తథా సర్వాణి భూతాని మత్స్థానీత్యుపధారయ ॥

***7(-) ఏవం హి సర్వభూతేషు చరామ్యనభిలక్షితః ।***
***భూతప్రకృతిమాస్థాయ సహైవ వినైవచ ॥***
***(అభినవగుప్త గీత IX-7)***
***(సంపూర్ణ భోజపత్రి గీత IX-7)***

8(7) సర్వభూతాని కౌన్తేయ ప్రకృతిం యాన్తి మామికామ్ ।
కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహమ్ ॥

9(8) ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః ।
భూతగ్రామమిమం కృత్స్నమవశం ప్రకృతేర్వశాత్ ॥

# శ్రీ సమగ్ర భగవద్గీత

**ఇపుడు తొమ్మిదవ అధ్యాయము**

**రాజవిద్యా రాజగుహ్యా యోగము**

**వ. పరమ పురుషుడు సర్వోత్తమునకు యిట్లనియె :-**

1(1) నీవు యిక వినుము గుహ్య తమము నిపుడు
ప్రవచించెదను ప్రేమ ననసూయ నీకు
ఏ విధము జ్ఞానంబు మరి విజ్ఞాన మదియ
ఎవరైన దానిని దెలియ కలుగు మోక్షంబు

2(2) ఆ విద్య రాజవిద్య గుహ్యరాజంబు
పవిత్రంబు మరియు నుత్తమంబు
నవ్యయంబు సుఖము యోగ్యంబు
సువిద్య స్వయము నేర్చదగు ధర్మవిద్య

3(3) ఎవరు ఈ ధర్మమున శ్రద్ధ లేని వారు
వారు పరంతప తెలియలేని వారు
చేరి మృత్యు సంసార మార్గంబు నందు
మరి నన్ను పొందకనె దిరుగువారు

4(4) అవ్యక్త మూర్తి అక్షయ బ్రహ్మమైన నేను
సర్వ జగముల వ్యాపించి యందు నెపుడు
సర్వ భూతములు నాయందు యుండు జూడ
అవస్థితుడను గాను నేను ఎవని యందు

5(5) సర్వ భూతములు యవి నాయందు లేవు
ఐశ్వర్యంబైన నా యోగ మహిమ జూడు నీవు
భావనంబు భూతములు నా యాత్మ నందు నైన
సర్వ భూత భర్త నా యాత్మ భూతస్థంబెంత గాదు

6(6) యెట్లు యాకాశస్థితమై నిత్యమై యుండు
యిల వాయువు గొప్పది సర్వత్ర చారణంబు
యట్లు సర్వ భూతములు నా యందు నుండు
కలుగు సర్వ భూతములు నా వలన వినుము

***7(-) అట్లె సర్వభూతములందు చరింతు నేను***
***కనిపించకుండి లక్ష్యము గాకుండి కూడ***
***భూత ప్రకృతినాశ్రయించి యుందు నేను***
***వానితోడ లోన కూడ మరి బయట కూడ***

8(7) సర్వ భూతములు నీవు కౌంతేయ జూడ
క్షరమగుచు నుండి కల్ప క్షయము నందు
నా ప్రకృతి యందు నంత యిమిడి యుండు
తిరిగి కల్పాది నేను వాని సృజియించుచుందు

9(8) ప్రకృతి వశంబులు నవియు గాన
నా ప్రకృతిని నేను స్వీకరించి
నే సృజియించుదు మరల మరల
సర్వ భూతములను తడవ తడవ

10(9) న చ మాం తాని కర్మాణి నిబధ్నన్తి ధనంజయ ।
ఉదాసీనవదాసీన మసక్తం తేషు కర్మసు ॥

10(9) మరి యధ్యక్షుడనై నేను యుండి
నేను ఉదాసీనుని వలె ఆసీనుడగుదు
నన్ను ఆ కర్మములు యెపుడు గూడ
ధనంజయ ! యింతయు బంధించ లేవు

11(10) మయాఽ ధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరమ్ ।
హేతునానేన కౌన్తేయ జగద్విపరివర్తతే ॥

11(10) మరి యధ్యక్షుడనై నేను యుండి
ప్రకృతి సృజియించు చుండు
చరాచరము నంతయును గూడ
పరివర్తించుచుండు జగము యంత

12(11) అవజానన్తి మాం మూఢా మానుషీం తనుమాశ్రితమ్ ।
పరం భావమజానన్తో మమ భూతమహేశ్వరమ్ ॥

12(11) అవివేకులు నా గూర్చి మూఢ జనులు
అవతారియైన మనుష్యరూపియైన
సర్వ భూతమహేశ్వరుండనైన నన్ను
అవమానంబు జేయుచుండు వారు *(Discuss)*

13(12) మోఘాశా మోఘకర్మాణో మోఘజ్ఞానా విచేతసః ।
రాక్షసీమాసురీం చైవ ప్రకృతిం మోహినీం శ్రితాః ॥

13(12) మోఘాశా పరులు మోఘ కర్మము జేయు వారు
మోఘ జ్ఞానులు మోహమును జెందు వారు
అజ్ఞాన జనులు మరియు బుద్ధిలేని వారు
ప్రకృతులు అసుర రాక్షసులగుచు చెలగు వారు

14(13) మహాత్మానస్తు మాం పార్థ దైవీం ప్రకృతిమాశ్రితాః ।
భజన్త్యనన్యమనసో జ్ఞాత్వా భూతాదిమవ్యయమ్ ॥

14(13) మహాత్ములు వారు మంచి పనులు చేయువారు
మహా జ్ఞానులు మోహంబు యంత జెందలేరు
మహా జనులు మరి నాయందు బుద్ధి కలుగువారు
మహా దివ్య ప్రకృతి కల్గి పార్థ నన్ను భజించువారు

15(14) సతతం కీర్తయన్తో మాం యతన్తశ్చ దృఢవ్రతాః ।
నమస్యన్తశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే ॥

15(14) కీర్తించు వారు కీర్తనల వారు
నిత్య యుక్తులై యజియుంచువారు
యత్నించువారు దృఢవ్రతులు
భక్తితోడ నమస్కరించు వారు

16(15) జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజన్తో మాముపాసతే ।
ఏకత్వేన పృథక్త్వేన బహుధా విశ్వతోముఖమ్ ॥

16(15) ఇక జ్ఞాన యజ్ఞమున నుపాసించువారు
ఏకత్వంబున పృథక్త్వంబు చూచువారు
పెక్కు విధముల నన్ను పూజించువారు
నిక్కము విశ్వతోముఖుడు నన్ను చేరువారు

17(16) అహం క్రతురహం యజ్ఞః స్వధాహమహమౌషధమ్ ।
మన్త్రోఽ హమహమేవాజ్యమహమగ్నిరహం హుతమ్ ॥

17(16) నేను క్రతువును యజ్ఞంబు నేను
నేను పిండంబు నౌషధంబు నేను
నేను మంత్రంబు నాజ్యంబు నేను
నేను యగ్నియును హుతంబు నేను

18(17) పితాహమస్య జగతో మాతా ధాతా పితామహః ।
వేద్యం పవిత్ర మోంకార ఋక్సామయజురేవ చ ॥

**18(17) నేను తండ్రిని నేను తల్లియును**
**నేను ధాతను నేను తాతయును**
**నేను పవిత్ర ఓంకారమ్ము నేను**
**నేను వేదములు నేను వేద్యమ్ము**

**18.అ. మానము నేను నేను మాన్యమ్ము**
**మౌనము నేను నేనునమౌనమ్ము**
**ముని నేను మణి నేను నేను మన్ను**
**నీ నమము మనము నేను నన్ని నేను** *(Discuss)*

**18.ఇ.** **నాన్న నేను నన్న నేను నన్ని నేను**
**నాన్న నాన్న నేను నౌను నన్ని నన్ను**
**నున్నాను నిన్ను నెన్నిన నేను నాన**
**నిన్ని నన్ని నేను నెన్నినైన నేను**

19(18) గతిర్భర్తా ప్రభుస్సాక్షీ నివాసశ్శరణం సుహృత్ ।
ప్రభవః ప్రలయః స్థానం నిధానం బీజమవ్యయమ్ ॥

19(18) గతియు ప్రభువును సాక్షి నేను
భర్త శరణంబు నివాసంబు నేను
ఆద్యంబు ప్రభవ ప్రలయ స్థానమేను
నిధానంబవ్యయంబు బీజంబు నేను

20(19) తపామ్యహమహం వర్షం నిగృహ్ణామ్యుత్సృజామి చ ।
అమృతం చైవ మృత్యుశ్చ సదసచ్చాహమర్జున ॥

20(19) ముందు తపింప జేతు నేను
యంత వర్షము కురుపింతు నేను
మృత్యువును నేనమృతంబు నేను
సత్యాసత్యంబు సర్వంబు నేను

21(20) త్రైవిద్యా మాం సోమపాః పూతపాపా
యజ్ఞై రిష్ట్వా స్వర్గతిం ప్రార్థయన్తే ।
తే పుణ్యమాసాద్య సురేన్ద్రలోక
మశ్నన్తి దివ్యాన్దివి దేవభోగాన్ ॥

21(20) ముప్వేదములు నేర్చి మరిసోమంబు ద్రావి
పాపములు తమవి పూతమైన వారు
యజ్ఞముల జేయించి యాగముల జేసి
స్వర్గము కొరకై సరిగ ప్రార్థించువారు
పుణ్యములను దాము పెక్కింటి జమ జేసి
సురేంద్ర లోకమున సుఖమందు వారు
దివ్య లోకమును దివ్య స్థానములు జేరి
దివ్య భోగమును దామనుభవించు వారు

22(21) తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం
క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తి ।
ఏవం త్రయీధర్మ మనుప్రపన్నా
గతాగతం కామకామా లభన్తే ॥

22(21) వారు విశాల స్వర్గము ననుభవించి
తరిగి పుణ్యములు క్షీణించినంత
చేరుచుందురు మరల భువికి
కోరికలనంటి త్రిధర్ములు తిరుగు చుంద్రు

23(22) అనన్యాశ్చిన్తయన్తో మాం యే జనాః పర్యుపాసతే ।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్ ॥

23(22) ఎవరు అనన్యచింతన లేక నన్ను
పర్యుపాసించు చుందు జనులు
నిత్యాభియుక్తులైన యట్టి
వారి యోగక్షేమములు వహింతు నేను

24(23) యేఽ ప్యన్యదేవతాభక్తా యజన్తే శ్రద్ధయాన్వితాః ।
తేఽ పి మామేవ కౌన్తేయ యజన్త్యవిధిపూర్వకమ్ ॥

24(23) ఏరు వేరు వారిని భక్తి తోడ
చేరి యజింతురు శ్రద్ధగూడి
వారు గూడను కౌంతేయ నన్ను
మరి అవిధిగ యజించు వారు జూడ

25(24) అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ ।
న తు మామభిజానన్తి తత్త్వేనాతశ్చ్యవన్తి తే ॥

25(24) సర్వ యజ్ఞములకు భోక్త నేను
సర్వ యజ్ఞముల ప్రభువు నేను
సరిగ యట్లు నన్ను తెలియలేనివారు
మరల చక్రంబున దగులువారు

26(25) యాన్తి దేవవ్రతా దేవాన్ పితౄన్ యాన్తి పితృవ్రతాః ।
భూతాని యాన్తి భూతేజ్యా యాన్తి మద్యాజినోఽ పి మామ్ ॥

26(25) సరి దేవవ్రతులకు దేవతలు దొరుక
చేరి పితృవ్రతులకు పితరులు దొరుక
మరి భూతభక్తులకు భూతములు దొరుక
చేరి నన్ను యజియించిన నన్ను పొందుచుంద్రు

27(26) పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి ।
తదహం భక్త్యుపహృతమశ్నామి ప్రయతాత్మనః ॥

27(26) పత్రంబు పుష్పంబు ఫలము తోయంబు
అంతయు శ్రద్ధతోడ నాకు అర్పించు నెవరు
భక్తి తోడ యట్టి ప్రయత్నాత్ముడిచ్చినట్టి
రవ్వంతయైన ప్రీతితోడ నేను స్వీకరింతు

28(27) యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్ ।
యత్తపస్యసి కౌన్తేయ తత్కురుష్వ మదర్పణమ్ ॥

28(27) నీవు జేసెడి పనులు నీ భోజనంబు
నీవు జేయు హోమంబు నీదు దానంబు
నీవు జేసెడు తపము నీ వన్ని గూడ
నీవు నాకు యర్పణము జేయవయ్యా

29(28) శుభాశుభఫలై రేవం మోక్ష్యసే కర్మబన్ధనైః ।
సన్న్యాసయోగయుక్తాత్మా విముక్తో మాముపైష్యసి ॥

29(28) ఆ రీతి సన్న్యాస యోగ యుక్తాత్ముడైన నీవు
చేరి శుభ ఫలములు కల్గించుచుండు
కర్మ బంధముల నుండి మోక్షంబు చెంది
మరి విముక్తుడవై నన్ను తప్పక పొందగలవు

30(29) సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః ।
యే భజన్తి తు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహమ్ ॥

30(29) సర్వభూతములు చూడ సమము నాకు
ఎవరి యందును ద్వేషము ప్రియము లేదు
ఎవరెవరి భక్తితో నన్ను సేవించు వారు
వారి యందు నేను తప్పక చేరి యుందు

***31(-)*** *అచింత్యమవ్యక్త మనంత రూపం*
*శివం ప్రశాంతమమృతం బ్రహ్మయోనిం ।*
*తమాదిమధ్యాంత విహీనమేకం*
*విభుంచిదానంద మరూప మద్భుతం ॥*
***(కైవల్య -8)***
***(సంపూర్ణ భోజపత్రి గీత IX-30)***

***31(-)*** *అచింత్యమవ్యక్తమైన వాని*
*అనంతరూపము శివమైన వాని*
*ప్రశాంత మమృతమైన వాని*
*ఆదిమధ్యాంత విహీనమైన వాని*
*ఏకంబు విభువుయైన వాని*
*చిదానందమై తేజరిల్లు వాని*
*అరూపమద్భుతమైన వాని*

***32(-)*** *ఉమాసహాయం పరమేశ్వరం ప్రభుం*
*త్రిలోచన నీలకంఠం ప్రశాంతం ॥*
*హృత్పుండరీ విరజం విశుద్ధం*
*సచింత్య యేద్ బ్రహ్మరూపం విశోకం ॥*
***(కైవల్య -9) (సంపూర్ణ భోజపత్రి గీత IX-31)***

***32(-)*** *త్రిలోచన ఉమాసహిత ప్రభువైన వాని*
*నీలకంఠేశ్వర పరమేశ్వర ప్రశాంతుడైన వాని*
*విరజము, విశుద్ధము, విశోకము బ్రహ్మమైన వాని*
*హృత్పుండరీకమున బాగుగ ధ్యానించ వలయు*

33(30) అపి చేత్సుదురాచారో భజతే మామనన్యభాక్ ।
సాధురేవ స మన్తవ్యస్సమ్యగ్వ్యవసితో హి సః ॥

33(30) దురాచారము చేయువాడునైన
చేరి యనన్య భక్తి నన్ను భజించువాడు నెవడు
స్థిరమైన చిత్తముతో ఉండు గనుక
పరమ సాధువని దలుపబడును

34(31) క్షిప్రం భవతి ధర్మాత్మా శశ్వచ్ఛాన్తిం నిగచ్ఛతి ।
కౌన్తేయ ప్రతిజానీహి న మే భక్తః ప్రణశ్యతి ॥

34(31) కొద్ది కాలమున ధర్మాత్ముడగుచు
శాంతి శాశ్వతంబైన దాని పొందుచుండు
కౌంతేయ మనమున నిశ్చయించు
నాదు భక్తుడెవడును నష్టపడడు

35(32) మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః ।
స్త్రియో వైశ్యాస్తథా శూద్రాస్తేఽపి యాన్తి పరాంగతిమ్ ॥

35(32) పుణ్యాత్ముల బ్రహ్మవిదుల గూర్చియిక చెప్పనేల
నన్ను పూజించు రాజర్షుల గూర్చియు చెప్పనేల
అనిత్య అసుఖంబైన లోకమును చెందియున్న
ధనంజయ నీవెపుడు నన్ను భజియించు చుండు

36(33) కిం పునర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయస్తథా ।
అనిత్యమసుఖం లోకమిమం ప్రాప్య భజస్వ మామ్ ॥

36(33) మరి పాప జన్మమును చెందియున్నవారు
అరయ నేమిజేయక యూరకున్నవారు
వారు వీరనక యందరును నన్ని తీర్ల వారు
చేరి నన్నాశ్రయించి పరమ గతిని పొందగలరు

37(34) మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।
మామేవైష్యసి యుక్త్వైవమాత్మానం మత్పరాయణః ॥

37(34) మనము నాకు నిచ్చి నాభక్తుడవు కమ్ము
నన్ను యజించుచు నాకు నమస్కరించు
విను యుక్తాత్ముడవు నాయందు నీవు కమ్ము
కను నా పరాయణుడవై నీవు నన్ను పొందు

*ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం*
*యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే*
*రాజవిద్యా రాజగుహ్యయోగోనామ నవమోఽ ధ్యాయః*

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతిపాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీ సమగ్ర భగవద్గీత యందు పరమాత్మ సర్వాత్మయై అన్నింటియందు మరియు పరమాత్మ యందు అన్నియుండు విధము, **పరమాత్మ అన్నింటియందు మరియు అందరియందు, లోన-బయట గుర్తుపట్టబడకుండానే చలించు విధము,** సర్వభూతముల పుట్టు, గిట్టు, మూఢజనుల అజ్ఞానము, మహాత్ముల జ్ఞానము, పరమాత్మ యొక్క సర్వనిర్వహణ మరియు సర్వాంతర్యామి రీతి, దివ్యభోగముల క్షర స్వభావము, **అనంత, అవ్యక్త అరూపస్వరూపులైన ఉమాపరమేశ్వరుల (ఉ,మ,అ మరియు అ,ఉ,మ) అద్భుత విధము,** సమర్పణాయుత భక్తి, పరమాత్మ పరాయణత గల రాజవిద్యా రాజగుహ్యయోగమును తొమ్మిదవ అధ్యాయము సంపన్నము

# శ్రీ సమగ్ర భగవద్గీత

**అథ దశమోఽధ్యాయః**

**విభూతి యోగః**

**శ్రీ భగవానువాచ :**

1(1) భూయ ఏవ మహాబాహో శ్రుణు మే పరమం వచః ।
యత్తేఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా ॥

2(2) న మే విదుః సురగణాః ప్రభవం న మహర్షయః ।
అహమాదిర్హి దేవానాం మహర్షీణాం చ సర్వశః ॥

3(3) యో మామజమనాదిం చ వేత్తి లోకమహేశ్వరమ్ ।
అసమ్మూఢస్స మర్త్యేషు సర్వపాపైః ప్రముచ్యతే ॥

4(4) బుద్ధిర్జ్ఞాన మసమ్మోహః క్షమా సత్యం దమశ్శమః ।
సుఖం దుఃఖం భవోఽభావో భయం చాభయమేవచ ॥

5(5) అహింసా సమతా తుష్టిస్తపో దానం యశోఽయశః ।
భవన్తి భావా భూతానాం మత్తఏవ పృథగ్విధాః ॥

6(6) మహర్షయస్సప్త పూర్వే చత్వారో మనవస్తథా ।
మద్భావా మానసా జాతా యేషాం లోక ఇమాః ప్రజాః ॥

7(7) ఏతాం విభూతిం యోగం చ మమ యో వేత్తి తత్త్వతః ।
సోఽవికమ్పేన యోగేన యుజ్యతే నాత్ర సంశయః ॥

8(8) అహం సర్వస్య ప్రభవో మత్తః సర్వం ప్రవర్తతే ।
ఇతి మత్వా భజన్తే మాం బుధా భావసమన్వితాః ॥

9(9) మచ్చిత్తా మద్గతప్రాణా బోధయన్తః పరస్పరమ్ ।
కథయన్తశ్చ మాం నిత్యం తుష్యన్తి చ రమన్తి చ ॥

# శ్రీ సమగ్ర భగవద్గీత

**ఇపుడు పదియవ అధ్యాయము**

**విభూతి యోగము**

**వ. పరమానందమున వినుచున్న సరోత్తమునకు పరమగురువిట్లనియె :**

1(1) కానుచుంటి నిపుడు మహాబాహు
యీ నా వాక్యములు నీకు ప్రియములాయె
విను పరమ వచనములు చెప్పబోదు
నేను హితకాముడను, నీకుగాద

2(2) సురలు దెలియలేరు మహాఋషులు గూడ
వారు నాదు ప్రభవమును యెంతజూడ
మరి మొదటి వాడను నేను యావారి కన్న
సురగణము కన్న మహాఋషులకన్న

3(3) అరయ అజుడ అనాది యని ఎవరు నన్ను
సర్వలోక మహేశ్వరుడనుచు గూడ నన్ను
సర్వము దెలిసి యసమ్మూఢుడై యున్నవాడు
సర్వ పాపముల సరిగ విడిచి యున్నవాడు

4(4) అసమ్మోహము జ్ఞానంబు బుద్ధి
క్షమా సత్యము దమము శమము
సుఖ దుఃఖములు భవము నాశంబు
భయము నభయము రెండు మరియు

5(5) అహింసా సమత్వము మరియు తుష్టి
యశోయశము దానంబు తపము
వివిధములైన యీ భావంబులన్ని
భూతములకు నావల్ల కల్గుచుండు

6(6) సురఋషులు నలుగురు మరి సప్తఋషులు
మరియు మనువులు పదునాల్గురు పూర్వులైన వారు
సర్వలోక ప్రజలందరికి మూలమైన వారు
వారు నా మానస జాతులు నా భావంబు దారు

7(7) ఎవరు తెలియుచుంద్రు విభూతి నాది
ఎవరు దెలియచుంద్రు యోగంబు నాది
వారు నచల యోగంబు చెందు వారు
మరి సందేహము వలదు యిందు నీకు

8(8) సర్వమునకు నేను ప్రభువు
సర్వము నా వల్ల వర్తిల్లుచుండు
ఈ రీతి దెలిసి బుధులు నన్ను
మీరి, భావమున పూజింతు రెల్ల

9(9) మనము నిచ్చి నా యందు ప్రాణంబులుంచు వారు
నన్ను గూర్చి పరస్పరమును బోధించు కొనెడి వారు
వినుచు నాకథలు చెప్పుచు, మురియు వారు
ఆనందముగ తృప్తి చెందుచు యుందు వారు

10(10) తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్ ।
దదామి బుద్ధియోగం తం యేన మాముపయాన్తి తే ॥

10(10) సతత యుక్తులై యుండు వారు
ప్రీతి పూర్వకముగ భజించు వారు
ఆత్మభవుడ నన్ను పొంద గలుగు
బుద్ధి యోగము నేనిచ్చుచుందు

11(11) తేషామేవానుకమ్ పార్థ అహమజ్ఞానజం తమః ।
నాశయామ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా ॥

11(11) అనుకంపార్థుడ నగుచు వారలందు
నేను యాత్మ భావస్థుడనగుచు నుండి
జ్ఞాన దీపంబు వెలిగించు చుందు
విను అజ్ఞానజంబైన తమము పోవ

**అర్జున ఉవాచ :**

12(12) పరం బ్రహ్మ పరం ధామ పవిత్రం పరమం భవాన్ ।
పురుషం శాశ్వతం దివ్యమాదిదేవమజం విభుమ్ ॥

**వ. పరమానందము జెంది నరోత్తముడిట్లనియె**

12(12) పరబ్రహ్మము నీవు పరంధామము నీవు
పవిత్రంబు నీవు పరమంబు నీవు
పురుషుడవు నీవు పరమాత్మయు నీవు
దివ్యుడవు నీవు దైవంబు నీవు
అజుడవు నీవు ఆది దేవుడవు నీవు
విభుడవు నీవు విక్రమంబు నీవు
అన్ని ప్రాణములందుండు అంతరంగము నీవు
అన్నింటి కావల అవ్యయంబు నీవు

13(13) ఆహుస్త్వాం ఋషయస్సర్వే దేవర్షిర్నారదస్తథా ।
అసితో దేవలో వ్యాసస్స్వయం చైవ బ్రవీషి మే ॥

13(13) చాల చెప్పిరట్లు సర్వ ఋషులు
దేవర్షి నారదుడు కూడనట్లు చెప్పె
అసిత దేవల వ్యాసులు చెప్పిరట్లు
అటులయే చెప్పితివి శాశ్వతుండ వీవు

14(14) సర్వమేతదృతం మన్యే యన్మాం వదసి కేశవ ।
న హి తే భగవన్ వ్యక్తిం విదుర్దేవా న దానవాః ॥

14(14) మరి నీ మాట కేశవ సత్యమని దలతు
వారు దేవతలు దానవులు మొదలైన వారు
చేరి నీ నిజస్వరూము దెలియ లేరెపుడు
నిరాకారివి నీవు మరి సాకారివీవు

15(15) స్వయమేవాత్మనాత్మానం వేత్థ త్వం పురుషోత్తమ ।
భూతభావన భూతేశ దేవదేవ జగత్పతే ॥

15(15) నీ రీతులు నీవె దెలిసి యుండెదవు
పురుషోత్తమ నీకు అన్నియును దెలియు
సర్వ భూతముల భావించు భూతేశుడీవు
మరి నీవు జగత్పతివి ఓ దేవదేవ !

16(16) వక్తు మర్హస్యశేషేణ దివ్యాహ్యాత్మ విభూతయః ।
యాభిర్విభూతిభిర్లోకానిమాంస్త్వం వ్యాప్య తిష్ఠసి ॥

16(16) ఏ విభూతులచే యెందెందు యుందు
అందందు నీవు పొందుగా నుందు
దివ్యమైనట్టి వారి పొందైన విధము
అందముగ దెలుపుటకు అర్హుడవు నీవె

17(17) కథం విద్యామహం యోగింస్త్వాం సదా పరిచిన్తయన్ ।
కేషు కేషు చ భావేషు చిన్త్యోఽసి భగవన్మయా ॥

17(17) ఎక్కడెక్కడ నీవు యుందు వనుకొందు
ఎక్కడెట్లు నిన్ను పరిచింతుచుందు
భగవంతుడా చెప్పు నీవున్న సందు
యోగేశ్వరా చెప్పు ఎందు నీవుందు

18(18) విస్తరేణాత్మనో యోగం విభూతిం చ జనార్దన ।
భూయః కథయ తృప్తిర్హి శృణ్వతో నాస్తి మేఽమృతమ్ ॥

18(18) ఎంతెంత వినుచున్న తృప్తిగా దందు
అందంబు నీ మాట వీనులకు విందు
విస్తరించి చెప్పు నీవిభూతులు నిందు
నీ యోగ మహిమ చూతు నేనందు

**శ్రీ భగవానువాచ :**

19(19) హన్త తే కథయిష్యామి దివ్యా హ్యాత్మవిభూతయః ।
ప్రాధాన్యతః కురుశ్రేష్ఠ నాస్త్యన్తో విస్తరస్య మే ॥

20(20) అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః ।
అహమాదిశ్చ మధ్యం చ భూతానామన్త ఏవ చ ॥

21(21) ఆదిత్యానామహం విష్ణుర్జ్యోతిషాం రవిరంశుమాన్ ।
మరీచిర్మరుతామస్మి నక్షత్రాణామహం శశీ ॥

22(22) వేదానాం సామవేదోఽస్మి దేవానామస్మి వాసవః ।
ఇన్ద్రియాణాం మనశ్చాస్మి భూతానామస్మి చేతనా ॥

23(23) రుద్రాణాం శంకరశ్చాస్మి విత్తేశో యక్షరక్షసామ్ ।
వసూనాం పావకశ్చాస్మి మేరుశ్శిఖరిణామహమ్ ॥

24(24) పురోధసాం చ ముఖ్యం మాం విద్ధి పార్థ బృహస్పతిమ్ ।
సేనానీనామహం స్కన్దస్సరసామస్మి సాగరః ॥

25(25) మహర్షీణాం భృగురహంగిరామస్మ్యేకమక్షరమ్ ।
యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి స్థావరాణాం హిమాలయః ॥

26(26) అశ్వత్థః సర్వవృక్షాణాం దేవర్షీణాం చ నారదః ।
గన్ధర్వాణాం చిత్రరథః సిద్ధానాం కపిలో మునిః ॥

27(27) ఉచ్చైశ్శ్రవసమశ్వానాం విద్ధి మామమృతోద్భవమ్ ।
ఐరావతం గజేన్ద్రాణాం నరాణాం చ నరాధిపమ్ ॥

28(28) ఆయుధానామహం వజ్రం ధేనూనామస్మి కామధుక్ ।
ప్రజనశ్చాస్మి కందర్పః సర్పాణామస్మి వాసుకిః ॥

**వ. వినగోరుచున్న వానికి విశ్వతోముఖుడిట్లనియె :-**

19(19) కురుశ్రేష్ఠ విను నా విభూతుల విధము
విభూతి విస్తారమునకంతంబు లేదు
ఎంత జెప్పిన గాని యింత సరి పోదు
కొంత చెప్పెద నీకు ముఖ్యంబులందు

20(21) నేను యాత్మను గుడాకేశుండ వినుము
సర్వభూతాశయ స్థితముగా నేనుందు
ఆది నేను మరియు నేను మధ్యంబు
సర్వ భూతములకు అంతంబు నేను

21(21) విష్ణువను నేనోయి యాదిత్యులందు
అంశుమంతుడు రవిని జ్యోతుల యందు
మరీచుండను నేను మరుత్తులందు
చంద్రుండను నేను చుక్కల యందు

22(22) సామ వేదంబు నేను వేదంబు లందు
వాసవుండ నేను దేవతల యందు
మనస్సును నేను యింద్రియములందు
చేతస్సును నేను భూతముల యందు

23(23) శంకరుండను నేను రుద్రుల యందు
యక్ష రక్షసులందు విత్తేశుడేను
పావకుండ నేను వసువుల యందు
మేరువును నేను శిఖరంబులందు

24(24) ముఖ్యుండను నేను పురోహితుల యందు
బృహస్పతిని నేను యాముఖ్యులందు
స్కందుండను నేను సేనానులందు
సాగరంబును నేను సరసులందు

25(25) భృగువును నేను మహర్షుల యందు
ఓం యేకాక్షరము నేను వాక్కుల యందు
జప యజ్ఞంబు నేను యజ్ఞంబులందు
హిమాలయము నేను స్థావరములందు

26(26) అశ్వత్థము నేను వృక్షముల యందు
దేవఋషుల యందు నారదుండ నేను
చిత్రరథుడ నేను గంధర్వులందు
కపిలుండను నేను సిద్ధుల యందు

27(27) ఉచ్చైశ్రవంబు నేను యశ్వంబులందు
అమృతంబు తోడ యది యుద్భవించె
ఐరావతము నేను గజరాజులందు
నరాధిపుడను నేను యీ నరుల యందు

28(28) వజ్రంబు నేను యాయుధములందు
కామధేనువు నేను ధేనువుల యందు
కందర్పుడ నేను ప్రజనంబు కొరకు
వాసుకిని నేను సర్పంబు లందు

29(29) అనన్తశ్చాస్మి నాగానాం వరుణో యాదసామహమ్ ।
పితౄణామర్యమా చాస్మి యమస్సంయమతామహమ్ ॥

29(29) అనంతుడను నేను నాగుల యందు
వరుణుండ నేను జలచరముల యందు
ఆర్యముడ నేను పితరుల యందు
యముడ నేను సంయముల యందు

30(30) ప్రహ్లాదశ్చాస్మి దైత్యానాం కాలః కలయతామహమ్ ।
మృగాణాం చ మృగేన్ద్రోఽహం వైనతేయశ్చ పక్షిణామ్ ॥

30(30) ప్రహ్లాదుడ నేను దైత్యుల యందు
కాలుండ నేను గణకుల యందు
మృగేంద్రుడ నేను మృగముల యందు
వైనతేయుండ నేను ఖగ రాజులందు

31(31) పవనః పవతామస్మి రామశ్శస్త్రభృతామహమ్ ।
ఝషాణాం మకరశ్చాస్మి స్రోతసామస్మి జాహ్నవీ ॥

31(31) పవనుండను నేను పవిత్రములందు
శస్త్రధారుల యందు రాముడను నేను
మకరంబు నేను ఝషాగణమందు
నదీ నదులందు జాహ్నవిని నేను

32(32) సర్గాణామాదిరన్తశ్చ మధ్యం చైవాహమర్జున ।
అధ్యాత్మవిద్యా విద్యానాం వాదః ప్రవదతామహమ్ ॥

32(32) మొట్ట మొదలు నేను సర్గముల యందు
అర్జున ఆద్యంబు నేను, అంతంబు నేను
ఆధ్యాత్మవిద్య నన్ని విద్యల యందు
ప్రవదమును నేను వాదముల యందు

33(33) అక్షరాణామకారోఽస్మి ద్వన్ద్వః సామాసికస్య చ ।
అహమేవాక్షయః కాలో ధాతాహం విశ్వతోముఖః ॥

33(33) అకారంబు నేను అక్షరములందు
ద్వందంబు నేను సమాసముల యందు
అక్షయమైనట్టి కాలంబు నేను
విశ్వతోముఖుడైన ధాతయు నేను

34(34) మృత్యుస్సర్వహరశ్చాహముద్భవశ్చ భవిష్యతామ్ ।
కీర్తిశ్శ్రీర్వాక్చ నారీణాం స్మృతిర్మేధా ధృతిః క్షమా ॥

34(34) మృత్యువును నేను సర్వ హరములందు
భవిష్యంబు నేను యుద్భవములందు
కీర్తి వాగ్శ్రీలు నేను నారీ మణుల యందు
స్మృతి మేధా ధృతి క్షమయు నేను

35(35) బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ ఛందసామహమ్ ।
మాసానాం మార్గశీర్షోఽహం ఋతూనాం కుసుమాకరః ॥

35(35) బృహత్సామము నేను సామముల యందు
గాయత్రిని నేను సరి చంధస్సులందు
మార్గశీర్షంబు నేను మాసముల యందు
కుసుమాకరుడ నేను ఋతువుల యందు

36(36) ద్యూతం ఛలయతామస్మి తేజస్తేజస్వినామహమ్ ।
జయోఽస్మి వ్యవసాయోఽస్మి సత్త్వం సత్త్వవతామహమ్ ॥

36(36) ద్యూతంబు నేను ఛలముల యందు
దేజంబు నేను దేజస్వులందు
వ్యవసాయంబు నేను జయంబు నేను
సత్త్వవంతులందు సత్త్వంబు నేను

37(37) వృష్ణీనాం వాసుదేవోఽస్మి పాణ్డవానాం ధనంజయః ।
మునీనామప్యహం వ్యాసః కవీనాముశనాకవిః ॥

37(37) వాసుదేవుండ నేను వృష్ణుల యందు
ధనంజయుడ నేను పాండవుల యందు
వ్యాసుండ నేను మహా మునులందు
ఉశనా కవిని నేను కవిరాజులందు

38(38) దణ్డో దమయతామస్మి నీతిరస్మి జిగీషతామ్ ।
మౌనం చైవాస్మి గుహ్యానాం జ్ఞానం జ్ఞానవతామహమ్ ॥

38(38) దండంబు నేను దమయతుల యందు
గెలువ కోరు వారి విజయ నీతియే నేను
మౌనంబు నేను రహస్యముల యందు
జ్ఞానవంతుల యొక్క జ్ఞానంబు నేను

39(39) యచ్చాపి సర్వభూతానాం బీజం తదహమర్జున ।
న తదస్తి వినా యత్స్యాన్మయా భూతం చరాచరమ్ ॥

39(39) సర్వ భూతముల యొక్క బీజంబు నేను
అర్జున దెలియుము ఇవి యన్ని నేను
ఇంతేల చరాచర భూతములు యన్ని
నేను లేక లేవు, ఉండవు యుండబోవు

40(40) నాన్తోఽస్తి మమ దివ్యానాం విభూతీనాం పరన్తప ।
ఏష తూద్దేశతః ప్రోక్తో విభూతేర్విస్తరో మయా ॥

40(40) పరంతప చూడుము లేదు అంతంబు
నా విభూతులు వినుము చాల దివ్యంబు
కొంత చెప్పితి నీకు సొంతంబు గాదు
అడిగినప్పుడు కాదనుట సవ్యంబు గాదు

41(41) యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవ వా ।
తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోఽంశ సమ్భవమ్ ॥

41(41) ఐశ్వర్యవంతమైయలరు నేది
సంపూర్ణముగ సత్త్వంబు నేది
వెలుగులకు వెలుగుయై వెలుగు నేది
ఉత్సాహవంతమై యుండు నేది
శక్తివంతమై శోభిల్లు నేది
శక్తి లేనపుడు శక్తి యిచ్చునేది
దన యంతట దానడచు నేది
నడచు వాటిని నడిపించు నేది
యుందును వాటి నన్నిటిలోన నేను
అందును యవి అన్ని నావిభూతులనుచు
నా తేజోంశమున కల్గుచుండి
నా తేజంబు తోడనే వెల్గు చుండు

42(42) అథవా బహునైతేన కిం జ్ఞాతేన తవార్జున ।
విష్టభ్యాహమిదం కృత్స్న మేకాంశేన స్థితోజగత్ ॥

42(42) శూర ఇదియేల అది యేల ఇన్ని యేల
మరి ఇవి యన్నియును నీవు తెలియుటేల
సర్వములు జగములన్నియును గూడ
చేరి నా యేకాశంమున యిమిడి యుండు

*ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మావిద్యాయాం*
*యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే*
*విభూతియోగోనామ దశమోఽధ్యాయః*

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్రృతిపాదకంబును, బ్రహ్మావిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబుననగు శ్రీ సమగ్ర భగవద్గీత యందు దివ్య విభూతుల గూర్చి జిజ్ఞాస, దివ్య విభూతులు మరియు అత్యుత్తమ శ్రేష్ఠతల నిదర్శనములు, సర్వాంతర్గతమగు అంతర్యామి విధము, సంపూర్ణాత్మ యందు వెలుగు అంశాత్మల తీరు, పరమాత్మ యొక్క ఐశ్వర్య విధానము గల విభూతియోగమను పదియవ అధ్యాయము సంపన్నము

## శ్రీ సమగ్ర భగవద్గీత

**అథ ఏకాదశో உధ్యాయః**

**విశ్వరూప సందర్శన యోగః**

**సంజయ ఉవాచ :**

*1(-)* *శ్రుత్వా శ్రీకృష్ణ వచనం రాజన్ పార్థోஉబ్రవీత్తదా ।*
*(భోజపత్రి XI-1/1)*

**అర్జున ఉవాచ :**

1(1) మదనుగ్రహాయ పరమం గుహ్యమధ్యాత్మ సంజ్ఞితమ్ ।
యత్త్వయోక్తం వచస్తేన మోహోஉయం విగతో మమ ॥

2(2) భవాప్యయౌ హి భూతానాం శ్రుతౌ విస్తరశోమయా ।
త్వత్తః కమలపత్రాక్ష మాహాత్మ్యమపి చావ్యయమ్ ॥

3(3) ఏవమేతద్యథా ఉஉత్థ త్వమాత్మానం పరమేశ్వర ।
ద్రష్టుమిచ్ఛామి తే రూపమైశ్వరం పురుషోత్తమ ॥

4(4) మన్యసే యది తచ్ఛక్యం మయా ద్రష్టుమితి ప్రభో ।
యోగేశ్వర తతో మే త్వం దర్శయాత్మాన మవ్యయమ్ ॥

**శ్రీ భగవానువాచ :**

5(5) పశ్య మే పార్థ రూపాణి శతశోஉథ సహస్రశః ।
నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చ ॥

6(6) పశ్యాదిత్యాన్ వసూన్ రుద్రానశ్వినౌ మరుతస్తథా ।
బహూన్యదృష్టపూర్వాణి పశ్యాశ్చర్యాణి భారత ॥

7(7) ఇహైకస్థం జగత్కృత్స్నం పశ్యాద్య సచరాచరమ్ ।
మమ దేహే గుడాకేశ యచ్చాన్యద్ద్రష్టు మిచ్ఛసి ॥

8(8) న తు మాం శక్యసే ద్రష్టుమనేనైవ స్వచక్షుషా ।
దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగమైశ్వరమ్ ॥

## శ్రీ సమగ్ర భగవద్గీత

**ఇపుడు పదునొకండవ అధ్యాయము**

**విశ్వరూప సందర్శన యోగము**

**వ. విభూతుల గూర్చి విన్న సంజయుడు సంతసించి యిట్లనియె :**

*1(-)* *శ్రీకృష్ణుని వచనముల వినిన యతడు*
*రాజ ! పార్థుండు ఇట్లనియెనపుడు*

**వ. అంత అర్జునుడిట్లనియె :**

1(1) పరమాత్మ నన్ను కరుణించి దెలిపి యున్న
యీ రహస్యంబు ఆధ్యాత్మికంబని పేరు యున్న
పరమ వాక్యములు వినగ నిపుడు నేను
పూర్తిగ నాదు మోహంబు దొలగి పోయె

2(2) కమలపత్రాక్ష నేనిపుడు వినుచు నుంటి
దమనుండి సర్వ భూతముల పుట్టు గిట్టు
విమలగాత్ర విస్తరముగ వింటి నిపుడు
నీ మహాత్మ్యంబు యవ్యయంబద్భుతంబు

3(3) పరమేశ్వర నీవు చెప్పిన మాట నిశ్చయంబు
మరి నీ విభూతుల విధము వింటి నమృతంబు
పురుషోత్తమ నీస్వరూపంబు నది యీశ్వరంబు
కుతూహలము కలుగుచున్నది చేయ నీ దర్శనంబు

4(4) ప్రభు నీ రూపు చూడ నే తగుదని దలచితేని
ఇపుడారూపు చూప తరించి ధన్యుడగుచు
విభుడ యోగేశ్వర కరుణా కరుడ వీవు
చూపించు నీ యాత్మరూపంబు నీకు శరణు

**వ. కనగోరుచున్న వానికి ఘనుడిట్లనియె :**

5(5) కనుము పార్థ నా రూపము లేదు హాని
ఎన్న శత సహస్రములగు చుండు వాని
నానా విధములై దివ్యములైన వాని
నానా వర్ణములైన యాకృతుల వాని

6(6) భరతశ్రేష్ఠ చూడు వసువులందరను
రుద్రుల నశ్వినుల మరుత్తులను
చూడు ఎపుడు చూడని తీరులన్ని
నా రూపంబులు ఆశ్చర్యకరములన్ని

7(7) గూడాకేశ చూడు చూడు నా శరీరమందు
చూడు మొకచోట చేరు వేరు వేరుండు వాని
చూడు జగములన్ని చరాచరములైన వాని
చూడు వేని చూడ నిచ్ఛంగింతు వాని వాని

8(8) భక్త సత్తమ నీచక్షువుల చేత చూడ లేవు
నాదు శరణొంది నీవు నన్ను చాల కోరినావు
యిత్తు నీకు యన్ని చూడ గల్గు దివ్య దృష్టి
నిదుగో చూడు యోగమైశ్వర్యంబు విశ్వరూపంబు

**సంజయ ఉవాచ :**

9(9) ఏవముక్త్వా తతో రాజన్ మహాయోగేశ్వరో హరిః ।
దర్శయామాస పార్థాయ పరమం రూపమైశ్వరమ్ ॥

**వ. పరమానందంబున కని వినుచున్న సంజయుడిట్లనియె :**

9(9) ఆ రీతి సెలవిచ్చి రాజ యపుడు
హరి మహా యోగేశ్వరుండు
పార్థునకు నిచ్చె దర్శనంబు
పరమంబు రూపమైశ్వరంబు

10(10) అనేకవక్త్రనయన మనేకాద్భుతదర్శనమ్ ।
అనేకదివ్యాభరణం దివ్యానేకోద్యతాయుధమ్ ॥

10(10) అనేక వక్త్ర నయనంబు
అనేకాద్భుత దర్శనంబు
అనేక దివ్యాభరణంబు
అనేకోద్యతాయుధంబు

11(11) దివ్యమాల్యామ్బరధరం దివ్యగన్ధానులేపనమ్ ।
సర్వాశ్చర్యమయందేవమనన్తం విశ్వతోముఖమ్ ॥

11(11) దివ్య మాల్యాంబరధరంభు
దివ్య గంధానులేపనంబు
సర్వాశ్చర్య మయంబును
దివ్యానంత విశ్వతో ముఖము

12(12) దివి సూర్యసహస్రస్య భవేద్యుగదుపత్థితా ।
యది భాస్సదృశీ సా స్యాద్భాసస్తస్య మహాత్మనః ॥

12(12) మహా ప్రకాశము బ్రహ్మకాంతి
సహస్ర సూర్యులొక్కసారి
ఊహకందక ఉప్పొంగు విధము
మహాత్ముని దేజంబు యపుడు

13(13) తత్రైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్తమనేకధా ।
అపశ్యద్దేవదేవస్య శరీరే పాణ్డవస్తదా ॥

13(13) అవుర ! పాండవుండు జూచెనందు
దేవ దేవుని దివ్య దేహమందు
వేర్వేరుగ నుండు జగములన్ని
దివ్యమై ఏకస్థమై వెలుగుచుండి

14(14) తతః స విస్మయావిష్టో హృష్టరోమా ధనంజయః ।
ప్రణమ్య శిరసా దేవం కృతాఞ్జలిరభాసత ॥

14(14) అంత విస్మయముతో నిండి యపుడు
స్వదేహము జలదరించి ధనంజయుడు
పూర్తిగ తల వంచి గద్గదము తోడ
ఆ దేవునికి కృతాంజలి చేసి యిట్లనియె

**అర్జున ఉవాచ :**

**వ. అత్యాశ్చర్యకరమైన, అద్భుతమైన, విశ్వరూపపమును చూచి, అరున్జుడు అనంతునకిట్లనియె :**

15(15) పశ్యామి దేవాంస్తవ దేవ దేహే
సర్వాంస్తథా భూతవిశేషసఙ్ఘాన్ ।
బ్రహ్మాణమీశం కమలాసనస్థ
మృషీంశ్చ సర్వానురగాంశ్చ దివ్యాన్ ॥

15(15) చూచితి దేవా నీ శరీర మందున
దేవతలందరిని సర్వ భూతముల
కమలాసనుని బ్రహ్మనీశ్వరుని
సర్వఋషులను దివ్యసర్పముల

16(16) అనేక బాహూదరవక్త్రనేత్రం
పశ్యామి త్వాం సర్వతోఽనన్తరూపమ్ ।
నాన్తం న మధ్యం న పునస్తవాదిం
పశ్యామి విశ్వేశ్వర విశ్వరూప ॥

16(16) అనేక బాహూదర వక్త్రనేత్రుల
సర్వము నందు ననంత రూపుల
ఆది మధ్యము అంతము లేని
విశ్వరూపమును చూచితివి విశ్వేశ

17(17) కిరీటినం గదినం చక్రిణం చ
తేజోరాశిం సర్వతో దీప్తిమన్తమ్ ।
పశ్యామి త్వాం దుర్నిరీక్ష్యం సమన్తాత్
దీప్తానలార్కద్యుతి మప్రమేయమ్ ॥

17(17) కిరీటచక్రగధలను ధరింతువీవు
సర్వము నందు దీప్తి మంతుడవు
దుర్నిరీక్ష్యమై మిరుమిట్లు గొలిపె
సూర్యుడగ్నులవలె నంతము లేక

18(18) త్వమక్షరం పరమం వేదితవ్యం
త్వమస్య విశ్వస్య పరం నిధానమ్ ।
త్వమవ్యయశ్శాశ్వతధర్మగోప్తా
సనాతనస్త్వం పురుషో మతో మే ॥

18(18) అక్షర పరమము వేదితవ్యము
విశ్వము నందు పరమ నిధానము
శాశ్వత నిత్యము ధర్మ గోప్తము
పురుష సనాతన నన్నియు నీవే

19(19) అనాది మధ్యాన్తమనన్తవీర్య
మనన్తబాహుం శశిసూర్యనేత్రమ్ ।
పశ్యామి త్వాం దీప్తహుతాశవక్త్రం
స్వతేజసా విశ్వమిదం తపన్తమ్ ॥

19(19) అనాదిమధ్యాంత అనంత వీర్యము
అనంత బాహు శశి సూర్య నేత్రము
దీప్తహుతాశన వక్త్ర బహుళము
విశ్వ తాపకము నీ తేజోరూపము

20(20) ద్యావాపృథివ్యోరిదమన్తరం హి
వ్యాప్తం త్వయైకేన దిశశ్చ సర్వాః ।
దృష్ట్వాద్భుతం రూపముగ్రం తవేదం
లోకత్రయం ప్రవ్యథితం మహాత్మన్ ॥

20(20) ఈ పృథ్వి యాకాశమంతర మందున
అన్ని దిక్కులను నిండి యుండితివి
అద్భుత మద్భుత ముగ్రరూపము
చూచి వణికెను సర్వ ప్రపంచము

21(21) అమీ హి త్వాం సురసఙ్ఘా విశన్తి
కేచిద్భీతాః ప్రాఞ్జలయో గృణన్తి ।
స్వస్తీత్యుక్త్వా మహర్షి సిద్ధసఙ్ఘాః
స్తువన్తి త్వాం స్తుతిభిః పుష్కలాభిః ॥

21(21) నిన్ను జొచ్చుదురు సుర సంఘములన్ని
నిన్ను కీర్తింతురు భీత మనస్కులు
సిద్ధ మహర్షులు స్వస్తి జెప్పెదరు
స్తుతియించెదరు పూర్ణ స్తోత్రముల

(22)22 రుద్రాదిత్యా వసవో యే చ సాధ్యా
విశ్వేఽ శ్వినౌ మరుతశ్చోష్మపాశ్చ ।
23() గన్ధర్వయక్షాసురసిద్ధసఙ్ఘా
వీక్షన్తే త్వాం విస్మితాశ్చైవ సర్వే ॥

(22)22 రుద్రాదిత్యులు వసువులు సాధ్యులు
విశ్వులశ్వినులు మరుత్తులందరు
23() గంధర్వ యక్షులు సిద్ధాసురులు
వీక్షింతురు నిను విస్మితంబున

23(23) రూపం మహత్తే బహువక్త్రనేత్రం
మహాబాహో బహుబాహూరుపాదమ్ ।
బహూదరం బహుదంష్ట్రాకరాలం
దృష్ట్వా లోకాః ప్రవ్యథితా స్తథాఽ హమ్ ॥

(23)23 మహత్త్వ రూప బహు వక్త్రనేత్ర
మహాబాహు బహుబాహూరుపాద
బహూదర బహు కరాల దంష్ట్రా
లోకము బెదిరెను నేను బెదిరెద

24(24) నభఃస్పృశం దీప్తమనేకవర్ణం
వ్యాత్తాననం దీప్తవిశాలనేత్రమ్ ।
దృష్ట్వా హి త్వాం ప్రవ్యథితాన్తరాత్మా
ధృతిం న విన్దామి శమం చ విష్ణో ॥

24(24) నభ స్పృశము దీప్తమనేక వర్ణము
వ్యాత్తాననము దీప్తమనేక నేత్రము
చూచి మనమున బెదిరి యుండెద
విష్ణు దేవ నీవు శమము బొందవ

25(25) దంష్ట్రాకరాలాని చ తే ముఖాని
దృష్ట్వైవ కాలానల సన్నిభాని ।
దిశో న జానే న లభే చ శర్మ
ప్రసీద దేవేశ జగన్నివాస ॥

25(25) తెరచిన కోరల ముఖముల జూచి
కాలానలములు మంటలు మండగ
దిశలు దెలియక భ్రాంతుడనగుదు
శాంతము దేవేశ జగన్నివాస

26(26) అమీ చ త్వాం ధృతరాష్ట్రస్య పుత్రాః
సర్వే సహైవావనిపాలసఙ్ఘైః ।
భీష్మో ద్రోణస్సూతపుత్ర స్తథాఽసౌ
సహాస్మదీయైరపి యోధముఖ్యైః ॥

26(26) అందున జూడ యీ ధృతరాష్ట్ర పుత్రులు
అవనిరాజులు యోధాను యోధులు
భీష్మ ద్రోణులు సూతపుత్రుడు
మన వారెందరో యోధ ముఖ్యులు

27(27) వక్త్రాణి తే త్వరమాణా విశన్తి
దంష్ట్రాకరాళాని భయానకాని ।
కేచిద్విలగ్నా దశనాన్తరేషు
సన్దృశ్యన్తే చూర్ణితైరుత్తమాఙ్గైః ॥

27(27) వడి వడి పోయి నీ నోరుల జేరి
కోరల లోన కర కర లాడుచు
విడుపు పొందక విలవిలలాడుచు
పొడి పొడి యగుచు కానుపించెను

28(28) యథా నదీనాం బహవోఽమ్బువేగాః
స్సముద్ర మేవాభిముఖా ద్రవన్తి ।
తథా తవామీ నరలోకవీరా
విశన్తి వక్త్రాణ్యభివిజ్వలన్తి ॥

29(29) యథా ప్రదీప్తం జ్వలనం పతఙ్గా
విశన్తి నాశాయ సమృద్ధవేగాః ।
తథైవ నాశాయ విశన్తి లోకాః
తవాపి వక్త్రాణి సమృద్ధవేగాః ॥

30(30) లేలిహ్యసే గ్రసమానస్సమన్తాః
లోకాన్ సమగ్రాన్ వదనైర్జ్వలద్భిః ।
తేజోఽభిరాపూర్య జగత్సమగ్రం
భాసస్తవోగ్రాః ప్రతపన్తి విష్ణో ॥

31(31) ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపో
నమోఽస్తు తే దేవవర ప్రసీద ।
విజ్ఞాతుమిచ్ఛామి భవన్తమాద్యం
న హి ప్రజానామి తవ ప్రవృత్తిమ్ ॥

**శ్రీ భగవానువాచ :**

***32(–)*** ***నారాయణోఽహం పురుషః శివోఽహం***
***బ్రహ్మోఽహమస్మి సకలోఽహమస్మి ।***
***పూర్ణోఽహమీశశ్చ పురాతనోఽహం***
***హిరణ్మయో జ్ఞాన రూపోఽహమస్మి ॥***
***(భోజపత్రి XI-31) (సంపూర్ణ భోజపత్రి గీత XI-34)***

33(32) కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో
లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః ।
ఋతేఽపి త్వా న భవిష్యన్తి సర్వే
యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః ॥

34(33) తస్మాత్త్వముత్తిష్ఠ యశో లభస్వ
జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృద్ధమ్ ।
మయైవైతే నిహతాః పూర్వమేవ
నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్ ॥

35(34) ద్రోణం చ భీష్మం చ జయద్రథం చ
కర్ణం తథాఽన్యానపి యోధవీరాన్ ।
మయా హతాంస్త్వం జహి మా వ్యథిష్ఠా
యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్ ॥

**సంజయ ఉవాచ :**

36(35) ఏతచ్ఛ్రుత్వా వచనం కేశవస్య
కృతాఞ్జలిర్వేపమానః కిరీటీ ।
నమస్కృత్వా భూయ ఏవాహ కృష్ణం
సగద్గదం భీతభీతః ప్రణమ్య ॥

**అర్జున ఉవాచ :**

28(28) నదీ నదములు బహు వేగము తోన
సముద్ర ముఖమున జారు చుందును
నా రీతిగ నీ నరలోక వీరులును
తెరచిన నీ నోరుల చేరు చుందురు

29(29) పారి పురుగులు బహు వేగము తోన
దీపము నందున కాలు చుందును
ఆ రీతిగ యెందరో వీర శూరులు
నీ మండెడి నోరుల మాడుచుందురు

30(30) మండెడు నోరుల మనుజుల మ్రింగుచు
కబళించుచు నీ కడుపున వేతువు
విష్ణుదేవ నీవిపరీత విధముల
విశ్వము నంతయు రగిలించితివి

31(31) చెప్పుము నాకు నీవు యెవ్వరవు
యుగ్రరూపమున యుండిన నీవు
అంతము లేని ఆదిపురుషుడ
తెలియగ లేను దెలియచెప్పుమ

**వ. భీత మనస్కునకు భీకర రూపుండిట్లనియె :-**

***32(–)*** ***నారాయణుండు పురుషుండు శివుడు నేను***
***బ్రహ్మమును నేను సకలమ్ము కూడ నేను***
***పూర్ణము నేను ఈశ్వరుండు పురాతనుండు నేను***
***హిరణ్మయుండు జ్ఞాన రూపుండ నేను***

33(32) లోక క్షయ కారకుండ కాలుండ నేను
లోక సంహర్తకుడను హర్త గూడ నేను
లేకున్న యున్న నీవు యీ వీరవీరులు
యిక జీవించి యుందరు యుండ బోరు

34(33) అర్జున లెమ్ము యశము పొందుము
శత్రువుల జయించి రాజ్యము ననుభవించు
వీరు యందరు యప్పుడె జంప బడిరి
పేరు పొందుము నిమిత్తమాత్రుడవు కమ్ము

35(34) ద్రోణుండు భీష్ముడు మరియు జయద్రథుడు
కర్ణుండు మరి యందరు యోధ వరులు
మున్నె మడిసిరి నీవు రంగమున జంపు
రణము జేయుము భయము వీడుము గెలిచెదీవు

**వ. సంజయుడిట్లనియె :**

36(35) అంత కేశవుడిట్లు చెప్పి యున్న
కృతాంజలి దోడ కిరీటి యపుడు
యెంతయు విధేయుడై కృష్ణు దోడ
గద్గదము భయముతో మ్రొక్కు చుండి

**వ. విశ్వరూపునకు విధేయుండిట్లనియె :**

***(36.అ.*** ***విశ్వకర్తవు నీవు విశ్వములు నీవల్ల విశ్వధాత***
***విశ్వధర్తవు నీవు విశ్వములు నీవుండ విశ్వదేవ***
***విశ్వహర్తవు నీవు విశ్వములు నీయందు విశ్వరూప***
***విశ్వభర్తవు నీవు విశ్వములు నీవంత విశ్వనాథ***
***నారాయణ వాక్యము)***

37(36) స్థానే హృషీకేశ తవ ప్రకీర్త్యా
జగత్ప్రహృష్యత్యనురజ్యతే చ ।
రక్షాంసి భీతాని దిశో ద్రవన్తి
సర్వే నమస్యన్తి చ సిద్ధసఙ్ఘాః ॥

37(36) చేరి నీ పేరు ప్రకీర్తించి సంతసించువారు
వారు సిద్ధ సమూహములు నమస్కరించు వారు
నీ రూపమును చూచి భయపడి పోవు వారు
వారు రాక్షసులు దిక్కు దిక్కుకు పరిగెత్తు వారు

38(37) కస్మాచ్చ తే న నమేరన్మహాత్మన్
గరీయసే బ్రహ్మణోఽప్యాదికర్త్రే ।
అనన్త దేవేశ జగన్నివాస
త్వమక్షరం సదసత్తత్పరం యత్ ॥

38(37) సదసత్తు నీవు అక్షరంబును నీవు
ఆత్మజ్యోతి జగన్నివాస అనంత దేవేశుడీవు
ఆదికారణంబు నీవు మరి బ్రహ్మంబు నీవు
ఎందుకు మహాత్ముడ ! వారు నమస్కరించ రాదు

39(38) త్వమాదిదేవః పురుషః పురాణ
స్త్వమస్య విశ్వస్య పరం నిధానమ్ ।
వేత్తాఽసి వేద్యం చ పరం చ ధామ
త్వయా తతం విశ్వమనన్తరూప ॥

39(38) ఆది దేవుడవు నీవు పురాణ పురుషుడవు నీవు
అంతయు విశ్వముకు పరమ ఆశ్రయంబు నీవు
వేత్తవు వేద్యంబు నీవు పరమ ధామంబు నీవు
కాంతిమంతుడవు నీవు విశ్వము నావరింతు వీవు

40(39) వాయుర్యమోఽగ్నిర్వరుణశ్శశాఙ్కః
ప్రజాపతిస్త్వం ప్రపితామహశ్చ ।
నమో నమస్తేఽస్తు సహస్రకృత్వః
పునశ్చ భూయోఽపి నమో నమస్తే ।

40(39) చూడ వాయు యమాగ్నులు వరుణ శశాంకులు నీవు
వెండి ప్రజాపతివి మరి ప్రపితామహుడు నీవు
దండములు దండములు వేయి దండములు నీకు
దండమ్ము దండములు మరల దండములు నీకు

41(40) నమః పురస్తాదథ పృష్ఠతస్తే
నమోఽస్తు తే సర్వత ఏవ సర్వ ॥
అనన్తవీర్యామితవిక్రమస్త్వం
సర్వం సమాప్నోషి తతోఽసి సర్వః ।

41(40) మున్ను దండములు మరియు వెనుక దండములు
అన్ని వైపుల నుండి నీకు చాల దండములు
అనంత వీరుడవు నీవు విక్రమ రూపంబు నీవు
అన్ని చోటుల నుండు అనంత రూపుడవు వీవు

42(41) సఖేతి మత్వా ప్రసభం యదుక్తం
హే కృష్ణ హే యాదవ హే సఖేతి ।
అజానతా మహిమానం తవేదం
మయా ప్రమాదాత్ప్రణయేన వాపి ॥

42(41) నిన్ను దెలియక నీవు నా సఖుడవనకొనుచు
కృష్ణ యాదవ సఖుడ బావ బాంధవా యనుచు
ఈ నీ మహిమ యెంతయును యెరుగ లేకుండి
నిన్ను పొరపాటుతో గాని మరి అలవాటు నైన

43(42) యచ్చాపహాసార్థమసత్కృతోఽసి
విహారశయ్యాసనభోజనేషు ।
ఏకోఽథవాప్యచ్యుత తత్సమక్షం
తత్క్షామయే త్వామహమప్రమేయమ్ ॥

43(42) మరియు ఎగతాలి కొరకు ఏమరింపు గను
తినునపుడు వినునపుడు తిరుగుచున్నపుడు
కాని పడుకున్న కూర్చున్న నిలుచున్న యపుడు
కాని మాటలన్నవి అప్రమేయ క్షమియించుమయ్య

44(43) పితాఽసి లోకస్య చరాచరస్య
త్వమస్య పూజ్యశ్చ గురుర్గరీయాన్ ।
న త్వత్సమోఽస్త్యభ్యధికః కుతోఽన్యో
లోకత్రయేఽప్య ప్రతిమ ప్రభావ ॥

44(43) సర్వ చరాచరముల యొక్క తల్లి దండ్రివి నీవు
గురువులకు గురువు మరియు పూజ్యుడవు నీవు
సరి సమానము నీకు మూడు లోకముల లేదు
మరియు నీకన్న మించగలుగు వాడెవడైన లేదు

45(44) తస్మాత్ప్రణమ్య ప్రణిధాయ కాయం
ప్రసాదయే త్వామహమీశ మీడ్యమ్ ।
పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుః
ప్రియః ప్రియాయార్హసి దేవ సోఢుమ్ ॥

45(44) ప్రణామంబు జేతు సాగిలబడి కాయంబు తోడ
నన్ను సహించుము నీవు సహించ కలుగు వాడ
తనయుని దండ్రి సఖుడు దన సఖుని గూడ
దన ప్రియను ప్రియుడెట్లు సహింతురట్లు చూడ

46(45) అదృష్టపూర్వం హృషితోఽస్మి దృష్ట్వా
భయేన చ ప్రవ్యథితం మనో మే ।
తదేవ మే దర్శయ దేవ రూపం
ప్రసీద దేవేశ జగన్నివాస ॥

46(45) అదృష్ట పూర్వమును జూచి యానందమైన
వ్యథింతంబు యగును నాకు భయము యగును
నీ దివ్య రూపము నాకిపుడు చూపించు దేవ
శాంతము ఈశ శాంతము దేవేశ జగన్నివాస

47(46) కిరీటినం గదినం చక్రహస్తమ్
ఇచ్ఛామి త్వాం ద్రష్టుమహం తథైవ ।
తేనైవ రూపేణ చతుర్భుజేన
సహస్రబాహో భవ విశ్వమూర్తే ॥

47(46) సహస్రాయుధ చాలు విశ్వరూపంబు చాలు
శంఖు చక్రముల దోడ గదా పద్మముల దోడ
కిరీటము దోడ మరియు చిరునవ్వు దోడ
చతుర్భుజ రూపంబు నిపుడు చూపించు నాకు

**శ్రీ భగవానువాచ :**

48(47) మయా ప్రసన్నేన తవార్జునేదం
రూపం పరం దర్శిత మాత్మయోగాత్ ।
తేజోమయం విశ్వమనన్త మాద్యం
యన్మే త్వదన్యేన న దృష్టపూర్వమ్ ॥

**వ. మహా పురుషుండిట్లనియె :-**

48(47) ఆత్మయోగము వలన కలిగి యుండె
అత్యంత దివ్యము పరమ దర్శనంబు
ఆద్యంబు తేజంబు మరి యనంతంబు
కాదు ఎవరికి నా ప్రసన్నత వలన గాని

49(48) న వేదయజ్ఞాధ్యయనైర్న దానై
ర్న చ క్రియాభిర్న తపోభిరుగ్రైః ।
ఏవం రూపశ్శక్య అహం నృలోకే
ద్రష్టుం త్వదన్యేన కురుప్రవీర ॥

49(48) వేద మంత్రములు వల్లించి నంతగాదు
శాస్త్రములను చదివినంతగాదు
యజ్ఞములను ఎంత జేయించగాదు
ఉగ్ర తపముల యుండినంతగాదు
దానములెన్ని జేసినంతగాదు
వాదములన్నియు యుండినంతగాదు
క్రియా కర్మములు కోకొల్లలు జేయగాదు
ఏమి జేయకున్న ఎపుడైన ఎంతగాదు

50(49) మా తే వ్యథా మా చ విమూఢభావో
దృష్ట్వా రూపం ఘోరమీదృఙ్మమేదమ్ ।
వ్యపేతభీః ప్రీతమనాః పునస్త్వం
తదేవ మే రూపమిదం ప్రపశ్య ॥

50(49) విశ్వ దర్శనము వాని వలన గాదు
విశ్వరూపము వలన నీకేమి భయము
నీవు యెంతయు వ్యథ జెందవలదు
పూర్వ రూపమే ఇదియ ప్రీతి జూడు

**సంజయ ఉవాచ :**

51(50) ఇత్యర్జునం వాసుదేవస్తథోక్త్వా
స్వకం రూపం దర్శయామాస భూయః ।
ఆశ్వాసయామాస చ భీతమేనం
భూత్వా పునస్సౌమ్యవపుర్మహాత్మా ॥

**వ. సౌభాగ్య శాలి సంజయుండిట్లనియె :-**

51(50) అంత యర్జునుకు జెప్పి వాసుదేవుండు
అతడడిగినట్టి రూపు జూపించె
భీత మనస్కునకు నభయంబు నిచ్చి
శాంతమ్ము పొంది సౌమ్యంబు జూపె

**అర్జున ఉవాచ :**

52(51) దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్యం జనార్దన ।
ఇదానీమస్మి సంవృత్త స్సచేతాః ప్రకృతిం గతః ॥

**వ. నారాయణునకు నరుండిట్లనియె :-**

52(51) మనుష్య రూపమును మరల జూచితిని
జనార్దన సౌమ్య రూపము చల్లనిది నీది
నేను స్వస్థత పొందితిని సంతోషమాయె
ధన్యుడను నిను జూడంగ ఓ దివ్య పురుష !

**శ్రీ భగవానువాచ :**

53(52) సుదుర్దర్శమిదం రూపం దృష్టవానసి యన్మమ ।
దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః ॥

**వ. హరి మరియు కరుణించి నరోత్తమునకిట్లనియె :-**

53(52) నీవు జూచిన రూపంబు దుర్లభంబు
దేవతలు వారు దర్శించ కోరుచుండ్రు
దివ్య దర్శనంబు దుర్లభంబైన దాని
నీవు జూడ గల్గితివి కిరీటి శుభము జయము

54(53) నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా ।
శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవానసి మాం యథా ॥

54(53) వేదముల వలన దపము వలన గాదు
ఏ దానములు యజ్ఞముల వల్ల గాదు
అది ఆ విధముల శక్యంబు గాదు
ఆ దర్శనంబది కిరీటి కలిగె నీకు

55(54) భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోఽర్జున ।
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరన్తప ॥

55(54) సుదర్శనంబు గల్గు ననన్య భక్తి చేత
పొందవచ్చు నన్నును దెలియవచ్చు
భక్తి చేతను ప్రవేశించ గూడ వచ్చు
భక్తి కలిగిన వానికి నే అభయమిత్తు

56(55) మత్కర్మకృన్మత్పరమో మద్భక్తస్సఙ్గవర్జితః ।
నిర్వైర స్సర్వభూతేషు యస్స మామేతి పాణ్డవ ॥

56(55) నాదు కర్మలు చేసి నన్ను తలచుచుండు
నాదు భక్తుడై యాసక్తుల వదలియుండు
భూతములన్నిటి యందు వైరము లేకయుండు
నతడు నన్ను తప్పక యెపుడు పొందుచుండు

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
విశ్వరూపసందర్శనయోగో నామ ఏకాదశోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతిపాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీ సమగ్ర భగవద్గీత యందు విశ్వదర్శనము చేయ కుతుహలత, దివ్యచక్షు సంప్రాప్తి, దివ్య విశ్వరూపదర్శనము వల్ల కలుగు గద్గద పూర్వక చైతన్య ఉద్వేగము, అవర్ణనీయ విశ్వరూపవర్ణన, **విశ్వరూపము, త్రిమూర్తులు, సర్వము, పూర్ణము, ఈశ్వరుడు, హిరణ్మయుడు, జ్ఞాన రూపము, సకల మూర్తులు, కర్త, ధర్త, హర్త, భర్త యగు విధము,** భరించరాని మానసిక ఒత్తిడి, సౌమ్యశాంతస్వరూప పునర్దర్శనము, పరమాత్మను తెలియుట, చూచుట, అనుభవించుటకు కావలసిన అనన్య భక్తి, పరమ సాయుజ్య సంప్రాప్తి విధము గల విశ్వరూపదర్శనమను పదునొకండవ అధ్యాయము సమాప్తము.

# శ్రీ సమగ్ర భగవద్గీత

**అథ ద్వాదశో ఽ ధ్యాయః**

**భక్తి యోగః**

**అర్జున ఉవాచ :**

1(1) ఏవం సతతయుక్తా యే భక్తాస్త్వాం పర్యుపాసతే ।
యే చాప్యక్షరమవ్యక్తం తేషాం కే యోగవిత్తమాః ॥

**శ్రీ భగవానువాచ :**

2(2) మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే ।
శ్రద్ధయా పరయోపేతా స్తేమే యుక్తతమా మతాః ॥

3(3) యే త్వక్షరమనిర్దేశ్యమవ్యక్తం పర్యుపాసతే ।
సర్వత్రగమచిన్త్యం చ కూటస్థమచలం ధ్రువమ్ ॥

4(4) సంనియమ్యేన్ద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః ।
తే ప్రాప్నువన్తి మామేవ సర్వభూతహితే రతాః ॥

5(5) క్లేశో ఽ ధికతరస్తేషామవ్యక్తాసక్తచేతసామ్ ।
అవ్యక్తా హి గతిర్దుఃఖం దేహవద్భిరవాప్యతే ॥

6(6) యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః ।
అనన్యేనైవ యోగేన మాం ధ్యాయన్త ఉపాసతే ॥

7(7) తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్ ।
భవామి న చిరాత్పార్థ మయ్యావేశితచేతసామ్ ॥

8(8) మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ ।
నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః ॥

# శ్రీ సమగ్ర భగవద్గీత

**ఇపుడు పంద్రెడవ అధ్యాయము**

**భక్తి యోగము**

**వ. భక్తుడు భగవంతున కిట్లనియె :**

1(1) అందు సతత యుక్తులగు భక్తులందు
కొందరు నిన్ను దివ్యమూర్తిని గొలచు వారు
కొందరు అక్షరమవ్యక్తమును దలచు వారు
యందు యోగవేత్తలు ఎవరు దెలుపుమిందు

**వ. పరమ భక్తునకు పరమాత్మ యిట్లనియె :**

2(2) మదిని నాయందు ఆవేశ్యముగా జేసి
నిత్యయుక్తుడై యుపాసించు నెవడు
శ్రద్ధగూడి నన్నెపుడు గొలచు నెవడు
అతడు యుక్త తముడని నేను యందు

3(3) అక్షరము అనిర్దేశ్యము యైనదాని
అవ్యక్తము యంతట యుండుదాని
అచింత్యము అనంతమైన దాని
కూటస్థమై దానుకొలువుండు దాని
అచలమై ఆత్మస్థమై యుండుదాని
ధృవమై మరిధృఢమై వెలయుదాని
అన్నింటి లోపల అలరుచుండుదాని
చేరి అన్నిటికి చైతన్య మిచ్చుదాని

4(4) ఇంద్రియ గ్రామములు సంయమించి
సర్వత్ర సమబుద్ధి చూపియుంచి
సర్వ ప్రాణులకు హిత మొనర్చ దలచి
పర్యుపాసించువాడు చేరి నన్ను పొందు

5(5) అవ్యక్త సక్త చేతసులు నడచునట్టి
తోవ అధికతర క్లేశంబు కల్గుతోవ
అవధి దేహముది విడువలేని యపుడు
అవ్యక్త మార్గమది దుఃఖమగును

6(6) అన్ని కర్మములు నా యందు సన్యసించి
మనము నెపుడు నా యందు చేర్చినిలిపి
అనన్య యోగ ధ్యానంబు చేయుచుండి
నన్ను కొలిచి యుపాసించు చుండునెవడు

7(7) మృత్యు సమమై యుండు దానినుండి
లోతు సంసారపు మొసలి పట్టునుండి
యుద్ధరించి వాని గట్టు నెక్కించగలను
పార్థ నన్ను నమ్మిన వాడు మునగబోడు

8(8) నా యందు మనము స్థిరముగా నిలుపు
నా యందు బుద్ధిని నివేశము చేయు
నా యందు యాపైన నేమగును వదులు
నా యందు తప్పక నివసించ గలవు

9(9) అథ చిత్తం సమాధాతుం న శక్నోషి మయి స్థిరమ్ ।
అభ్యాసయోగేన తతో మామిచ్ఛాప్తుం ధనఞ్జయ ॥

9(9) కన్న చిత్తంబు నిలుకడ చాల కష్టంబు
మనస్థిరత్వమది శక్యంబు కాకుండు నేని
ధనంజయ అభ్యాసముచే యోగమగును
యెన్న అభ్యాసము వల్ల అసంభవము లేదు

10(10) అభ్యాసేऽప్యసమర్థోऽసి మత్కర్మపరమో భవ ।
మదర్థమపి కర్మాణి కుర్వన్ సిద్ధిమవాప్స్యసి ॥

10(10) ఇంక అభ్యాసము చేయలేకుందువేని
నా గూర్చి కర్మలకు యుక్తుడవు కమ్ము
నా కోసము కర్మము చేయుచున్న వాడు
చక్కగ సిద్ధి కొంత కాలమున పొందు

11(11) అథైతదప్యశక్తోऽసి కర్తుం మద్యోగమాశ్రితః ।
సర్వకర్మఫలత్యాగం తతః కురు యతాత్మవాన్ ॥

11(11) కర్మలు నా గూర్చి ఒక వేళ చేయలేకుందువేని
కర్మ ఫలత్యాగము నీవు చేయుచుండు
కర్మ ఫలత్యాగమును చేయుచుండు వాడు
కర్మలను చేసియు చేయకుండు వాడు

12(12) శ్రేయో హి జ్ఞానమభ్యాసాత్ జ్ఞానాద్ధ్యానం విశిష్యతే ।
ధ్యానాత్కర్మఫత్యాగస్త్యాగాచ్ఛాన్తిరనన్తరమ్ ॥

12(12) కన్న జ్ఞానంబు శ్రేయంబు అభ్యాసంబుకన్న
ఎన్న ధ్యానంబు శ్రేయంబు జ్ఞానంబుకన్న
మిన్న కర్మ ఫలత్యాగంబు ధ్యానంబుకన్న
అన్న త్యాగంబు వల్ల కల్గు శాంతమెందునున్న

13(13) అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవచ ।
నిర్మమో నిరహంకారః సమదుఃఖసుఖః క్షమీ ॥

13(13) సర్వ భూతముల సమద్రష్ట యెవడు
అందరి యందును అద్వేష్ట యెవడు
మైత్రికరుణల మరియుండు నెవడు
సుఖ దుఃఖములందు సమము నెవడు
మమకారము మాసి యుండు నెవడు
తన యహంకారము త్రోసి యుండు నెవడు
సంతుష్టుడై దా చిరము యుండు నెవడు
సతత యోగమున సరి యుండు నెవడు

14(14) సంతుష్టస్సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః ।
మయ్యర్పితమనోబుద్ధిర్యో మద్భక్త స్స మే ప్రియః ।

14(14) యతాత్ముడై మరి వెలుగు నెవడు
దా ధృడనిశ్చయుడై నిలుచు నెవడు
బుద్ధి మనముల నాకిచ్చు నెవడు
అతడు భక్తుడు నాకు ప్రియుడు

15(15) యస్మాన్నోద్విజతే లోకో లోకాన్నోద్విజతే చ యః ।
హర్షామర్షభయోద్వేగైర్ముక్తో యస్స చ మే ప్రియః ।

15(15) ఎవరి వలన జగముకు భయము లేదు
ఎవరికి జగము వలన భయము లేదు
హర్షంబునమర్షంబు భయంబుద్వేగంబులందు నుండి
ముక్తుండునెవడు నతడు భక్తుడు నాకు ప్రియుడు

16(16) అనపేక్ష శ్శుచి ర్దక్ష ఉదాసీనో గతవ్యథః ।
సర్వారమ్భపరిత్యాగీ యో మద్భక్త స్స మే ప్రియః ॥

16(16) ఉదాసీనుడు యనపేక్షుడతడు
గతవ్యథుడు శుచిర్దక్షుడతడు
అంత సర్వారంభ త్యాగి యతడు
అతడు భక్తుడు నాకు ప్రియుడు

17(17) యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాంక్షతి ।
శుభాశుభపరిత్యాగీ భక్తిమాన్ యస్స మే ప్రియః ॥

17(17) మదిని పొంగడు క్రుంగడతడు
తాద్వేషము కాంక్షలను వీడు వాడు
సదా శుభాశుభ పరిత్యాగి వాడు
అతడు భక్తుడు నాకు ప్రియుడు

18(18) సమశ్శత్రౌ చ మిత్రే చ తథా మానావమానయోః ।
శీతోష్ణసుఖదుఃఖేషు సమస్సఙ్గవివర్జితః ॥

18(18) మిత్రుల నెట్లు మన్నించుచుండు
శత్రువులందట్లు సంచరించు
సమ్మాన మెట్లు సరి ధరించుచుండు
యవమానము యట్లు భరించుచుండు
శీతోష్ణము లెట్లు తాను సహించుచుండు
సుఖ దుఃఖముల నట్లు చరించుచుండు
పొగడ్తలనెట్లు పొంగిపోకుండు
నిందల నట్లు నింత కుంగకుండు

19(19) తుల్యనిన్దాస్తుతిర్మౌనీ సంతుష్టో యేనకేనచిత్ ।
అనికేతః స్థిరమతిర్భక్తిమాన్మే ప్రియో నరః ॥

19(19) సదా సముడు సంగ వర్జితుండు
సంతుష్టుడు యన్నింట యుందు
సుస్థిర బుద్ధి అనికేతుండు వాడు
నతడు భక్తుడు నాకు ప్రియుడు

20(20) యే తు ధర్మ్యామృతమిదం యథోక్తం పర్యుపాసతే ।
శ్రద్దధానా మత్పరమాః భక్తాస్తేఽతీవ మే ప్రియాః ॥

20(20) ధర్మామృతము నైన దీని నెవరు
మర్యాద యథాక్రమము నుపాసించువాడు
పూర్తి శ్రద్ధకల్గి చేయువారు
వారు భక్తులు నాకు చాల ప్రియులు

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
భక్తియోగోనామ ద్వాదశోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతిపాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబుననగు శ్రీ సమగ్ర భగవద్గీత యందు సాకార, నిరాకార భక్తి విధములు, భక్తి మార్గము యొక్క మెట్లు, భక్తుని లక్షణములు గల భక్తియోగమను పన్నెండవ అధ్యాయము సమాప్తము

# శ్రీ సమగ్ర భగవద్గీత

**అథ త్రయోదశో ౽ ధ్యాయః**

**క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ యోగః**

**శ్రీ భగవానువాచ :**

*1(-) ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ ।*
*ఏతత్తేకథయిష్యామి జ్ఞానం జ్ఞేయం చ భారత ! ॥*
***(భోజపత్రి III-1)***
***(సంపూర్ణ భోజపత్రి గీత XII-1)***

2(1) ఇదం శరీరం కౌన్తేయ క్షేత్రమిత్యభిధీయతే ।
ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః ॥

3(2) క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత ।
క్షేత్రక్షేత్రజ్ఞయోర్జ్ఞానం యత్తత్జ్ఞానం మతం మమ ।

4(3) తత్క్షేత్రం యచ్చ యాదృక్చ యద్వికారి యతశ్చ యత్ ।
స చ యో యత్ప్రభావశ్చ తత్సమాసేన మే శృణు ॥

5(4) ఋషిభిర్బహుధా గీతం ఛన్దోభిర్వివిధైః పృథక్ ।
బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భిర్వినిశ్చితైః ॥

6(5) మహాభూతాన్యహఙ్కారో బుద్ధిరవ్యక్త మేవ చ ।
ఇన్ద్రియాణి దశైకం చ పఞ్చ చేన్ద్రియగోచరాః ॥

7(6) ఇచ్ఛాద్వేషస్సుఖం దుఃఖం సఙ్ఘాతశ్చేతనా ధృతిః ।
ఏతత్ క్షేత్రం సమాసేన సవికార ముదాహృతమ్ ॥

8(7) అమానిత్వమదమ్భిత్వమహింసా క్షాన్తిరార్జవమ్ ।
ఆచార్యోపాసనం శౌచం స్థైర్యమాత్మవినిగ్రహః ॥

9(8) ఇన్ద్రియార్థేషు వైరాగ్యమనహంకార ఏవ చ ।
జన్మమృత్యుజరావ్యాధి దుఃఖదోషానుదర్శనమ్ ॥

# శ్రీ సమగ్ర భగవద్గీత

**ఇపుడు పదమూడవ అధ్యాయము**

**క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ యోగము**

**వ. భక్తి మార్గము నెరిగిన పార్థునకు పరమాత్మ యిట్లనియె :**

*1(-) ప్రకృతి యేది పురుషుండు నెవరు*
*క్షేత్రంబది యేది క్షేత్రజ్ఞు డెవరు*
*మరి జ్ఞానంబది యేది జ్ఞేయంబు నేది*
*భారత ! అదియంత చెప్పెద వినుము నీవు*

2(1) తెలియు శరీరమును క్షేత్రమండ్రు
తెలిసిన దాని వాని క్షేత్రజ్ఞుడండ్రు
తెలిసిన వారికివి రెండు దెలియు
తెలియ జెప్పెద నీవు దెలిసి కొనుము

3(2) సర్వ క్షేత్రములందు వెలిగియున్న
క్షేత్రజ్ఞుడ నేను భారత నీవు కన్న
క్షేత్ర క్షేత్రజ్ఞుల జ్ఞానంబదియె జూడ
పరమ జ్ఞానంబు చాల తరచి చూడ

4(3) క్షేత్రంబు యెట్లు దాని విధము లెట్లు
యది పుట్టెనెట్లు దాని వికారంబు యెట్లు
క్షేత్రజ్ఞుడెట్లు నతని ప్రభావ మెట్లు
కౌంత జెప్పెద నీకిపుడు వినుము నిట్లు

5(4) మహాఋషులచేత వేదములచేత
బహు విధముల నది చాల చెప్పబడెను
సహేతువుల తోన వినిశ్చితంబు నయిన
బ్రహ్మ సూత్రములు కూడ చాల చెప్పెనట్లు

6(5) భూతములు గొప్పవి నహంకారంబు
బుద్ధి మరి నవ్యక్తమదియ మూలంబు
ఇంద్రియ దశకము నొకటి మనంబు
ఇంద్రియ గోచరములు పంచకంబు

7(6) కోరిక ద్వేషంబు సుఖము దుఃఖంబు
మరియు సంఘాతము ధృతి చేతనంబు
చేరి వీని సముదాయంబు సవికారంబు
నీరీతి క్లుప్తముగ వినుము క్షేత్రమ్ము

8(7) అదంబిత్వమ్ము యమానిత్వమ్ము
క్షాంతి యహింసా యార్జవమ్ము
శుద్ధియు యాచార్యోపాసనమ్ము
ఆత్మ వినిగ్రహమ్ము స్థైర్యమ్ము

9(8) ఇంద్రియార్థముల వైరాగ్యమ్ము
ఎందు నహంకార వివర్జితమ్ము
వ్యాధి జన్మ మృత్యువు జ్వరమ్ము
యందుండు దుఃఖ దోషాను దర్శనమ్ము

10(9) అసక్తి రనభిష్వఙ్గః పుత్రదారగృహాదిషు ।
నిత్యం చ సమచిత్తత్వమిష్టానిష్టోపపత్తిషు ॥

10(9) అనాసక్తమును నిర్మమత్వమ్ము
దన పుత్ర దార గృహములందు
ఎన్న నిత్య సమచిత్తత్వమ్ము
అనిష్ట యిష్టము లందు నందు

11(10) మయి చానన్యయోగేన భక్తిరవ్యభిచారిణీ ।
వివిక్తదేశ సేవిత్వమరతిర్జనసంసది ॥

11(10) అవిచలిత మనన్య యోగమ్ము
దైవభక్తిని నాయందుంచటమ్ము
వివిక్త దేశముల సేవనమ్ము
అగును జన సమూహ వర్జనమ్ము

12(11) అధ్యాత్మజ్ఞాననిత్యత్వం తత్త్వజ్ఞానార్థదర్శనమ్ ।
ఏతత్ జ్ఞానమితి ప్రోక్తమజ్ఞానం యదతోఽన్యథా ॥

12(11) అధ్యాత్మ జ్ఞాన నిత్యత్వమ్ము
తత్త్వ జ్ఞానార్థ దర్శనమ్ము
ఇది యంతయు జ్ఞానమంద్రు
ఇది లేని దాని నజ్ఞానమంద్రు

13(12) జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామి యజ్జ్ఞాత్వాఽమృతమశ్నుతే ।
అనాదిమత్పరం బ్రహ్మ న సత్తన్నాసదుచ్యతే ॥

13(12) కను జ్ఞేయమును గూర్చి చెప్పబోదు
దేని దెలియగ గలుగు నమృతమ్ము
విను ఆదిలేని యాపరమబ్రహ్మ
యున్నదని లేనిదని చెప్పబడదు

14(13) *సర్వతః పాణిపాదం తత్సర్వతోఽక్షి శిరోముఖమ్ ।*
*సర్వతః శ్రుతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి ॥*
*(శ్వేతాశ్వతర ఉ. III-16)*

14(13) సర్వత్ర పాణి పాదమ్ము నగుచు
సర్వతోక్షి శిరో ముఖము నగుచు
సర్వత్ర శ్రుతి మంతమగుచు
సర్వము నావరించి నట్టి దగుచు

15(14) *సర్వేన్ద్రియగుణాభాసం సర్వేన్ద్రియవివర్జితమ్ ।*
అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృ చ ॥
*(శ్వేతాశ్వతర ఉ. III-17)*

15(14) సర్వేంద్రియ గుణాభాసమ్ము నగుచు
సర్వేంద్రియ వివర్జితమ్ము నగుచు
సర్వభర్త యనాసక్తమ్ము నగుచు
సర్వభూత బాహ్యాంతరమ్ము నగుచు

16(15) బహిరన్తశ్చ భూతానామచరం చరమేవ చ ।
సూక్ష్మత్వాత్తదవిజ్ఞేయం దూరస్థం చాన్తికే చ తత్ ॥

16(15) నిర్గుణమ్మునై గుణ భోక్త గూడ యగుచు
చరమ్మును నరచమ్ము నగుచు
మరి సూక్ష్మమ్ము నవిజ్ఞేయ మగుచు
దూరస్థము మరి దగ్గరయు నగుచు

17(16) అవిభక్తం చ భూతేషు విభక్తమివ చ స్థితమ్ ।
భూతభర్తృ చ తజ్జ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణు చ ॥

17(16) సర్వ భూతముల నవిభక్తమ్ము నగుచు
మరి విభక్తముగ స్థితమ్ము నగుచు
సర్వభూతముల పుట్టించు దగుచు
మరి భరించు గిట్టించు దగుచు

18(17) జ్యోతిషామపి తజ్జ్యోతిస్తమసః పరముచ్యతే ।
జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య విష్ఠితమ్ ॥

18(17) సర్వ జ్యోతులకు దాను జ్యోతి యగుచు
మరి తమసమున కావలయు నగుచు
పరమ జ్ఞానమ్ము జ్ఞేయమ్ము జ్ఞానమూలమ్ము
సర్వ హృదయములందు విష్ఠితమ్ము

19(18) ఇతి క్షేత్రం తథా జ్ఞానం జ్ఞేయం చోక్తం సమాసతః ।
మద్భక్త ఏతద్విజ్ఞాయ మద్భావాయోపపద్యతే ॥

19(18) అది సమాసముగనట్లు క్షేత్రంబు
ఇది జ్ఞానమ్ము మరియు జ్ఞేయమ్ము
నాదు భక్తుడిట్లు దెలిసి నతడు
చెందగలుగు నా భావమ్మునతడు

20(19) ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి ।
వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్ ॥

20(19) ప్రకృతికి మరి పురుషునికి గూడ
అరయ ఆది లేదెంత చూడ
మరి గుణ వికారములన్ని గూడ
ప్రకృతి సంభవములు ఎంచి జూడ

21(20) కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే ।
పురుషస్సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే ॥

21(20) కార్యకారణ కర్తృత్వమందు
ప్రకృతి హేతువని యందు రందు
మరి సుఖ దుఃఖ భోక్తృత్వ మందు
పురుషుండు హేతువందు రిందు

22(21) పురుషః ప్రకృతిస్థో హి భుఙ్క్తే ప్రకృతిజాన్ గుణాన్ ।
కారణం గుణసఙ్గోఽస్య సదసద్యోనిజన్మసు ॥

22(21) ప్రకృతి యందుండి పురుషుండు
ప్రకృతిజంబులగు గుణములందు
కారణంబు నది గుణ సంగంబు
మరి సదసద్యోని జన్మ పొందటంబు

23(22) ఉపద్రష్టానుమన్తా చ భర్తా భోక్తా మహేశ్వరః ।
పరమాత్మేతి చాప్యుక్తో దేహేఽస్మిన్ పురుషః పరః ॥

23(22) ఉపద్రష్ట అనుమతినిచ్చు వాడు గూడ
భర్త భోక్త మరియు మహేశ్వరుండు
పరమాత్మ అని చెప్పబడెను దేహమ్ము నందు
కాని దేహము నుండి వేరైన పరా పురుషుండు నతడు

24(23) య ఏవం వేత్తి పురుషం ప్రకృతిం చ గుణైః సహ ।
సర్వథా వర్తమానోఽపి న స భూయోఽభిజాయతే ॥

24(23) ప్రకృతి యది గుణ సహితంబు ననియు
పురుషుండు దేహమున సాక్షి యనియు
సరి తెలిసి యున్న వాడు తెలియు వాడు
మరల వాడెప్పుడును దాను పుట్టబోడు

25(24) ధ్యానేనాత్మని పశ్యన్తి కేచిదాత్మానమాత్మనా ।
అన్యే సాంఖ్యేన యోగేన కర్మయోగేన చాపరే ॥

25(24) కొందరు తమ యాత్మ ధ్యానంబు వలన
ఆత్మను యాత్మ యందు తెలియగలరు
కొందరు వారు సాంఖ్యయోగంబు వలన
కొందరు మరి కర్మయోగంబు వలన

26(25) అన్యే త్వేవ మజానన్తః శ్రుత్వాఽన్యేభ్య ఉపాసతే ।
తేఽపి చాతితరన్త్యేవ మృత్యుం శ్రుతిపరాయణాః ॥

26(25) మరి కొందరు యిట్లు తెలియలేని వారు
వేరు వారి నుండి విని యుపాసించు వారు
దా శ్రుతి పరాయణులైనట్టి వారు కూడ
యా మృత్యువును తుది తరియించువారు

27(26) యావత్సంజాయతే కించిత్సత్త్వం స్థావరజఙ్గమమ్ ।
క్షేత్రక్షేత్రజ్ఞసంయోగాత్తద్విద్ధి భరతర్షభ ॥

27(26) స్థావర జంగమంబులు కించిత్తు గూడ
యేవి గల్గుచున్నవి యన్నియును గూడ
మరి క్షేత్ర క్షేత్రజ్ఞుల సంయోగంబు వల్ల
అవును గల్గు భరతర్షభ దానిదెలియు

28(27) సమం సర్వేషు భూతేషు తిష్ఠన్తం పరమేశ్వరమ్ ।
వినశ్యత్స్వవినశ్యన్తం యః పశ్యతి స పశ్యతి ॥

28(27) సరి సమముగ సర్వ భూతంబులందు
చేరి తిష్ఠించి యుండు పరమేశ్వరంబు
మరి నవి నశించినను దా నాశంబుగా
అరయ నట్లు జూచువాడు సరి చూచువాడు

29(28) సమం పశ్యన్హి సర్వత్ర సమవస్థిత మీశ్వరమ్ ।
న హినస్త్యాత్మనాఽఽత్మానం తతో యాతి పరాంగతిమ్ ॥

29(28) సరి సమముగ సర్వ భూతంబులందు
చేరి తిష్ఠించి యుండు పరమాత్మ తన యాత్మ చూడ
మరి యట్లు దెలియు వాడు హింసించ బోడు
పర యాత్మ దన యాత్మ మరి హింస యెట్లు

30(29) ప్రకృత్యైవ చ కర్మాణి క్రియమాణాని సర్వశః ।
యః పశ్యతి తథాత్మానమకర్తారం స పశ్యతి ॥

30(29) సర్వ కర్మలు క్రియమాణంబులన్ని
ప్రకృతి చేతనని నీవు దెలిసి యుండు
కర్త ఆత్మ కాదని దా తెలియు వాడు
మరి నిజము యతడె దా దెలియు వాడు

31(30) యదా భూతపృథగ్భావమేకస్థ మనుపశ్యతి ।
తత ఏవ చ విస్తారం బ్రహ్మ సంపద్యతే తదా ॥

31(30) వేరని భూతములు యనిపించుచుండు
పరమున భూతములు ఏకస్థముండు
పరము నుండి భూతములు విస్తరించు
నరయ నట్లు జూచు వాడు బ్రహ్మంబుపొందు

32(31) అనాదిత్వాత్ నిర్గుణతాత్ పరమాత్మాయమవ్యయః ।
శరీరస్థోఽపి కౌన్తేయ న కరోతి న లిప్యతే ॥

32(31) నిర్గుణత్వమ్ము మరి యనాదిత్వమ్ము
పరమాత్మ వినుము నవ్యయమ్ము
శరీరస్థమై యుండియు కౌంతేయ జూడ
కర్తగాదు మరి లిప్యంబుగాదు

33(32) యథా సర్వగతం సౌక్ష్మ్యాదాకాశం నోపలిప్యతే ।
సర్వత్రావస్థితో దేహే తథాత్మా నోపలిప్యతే ॥

33(32) ఏ యెట్లు సర్వ గతమైనను సూక్ష్మమైనందు వల్ల
నా యాకాశము దేనిచేత నంటబడదు
ఆ యట్లు సర్వావస్థితమై దేహమందు వున్నగూడ
ఈ యాత్మ యెపుడు దేనిచేత నంటబడదు

34(33) యథాప్రకాశయత్యేకః కృత్స్నం లోకమిమం రవిః ।
క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత ॥

34(33) స్వ ప్రకాశమై దాను వెలుగుచున్నందు వలన
సర్వ లోకముల వెలిగించు ప్రభాకరుడు
నా రీతి స్వయము ప్రకాశింప జేయుచుండు
సర్వ క్షేత్రముల దన వెలుగు తోన విభుడు

35(34) క్షేత్రక్షేత్రజ్ఞయోరేవమన్తరం జ్ఞానచక్షుషా ।
భూతప్రకృతిమోక్షం చ యే విదుర్యాన్తి తే పరమ్ ॥

35(34) క్షేత్ర క్షేత్రజ్ఞుల నంతరంబు నట్లు
దా తెలియు నెవరు జ్ఞాన దృష్టితోడ
భూత ప్రకృతి మోక్షము తోవదెలియు
చెందుచుంద్రు దాము పరమంబు వారు

*ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం*
*యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే*
*క్షేత్రక్షేత్రజ్ఞయోగోనామ త్రయోదశోఽధ్యాయః*

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతిపాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబుననగు శ్రీ సమగ్ర భగవద్గీత యందు క్షేత్రక్షేత్రజ్ఞుల గూర్చి జ్ఞానము, క్షేత్రము, జ్ఞానము, జ్ఞేయము, పురుషుడు, శారీరకమైన చైతన్యాత్మ, ఆత్మ యొక్క సర్వభావ తత్త్వము, ఏకత్వ సమత్వ స్థితి పరమార్థ స్థానము గల క్షేత్రక్షేత్రజ్ఞయోగమను పదమూడవ అధ్యాయము సంపన్నము

# శ్రీ సమగ్ర భగవద్గీత

**అథ చతుర్ధశోఽ_ధ్యాయః**

**గుణత్రయ విభాగ యోగః**

**శ్రీ భగవానువాచ :**

1(1) పరం భూయః ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞానముత్తమమ్ ।
యజ్ఞాత్వా మునయస్సర్వే పరాం సిద్ధిమితో గతాః ॥

2(2) ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః ।
సర్గేఽ_పి నోపజాయన్తే ప్రళయే న వ్యథన్తి చ ॥

3(3) మమ యోనిర్మహద్బ్రహ్మ తస్మిన్గర్భం దధామ్యహమ్ ।
సమ్భవస్సర్వభూతానాం తతో భవతి భారత ॥

4(4) సర్వయోనిషు కౌన్తేయ ! మూర్తయస్సమ్భవన్తియాః ।
తాసాం బ్రహ్మ మహద్యోని రహం బీజప్రదః పితా ॥

5(5) సత్త్వం రజస్తమ ఇతి గుణాః ప్రకృతి సమ్భవాః ।
నిబధ్నన్తి మహాబాహో ! దేహే దేహినమవ్యయమ్ ॥

6(6) తత్ర సత్త్వం నిర్మలత్వా త్ప్రకాశకమనామయమ్ ।
సుఖసఙ్గేన బధ్నాతి జ్ఞానసఙ్గేన చానఘ ॥

7(7) రజో రాగాత్మకం విద్ధి తృష్ణా సఙ్గసముద్భవమ్ ।
తన్నిబధ్నాతి కౌన్తేయ ! కర్మసఙ్గేన దేహినమ్ ॥

8(8) తమ స్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వదేహినామ్ ।
ప్రమాదాలస్యనిద్రాభి స్తన్నిబధ్నాతి భారత ॥

9(9) సత్త్వం సుఖే సఞ్జయతి రజః కర్మణి భారత ।
జ్ఞానమావృత్య తు తమః ప్రమాదే సఞ్జయత్యుత ॥

10(10) రజస్తమశ్చాభిభూయ సత్త్వం భవతి భారత ।
రజస్సత్త్వం తమశ్చైవ తమస్సత్త్వం రజస్తథా ॥

11(11) సర్వద్వారేషు దేహేఽ_స్మి న్ప్రకాశ ఉపజాయతే ।
జ్ఞానం యదా తదా విద్యా ద్వివృద్ధం సత్త్వమిత్యుత ॥

12(12) లోభః ప్రవృత్తి రారమ్భః కర్మణామశమః స్పృహా ।
రజస్యేతాని జాయన్తే వివృద్ధే భరతవర్షభ ॥

13(13) అప్రకాశోఽ_ప్రవృత్తిశ్చ ప్రమాదో మోహ ఏవ చ ।
తమస్యేతాని జాయన్తే వివృద్ధే కురునన్దన ॥

14(14) యదా సత్త్వే ప్రవృద్ధే తు ప్రళయం యాతి దేహభృత్ ।
తదోత్తమవిదాం లోకా నమలాన్ప్రతిపద్యతే ॥

15(15) రజసి ప్రళయం గత్వా కర్మసఙ్గిషు జాయతే ।
తథా ప్రలీనస్తమసి మూఢయోనిషు జాయతే ।

16(16) కర్మణస్సుకృతస్యాహు స్సాత్త్వికం నిర్మలం ఫలమ్ ।
రజసస్తు ఫలం దుఃఖ మజ్ఞానం తమసః ఫలమ్ ॥



# శ్రీ సమగ్ర భగవద్గీత

**ఇపుడు పదునాలుగవ అధ్యాయము**

**గుణత్రయ విభాగ యోగము**

**వ. సర్వాంతర్యామి మరల నిట్లనియె :-**

1(1) మరల చెప్పెద నీకు మంచి జ్ఞానమ్ము వినుము
మునులు దానిని దెలియ మోక్ష స్థానంబు కలుగు

2(2) అట్టి ధర్మములనుండి నట్టి జ్ఞానమును జూడ
ఆది పుట్టుకయు, అంతంబు నాశంబు లేదు గూడ

3(3) మహద్బ్రహ్మ నా మూల ప్రకృతి నాది బీజంబు
సర్వ భూతములందు సంభవము నిజము

4(4) ఎందు నెందున గూడ నెవరెవరు పుట్టుదురు
తల్లి దండ్రియును నేను గద నాకు పుట్టుదురు

5(5) సత్త్వ రజ స్తమములు సరి ప్రకృతిన బుట్టి
బంధమగు దేహికిని పట్టి దేహమున జుట్టి

6(6) సత్త్వంబు వెల్గు స్వచ్ఛంబు సరి చేయదది హాని
చాలనిచ్చును సుఖము జ్ఞాన బంధమది గాని

7(7) రజమాసక్తుల గుట్ట రంగు కోరికల పుట్ట
నర దేహినది పట్టు నిజ కర్మములకాటపట్టు

8(8) తమస్సజ్ఞానపు మూట దేహికి మోహంపు దోట
ప్రమాదముల బాట పట్టించు నిద్రనది మాట

9(9) సత్త్వమది సుఖమిచ్చు భారత ! కర్మంబు నిచ్చు రజము
తమము జ్ఞానము గప్పు దప్పు చేయించు నిజము

10(10) సత్త్వంబు సరియణచు చేరి రజంబు తమము
రజస్సు సత్త్వతమముల రజస్సత్త్వముల తమము

11(11) ఎపుడు దేహ ద్వారములు యెరుకతో వెల్గుచుండు
అపుడు సత్త్వమది యందున పెరిగి యుండు

12(12) ఆశ ప్రవృత్తి లోభమ్ము నశాంతి పనుల గొడవ
అగుచుండు నెపుడు కల్గు రజస్సు తొలుత

13(13) మూర్ఖత చీకటి మరి మోహంపు హాని జడత
మనుజునకు కలుగు మీరని తమము చేత

14(14) మనుజు డెప్పుడు బోవు మరి సత్త్వ మందినంత
మంచి లోకము చెందు మహాత్ముల చేరు నంత

15(15) రజము నందున బోవ రాజసికుల చేరు
తమము నందున బోవ తామసికుల చేరు

16(16) సుకృత కర్మల జేయ స్వచ్ఛంబు సత్త్వ ఫలము
దుఃఖంబు రజో ఫలము తమము ఫలము తమము

17(17) సత్త్వాత్సఞ్జాయతే జ్ఞానం రజసో లోభ ఏవ చ ।
ప్రమాదమోహౌ తమసో భవతోఽజ్ఞానమేవ చ ॥

17(17) సత్త్వంబు నిచ్చు జ్ఞానమ్ము సరిగ రజసు లోభమ్ము
మరపు భ్రమయు నిచ్చు మరి మోహమ్ము తమము

18(18) ఊర్ధ్వం గచ్ఛన్తి సత్త్వస్థా మధ్యే తిష్ఠన్తి రాజసాః ।
జఘన్యగుణవృత్తిస్థా అధో గచ్ఛన్తి తామసాః ॥

18(18) పైకి బోవును సాత్త్వికి నిలుచుమధ్యనే రాజసి
నీచ గుణము వలన జేరు కిందకే తామసి

19(19) నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టాఽనుపశ్యతి ।
గుణేభ్యశ్చ పరం వేత్తి మద్భావం సోఽధిగచ్ఛతి ॥

19(19) గుణము కాక ఇంకెవరు కర్త, కాలేరు ఎవరు
దేహి తానె యజమాని దేలి గుణము పాలేరు

20(20) గుణానేతాన్ అతీత్య త్రీన్దేహీ దేహసముద్భవాన్ ।
జన్మమృత్యుజరాదుఃఖైః విముక్తోఽమృతమశ్నుతే ॥

20(20) కడు దేహ సముద్భవము గురి చేయునట్టి
మూడు గుణములకు దాను యతీతుడెవడు
వాడు జన్మ మృత్యువు జరా దుఃఖముల గూడ
విడచి యమృతత్వంబు పొందగలడు

**అర్జున ఉవాచ :**

21(21) కైర్లింగైస్త్రీన్గుణానేతా నతీతో భవతి ప్రభో ।
కిమాచారః కథం చైతాన్ త్రీన్గుణానతివర్తతే ॥

**వ. అనిన విని నరోత్తముడు గురుసత్తముకు యిట్లనియె :**

21(21) గుణాతీతుడెట్లు నతనిలక్షణము లెట్లు
తన యాచారమెట్లు మరి వర్తనంబెట్లు
మూడు గుణములు తాను దాటునెట్లు
వినెద ప్రభువా ! చెప్పు నతని విధము లెట్లు

**శ్రీ భగవానువాచ :**

22(22) ప్రకాశం చ ప్రవృత్తిం చ మోహమేవ చ పాణ్డవ ।
న ద్వేష్టి సమ్ప్రవృత్తాని న నివృత్తాని కాంక్షతి ॥

**వ. ప్రభువిట్లనియె :-**

22(22) వినుము ప్రకాశవంతమగు సత్త్వంబు నెపుడు
విను ప్రవృత్తి రజసమ్ము మోహతమము లెపుడు
దనకు గల్గినంతట యతడేమి దుఃఖింప బోడు
దనకు కలుగకున్న యతడెపుడు కాంక్షించ బోడు

23(23) ఉదాసీనవదాసీనో గుణైర్యో న విచాల్యతే ।
గుణా వర్తన్త ఇత్యేవ యోఽవతిష్ఠతి నేఙ్గతే ॥

23(23) దాను ఉదాసీను వలె యాసీనుడై యుండు నతడు
గుణముల చేత నెంతయు విచలించడతడు
గుణములు వర్తించునని దెలిసి యుండునతడు
మనమున గుణములనేమాత్రము యంటడతడు

24(24) సమదుఃఖసుఖస్స్వస్థ స్సమలోష్టాశ్మకాఞ్చనః ।
తుల్యప్రియాప్రియో ధీర స్తుల్యనిన్దాత్మసంస్తుతిః ॥

24(24) సుఖదుఃఖముల సరి సమము చూచునతడు
యొకటిగ మట్టి మాణిక్యంబు యెంచునతడు
యిక ప్రియాప్రియముల సమముగ ఓర్చునతడు
పొగడ్త నిందల సమముగ ధీరుడు భరించునతడు

25(25) మానావమానయో స్తుల్య స్తుల్యో మిత్రారిపక్షయోః ।
సర్వారమ్భపరిత్యాగీ గుణాతీతస్స ఉచ్యతే ॥

25(25) మరి మానావమానము లొకటిగ మన్నించునతడు
శత్రు మిత్రులందు సమ భావము చేయునతడు
సర్వారంభ పరిత్యాగియై సరిగ దానుండునతడు
అరయ పాండవ గుణాతీతుండగును అతడు

26(26) మాం చ యోఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే ।
స గుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే ॥

26(26) ఎవరు నన్ను అవ్యభిచార భక్తిచేత
చేరి కొలతురు తలతురు శ్రద్ధచేత
వారు గుణములన్నియు దాటగలరు
పరబ్రహ్మమును చెందగలరు

27(27) బ్రహ్మణో హి ప్రతిష్ఠాఽహ మమృతస్యావ్యయస్య చ ।
శాశ్వతస్య చ ధర్మస్య సుఖస్యైకాన్తికస్య చ ॥

27(27) అమృతంబు మరియు నవ్యయంబు
పరమ ధర్మంబు మరియు శాశ్వతంబు
మరి ఏకాంతికమగు సుఖము నేను
ఆ బ్రహ్మమునకు ఆశ్రయంబు నేను

*ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే గుణత్రయవిభాగయోగోనామ చతుర్దశోఽధ్యాయః*

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతిపాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబుననగు శ్రీ సమగ్ర భగవద్గీత యందు గుణముల స్వభావము, గుణములు బంధించు రీతి, సత్త్వ, రజ, తమములు కల్గించు ప్రవర్తన, గుణాతీతుని లక్షణములు గల గుణత్రయ విభాగయోగమను పదునాల్గవ అధ్యాయము సంపన్నము

## శ్రీ సమగ్ర భగవద్గీత

**అథ పఞ్చదశో ఽధ్యాయః**

**పురుషోత్తమ ప్రాప్తి యోగః**

**శ్రీ భగవానువాచ :**

1(1) ఊర్ధ్వ మూలమధశ్శాఖ మశ్వత్థం ప్రాహురవ్యయమ్ ।
ఛన్దాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్ ॥
*(కఠ ఉ. II-3)*

2(2) అధ శ్చోర్ధ్వం ప్రసృతా స్తస్యశాఖాః
గుణప్రవృద్ధా విషయప్రవాలాః ।
అధశ్చ మూలాన్యనుసన్తతాని
కర్మానుబన్ధీని మనుష్యలోకే ॥

3(3) న రూపమస్యేహ తథోపలభ్యతే
నాన్తో న చాదిర్నచ సమ్ప్రతిష్ఠా ।
అశ్వత్థమేనం సువిరూఢమూల
మసఙ్గశస్త్రేణ దృఢేన ఛిత్వా ॥

4(4) తతః పదం తత్పరిమార్గితవ్యం
యస్మిన్ గతా న నివర్తన్తి భూయః ।
తమేవ చాద్యం పురుషం ప్రపద్యే
యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణీ ॥

***5(-) సంప్రాప్యైనమృషయో జ్ఞానతృప్తాః***
***కృతాత్మనో వీతరాగాః ప్రశాంతాః ।***
***తేసర్వగ్ం సర్వతః ప్రాప్య ధీరా***
***యుక్తాత్మనః సర్వమేవావిశంతి ॥***
***(ముండక III-2-5) (సంపూర్ణ భోజపత్రి గీత XV-5)***

6(5) నిర్మానమోహా జితసఙ్గదోషా
అధ్యాత్మనిత్యా వినివృత్తకామాః ।
ద్వన్ద్వైర్విముక్తాః సుఖదుఃఖసంజ్ఞై
ర్గచ్ఛన్త్య మూఢాః పదమవ్యయం తత్ ॥

***7(-) వేదాంత విజ్ఞాన సునిశ్చితార్థాః***
***సంన్యాస యోగాత్ యతయాః శుద్ధసత్త్వాః ।***
***తే బ్రహ్మలోకేషు పరాంతకాలే***
***పరామృతాః పరిముచ్యంతి దుఃఖాత్ ॥***
***(ముండక III-2-6) (సంపూర్ణ భోజపత్రి గీత XV-7)***

8(6) న తద్భాసయతే సూర్యో న శశాఙ్కో న పావకః ।
యద్గత్వాన నివర్తన్తే తద్ధామ పరమం మమ ॥
*(ముండక ఉ. II-2-10)*

9(7) మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతనః ।
మనష్షష్ఠానీన్ద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి ॥

## శ్రీ సమగ్ర భగవద్గీత

**ఇపుడు పదునైదవ అధ్యాయము**

**పురుషోత్తమ ప్రాప్తి యోగము**

**వ. గుణాతీతుడు మరియు యిట్లనియె :-**

1(1) ఊర్ధ్వమూలంబు నధః శాఖంబు
అందురు అశ్వత్థము నవ్యయంబు
చంధములు దేనివి పర్ణములు
అద్దాని తెలియ వేదములు దెలియు

2(2) పైన క్రిందకు పెరిగి వ్యాపించు శాఖలుండు
గుణ ప్రవృద్ధ విషయముల చిగురు లుండు
మనుష్య లోక కర్మ బంధమగుచు నుండు
అను సంతతముల్లై కింద మీద వేరులుండు

3(3) ఆ దాని రూపము ఇహ దెలియ రాదు
ఆది యంతము లేదు సంప్రతిష్ఠ లేదు
పెద్ద సువిరూఢ మూలమశ్వత్థమైన దాని
ఛేదించి ధృఢమైన అసంగ శస్త్రంబు చేత

4(4) చూడ ఎవని నుండి యీ పురాణ ప్రవృత్తి జారె
అట్టి ఆది పురుషుడె శరణంబు యనుచు
ఎట్టి పదంబును చేరిన నివర్తనంబు లేదో
అట్టి పదంబె పరిమార్గివతవ్యగును

***5(-) ఆ పదము సంప్రాప్తించి ఋషులు జ్ఞానతృప్తులైన వారు***
***కృతాత్ములు వీతరాగులు ప్రశాంతులైన వారు***
***ధీరులు అన్ని విధముల అన్నింటి ప్రాప్తి చెంది***
***యుక్తాత్ములై పరమమ్ము ప్రవేశించు చుంద్రు***

6(5) జిత సంగ దోషులు నిర్మాన మోహులు
ఆధ్యాత్మ నిత్యులు వినివృత్త కాములు
ద్వంద్వ విముక్తులు సుఖ దుఃఖముక్తులు
అంత జూచువారు చేరుదురువ్యయంబు

***7(-) వారు వేదాంత విజ్ఞాన సునిశ్చితార్థులైన వారు***
***మరి సన్యాస యోగమున శుద్ధ సత్త్వులైన వారు***
***పరాంత కాలమున బ్రహ్మలోకముల యందు***
***పరామృతమున సర్వపరిముక్తి దుఃఖమ్మునుండి చెందుచుంద్రు***

8(6) సూర్యుడు ప్రకాశింప జేయలేడు
చంద్ర పావకులు వెలిగించలేరు
చేరి దేనిని నివర్తించబడరు
పరమ ధామంబది నాది దెలియు

9(7) అరయ జీవలోకమందు జీవమ్ము యగుచు
చేరి నాయంశ యది అతి సనాతనంబు
ప్రకృతి స్థానమందు నుండి మనము గూడి
ఆరు యింద్రియముల ఆకర్షించుచుండు

10(8) శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః ।
గృహీత్వైతాని సంయాతి వాయుర్గన్ధానివాశయాత్ ॥

10(8) యెట్లు వాయువు దాను దాకి వీచునపుడు
పూల నుండి వాసనల దాను గ్రహించి పోవు
నట్లు ప్రభువు దాను యుండి వెడలు నపుడు
దేహము నుండి పంచేంద్రియమనములారింటి గ్రహించిపోవు

11(9) శ్రోత్రం చక్షుః స్పర్శనం చ రసనం ఘ్రాణమేవ చ ।
అధిష్ఠాయ మనశ్చాయం విషయానుపసేవతే ॥

11(9) శ్రోతంబు చక్షువు మరియు ఘ్రాణంబు
చర్మంబు నాలుక మరియు మనంబు
నరాధిప అధిష్ఠించుచుండి యతడు
మరి విషయములు ఉపసేవించుచుండు

12(10) ఉత్క్రామన్తం స్థితం వాఽపి భుఞ్జానం వా గుణాన్వితమ్ ।
విమూఢా నానుపశ్యన్తి పశ్యన్తి జ్ఞానచక్షుషః ॥

12(10) వీని వెడలువాని, యుండువాని
అనుభవించువాని గుణాన్వితుని
కనలేరు మూఢులైనట్టి వారు
జ్ఞాన చక్షులు సరిగ చూడగలరు

13(11) యతన్తో యోగినశ్చైనం పశ్యన్త్యాత్మన్యవస్థితమ్ ।
యతన్తోఽప్యకృతాత్మానో నైనం పశ్యన్త్యచేతసః ॥

13(11) యత్నము చేయునట్టి యోగులు చూడగలరు
యాత్మ యందు స్థితమైనట్టి వాని
యత్నము చేయుచున్నను అకృతాత్ములైన వారు
ఆత్మ లోపల అచేతసులు చూడలేరు

14(12) యదాదిత్యగతం తేజో జగద్భాసయతేఽఖిలమ్ ।
యచ్చన్ద్రమసి యచ్చాగ్నౌ తత్తేజో విద్ధి మామకమ్ ॥

14(12) అంతయు జగముల భాసింప జేయు
ఆదిత్య తేజంబు యద్భుతంబు
అంతయు యగ్ని చంద్రుల వెల్గు గూడ
అంతయు నా ప్రకాశమెంత జూడ

15(13) గామావిశ్య చ భూతాని ధారయామ్యహ మోజసా ।
పుష్ణామి చౌషధీస్సర్వా స్సోమో భూత్వా రసాత్మకః ॥

15(13) అన్ని ప్రాణులనే భరియించి యుందు
అందు ధర యందు నేను చేరి యుందు
అదే రీతి నేను సోముండ నగుచు
అంతయు ఔషధముల పుష్టి చేతు

16(14) అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః ।
ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్ ॥

16(14) అరయ వైశ్వానరుడను నేనే యగుచు
ఆశ్రయించియు సర్వ ప్రాణులందు
అరయ ప్రాణాపాన సమాయుక్త మగుచు
అరిగింతు అన్నము చతుర్విధంబు

17(15) సర్వస్య చాహం హృది సన్నివిష్టో
మత్తః స్మృతిర్జ్ఞా న మపోహనం చ ।
వేదైశ్చ సర్వైరహమేవ వేద్యో
వేదాన్తకృద్వేదవిదేవ చాహమ్ ॥

17(15) సర్వ హృదయముల సన్నివేష్టుండ నేను
మరి స్మృతి జ్ఞానంబు నపోహ నావల్ల గల్గు
సర్వ వేదముల వలన వేద్యుండ నేను
అరసి వేదముల వేదాంతమును జేసితిని నేను

***18(-)*** *న పుణ్యా పాపే మమ నాస్తి నాశో*
*న జన్మ దేహేంద్రియ బుద్ధి రస్తి । (కైవల్య -23)*
*న భూమి రాపో మమ వహ్ని రస్తి*
*న చా ఽనిలో మేఽస్తి న చాంబరం చ ॥ (కైవల్య -24)*
*(సంపూర్ణ భోజపత్రి గీత XV-18)*

***18(-)*** ***లేవు పుణ్యపాపములు నాకు, నాశమ్ము లేదు***
***లేదు జన్మ దేహేంద్రియ బుద్ధి నాకు***
***లేవు భూమి నీరు మరియు వహ్ని నాకు***
***లేదు గాలి నాకు ఆకాశము గూడ లేదు***

***19(-)*** *ఏవం విదిత్వా పరమాత్మ రూపం*
*గుహాశయం నిష్కల మద్వితీయం ।*
*సమస్తసాక్షిం సదసద్విహీనం*
*ప్రయాతి శుద్ధం పరమాత్మరూపమ్ ॥*
*(కైవల్య -24) (సంపూర్ణ భోజపత్రి గీత XV-19)*

***19(-)*** ***ఈ రీతిగ పరమాత్మ స్వరూపమును తెలియు నెవడు***
***అరయ కళలు లేని దాని గుహాశయమద్వితీయమైన దాని***
***సర్వ సాక్షియైన దాని సదసదంబును కాని దాని***
***చేరి దాను శుద్ధము పరమాత్మ రూపమ్ము నందు***

20(16) ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవ చ ।
క్షరస్సర్వాణి భూతాని కూటస్థోఽ క్షర ఉచ్యతే ॥

20(16) పురుషులు లోకమున రెండు తీర్లు
క్షరాక్షరులు సరి వారి వారి పేర్లు
సర్వ భూతములవి క్షరము జూడు
నరయ నందు కూటస్థుడక్షరుండు

21(17) ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః ।
యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః ॥

21(17) ఈ త్రిలోకముల దా భరించు నెవరు
మరి యవ్యయంబు నీశ్వరుండు నెవరు
క్షరాక్షరుల కన్న వేరైన వారు నెవరు
పరమాత్మ యా యుత్తమ పురుషుడంద్రు

22(18) యస్మాత్క్షర మతీతోహ మక్షరాదపి చోత్తమః ।
అతోఽస్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః ॥

22(18) క్షరాక్షరుల కన్న అతీతుండు గనుక
వారి కన్న నేను ఉత్తముండు గనుక
నుర్వి లోకములందు వేదమందు గూడ
పురుషోత్తముడని పేరు పొందియుంటి

23(19) యో మామేవమసమ్మూఢో జానాతి పురుషోత్తమమ్ ।
స సర్వవిద్భజతి మాం సర్వభావేన భారత ॥

23(19) ఎన్నగ పురుషోత్తముడ నేనె యనుచు
నన్ను సరిగ యెవడు దెలిసి కొనును
అన్ని భారత తెలియు వాడునగుచు
నన్ను సర్వ భూతముల పొందుచుండు

24(20) ఇతి గుహ్యతమం శాస్త్ర మిదముక్తం మయాఽనఘ ।
ఏతద్బుద్ధ్వా బుద్ధిమాన్ స్యాత్కృతకృత్యశ్చ భారత ॥

24(20) ఇది గుహ్య తమము ననఘ వినుము
శాస్త్రమును దీనిని దెలిసి కొనుము
బుద్ధిమంతుడగుదు వీవు యీ బుద్ధి తెలియ
కృతకృత్యుడగుదువు దివ్య పురుష దెలియ

*ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం*
*యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే*
*పురుషోత్తమప్రాప్తియోగోనామ పంచదశో ఽధ్యాయః*

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతిపాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీ సమగ్ర భగవద్గీత యందు సంసారవృక్ష వర్ణన, సంసార వృక్ష బంధన నుండి విముక్తి మార్గము, అసంగశస్త్రము యొక్క విలువ, **జ్ఞానతృప్తులైన ఋషులు ప్రవేశించు పరమ స్థానము, సూర్యచంద్రాగ్నులకతీతమైన పరమధామము, పుణ్య పాపముల కతీతము మరియు సమస్త సాక్షియైన పరమాత్మ రూపము,** జీవాధార చైతన్య శక్తి, క్షర అక్షర భావముల విధము, పురుషోత్తమ రూపము మరియు పరమాత్మ తత్త్వము గల పురుషోత్తమప్రాప్తి యోగమను పదునైదవ అధ్యాయము సంపన్నము

# శ్రీ సమగ్ర భగవద్గీత

**అథ షోడశోఽధ్యాయః**

**దైవాసుర సంపద్విభాగ యోగః**

**శ్రీ భగవానువాచ :**

1(1) అభయం సత్త్వసంశుద్ధి ర్జ్ఞానయోగవ్యవస్థితిః ।
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయ స్తప ఆర్జవమ్ ॥

2(2) అహింసా సత్యమక్రోధ స్త్యాగశ్శాన్తిరపైశునమ్ ।
దయా భూతేష్వలోలత్వం మార్దవం హ్రీరచాపలమ్ ॥

3(3) తేజః క్షమా ధృతిశ్శౌచమ్ అద్రోహో నాతిమానితా ।
భవన్తి సమ్పదం దైవీమ్ అభిజాతస్య భారత ॥

4(4) దమ్భో దర్పోఽభిమానశ్చ క్రోధః పారుష్య మేవ చ ।
అజ్ఞానం చాభిజాతస్య పార్థ సమ్పదమాసురీమ్ ॥

5(5) దైవీ సమ్పద్విమోక్షాయ నిబన్ధాయాసురీ మతా ।
మా శుచస్సమ్పదం దైవీ మభిజాతోఽసి పాణ్డవ ॥

6(6) ద్వౌ భూతసర్గౌ లోకేఽస్మిన్ దైవ ఆసుర ఏవ చ ।
దైవో విస్తరశః ప్రోక్త ఆసురం పార్థ మే శృణు ॥

7(7) ప్రవృత్తిం చ నివృత్తిం చ జనా న విదురాసురాః ।
న శౌచం నాపి చాచారో న సత్యం తేషు విద్యతే ॥

8(8) అసత్యమప్రతిష్ఠం తే జగదాహురనీశ్వరమ్ ।
అపరస్పరసమ్భూతం కిమన్యత్కామహైతుకమ్ ॥

# శ్రీ సమగ్ర భగవద్గీత

**ఇపుడు పదునారవ అధ్యాయము**

**దైవాసుర సంపద్విభాగ యోగము**

**వ. పురుషోత్తముండు మరియు నిట్లనియె :-**

1(1) అభయమ్ము వేళలు యన్నింట సుమ్ము
సత్త్వ సంశుద్ధి గల్గి సరి యుండటమ్ము
జ్ఞాన యోగమున చేరి వ్యవస్థితమ్ము
దాన దమముల దాను పాటించటమ్ము
యజ్ఞములను దాయరసి జేయటమ్ము
స్వాధ్యాయమున సరి దానుండటమ్ము
తపమున మరి దాను చేరటమ్ము
యార్జవమున దాను యెందుండటమ్ము

2(2) సత్యమహింసయు యక్రోధమ్ము
శాంతి త్యాగమ్ము యపైశునమ్ము
భూత దయయు నలోలత్వమ్ము
మార్దవమ్ము హ్రీయు అచాపలమ్ము

3(3) తేజమ్ము మరి ధృతియు క్షమము
శౌచమ్ము నద్రోహమస్వాతిశయము
మంచివీ సంపదలు భరతపుత్ర
నిజము దైవత్వమున కల్గుచుండు

4(4) దర్పంబు అభిమానము దంబమ్ము
బౌరుషంబు అసమత్వమ్ము గూడ
మరి క్రోధమ్ము జ్ఞానమ్ము కలిసి
పార్థ యాసురీ సంపదలు ఈ విధంబు

5(5) దైవీ సంపదలు సరి మోక్షంబు నిచ్చు
అవి యాసురీ సంపదలు బంధమిచ్చు
నీవు పాండవ దైవ సంపదలపుట్టినంత
ఏ విచారంబు వలదు, నీకు శుభము

6(6) ద్వివిధములు భూతములు లోకమందు
దైవంబు నాసురంబని అవి వేరు వేరు
దైవ విధముల గూర్చి నే చెప్పి యుంటి
అవి అసుర విధము లిపుడు చెప్పబోదు

7(7) ప్రవృత్తి గాని నివృత్తి గాని నేమి దెలియలేరు
మరి శౌచంబాచారంబేమియు యుంచబోరు
వారు సత్య ప్రవర్తనంబు గూడి నడువబోరు
వారు వినుము చూడ అసురులైన వారు

8(8) వారు అసత్యమున ప్రతిష్ఠ యీ జగము యనుచు
ఎవరు ఈశ్వరుండను వాడు లేనె లేడు యనుచు
మరియు స్త్రీపురుష సంయోగము గాక ఇంక ఏమి?
కామమే కారణంబని మరి దాము వాదించుచుంద్రు

| | | | |
|---|---|---|---|
| 9(9) | ఏతాం దృష్టి మవష్టభ్య నష్టాత్మానోఽల్పబుద్ధయః ।<br>ప్రభవన్త్యుగ్రకర్మాణః క్షయాయజగతోఽహితాః ॥ | 9(9) | అట్టి దృష్టిని వారు దాము అవలంబించి<br>అట్టి దుర్మార్గులు ఉగ్రకర్మల చేయుచుండ్రు<br>నష్టాత్ములు మరియు అల్పబుద్ధులగుచు<br>పీడింతురు జగమును నహితులగుచు |
| 10(10) | కామమాశ్రిత్య దుష్పూరం దమ్భమానమదాన్వితాః ।<br>మోహాద్గృహీత్వాఽసద్గ్రాహా న్ప్రవర్తన్తేఽశుచివ్రతాః ॥ | 10(10) | ఎప్పుడు నిండని కామము నాశ్రయించి<br>దంభమభిమాన మదాన్వితులు యగుచు<br>దప్పుతోవ మోహమున గ్రహించి యుండి<br>దా ప్రవర్తించుదురు నశుచి వ్రతులు యగుచు |
| 11(11) | చిన్తామపరిమేయాం చ ప్రళయాన్తాముపాశ్రితాః ।<br>కామోపభోగపరమా ఏతావదితి నిశ్చితాః ॥ | 11(11) | మరియు అపరిమితమ్ము ప్రళయాంతమ్ము వరకు<br>చేరి యుండెడు చింతనముల నాశ్రయించి<br>పరమంబు అవి కామోప భోగమ్ములనుచు<br>పురుషార్థమవి యని దాము నిశ్చయించు వారు |
| 12(12) | ఆశాపాశశతైర్బద్ధాః కామక్రోధపరాయణాః ।<br>ఈహన్తే కామభోగార్థ మన్యాయేనార్థసఞ్చయాన్ ॥ | 12(12) | ఆశాపాశము చేత బంధించ బడుచు<br>అగుచు కామక్రోధ పరాయణులు దాము<br>అన్ని కామ భోగార్థముల చెందు కొరకు<br>అన్యాయార్థముల దాము వెదుకు వారు |
| 13(13) | ఇదమద్య మయా లబ్ధ మిమం ప్రాప్స్యేమనోరథమ్ ।<br>ఇదమస్తీదమపి మే భవిష్యతి పునర్ధనమ్ ॥ | 13(13) | అన్ని సంపదలు లబ్ధంబు నిపుడు<br>అంత కోరికలు తీర్చుదును చాల<br>అర్థము నింత కూడగట్టితిని చూడు<br>అధిక ధనప్రాప్తి మరి రేపు కలుగుగాద ! |
| 14(14) | అసౌ మయా హతశ్శత్రు ర్హనిష్యే చాపరానపి ।<br>ఈశ్వరోఽహమహం భోగీ సిద్ధోఽహం బలవాన్సుఖీ ॥ | 14(14) | ఆ శత్రువును నేనిపుడు చంపితిని<br>అందరి మిగిలిన వారి జంపుదును<br>అధిపుడీశ్వరుడ భోగియును నేను<br>అతి బలశాలి సుఖి సిద్ధుండ నేను |
| 15(15) | ఆఢ్యోఽభిజనవానస్మి కోఽన్యోఽస్తిసదృశో మయా ।<br>యక్ష్యే దాస్యామి మోదిష్య ఇత్యజ్ఞానవిమోహితాః ॥ | 15(15) | ఆఢ్యుండ అభిమానవంతుండ నేను<br>అన్యులు నా సదృశంబిల యందు లేరు<br>అన్ని కర్మంబులను నేను చేయించుచుందు<br>ఆనందమొందెద, ఇక వీరుండ నేను |
| 16(16) | అనేకచిత్తవిభ్రాన్తా మోహజాలసమావృతాః ।<br>ప్రసక్తాః కామభోగేషు పతన్తి నరకేఽశుచౌ ॥ | 16(16) | అనుచును చిత్త విభ్రాంతు లగుచు<br>అగుచు మోహ జాల సమావృతులు<br>ఆసక్తి కామ భోగములందు గలిగి<br>అసుర స్వభావులు కూలుచుండ్రు |
| 17(17) | ఆత్మసమ్భావితాః స్తబ్ధా ధనమానమదాన్వితాః ।<br>యజన్తేనామయజ్ఞైస్తే దమ్భేనాఽవిధిపూర్వకమ్ ॥ | 17(17) | అవిధేయులు ధన మాన మదాన్వితులు<br>ఆత్మ సంభావితులు దామగుచువారు<br>అవిధి పూర్వకముగ నామంబు కొరకు<br>ఆడంబరముగ యజ్ఞము చేయు వారు |
| 18(18) | అహంకారం బలం దర్పం కామం క్రోధం చ సంశ్రితాః ।<br>మామాత్మాపరదేహేషు ప్రద్విషన్తోఽభ్యసూయకాః ॥ | 18(18) | అహంకారము బలము దర్పంబు<br>ఆశ క్రోధములను నాశ్రయించెదరు<br>అవి యన్నియును కల్గి యుండెదరు<br>ఆత్మ తేజమును చూడకుండెదరు |

19(19) తానహం ద్విషతః క్రూరా న్సంసారేషు నరాధమాన్ ।
క్షిపామ్యజస్ర మశుభా నాసురీష్వేవ యోనిషు ॥

19(19) అట్టి వారిని ఆ ద్వేష వంతులను
అశుభము చేయుచుండు వారలను
అధమ నరులను అతి క్రూరులను
అంధకారపు నరకమున త్రోతు నేను

20(20) ఆసురీం యోనిమాపన్నా మూఢా జన్మని జన్మని ।
మామప్రాప్యైవ కౌన్తేయ ! తతో యాన్త్యధమాం గతిమ్ ॥

20(20) అట్లు నసుర స్వభావులై యుండు వారు
అత్యవిధేయులు జన్మజన్మలకు గూడ
ఆత్మ స్థితుడైన నన్ను దెలియ లేరు
అధమ గతికి మరల పోవుదురు చూడ

21(21) త్రివిధం నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః ।
కామః క్రోధస్తథా లోభస్తస్మా దేతత్త్రయం త్యజేత్ ॥

21(21) అరసి చూడ కామ క్రోధ లోభములు
ఆత్మ నాశనమునకు మూడు మూలములు
అవి నరకముకు సింహ ద్వారములు
ఆ వానినెపుడు మూసి విడువవలయు

22(22) ఏతైర్విముక్తః కౌన్తేయ ! తమోద్వారై స్త్రిభిర్నరః ।
ఆచరత్యాత్మన శ్రేయ స్తతో యాతి పరాం గతిమ్ ॥

22(22) అర్జునా ! వినునెవడు యీ మూడు ద్వారముల
అతి తమో మార్గముల నెవడు సరి విడుచు
ఆత్మ శ్రేయమాచరించి పరమ ధామంబు చేరు
అతను తనకు స్థిరమైన హితము కావించు

23(23) యశ్శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః ।
న స సిద్ధిమవాప్నోతి న సుఖం న పరాం గతిమ్ ॥

23(23) అశాస్త్రవిధమైన పనుల గావించు నెవడు
అన్నింట దన యిష్టమును సాగించు నెవడు
అతనికి సిద్ధి యనెడి మాటయే లేదు
అతడు సుఖమునిసుమంతయు పొందలేడు

24(24) తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ ।
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తుమిహార్హసి ॥

24(24) కార్యాకార్యముల సరి మార్గము
శాస్త్ర ప్రమాణముల ప్రోక్తము
శాస్త్రములను సరి తెలియుము
తగిన పనులనే నీవు చేయుము

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
దైవాసుర సంపద్విభాగయోగోనామ షోడశోఽ ధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును, శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతిపాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీ సమగ్ర భగవద్గీత యందు దైవాసుర సంపదల వివరణ, దైవ గుణములు, అసుర గుణములు, అసుర స్వభావ ప్రవర్తన, మూడు నరక ద్వారములు, నరక ద్వారముల మూసివేత గల దైవాసుర సంపద్విభాగ యోగమను పదునారవ అధ్యాయము సంపన్నము

# శ్రీ సమగ్ర భగవద్గీత

**అథ సప్తదశోఽధ్యాయః**

**శ్రద్ధాత్రయ విభాగ యోగః**

**అర్జున ఉవాచ :**

1(1) యే శాస్త్రవిధిముత్సృజ్య యజన్తే శ్రద్ధయాఽన్వితాః ।
తేషాం నిష్ఠా తు కా కృష్ణ సత్త్వమాహో రజస్తమః ॥

**శ్రీ భగవానువాచ :**

2(2) త్రివిధా భవతి శ్రద్ధా దేహినాం సా స్వభావజా ।
సాత్త్వికీ రాజసీ చైవ తామసీ చేతి తాం శృణు ॥

3(3) సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత ।
శ్రద్ధామయోఽయం పురుషో యో యచ్ఛ్రద్ధస్స ఏవ సః ॥

4(4) యజన్తే సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాః ।
ప్రేతాన్ భూతగణాంశ్చాన్యే యజన్తే తామసా జనాః ॥

5(5) అశాస్త్రవిహితం ఘోరం తప్యన్తే యే తపో జనాః ।
దమ్భాహఙ్కారసంయుక్తాః కామరాగబలాన్వితాః ॥

6(6) కర్శయ న్తశ్శరీరస్థం భూతగ్రామమచేతసః ।
మాం చైవాన్తశ్శరీరస్థం తాన్విద్ధ్యాసుర నిశ్చయాన్ ॥

7(7) ఆహార స్త్వపి సర్వస్య త్రివిధో భవతి ప్రియః ।
యజ్ఞస్తపస్తథా దానం తేషాం భేదమిమం శృణు ॥

8(8) ఆయుస్సత్త్వబలారోగ్య సుఖప్రీతివివర్ధనాః ।
రస్యాస్స్నిగ్ధాః స్థిరా హృద్యా ఆహారాస్సాత్త్వికప్రియాః ॥

9(9) కట్వామ్ల లవణాత్యుష్ణతీక్ష్ణ రూక్షవిదాహినః ।
ఆహారా రాజసస్యేష్టా దుఃఖశోకామయప్రదాః ॥

# శ్రీ సమగ్ర భగవద్గీత

**ఇపుడు పదునేడవ అధ్యాయము**

**శ్రద్ధాత్రయ విభాగ యోగము**

**వ. దివ్య జ్ఞాన ప్రాప్తి కల్గిన ధనంజయుండిట్లనియె :-**

1(1) శాస్త్రములను దెలియ లేక నెవరు
శ్రద్ధయాన్వితులై జీవించు చుంద్రు
అంత కృష్ణ ! ఆ నిష్ఠ లేమి యగును
సత్త్వమ్ము, రజస్సు లేక తమమ్ము యగునా ?

**వ. మహాపురుషుండిట్లనియె :-**

2(2) శ్రద్ధలు మూడు విధములుండు
ఈ దేహులకు స్వభావమున బుట్టి
సాత్త్వికమ్ము, రాజసమ్ము, దామసమ్ము
కొంత వాని గూర్చి చెప్పెద నీవు వినుము

3(3) సత్త్వాను రూపమై గలుగు చుండు
శ్రద్ధ సర్వ జనులకు దగిన యట్లు
శ్రద్ధా మయుండు దాను పురుషుండు
శ్రద్ధ యే రీతి యగును దాను మనుజుండు

4(4) యజింతురు దివ్యులను సాత్త్వికులు వారు
రాజసికులు యక్ష రాక్షసుల వారు
నిజము విను దామసికులైన వారు
యజింతురు ప్రేత భూతముల వారు

5(5) శాస్త్ర విహితంబు యెంత గాక యుండు
ఘోర తపములను దాము చేయు వారు
వారు దంబాహంకార సంయుక్తులగుచు
మరి కామరాగ బలాన్వితులు యగుచు

6(6) పట్టి కష్టపెట్టుదురు శరీరస్థమైన
యట్టి భూత గ్రామమును బుద్ధిలేక
అట్లు దేహము నందున్న నన్ను గూడ
వారు అసురులు కష్టపెట్టుదురు నన్ను గూడ

7(7) విను ఆహారమది మూడు తీర్లు
జనులకు ప్రియము కల్గించు చుండు
దానంబు యజ్ఞము మరియు తపము
కన అవి కూడ యట్లె మూడు విధములు

8(8) సత్త్వమ్ము ఆయుష్షు మరియు బలము
ప్రీతి ఆరోగ్యము మరియు సుఖము
వృద్ధి జేయు రస్యము స్నిగ్ధంబు స్థిరము
యేది ఆహారమో అది సాత్త్విక ప్రియము

9(9) చేదు పులుపు మరియు రూక్షంబు
లవణంబు యూష్ణంబు మరి తీక్ష్ణంబు
అవి దుఃఖ శోకముల నెంతొ కల్గింప చేయు
యిట్టి విధము ఆహారమే రాజస ప్రియము

10(10) యాతయామం గతరసం పూతి పర్యుషితం చ యత్ ।
ఉచ్ఛిష్టమపి చామేధ్యం భోజనం తామసప్రియమ్ ॥

10(10) రుచిలేక, పాతబడిన, దుర్గంధయుతము
మరి పాచిపోయినది యెంగిలిది గూడా
అపవిత్రమైనది చెడినది చాల
యిట్టి విధము ఆహారమే దామస ప్రియము

11(11) అఫలాకాంక్షిభిర్యజ్ఞో విధిదృష్టో య ఇజ్యతే ।
యష్టవ్యమేవేతి మన స్సమాధాయ స సాత్త్వికః ॥

11(11) విధి, జేయదగునని దలచి యుండి
మది సమాధానము జేసి యుంచి
ఎంతయు ఫలాక్షేప లేక జేయ
సాత్త్వికమ్ము ఆ యజ్ఞమ్ము నంద్రు

12(12) అభిసన్ధాయ తు ఫలం దమ్భార్థమపి చైవ యత్ ।
ఇజ్యతే భరతశ్రేష్ఠ తం యజ్ఞం విద్ధి రాజసమ్ ॥

12(12) ఇది తన గొప్పతనమును జూపదలచి
మది నాడంబరము జేసి యుంచి
అంతయు ఫలాపేక్ష కల్గిజేయ
అది రాజసిక యజ్ఞమ్ము యగును

13(13) విధిహీనమసృష్టాన్నం మన్త్రహీనమదక్షిణమ్ ।
శ్రద్ధావిరహితం యజ్ఞం తామసం పరిచక్షతే ॥

13(13) ఇది అది అని ఏది దెలియలేక
విధి హీనమ్ము మరి అన్న దానమ్ము లేని
మంత్ర దక్షిణల హీన మగుచు జేయ
శ్రద్ధావిరహిత యజ్ఞమది దామసంబు

14(14) దేవద్విజగురుప్రాజ్ఞ పూజనం శౌచమార్జవమ్ ।
బ్రహ్మచర్యమహింసా చ శారీరం తప ఉచ్యతే ॥

14(14) ద్విజ దేవ గురు ప్రాజ్ఞ పూజనమ్ము
శౌచమ్ము మరియు బ్రహ్మచర్యమ్ము
నార్జవమ్ము మరియు అహింస గూడి
దా జేయ నది శారీర తపము యగును

15(15) అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్ ।
స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయం తప ఉచ్యతే ॥

15(15) సత్య వదత్వంబు ప్రియ వదత్వంబు
హితంబు వాక్యంబనుద్వేగకరంబు
స్వాధ్యయాభ్యాసనంబు సరి కీర్తనంబు
ఇది యంత వాఙ్మయ తపము నంద్రు

16(16) మనః ప్రసాదస్సౌమ్యత్వం మౌనమాత్మవినిగ్రహః ।
భావసంశుద్ధిరిత్యేత త్తపో మానసముచ్యతే ॥

16(16) మనశ్శాంతము సౌమ్యత్వ మదియ
మౌనంబు మరి యాత్మ వినిగ్రహమ్ము
విను భావ సంశుద్ధితో యుండటమ్ము
మానసిక తపము ఇదియంత సుమ్ము

17(17) శ్రద్ధయా పరయా తప్తం తపస్తత్త్రివిధం నరైః ।
అఫలాకాంక్షిభిర్యుక్తై స్సాత్త్వికం పరిచక్షతే ॥

17(17) అధికమైన శ్రద్ధచే తప్తమగుచు
ఈ త్రివిధ తపములు చేయబడిన
ఎంతయు ఫలాకాంక్షయును లేక
సాత్వికంబని యా తపము నంద్రు

18(18) సత్కారమానపూజార్థం తపో దమ్భేన చైవ యత్ ।
క్రియతే తదిహ ప్రోక్తం రాజసం చలమధ్రువమ్ ॥

18(18) సత్కారములు తనకు దొరకు కొరకు
మది దంబము యహంకారమ్ము గూడి
యధ్రువము చపలమై యుండు నట్టి
యా తపము రాజసము యంద్రు

19(19) మూఢగ్రాహేణాత్మనో యత్పీడయా క్రియతే తపః ।
పరస్యోత్సాదనార్థం వా తత్తామసముదాహృతమ్ ॥

19(19) పట్టు వదలని మూర్ఖపు బుద్ధితోడ
పట్టి తన శరీరమును బాధించుకొరకు
వట్టిగ పరపీడనము గలుగచేయు
నట్టి దపమును మరి తామసము యంద్రు

20(20) దాతవ్యమితి యద్దానం దీయతేఽనుపకారిణే ।
దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్త్వికం స్మృతమ్ ॥

20(20) దానంబు తగిన ధర్మమనుచు
తనకు ప్రత్యుపకార తలంపు లేక
తన దేశ కాల పాత్రత సరిగనుండ
దానంబు చేయనది సాత్వికంబు యంద్రు

21(21) యత్తు ప్రత్యుపకారార్థం ఫలముద్దిశ్య వా పునః ।
దీయతే చ పరిక్లిష్టం తద్దానం రాజసం స్మృతమ్ ॥

21(21) దానమిచ్చిన వచ్చు ఫలము దలచి
తన ప్రత్యుపకారము మనము నుంచి
మనమున పూర్తిగ యిష్టంబు లేక
దానంబు చేయునది రాజసంబు

22(22) అదేశకాలే యద్దాన మపాత్రేభ్యశ్చ దీయతే ।
అసత్కృతమవజ్ఞాతం తత్తామస ముదాహృతమ్ ॥

22(22) పాత్రత కాలంబు సరి లేని యపుడు
సత్కార్యము లేవియు చేయకుండ
విధుల యందు అవజ్ఞాతంబు చూపి
ఏ దానంబు జేయ నది తామసంబు

23(23) ఓం తత్సదితి నిర్దేశో బ్రహ్మణస్త్రివిధః స్మృతః ।
బ్రాహ్మణా స్తేన వేదాశ్చ యజ్ఞాశ్చ విహితాః పురా ॥

23(23) ఓం తత్ సత్ యని యీ మూడు పేర్ల
నిర్దేశించి బ్రహ్మము తలుపబడెను
యద్దాని నుండియె, బ్రాహ్మణులు, వేదములు,
సద్యజ్ఞములు నిర్మించబడెను

24(24) తస్మాదోమిత్యుదాహృత్య యజ్ఞదానతపః క్రియాః ।
ప్రవర్తన్తే విధానోక్తా స్సతతం బ్రహ్మవాదినామ్ ॥

24(24) ఓం యనుచు ఉదాహృత్యంబు చేసి
తద్యజ్ఞ దాన తప క్రియలన్ని గూడ
నయము విధిగ ప్రవర్తించు చుండి
అయిన బ్రహ్మవాదులు చేతు రెపుడు

25(25) తదిత్యనభిసన్ధాయ ఫలం యజ్ఞతపః క్రియాః ।
దానక్రియాశ్చ వివిధాః క్రియన్తే మోక్షకాంక్షిభిః ॥

25(25) తత్ పరమ ఫలమని మనమందు చేర్చి
తద్బ్రహ్మ పొందు ముముక్షువులు గోరి
సత్ దాన యజ్ఞ తప క్రియలన్ని గూడ
విధులనన్నియు తాము చేయుచుంద్రు

26(26) సద్భావే సాధుభావే చ సదిత్యేతత్ప్రయుజ్యతే ।
ప్రశస్తే కర్మణి తథా సచ్ఛబ్దః పార్థ యుజ్యతే ॥

26(26) సత్ యనెడి శబ్దంబు మొదలు ముందు
సద్భావ మందు మరి సాధు భావమందు
సత్ యనెడి బ్రహ్మమ్ము వెలుగుచుండు
సత్కర్మ యందు పార్థ సత్కార్యమందు

27(27) యజ్ఞే తపసి దానే చ స్థితిస్సదితి చోచ్యతే ।
కర్మచైవ తదర్థీయం సదిత్యేవాభిధీయతే ॥

27(27) సత్ యని యది కూడ తెలియబడును
ఏది యజ్ఞ తపో దానములందు స్థితము
తదర్థీయమైన కర్మలన్నియును గూడ
సత్యని సరిగ విదులచే తెలియబడును

28(28) అశ్రద్ధయా హుతం దత్తం తపస్తప్తం కృతం చ యత్ ।
అసదిత్యుచ్యతే పార్థ న చ తత్ప్రేత్య నో ఇహ ॥

28(28) అశ్రద్ధతో గూడిన హుతము దత్తంబు
ఏ తపము మరి నితర కర్మంబులన్ని
పార్థ అసత్తని యెపుడు విదులు యంద్రు
ఎందు నిహపరమున అవి పనికి రావు

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
శ్రద్ధాత్రయవిభాగయోగోనామ సప్తదశోఽ ధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును, శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతిపాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబుననగు శ్రీ సమగ్ర భగవద్గీతల యందు శ్రద్ధా మార్గము, ఘోరతపము, శాస్త్రవిహితమైనతీరులు, మూడు విధముల ఆహారము, యజ్ఞము, శారీర వాఙ్మయ, మానసిక తపములు, మూడు విధముల తపము, దానము ఓమ్ తత్ సత్ యొక్క తత్త్వము, సత్ అసత్తుల రీతులు గల శ్రద్ధాత్రయవిభాగ యోగమను పదునేడవ అధ్యాయము సంపన్నము

# శ్రీ సమగ్ర భగవద్గీత

**అథ అష్టాదశోఽధ్యాయః**

**మోక్షసన్న్యాసయోగః**

# శ్రీ సమగ్ర భగవద్గీత

**ఇపుడు పదునెనిమిదవ అధ్యాయము**

**మోక్షసన్న్యాసయోగము**

**అర్జున ఉవాచ :**

1(1) సన్న్యాసస్య మహాబాహో తత్త్వమిచ్ఛామి వేదితుమ్ ।
త్యాగస్య చ హృషీకేశ ! పృథక్కేశి నిషూదన ॥

**వ. మరియు దెలియ నరోత్తముండిట్లనియె :-**

1(1) సన్యాసంబు గూర్చి మరియు దెలియ
యా త్యాగంబు గూర్చి తత్త్వంబు నరయ
ఓయి మహాబాహో బహు కోర్కె కలుగుచుండె
దయ యుంచి చెప్పు కేశవ తేటగాను

**శ్రీ భగవానువాచ :**

2(2) కామ్యానాం కర్మణాం న్యాసం సన్న్యాసం కవయో విదుః ।
సర్వకర్మఫలత్యాగం ప్రాహుస్త్యాగం విచక్షణాః ॥

**వ. దేవదేవుండిట్లనియె :-**

2(2) కామ్య కర్మంబులు విడవటమ్ము
సన్న్యాసమని యందురు విదులు, అందు
చేయు కర్మముల ఫలము పూర్తి విడుచుట
దా యందురు త్యాగమని బుధులు నిందు

3(3) త్యాజ్యం దోషవదిత్యేకే కర్మ ప్రాహుర్మనీషిణః ।
యజ్ఞదానతపః కర్మ న త్యాజ్యమితి చాపరే ॥

3(3) కర్మల త్యజించు దోషమ్ము పగిది
ఆ రీతి చెప్పెదరు విదులు వారు
మరి యజ్ఞ దాన, తపః కర్మ లెపుడు
పార్థ ! వదలవలదంద్రు బుధులు వీరు

4(4) నిశ్చయం శృణు మే తత్ర త్యాగే భరత సత్తమ ! ।
త్యాగో హి పురుషవ్యాఘ్ర త్రివిధస్సమ్ప్రకీర్తితః ॥

4(4) భరత సత్తమ నట్టి త్యాగంబునందు
మరి నానిశ్చయంబు నీవు వినుము
పురుష వ్యాఘ్ర మరి తరచిచూడ
కీర్తితంబు త్యాగమ్ము త్రివిధమ్మననుచు

5(5) యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం కార్యమేవ తత్ ।
యజ్ఞోదానం తపశ్చైవ పావనాని మనీషిణామ్ ॥

5(5) సత్ దాన తపో యజ్ఞ కర్మముల నెపుడు
వదల వలదు నవి చేయదగును
సద్దాన తపో యజ్ఞ కర్మంబు లెపుడు
పార్థ మనిషిని పావనంబు జేయు

6(6) ఏతాన్యపి తు కర్మాణి సఙ్గం త్యక్త్వా ఫలాని చ ।
కర్తవ్యానీతి మే పార్థ! నిశ్చితం మతముత్తమమ్ ॥

6(6) నియతమైన కర్మముల నెపుడు
చేయ సంగము, ఫలము వీడి
చేయదగును పార్థ చేయదగును
నాయన ! నిశ్చయంబిది నాదు మతము

7(7) నియతస్య తు సన్న్యాసః కర్మణో నోపపద్యతే ।
మోహాత్తస్య పరిత్యాగ స్తామసః పరికీర్తితః ॥

7(7) నియతమైన కర్మముల నెపుడు
సన్న్యసించ నుపపద్యంబు గాదు
మాయా మోహమున నెవరు గాని
సన్న్యసించిన నది దామసంబు

8(8) దుఃఖమిత్యేవ యత్కర్మ కాయక్లేశభయాత్త్యజేత్ ।
స కృత్వా రాజసం త్యాగం నైవ త్యాగఫలం లభేత్ ॥

8(8) నియతమైన కర్మముల నెపుడు
చేయకుండు ఎవడు చేతగాదనుచు
చేయుచుండు రాజస త్యాగంబు
దా త్యాగ ఫలమును పొందలేడు

9(9) కార్యమిత్యేవ యత్కర్మ నియతం క్రియతేఽర్జున ! ।
సఙ్గం త్యక్త్వా ఫలం చైవ స త్యాగస్సాత్త్వికో మతః ॥

9(9) నియతమైన కర్మముల నెపుడు
చేయు సంగము మరి ఫలము వీడి
చేయదగునవి యెవరు చేసెదరు
అదియే సాత్త్విక త్యాగమ్ము దాను

10(10) న ద్వేష్ట్యకుశలం కర్మ కుశలేనానుషజ్జతే ।
త్యాగీ సత్త్వసమావిష్టో మేధావీ ఛిన్నసంశయః ॥

10(10) అకుశల కర్మల ద్వేషించబోడు
సుకుశల కర్మల నాశించబోడు
త్యాగీ సత్త్వసమావిష్టుడైన వాడు
మేధావి ఛిన్న సంశయుడైన వాడు

11(11) న హి దేహభృతా శక్యం త్యక్తుం కర్మాణ్యశేషతః ।
యస్తు కర్మఫలత్యాగీ స త్యాగీత్యభిధీయతే ॥

11(11) ఈ దేహభృతులకు గాదు శక్యంబు
వదల కర్మములు లేక శేషంబు
వదలు కర్మ ఫలము లెవడు దాను
అతడు త్యాగిగా పిలువబడును

12(12) అనిష్టమిష్టం మిశ్రం చ త్రివిధం కర్మణః ఫలమ్ ।
భవత్యత్యాగినాం ప్రేత్య న తు సన్న్యాసినాం క్వచిత్ ॥

12(12) అనిష్టము నిష్టము మిశ్రమంబు
వినుము ముప్విధములు కర్మఫలము
అన్ని కలుగు ఫల త్యాగము చేయకున్న
కన్న త్యాగంబు జేయ బంధమ్ము వీడు

13(13) పఞ్చైతాని మహాబాహో! కారణాని నిబోధ మే ।
సాఙ్ఖ్యే కృతాన్తే ప్రోక్తాని సిద్ధయే సర్వకర్మణామ్ ॥

13(13) సర్వ కర్మల సిద్ధి పొందు కొరకు
సర్వ కర్మల సంపూర్తి చేయు కొరకు
సరిగ సాంఖ్యమున చెప్పబడిన
కారణము లైదు నీవు దెలియు

14(14) అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధమ్ ।
వివిధాశ్చ పృథక్చేష్టా దైవం చైవాత్ర పఞ్చమమ్ ॥

14(14) కర్త దాను మరి నధిష్ఠానమ్ము
కరణములు యన్ని నందు గూడ
మరి వివిధములైన క్రియలు గూడి
కారణము లైదు దైవమ్ము చేరి

15(15) శరీరవాఙ్మనోభిర్య త్కర్మ ప్రారభతే నరః ।
న్యాయ్యం వా విపరీతం వా పఞ్చైతే తస్య హేతవః ॥

15(15) మనో వాక్కాయముల చేత
మనుజుడు కర్మల చేయుచుండు
దా న్యాయంబు విపరీతంబు గాని
వానికా పంచకమే కారణంబు

16(16) తత్రైవం సతి కార్తార మాత్మానం కేవలం తు యః ।
పశ్యత్యకృత బుద్ధిత్వా న్న స పశ్యతి దుర్మతిః ॥

16(16) ఈ రీతి యవియుండ కేవలము యాత్మ
కర్తయని యెవడు దలచు చుండు
అకృత బుద్ధి తోన దానంధుడగుచు
అరసి చూడ లేడు వాడెపుడు గూడ

17(17) యస్య నాహఙ్కృతో భావో బుద్ధిర్యస్య న లిప్యతే ।
హత్వాఽపి స ఇమాంల్లోకా న్న హన్తి న నిబధ్యతే ॥

17(17) ఎవనికి అనహంకృత భావముండు
ఎవని బుద్ధి దేని యందంటకుండు
దాను యీ లోకముల హతము జేసి గూడ
హంతిగాడు నిబంధించబడడు

18(18) జ్ఞానం జ్ఞేయం పరిజ్ఞాతా త్రివిధా కర్మచోదనా ।
కరణం కర్మకర్తేతి త్రివిధః కర్మసఙ్గ్రహః ॥

18(18) మరి జ్ఞానమ్ము జ్ఞేయమ్ము పరిజ్ఞాత
ఈ త్రివిధములు కర్మ చోదనంబు
కరణమ్ము కర్మము మరియు కర్త
ఈ త్రివిధములు కర్మ సంగ్రహమ్ము

19(19) జ్ఞానం కర్మ చ కర్తా చ త్రిధైవ గుణ భేదతః ।
ప్రోచ్యతే గుణసఙ్ఖ్యానే యథావచ్ఛృణు తాన్యపి ॥

19(19) జ్ఞానము కర్మము మరియు కర్త
గుణ భేదముల ననుసరించి
గుణ సాంఖ్యమ్మునందు చెప్పినట్లు
విను మూడు తీర్లు మరి తరచి చూడ

20(20) సర్వభూతేషు యేనైకం భావమవ్యయమీక్షతే ।
అవిభక్తం విభక్తేషు తత్‌జ్ఞానం విద్ధి సాత్త్వికమ్ ॥

20(20) సర్వ భూతములందు యొకటి యనుచు
మరి విభక్తములందు నవిభక్తమనుచు
అరయు నవ్యయ భావంబు నెవడు
అది వాని జ్ఞానమది సాత్త్వికంబు

21(21) పృథక్త్వేన తు యత్‌జ్ఞానం నానాభావాన్పృథగ్విధాన్ ।
వేత్తి సర్వేషు భూతేషు తత్‌జ్ఞానం విద్ధి రాజసమ్ ॥

21(21) సర్వ భూతములందు వేరు యనుచు
మరి విభక్తమై వేరు రూపమనుచు
అరయు పరమ భావంబు నెవరు
వాని జ్ఞానమునంద్రు రాజసంబు

22(22) యత్తు కృత్స్నవదేకస్మి న్కార్యేసక్తమహైతుకమ్ ।
అతత్త్వార్థవదల్పం చ తత్తామసముదాహృతమ్ ॥

22(22) మది ఒక దాని యందు నాసక్తుడగుచు
నదియే సర్వమని హేతువేది లేక
తత్త్వార్థము నింత దెలియడెవడు
వాని జ్ఞానమునంద్రు తామసంబు

23(23) నియతం సఙ్గరహిత మరాగద్వేషతః కృతమ్ ।
అఫలప్రేప్సునా కర్మ యత్తత్సాత్త్వికముచ్యతే ॥

23(23) నియతమైన కర్మముల నెపుడు
చేయ సంగము వీడిఫలము వీడి
చేయ రాగ ద్వేషము లేక యుండి
ఆ యట్టి కర్మములు సాత్త్వికమ్ము

24(24) యత్తు కామేప్సునా కర్మ సాహఙ్కారేణ వా పునః ।
క్రియతే బహులాయాసం తద్రాజసముదాహృతమ్ ॥

24(24) కష్ట తరమైన కర్మముల నెపుడు
పట్టి సంగము తోడ ఫలముగోరి
పట్టి యహంకారము తోన చేయ
అట్టి కర్మములవి రాజసికమ్ము

25(25) అనుబన్ధం క్షయం హింసా మనపేక్ష్యచ పౌరుషమ్ ।
మోహాదారభ్యతే కర్మ యత్తత్తామసముచ్యతే ॥

25(25) అనుబంధము క్షయము హింస
తన బలము నవి తలుపలేక
విను మోహముతో మొదలు పెట్టు
వాని కర్మల యంద్రు తామసంబు

26(26) ముక్తసఙ్గోఽనహంవాదీ ధృత్యుత్సాహసమన్వితః ।
సిద్ధ్యసిద్ధ్యోర్నిర్వికారః కర్తా సాత్త్విక ఉచ్యతే ॥

26(26) ముక్త సంగుడహము వీడువాడు
ధృతి యుత్సాహ సమన్వితుండు
సిద్ధస్సిద్ధుల నిర్వికారుండు ఎవడు
అతని సాత్త్వికుడైన కర్త యంద్రు

27(27) రాగీ కర్మఫలప్రేప్సు ర్లుబ్ధో హింసాత్మకోఽశుచిః ।
హర్షశోకాన్వితః కర్తా రాజసః పరికీర్తితః ॥

27(27) కర్మఫలముల గోరు రాగి యెవడు
మరి నశుచియు లోభి హింసాత్మకుండు
హర్ష శోకముల రెండింట యుండువాడు
అరయ నతని రాజసిక కర్త యంద్రు

28(28) అయుక్తః ప్రాకృతః స్తబ్ధ శ్శఠో నైష్కృతికోఽలసః ।
విషాదీ దీర్ఘసూత్రీ చ కర్తా తామస ఉచ్యతే ॥

28(28) ప్రాకృతుండు నయుక్తుడు స్థబ్దుడతడు
మరియు శఠుడు సోమరి జీవి తప్పుచుండు
దీర్ఘసూత్రి విషాదియు దానైన వాడు
అరయ నతని తామసిక కర్తయంద్రు

29(29) బుద్ధేర్భేదం ధృతేశ్చైవ గుణతస్త్రివిధం శృణు ।
ప్రోచ్యమానమశేషేణ పృథక్త్వేన ధనఞ్జయ! ॥

29(29) బుద్ధి ధృతి గుణ భేదములు గూడ
విధములు మూడు దరచిచూడ
అంతయు వివరించెద మిగులు లేక
ఓ ధనంజయ ! విను శేషంబు లేక

30(30) ప్రవృత్తిం చ నివృత్తించ కార్యాకార్యే భయాభయే ।
బన్ధం మోక్షం చ యా వేత్తి బుద్ధిస్సా పార్థ! సాత్త్వికీ ॥

30(30) ప్రవృత్తి యేది మరి నివృత్తి యేది
కార్యము యేది, యకార్యమ్ము యేది
మరి బంధమది యేది, మోక్షమేది
పార్థ ! బాగనెరుగును సాత్త్వికుని బుద్ధి

31(31) యయా ధర్మమధర్మం చ కార్యం చాఽకార్య మేవ చ ।
అయథావత్ప్రజానాతి బుద్ధిస్సా పార్థ! రాజసీ ॥

31(31) ధర్మమది యేది, అధర్మమేది
కార్యమును యేది, యకార్యమేది
వేరు విధము యథాతథము గాక
పార్థయను కొనును రజసుని బుద్ధి

32(32) అధర్మం ధర్మమితి యా మన్యతే తమసాఽఽవృతా ।
సర్వార్థాన్విపరీతాంశ్చ బుద్ధిస్సా పార్థ! తామసీ ॥

32(32) అధర్మమును బట్టి ధర్మమనుచు
అంతట విపరీతార్థమును దీయు
అవివేకముచే కప్పబడుచునుండు
పార్థయను కొనును తామసుని బుద్ధి

33(33) ధృత్యా యయా ధారయతే మనః ప్రాణేన్ద్రియక్రియాః ।
యోగేనావ్యభిచారిణ్యా ధృతిస్సా పార్థ! సాత్త్వికీ ॥

33(33) చెదురదు బెదురనిది చూడ
ఇంద్రియ మనఃప్రాణ క్రియల గూడ
కదలక యోగమున గుర్తు జేయ
సద్రూపము పార్థ ! సాత్త్వికుని ధృతము

34(34) యయా తు ధర్మకామార్థా న్ధృత్యా ధారయతేఽర్జున! ।
ప్రసఙ్గేన ఫలకాంక్షీ ధృతిస్సాపార్థ! రాజసీ ॥

34(34) ధర్మార్థ కామముల ధార్యంబు జేసి
కర్మ ఫలముల చాల కాంక్ష చూపి
కర్మము లందు మనము నిలుపుచేసి
నిర్మించు పార్థ రాజసుని ధృతము

35(35) యయా స్వప్నం భయం శోకం విషాదం మదమేవ చ ।
న విముఞ్చతి దుర్మేధా ధృతిస్సా పార్థ! తామసీ ॥

35(35) శోకము స్వప్నంబు కూడి భయము
నింక విషాదము మరియు మదము
తిక్క తోడ పట్టు వదలని తనమ్ము
నిక్కము అవియౌను తామసుల ధృతము

36(36) సుఖం త్విదానీం త్రివిధం శృణు మే భరతర్షభ ! ।
అభ్యాసాద్రమతే యత్ర దుఃఖాన్తం చ నిగచ్ఛతి ॥

36(36) కన్న సుఖమును మూడు విధములుండు
వినుము భరతసత్తమ ! చెప్పెదను నీకు
వాని నభ్యాసమును దానెవడు చేయు
ఆనందము దుఃఖాంతమును పొందు

37(37) యత్తదగ్రే విషమివ పరిణామేఽమృతోపమమ్ ।
తత్సుఖం సాత్త్వికం ప్రోక్త మాత్మబుద్ధిప్రసాదజమ్ ॥

37(37) మొదలు విషమట్లు యనిపించు
తుదన నమృతమ్ము బోలె నుండు
నాత్మ బుద్ధి ప్రసాదము వల్ల గలుగు
సాత్త్వికంబండ్రు యట్టి సుఖము

38(38) విషయేన్ద్రియసంయోగా ద్యత్తదగ్రేఽమృతోపమమ్ ।
పరిణామే విషమివ తత్సుఖం రాజసం స్మృతమ్ ॥

38(38) విషయేంద్రియ సంయోగమందు గల్గి
రసమమృతంబట్లు నుండు మొదలు
విషము వలె పరిణమించు తుదకు
కష్టమిచ్చుచుండు రజసి సుఖము

39(39) యదగ్రే చానుబన్ధే చ సుఖం మోహనమాత్మనః ।
నిద్రాలస్య ప్రమాదోత్థం తత్తామసముదాహృతమ్ ॥

39(39) మొదలు బంధించు తుదకు గూడ
యెందు మోహమది కలుగజేయు
నిద్రనలసత్వము ప్రమాదముల పుట్ట
రోదింప జేయు తామసుల సుఖము

40(40) న తదస్తి పృథివ్యాం వా దివి దేవేషు వా పునః ।
సత్త్వం ప్రకృతిజైర్ముక్తం యదేభిస్స్యాత్త్రిభిర్గుణైః ॥

40(40) ఈ పృథ్వియందు యెచట లేదు
మరి అంతరిక్షంబు నందు లేదు
ప్రకృతి నుండి సరి గలిగినట్టి
యా త్రిగుణములు లేని వస్తువేది

41(41) బ్రాహ్మణ క్షత్రియవిశాం శూద్రాణాం చ పరన్తప ! ।
కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణైః ॥

41(41) ఆ బ్రహ్మ జిజ్ఞాసులు సరి క్షాత్రులింక
వర్తకము వారు పరిశ్రమ సేవ చేయువారు
వేరు వేరు స్వభావములుండువారు
కర్మలు వివిధములు చేయువారు

42(42) శమో దమ స్తపశ్శౌచం క్షాన్తి రార్జవమేవ చ ।
జ్ఞానం విజ్ఞానమా స్తిక్యం బ్రహ్మకర్మస్వభావజమ్ ॥

42(42) శమము శౌచము మరియు దపము
దమము క్షాంతియు మరి యార్జవమ్ము
నమ్రత జ్ఞాన విజ్ఞాన మాస్తిక్యంబు
బ్రహ్మ కర్మ స్వభావమట్టులుండు

43(43) శౌర్యం తేజో ధృతిర్దాక్ష్యం యుద్ధేచాప్యపలాయనమ్ ।
దానమీశ్వర భావశ్చ క్షాత్రం కర్మ స్వభావజమ్ ॥

43(43) శౌర్యంబు తేజంబు మరియు ధృతియు
మరియు దాక్ష్యంబు యుద్ధ సిద్ధమగుట
సరి దానంబు నీశ్వరభావంబు గూడ
క్షాత్ర కర్మ స్వభావమది యట్టులుండు

44(44) కృషి గోరక్షవాణిజ్యం వైశ్యం కర్మ స్వభావజమ్ ।
పరిచర్యాత్మకం కర్మ శూద్రస్యాపి స్వభావజమ్ ॥

44(44) గోరక్షణ వాణిజ్యమ్ము కృషియు
వర్తక కర్మ స్వభావమంద్రు
పరిశ్రమత్వంబు సేవనములు
దా శ్రమజేయు వారి స్వభావమంద్రు

45(45) స్వేస్వే కర్మణ్యభిరత స్సంసిద్ధిం లభతే నరః ।
స్వకర్మ నిరతస్సిద్ధిం యథా విన్దతి తచ్ఛృణు ॥

45(45) తన తన పనుల సరిచేయువాడు
కన సంసిద్ధి పొందు నరుడు యగును
తన తన పనుల సరిచేయునంత
వినుము సంసిద్ధి యెట్లు కలుగు

46(46) యతః ప్రవృత్తి ర్భూతానాం యేన సర్వమిదం తతమ్ ।
స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః ॥

46(46) భూతముల ప్రవృత్తి గల్గించు వాని
ఇది యంత వ్యాపించి యుండు వాని
అతదర్చించి తన కర్మముల వల్ల
పొందు మనుజుండు సంసిద్ధినెపుడు

47(47) శ్రేయాన్స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్ ।
స్వభావనియతం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ॥

47(47) విను శ్రేయంబు స్వధర్మము విగుణమై యున్న
అనుష్ఠించి యున్న పర ధర్మమున కన్న
దా నియతమైన కర్మముల నేడు చేయుచున్న
ఎన్నిటికిని కిల్బిషము దాను పొందదన్న

48(48) సహజంకర్మ కౌన్తేయ ! సదోషమపి న త్యజేత్ ।
సర్వారమ్భా హి దోషేణ ధూమేనాగ్నిరివావృతాః ॥

48(48) దన సహజమైన కర్మము దోషమైన
దాని వదల వలదు కౌంతేయ జూడ
అన్ని కర్మలు కప్పబడు దోషంబు చేత
అగ్ని యెట్లు కప్పబడు ధూమంబు జేత

49(49) అసక్తిబుద్ధిస్సర్వత్ర జితాత్మావిగతస్పృహః ।
నైష్కర్మ్యసిద్ధిం పరమాం సన్న్యాసేనాధిగచ్ఛతి ॥

49(49) సర్వత్ర బుద్ధి యసక్తముంచి
సరి జితాత్ముడు విగత స్పృహుడు
చేరుచుండు దాను సన్న్యసించి
పరమ నైష్కర్మ్య సిద్ధి నెపుడు

50(50) సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మ తథాఽఽప్నోతి నిబోధ మే ।
సమాసేనైవ కౌన్తేయ! నిష్ఠా జ్ఞానస్య యా పరా ॥

50(50) సిద్ధి చెందిన నెట్లు బ్రహ్మ పొందు
అద్ది నేనిపుడు నీకు చెప్ప బోదు
ఏది పరమ జ్ఞాన నిష్ఠ నెందు
అది క్లుప్తముగా చెబుదు నిందు

51(51) బుద్ధ్యా విశుద్ధయా యుక్తో ధృత్యాఽఽత్మానం నియమ్య చ ।
శబ్దాదీన్విషయాం స్త్యక్త్వారాగద్వేషౌ వ్యదస్య చ ॥

51(51) యుక్తుడు బుద్ధి విశుద్ధమైన వాడు
ధృతితో నాత్మను నియమించు వాడు
శబ్దాది విషయముల వీడు వాడు
దా ద్వేష రాగముల త్యజించు వాడు

52(52) వివిక్తసేవీ లఘ్వాశీ యతవాక్కాయమానసః ।
ధ్యానయోగపరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః ॥

52(52) మరి వివిక్తసేవి లఘ్వాశియైన వాడు
సరి యత వాక్కాయ మానసుండు
చేరి నిత్యమును ధ్యానయోగపరుడు
వైరాగ్యమును సముపాశ్రయించువాడు

53(53) అహఙ్కారం బలం దర్పం కామం క్రోధం పరిగ్రహమ్ ।
విముచ్య నిర్మమశ్శాన్తో బ్రహ్మభూయాయ కల్పతే ॥

53(53) దా మోహమహంకారము బలము దర్పంబు
కామము క్రోధము పరిగ్రహము కూడ
నిర్మమత్వముతో వదిలి శాంతి చెందు వాడు
బ్రహ్మ రూపమునకు అర్హుడగును

54(54) బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాంక్షతి ।
సమస్సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్ ॥

54(54) యా బ్రహ్మ భూతుడు ప్రసన్నాత్ముండు
మరి శోకించడు కాంక్షించ డతడు
సర్వ భూతముల సమవర్తి వాడు
పరమ భక్తి నా యందు కల్గువాడు

55(55) భక్త్యా మామభిజానాతి యావాన్యశ్చాస్మితత్త్వతః ।
తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనన్తరమ్ ॥

55(55) నా భక్తుడు దెలియు నేనెంత వాడ
యొప్పగను దెలియు నేనెట్టి వాడ
నెపుడు దెలియునన్ను సరిగ నతడు
నపుడు తప్పక నాయందు చేరు

56(56) సర్వకర్మాణ్యపి సదా కుర్వాణో మద్వ్యపాశ్రయః ।
మత్ప్రసాదాదవాప్నోతి శాశ్వతం పదమవ్యయమ్ ॥

56(56) నయము సర్వ కర్మముల నెవడు
చేయు నన్నాశ్రయించి నపుడు
నా యనుగ్రహమును పొందుచుండు
అవ్యయ శాశ్వత పదము పొందు

57(57) చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః ।
బుద్ధియోగముపాశ్రిత్య మచ్చిత్తస్సతతం భవ ॥

57(57) అంతయు కర్మము నీ చేతసము తోడ
నిత్యము నా యందు సన్న్యసించి
బుద్ధి యోగముపాశ్రయించి యుండి
సతతము చిత్తము నా యందు నిలుపు

58(58) మచ్చిత్తస్సర్వదుర్గాణి మత్ప్రసాదాత్తరిష్యసి ।
అథ చేత్త్వమహఙ్కారాన్న శ్రోష్యసి వినంక్ష్యసి ॥

58(58) చిత్తము నాయందు చేర్చితేని నీవు
నా దయ వల్ల నీ దుఃఖనది దాటగలవు
అది గాక అహంకారము వల్ల నీవు
నాదు మాట వినవొ మునిగెదవు నీవు

59(59) యద్యహఙ్కారమాశ్రిత్య న యోత్స్య ఇతి మన్యసే ।
మిథ్యైష వ్యవసాయస్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి ॥

59(59) పొంది యట్టి యహంకారంబు నీవు
యుద్ధము జేయబోనని తలచితేని
మిధ్య అవ్యవసాయంబు గూడయౌను
నీదు ప్రకృతియే నిన్ను రణమునకు త్రోలు

60(60) స్వభావజేన కౌన్తేయ! నిబద్ధస్స్వేన కర్మణా ।
కర్తుం నేచ్ఛసి యన్మోహా త్కరిష్యస్యవశోఽపి తత్ ॥

60(60) కౌంతేయ ! స్వభావజ కర్మ వలన
బంధితుడవు పూర్తిగ నీవు యగుచు
చేతువు యవశుడవై నీవు రణము
యే దేని మోహము వల్ల చేతునవవు

61(61) ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేఽర్జున! తిష్ఠతి ।
భ్రామయన్సర్వభూతాని యన్త్రారూఢాని మాయయా ॥

61(61) హృద్దేశమందునర్జున నే తిష్ఠించి యుండి
భూతములన్నింటి కీశ్వరుండైన నేను
యంత్రారూఢులగుచు నా మాయ చేత
భూతములన్నింటిని భ్రమింప జేతు

62(62) తమేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత ! ।
తత్ప్రసాదాత్పరాం శాన్తిం స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్ ॥

62(62) శరణు అట్టి యీశ్వరుని నన్ను పొందు
భారత ! నీవు సర్వభావంబులందు
కరుణాకరుడతని కరుణయందు
పరమ శాంతి శాశ్వతస్థానమ్ము నందు

***63(–)**** ***సాంప్రతంతు మహాబాహో రాజ్యాది సుఖలబ్ధయే ।***
***పరాజయాయ శత్రూణాం దుర్గాయాః స్మరణం కురు ॥***
***(భోజపత్రి XVIII-63)***
***(సంపూర్ణ భోజపత్రి గీత XVIII-64)***

***63(–)*** ***ప్రస్తుతమునైతే మహాబాహూ***
***రాజ్యాది సుఖలబ్ధి కొరకు***
***శత్రువుల పరాజయము కొరకు***
***దుర్గాదేవిని స్మరణమ్ము చేయు***

***64(–)**** ***స్మృత్వాపి తాం మహాదేవీం విశుద్ధేనాంతరాత్మనా ।***
***దుర్గం తరతి సర్వత్ర సర్వ దుఃఖైః ప్రముచ్యతే ॥***
***(భోజపత్రి XVIII-64)***
***(సంపూర్ణ భోజపత్రి గీత XVIII-65)***

***64(–)*** ***స్మరించి ఆ మహాదేవినిపుడు***
***విశుద్ధియైన అంతరాత్మ తోడ***
***దుర్గమముల సర్వత్ర తరించగలవు***
***సర్వదుఃఖ ప్రమోచనమ్ము యగును***

65(63) ఇతి తే జ్ఞానమాఖ్యాతం గుహ్యాద్గుహ్యతరం మయా ।
విమృశ్యైతదశేషేణ యథేచ్ఛసి తథా కురు ॥

65(63) పరమ జ్ఞానమిది నీకు చెప్పబడెను
సర్వ గుహ్యముల గుహ్య తరము
యరసి దీని నశేషము విమర్శించి
యర్జునా ! నీవు చేయు నీకు తోచినట్లు

66(64) సర్వగుహ్యతమం భూయ శ్శృణు మే పరమం వచః ।
ఇష్టోఽసి మే దృఢమితి తతో వక్ష్యామి తే హితమ్ ॥

66(64) సర్వ గుహ్య తమము నీవు గనుము
పరమ వచనములు చెప్పెదను వినుము
అర్జున నీపై ఇష్టము నాకది చాల దృఢము
మరి అందువల్ల చెప్పెద కోరి నీ హితము

67(65) మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।
మామే వైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియోఽసి మే ॥

67(65) మనము నాకు నిచ్చి నా భక్తుడవుగమ్ము
నన్ను యజించుచు నాకు నమస్కరించు
నన్ను పొందెదవు నిజము నీకు శుభము
అగును నా ప్రతిజ్ఞ ఇది ప్రియుడవీవు నాకు

68(66) సర్వధర్మాన్పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః ॥

68(66) సర్వ ధర్మముల పరిత్యజించి
శరణంబు నన్ను నొకనినే పొందు
సర్వ పాపముల నుండి నీకు నేను
ధీర ! మోక్షమిత్తు శోకమ్ము వీడు

***ఈ రెండు శ్లోకములు భోజపత్రములలో క్రీ.శ. 1609 నుండి నిక్షిప్తముగా నుండినవి. ఇవి జామ్‌నగర్ ఆయుర్వేద యూనివర్సిటీలో వెతుకగా లభించిన భోజపత్రములలో దొరికినవి. ఇవి గీతాబోధ ప్రారంభం కన్న ముందు ఉన్న అర్జునకృత దుర్గాస్తోత్రముతో సంబంధము ఉన్న మహత్తర శ్లోకములు.**

69(67) ఇదం తే నాతపస్కాయ నాభక్తాయ కదాచన ।
న చాऽశుశ్రూషవే వాచ్యం న చ మాం యోऽభ్యసూయతి ॥

69(67) అసభ్యులు నతపస్సులైన వారు
సరిగనేమి వినకుండు వారు
అసూయల వారభక్తులైన వారు
ఈ శ్రేష్ఠ వాక్యములు వినదగని వారు

70(68) య ఇమం పరమం గుహ్యం మద్భక్తేష్వభిధాస్యతి ।
భక్తిం మయి పరాం కృత్వా మామేవైష్యత్యసంశయః ॥

70(68) కడు గుహ్య తమము పరమమ్ము దీని
నేడు నాభక్తులకు దా చెప్పుచుండు
వాడు నా పరమ భక్తుండు వినుము
వీడు సంగము మరి నన్ను పొందు

71(69) న చ తస్మాన్మనుష్యేషు కశ్చిన్మే ప్రియకృత్తమః ।
భవితా న చ మే తస్మా దన్యః ప్రియతరో భువి ॥

71(69) వాని కన్న ప్రియమైన వాడు
మనుజులలోన నెవడు లేడు
మున్ను గూడ నెవడుండ బోడు
ధన్యుడతని చెంతనుందు నేను

72(70) అధ్యేష్యతే చ య ఇమం ధర్మ్యం సంవాదమానయోః ।
జ్ఞానయజ్ఞేన తేనాహ మిష్టస్స్యామితి మే మతిః ॥

72(70) ఎవడధ్యయించును ధర్మమ్ము దీని
సంవాద మానంబును నెపుడు గాని
యా వాని జ్ఞాన యజ్ఞమ్ము చేత నేను
ఆరాధించబడిన వాడగుదు నేను

73(71) శ్రద్ధావాననసూయశ్చ శృణుయాదపి యో నరః ।
సోऽపి ముక్తశ్శుభాన్ లోకా న్ప్రాప్నుయాత్పుణ్యకర్మణామ్ ॥

73(71) ఉత్తమంబు దీని వినును యెవడు
శ్రద్ధ గూడి నసూయ వదలి యెవడు
ముక్తుడగువాడు శుభ లోకములు చేరి
చెంతనుండు పుణ్య కర్ములైన వారి

74(72) కచ్చిదేతచ్ఛ్రుతం పార్థ ! త్వయైకాగ్రేణ చేతసా ।
కచ్చిదజ్ఞానసమ్మోహః ప్రణష్టస్తే ధనఞ్జయ ! ॥

74(72) చేతసము యేకాగ్ర మగుచు నుంచి
పార్థ ! వింటివా ! నా మాటలన్ని గూడ
అంత యజ్ఞానము అసమ్మోహమ్ము వీడ
ఓ ధనుంజయ ! చూచెదే వెలుగు గూడ

**సంజయ ఉవాచ :**

***75(–)*** ***రాజన్సంస్మృత్య వాక్యంతన్నిగమాగమ గర్భితమ్ ।***
***నిషమ్య స్వస్థ మనసా ప్రహవోऽవోచదథాऽర్జున ॥***
***(భోజపత్రి XVIII-76)***
***(సంపూర్ణ భోజపత్రి గీత XV-76)***

**వ.** **సద్భక్తుడు సంజయుండిట్లనియె :-**

***75(–)*** ***రాజ ! స్మరియించి వాక్యములు అట్లు***
***నిగమాగమ గర్భితమైన వాని***
***వినినంత స్వస్థమనస్కుడగుచు***
***వినయముతో అర్జునుడనియె నిట్లు***

76(73) నష్టోమోహఃస్మృతిర్లబ్ధా త్వత్ప్రసాదాన్మయాऽచ్యుత! ।
స్థితోऽస్మి గతసన్దేహః కరిష్యే వచనం తవ ॥

76(73) మోహంబు నష్టమయ్యె స్మృతియు వచ్చె
మాట నీది నచ్చె అచ్యుత స్థిరము దెచ్చె
కష్టము వేరాయెను సందేహమ్ము విచ్చె
పాటింతు నీ మాట జ్ఞానమిచ్చె

77(74) ఇత్యహం వాసుదేవస్య పార్థస్య చ మహాత్మనః ।
సంవాదమిమమశ్రౌష మద్భుతం రోమహర్షణమ్ ॥

77(74) ఈ రీతివింటిని యద్భుతమ్ము
పార్థ వాసుదేవ మహాత్ములైన
వారి సంవాదమ్ము జ్ఞాన వాదమ్ము
హర్ష జనకమ్ము రోమ హర్షణమ్ము

78(75) వ్యాసప్రసాదాచ్ఛ్రుతవా నేతద్గుహ్యతమం పరమ్ ।
యోగం యోగేశ్వరాత్కృష్ణా త్సాక్షాత్కథయతస్స్వయమ్ ॥

78(75) సద్గురు వ్యాస ప్రసాదమ్ము వలన వింటి
యీ గుహ్య తరము పరమంబు నైన
యోగేశ్వరుడు కృష్ణుండు స్వయము
తగ కిరీటికి చెప్పిన యోగ విద్య

79(76) రాజన్సంస్మృత్య సంస్మృత్య సంవాదమిమమద్భుతమ్ ।
కేశవార్జునయోః పుణ్యం హృష్యామి చ ముహుర్ముహుః ॥

79(76) మరి అద్భుతమద్భుత సంవాద మెపుడు
మరపు లేక దలచి దలచి యుందు నేను
వారి వారి కృష్ణార్జునుల మాట రాజ
సారె సారెకు దలుప ఆనందమాయె

80(77) తచ్చ సంస్మృత్య సంస్మృత్య రూపమత్యద్భుతం హరేః ।
విస్మయో మే మహాన్ రాజన్ ! హృష్యామి చ పునః పునః ॥

80(77) హరి హరి యను నరు కోరిక
హరి జేరిన యా పరమ రూపు
పరి పరి యరయ న్నరవర
మరి మరి హర్షమేరై పారెన్

81(78) యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః ।
తత్ర శ్రీర్విజయో భూతిర్ధ్రువా నీతిర్మతిర్మమ ॥

81(78) ఎచట యోగేశ్వరుడు కృష్ణుడుండు
ఎచట ధనుర్ధరుడు పార్థుడుండు
అచట శ్రీయుండు విజయముండు
అచట నీతి ధ్రువముండు రాజోత్తమ

ఇతి శ్రీమద్భగవద్గీత సమాప్తా ॥
విక్రమ సంవత్ ౧౬౬౫ మాఘ శుద్ధ ౧ ప్రతిపత్తి
లిందువాసరే ॥శ్రీరస్తు॥

ఇతి శ్రీమన్మహాభారతే శతసాహస్రికాయాం
సంహితాయాం వైయాసిక్యాం
శ్రీమద్భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే మోక్షసన్న్యాసయోగోనామ
అష్టాదశోఽధ్యాయః సంపూర్ణము

***శ్రీ పరబ్రహ్మార్పణ మస్తు !***

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును, శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతిపాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబుననగు శ్రీ సమగ్ర భగవద్గీత యందు మోక్షము, సన్న్యాసము, ఫలత్యాగము యొక్క ఉత్తమత్వము, యజ్ఞ దాన తపముల చేయవలసిన ఆవశ్యకత, మూడు విధముల జ్ఞానము, కర్మ, బుద్ధి, ధృతి, సుఖము, నాలుగు విధముల కర్మ స్వభావము, గుణకర్మల విధము, స్వధర్మము యొక్క శ్రేయస్కరత, భక్తి ద్వారా భగవత్తత్త్వము చేరు విధము, నియత కర్మల చేయవలసిన ధర్మము, అంతరాత్మ పరమాత్మల సర్వాంతర్గత, సర్వమయ స్థితి, పరమ జ్ఞానము తెలియుట, చూచుట, అనుభవించుట మరియు తెలియచేయు విధము, **శత్రువులను జయించుటకు, రాజ్య సుఖము లభించుటకు దుర్గాదేవిని స్మరించవలసిన అవసరము,** మానవుని స్వేచ్ఛ, శరణాగతి విధము, **విశ్వరూప దర్శనము గూర్చి స్మరించుట,** మార్గద్రష్ట మార్గగాముల కలయిక వలన కల్గు శ్రేయములు గల మోక్షసన్న్యాసయోగమను పదునెనిమిదవ అధ్యాయము సర్వము సంపన్నము.

***శ్రీ పరబ్రహ్మార్పణ మస్తు !***

# శ్రీ సమగ్ర భగవద్గీత - 745 శ్లోకాలు

## అధ్యాయములు - వ్యక్తిత్వాలు - శ్లోకాల యొక్క సంఖ్యలు

| వ.సం. | అధ్యాయము | ధృతరాష్ట్రుడు | సంజయుడు | అర్జునుడు | కృష్ణుడు | మొత్తము | ప్రస్తుత శ్లోకములు | భేదము |
|---|---|---|---|---|---|---|---|---|
| I | ప్రథమో౽ధ్యాయము | 1 | 45 | – | – | **46** | 47 | **-1** |
| II | ద్వితీయో౽ధ్యాయము | – | 3 | 6 | 71 | **80** | 72 | **8** |
| III | తృతీయో౽ధ్యాయము | – | – | 3 | 47 | **50** | 43 | **7** |
| IV | చతుర్థో౽ధ్యాయము | – | – | 1 | 43 | **44** | 42 | **2** |
| V | పంచమో౽ధ్యాయము | – | – | 1 | 29 | **30** | 29 | **1** |
| VI | షష్ఠో౽ధ్యాయము | – | – | 5 | 46 | **51** | 47 | **4** |
| VII | సప్తమో౽ధ్యాయము | – | – | – | 31 | **31** | 30 | **1** |
| VIII | అష్టమో౽ధ్యాయము | – | – | 2 | 38 | **40** | 28 | **12** |
| IX | నవమో౽ధ్యాయము | – | – | – | 37 | **37** | 34 | **3** |
| X | దశమో౽ధ్యాయము | – | – | 7 | 35 | **42** | 42 | **–** |
| XI | ఏకాదశో౽ధ్యాయము | – | 12 | 28 | 15 | **55** | 55 | **–** |
| XII | ద్వాదశో౽ధ్యాయము | – | – | 1 | 19 | **20** | 20 | **–** |
| XIII | త్రయోదశో౽ధ్యాయము | – | – | – | 35 | **35** | 34 | **1** |
| XIV | చతుర్దశో౽ధ్యాయము | – | – | 1 | 26 | **27** | 27 | **–** |
| XV | పంచదశో౽ధ్యాయము | – | – | – | 24 | **24** | 20 | **4** |
| XVI | షోడశో౽ధ్యాయము | – | – | – | 24 | **24** | 24 | **–** |
| XVII | సప్తదశో౽ధ్యాయము | – | – | 1 | 27 | **28** | 28 | **–** |
| XVIII | అష్టాదశో౽ధ్యాయము | – | 7 | 1 | 73 | **81** | 78 | **3** |
| | **మొత్తము** | **1** | **67** | **57** | **620** | **745** | **700** | **45** |

## శ్రీ ఆదిశంకరాచార్యులవారు ప్రామాణీకరించిన 700 శ్లోకాల భగవద్గీత - సప్తశతి శ్లోకాల ప్రాముఖ్యత

శ్రీ దుర్గాదేవి యొక్క మాహాత్మ్యమును వర్ణించే **'శ్రీ దుర్గా సప్తశతి'** వలెనే శ్రీ ఆదిశంకరాచార్యుల వారు భగవద్గీతను **"సప్తభిఃశ్లోకశతైః"**గా (ఏడుసార్ల నూరు శ్లోకాలు గల) ప్రామాణీకరించినారు. సప్తశతిలో 700 శ్లోకాలు ఉండటము సమంజసమే. ఐతే దీనిలోని **'సప్త'** మరియు **'శత'** సంఖ్యల అర్థత్వమునకు ప్రాముఖ్యము ఏర్పడినది.

సప్త సంఖ్యలో సప్తస్వరములు, సప్తవర్ణములు (హరివిల్లు), సప్తపది (వైదిక వివాహసాంప్రదాయము), సప్తభూమిక (యోగవాశిష్ఠములోని ఏడు సమతలములు), సప్తధాతువులు (ఏడు మూలములు), సప్తార్చి (ఏడు అగ్నులు), సప్తమాతృకలు (ఏడుగురు మూలదేవతలు), సప్తచక్రములు (కుండలిలోని ఏడు చక్రములు), సప్తర్షులు (ఏడుగురు మహామహర్షులు), సప్తసముద్రములు, సప్తద్వీపములు, సప్తాశ్వములు (సూర్యుని రథ్యములు), సప్తాహము (ఏడు అహములు) మొదలగునవి. సప్తమ సంఖ్యకు పంక్తి క్రమమును, సమన్వయ సమగ్రతను, పరస్పర అన్వయమును సమకూర్చినవి. (ఏడు దినములు గల వారము)

ఇదే విధముగా శతాయుష్షు (సంపూర్ణతను), శతరుద్రీయం (శ్రీరుద్ర శతము యొక్క ఉపాసన) భర్తృహరి విరచితములైన శృంగార, వైరాగ్య, నీతి శతకములు మరియు శ్రీ ఆదిశంకరాచార్యులు అద్వైత సిద్ధాంతమును సంక్షేపముగా బోధించిన **'శతశ్లోకి'** , శ్రీ గౌడపాదాచార్యుల వారి మాండూక్యకారికలో అలాతశాంతి అనే తురీయ అధ్యాయములోని 100 శ్లోకములు మొదలగునవి శత సంఖ్యకు వన్నె తెచ్చినవి.

ఈ విధముగా సప్తమసంఖ్య సమన్వయమును మరియు శతసంఖ్య సంపూర్తిని సూచించుచున్నవి.

**"హనుమద్విరచిత పైశాచిక భాష్య సహిత భగవద్గీత"** కూడా భగవద్గీతను **"శ్లోకామృతం సప్తశతేన పూరితం"**, అని అభివర్ణించినది. అనగా ఈ పైశాచిక భాష్యము కూడా 700 శ్లోకాల గీతా పాఠము యొక్క ప్రామాణికతను గుర్తించుచున్నది.

భగవద్గీత యనగా ఒక దివ్యగీతము. సప్తశతశ్లోకి భగవద్గీత ఒక పరిపూర్ణమైన సమగ్రమైన దివ్యగానము.

శ్రీ ఆదిశంకరాచార్యులవారు ప్రామాణీకరించిన 700 శ్లోకాల భగవద్గీత ఒక అధ్యాత్మిక జ్ఞాన సరోవరము.షడ్దర్శనాల వివేక సంగ్రహము. ఇది మానుషత్వము నుండి దైవత్వమునకు పరిణమించుటకు సర్వోత్కృష్టమైన పరిణామక్రమము.

దీనిలో క్రొత్తగా చేరిన 45 అదనపు శ్లోకాలు గీతకు సాలంకారమైన, సమగ్రతాయుతమైన దివ్య పుష్పములు.

## అదనపు శ్లోకాలు మరియు వాటి ఉపనిషత్ మూలాలు

| క్ర.సం. | ఉపనిషత్/మూలము | శ్లోకాల సంఖ్య | శ్లోకాల వివరాలు |
|---|---|---|---|
| 1. | కైవల్యోపనిషత్ | 8 | VI-29, VI-30, VI-31, VI-32; IX-30, IX-31; XV-18; V-19. |
| 2. | కేనోపనిషత్ | 7 | II-74, II-75; I-4, I-5, I-6, I-7, I-8. |
| 3. | కఠోపనిషత్ | 7 | II-78, II-79; III-46, III-47, III-49; VIII-18, VIII-19. |
| 4. | ముండకోపనిషత్ | 6 | II-80; VIII-9, VIII-23, VIII-24; XV-5, XV-6. |
| 5. | ఈశావాస్యోపనిషత్ | 1 | VI-34. |
| 6. | భృగువల్లి-తైత్తరీయోపనిషత్/పాశుపత బ్రహ్మోపనిషత్-2 | 1 | IV-24. |
| 7. | అవధూత ఉపనిషత్ -2 | 1 | SBG-IV-43 |
| | మొత్తం అదనపు ఉపనిషత్ శ్లోకములు | 31 | |
| | భోజపత్రిలో అదనపు శ్లోకములు | 7 | |
| | అభినవగుప్త అదనపు శ్లోకములు | 8 | |
| | మొత్తము | 46 | |
| | భోజపత్రి ప్రథమ అధ్యాయములో తగ్గిన శ్లోకము | -1 | |
| | | 45 | |

## Importance of Sevens of hundreds Shlokas Gita of Sri Adishankaracharya Standard

Where as it is Durga Sapta Shati – Seven hundred of Durga in Devie Mahatmyam, It is Saptabhi shloka shatai – sevens of hundred shlokas for Gita by Sri Adi shankaracharya for Bhagavad Gita. In case of 'Seven hundred' all the 700 shlokas are relevant but in case of sevens of hundred both seven and hundred become important significant

